
సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 18+20 వెల: ₹5.00
సంపుటి: 10
సంచిక: 311
గురువారం 1-2-2018
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'



ఫ్లిప్‌కార్ట్‌లో వాల్‌మార్ట్‌కు వాటా
20% దాకా కొనుగోలుపై ఆసక్తి. బిలియన్ డాలర్ల పెట్టుబడికి యోచన -బిజినెస్‌లో



వన్డే పోరుకు సిద్ధం
నేడు డర్బన్‌లో భారత్, దక్షిణాఫ్రికాల మధ్య తొలి మ్యాచ్ -స్పోర్ట్స్‌లో





బుధవారం రాత్రి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ గోపురం మీద నుంచి కనిపించిన గ్రహణ చంద్రుడు. (ఇన్‌సెట్‌లో) విశాఖపట్నంలో అరుణవర్ణ శోభితమైన పూర్ణచంద్రుడు

రాజధానిలో తాత్కాలిక హైకోర్టు

రూ.108 కోట్లతో 4 ఎకరాల్లో తాత్కాలిక భవనం

- భవానీ ద్వీపంలో సంతోష నగరాల సదస్సు!
- 10 లక్షల చ.అడుగుల్లో రెండు ఐటీ టవర్లు
- సీఆర్‌డీఏ సమావేశంలో ఆమోదించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



సాక్షి, అమరావతి

ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక హైకోర్టును రూ. 108 కోట్ల వ్యయంతో రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం తాత్కాలికంగా ఒక భవనాన్ని నిర్మించనున్నారు. తాత్కాలిక హైకోర్టును నాలుగు ఎకరాల్లో జీ+2గా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1.8 లక్షల చదరపు అడుగుల గ్రాస్ ఫ్లోర్ ఏరియాలో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. బుధవారం సచివాలయంలో జరిగిన సీఆర్‌డీఏ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ దీనికి సంబంధించిన ప్రతిపాదనలను

మిగతా 2వ పేజీలో ▶

రైతులకు ఉచితంగా బోర్లు

9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తాం.. వ్యవసాయం పండుగ చేస్తాం

నెల్లూరు జిల్లా పొదలకూరు సభలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ హామీ

- ప్రతి రైతుకూ పెట్టుబడి నిధి ఏటా రూ.12,500
- అన్నదాతలకు వడ్డీ లేని రుణం
- పాడి రైతులకు లీటరుకు రూ.4 సబ్సిడీ
- ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు
- నాలుగేళ్లుగా రాష్ట్రంలో చంద్ర గ్రహణం
- ఇది రాష్ట్రాన్ని మింగేదాకా వదిలేట్టు లేదు
- ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికినా ముఖ్యమంత్రి పదవి వీడరు
- సీబీఐకి భయపడి హోదా తాకట్టు
- విదేశాలకు బాబు.. సీఎం సీటులో బామ్మర్ది
- మనందరి ప్రభుత్వం రాగానే అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని భరోసా

6 లో

బుధవారం శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరులో జరిగిన బహిరంగ సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్



వరాలు కురిపిస్తారా!

ఎన్నికల శంఖారావం వినిపిస్తుందా?

నేడే కేంద్ర బడ్జెట్

- మోదీ సర్కారుకు ఇదే ఆఖరి పూర్తి స్థాయి బడ్జెట్
- ఏడాదిలో ఎన్నికల నేపథ్యంలో భారీ రాయితీలపై అంచనాలు
- గ్రామీణ ప్రాంతాలు లక్ష్యంగా పథకాలు ప్రవేశపెట్టే అవకాశం
- ఆదాయ పన్ను, కార్పొరేట్ పన్నుల్లో ఊరటకు ఆస్కారం
- వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, ఉద్యోగాలపైనే ఫోకస్
- ఆర్థిక క్రమశిక్షణ కూడా ముఖ్యమేనంటున్న నిపుణులు

2 లో



బుధవారం బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

ధరలేమైనా తగ్గుతాయా.. ఓ సామాన్యుడి ఆశ
ఆదాయ పన్ను తగ్గుతుందా.. ఓ ఉద్యోగి మనోగతం
రాయితీలు అందివస్తాయా.. ఓ పారిశ్రామికవేత్త ఆకాంక్ష
పన్ను పోటు దిగివస్తుందా.. కార్పొరేట్ సంస్థల ఆరాటం
సాగుకు తోడ్పాటు అందేనా.. ఓ రైతన్న ఎదురుచూపు

.. వీటన్నింటికీ కొద్దిగంటల్లోనే జవాబు లభించనుంది. గురువారం ఉదయం 11 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ కేంద్ర బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

ఈసారైనా న్యాయం జరిగేనా?

నాలుగు బడ్జెట్లలో ఆంధ్రప్రదేశ్‌కు మొండిచేయి
విభజన చట్టంలోని హామీల అమలుపై నిర్లక్ష్యం
ప్రత్యేక హోదా లేదు.. ప్రత్యేక సాయమూ లేదు

2 లో

పల్లెల్లో డబ్బుల్లేవ్ 18 లో

ఇదండీ సంగతి



... అలాగే నోట్లను కూడా మార్చేద్దాం సార్!!

అమెరికా కోసం కలిసి పనిచేద్దాం

రాజకీయ, వ్యక్తిగత విభేదాలను పక్కనపెడదాం ● తొలి 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగంలో ట్రంప్ పిలుపు




5 లో

అమెరికా ప్రయోజనాల కోసం కలిసి పనిచేద్దామని స్వపక్ష, విపక్షాలు రిపబ్లికన్లు, డెమొక్రాట్లకు దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఉభయ సభలనుద్దేశించి ట్రంప్ తొలిసారి 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగం వెలువరించారు. అందులో, ప్రస్తుతం అనుసరిస్తున్న వలస విధానంలో సంస్కరణల కోసం '4 పిల్లర్ ఇమిగ్రేషన్ ప్లాన్'ను ఆయన ఆవిష్కరించారు. చైనా, రష్యాల నుంచి ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో.. దేశ మిలటరీ వ్యవస్థను బలోపేతం చేసుకోవాల్సి ఉందన్నారు.

స్థూల ఉత్పత్తికి 'పర్యాటక' అండ

- ఏప్రిల్ నుంచి నవంబర్ నాటికి జీఎస్‌డీపీ రూ. 36 వేల కోట్లు
- రాష్ట్రానికి ఏటా పది కోట్ల పర్యాటకులు
- తిరుపతికి ఏటేటా పెరుగుతున్న భక్తుల తాకిడి
- 'కృష్ణా'లో భారీగా తగ్గుదల



11 లో

భూములకు 'భూధార్'

ఆధార్ తరహాలో స్థిరాస్తులకు విశిష్ట గుర్తింపు సంఖ్య

- భూ యజమాని పేరు, విస్తీర్ణం, మార్కెట్ విలువ తదితర 20 అంశాలు అందులోనే
- ప్రతి సర్వే నంబరుకు జియోట్యాగింగ్
- భూములు కొనుగోలు చేయగానే ఆటో మ్యుటేషన్
- రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ నాటికి అమలు చేసేందుకు ఏర్పాట్లు
- కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, ఉయ్యూరులో పైలట్ ప్రాజెక్టు ఈనెల 15 నాటికి పూర్తి

3 లో

పొత్తిళ్లలోనే ప్రాణాలు పోతున్నాయి

రాష్ట్రంలో 9 నెలల్లో మృతి చెందిన చిన్నారుల సంఖ్య	నెలకు మరణిస్తున్న పసిబిడ్డల సంఖ్య
7,037	782

- గత ఆర్థిక సంవత్సరంలో 6,966 మంది పసిబిడ్డలు మృతి
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 460 మాతా మరణాలు
- 15.69 లక్షల మంది పిల్లలకు అందని పౌష్టికాహారం
- ప్రణాళిక శాఖ నివేదికలో స్పష్టీకరణ

3 లో



రౌండప్ సాక్షి

ఈసారైనా న్యాయం జరిగేనా?

నేడు పార్లమెంట్‌లో ఎన్డీయే సర్కారు చివరి బడ్జెట్ ● గత నాలుగు బడ్జెట్లలో ఏపీకి మొండిచేయి



- విభజన చట్టంలోని హామీల అమలుపై నిర్లక్ష్యం
- ప్రత్యేక హోదా లేదు.. ప్రత్యేక సాయమూ లేదు
- రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టుకు అరకొర నిధులే
- నిధులు రాకున్నా నోరు మెదపని సీఎం
- చివరి బడ్జెట్‌పై రాష్ట్రం ఆశలు

విభజన చట్టంలోని హామీల పరిస్థితి

విభజన చట్టం హామీలు	ప్రస్తుత పరిస్థితి
దుగ్గరాజపట్నం మేజర్ పోర్టు అభివృద్ధి	సాధ్యం కాదని నీతి ఆయోగ్ స్పష్టీకరణ
గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు	హోంమంత్రిత్వ శాఖ పరిశీలనలో ఉంది
వైఎస్సార్ జిల్లాలో స్టీల్ ప్లాంట్	సాధ్యాసాధ్యాల పరిశీలన దశలోనే ఉంది
రైల్వే జోన్ ఏర్పాటుపై సత్వర నిర్ణయం	సాధ్యాసాధ్యాల పరిశీలనకు రైల్వే బోర్డు కమిటీ ఏర్పాటు
విజయవాడ, విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులు	ప్రాజెక్టు నివేదికల దశలోనే ఉంది
ప్రత్యేక ఆర్థిక సాయం	పైసా కూడా రాలేదు

సాక్షి, అమరావతి/న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు–2014ను పార్లమెంట్ ఆమోదించి నాలుగేళ్లు గడుస్తోంది. విభజన చట్టంలోని హామీల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం గంపెడాశలు పెట్టుకుంది. రాజధాని లేకుండా ఏర్పడిన నూతన రాష్ట్రానికి కేంద్రం నుంచి భారీగా నిధులు వస్తాయని ఎంతగానో ఆశించింది. అయితే, నాలుగేళ్లుగా నిరాశే మిగులుతోంది. ప్రతి బడ్జెట్‌కు ముందు నిధులు వస్తాయని లెక్కలేసుకోవడం, చివరకు ఉసూరుమనడం పరిపాటిగా మారింది. ఈ నాలుగేళ్లలో ఇప్పటిదాకా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నాలుగు బడ్జెట్లు ప్రవేశపెట్టారు. విభజన చట్టంలో పొందుపరిచిన హామీల్లో కొన్ని నెరవేరినా వాటికి పూర్తిస్థాయి నిధుల కేటాయింపులు జరగలేదు. ఎన్డీయే ప్రభుత్వం గురువారం తన చివరి బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఈ బడ్జెట్‌లోనైనా న్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశగా ఎదురుచూస్తోంది.

అన్యాయం జరుగుతున్నా నోరు విప్పరేం?

రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చిన హామీలను అమలు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో ఏపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దు, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తే చాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒప్పుకున్నారు. ప్యాకేజీ కింద ఇప్పటిదాకా పైసా కూడా రాబట్టలేకపోయారు. నాలుగేళ్లుగా కేంద్రం హామీలను అమలు చేయకపోయినా, నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నా చంద్రబాబు గట్టిగా నిలదీసిన దాఖలాలు లేవు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర బడ్జెట్‌లో రాజధాని నిర్మాణం, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల అభివృద్ధికి కేటాయించిన నిధుల్లో ఇప్పటి వరకు పైసా కూడా విడుదల కాలేదు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి కేవలం రూ.970 కోట్లు వచ్చాయి. ఇప్పటిదాకా చేసిన పనులకు గాను ఇంకా రూ.3,217 కోట్లు రావాల్సి ఉంది. రెవెన్యూ లోటు కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3,100 కోట్లు రావాల్సి ఉండగా, పైసా కూడా ఇవ్వలేదు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా పలు విద్య, వైద్య సంస్థలను కేంద్రం మంజూరు చేసినప్పటికీ వాటికయ్యే వ్యయాన్ని బడ్జెట్‌లో కేటాయించడం లేదు.

పరిష్కారం దొరకని అంశాలు

- ఏపీకి 2014–15కు సంబంధించిన రెవెన్యూ లోటు భర్తీకి కేంద్రం పూర్తిస్థాయిలో నిధులు ఇవ్వలేదు.
- రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం ఇప్పటివరకు రూ.2,500 కోట్లు కేటాయించింది. అయితే, రాజధాని నిర్మాణానికి ఎంత ఖర్చవుతుంది? ఎంత సాయం కావాలన్న దానిపై రాష్ట్ర సర్కారు నుంచి సరైన ప్రతిపాదనలు రాలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.
- పోలవరం ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు విషయంలో దోబూచులాట కొనసాగుతోంది. పునరావాస ప్యాకేజీపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) రావాల్సి ఉందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. నాబార్డు ద్వారా నిధులు ఇస్తామని హామీలు ఇస్తున్నా.. ఇప్పటిదాకా ఇచ్చింది నామమాత్రమే.
- పన్ను రాయితీలు, ప్రోత్సాహకాల పరిధిని పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ డిమాండ్‌పై గత నాలుగు బడ్జెట్లలోనూ స్పష్టత ఇవ్వలేదు.
- దుగరాజపట్నం పోర్టు, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు వంటి చట్టబద్ధమైన హామీలను సైతం నాలుగు బడ్జెట్లలో కేంద్రం విస్మరించింది.
- విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైళ్ల ఏర్పాటుకు నిర్దిష్టమైన కేటాయింపులు జరపలేదు. వీటి ఏర్పాటుపై సందిగ్ధత వీడలేదు.
- విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్‌ను అభివృద్ధి చేయడంలో ఆశించిన పురోగతి లేదు.
- వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని కోరాపుట్–బొలాంగిర్–కలహండి(కేబీకే) ప్రత్యేక ప్రణాళిక తరహాలో, బుందేల్‌ఖండ్ స్పెషల్ ప్యాకేజీ తరహాలో ఇస్తామని అప్పటి ప్రధానమంత్రి రాజ్యసభలో ప్రకటించారు. కానీ, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు కేంద్రం ఏటా రూ.50 కోట్ల చొప్పున మాత్రమే విడుదల చేస్తోంది.
- జాతీయ విద్యా సంస్థలైన ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీ, ఐఐఎస్ఈఆర్, కేంద్రీయ వర్సిటీ, పెట్రోలియం వర్సిటీ, వ్యవసాయ వర్సిటీ, ఐఐఐటీ తదితర సంస్థలను కేంద్రమే నిర్మించాల్సి ఉంది. వీటికి నామమాత్రంగానే నిధులు కేటాయిస్తోంది.

విశాఖ రైల్వే జోన్‌పై ఏపీ సర్కారు అనాసక్తి



విశాఖపట్నం రైల్వే జోన్.. 50 ఏళ్లనాటి డిమాండ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఈ హామీని చేర్చారు. విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లతో కలిసి విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు నాలుగేళ్లవుతున్నా ఈ హామీ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రైల్వే జోన్ ఆవశ్యకతను ఏనాడూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లలేదు. ప్రత్యేక రైల్వే జోన్ సాధన కోసం ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నాలుగేళ్లుగా పోరాడుతోంది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఏపీలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఎప్పుడూ కోరలేదని దక్షిణ మధ్య రైల్వే జోనల్ బోర్డు సభ్యుడు జాన్‌బాబు చెప్పడం గమనార్హం. రైల్వే జోన్‌పై రాష్ట్ర సర్కారుకు ఏమాత్రం ఆసక్తి లేదని నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే కేంద్రం కూడా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు.

రాజధానిలో తాత్కాలిక హైకోర్టు

▶ మొదటి పేజీ తరువాయి

సమావేశంలో వివరించారు. ఈ భవనంలో ప్రధాన న్యాయమూర్తి కోసం రెండు వేల చదరపు అడుగుల్లో కోర్టు గది, 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఛాంబర్ ఉంటుందని తెలిపారు. మరో వెయ్యి చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో 18 కోర్టు హాళ్లు, 600 చదరపు అడుగుల చొప్పున న్యాయమూర్తుల ఛాంబర్లు ఉంటాయని చెప్పారు. తాత్కాలిక హైకోర్టు భవన నిర్మాణాన్ని 6 – 8 నెలల్లోగా నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. వెంటనే టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని ముఖ్యమంత్రి సూచించారు.

నిర్మాణాల్లో వేగం పెరగాలి...

పరిపాలనా నగరంలో నిర్మించే శాశ్వత నిర్మాణాల్లో తొలుత సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయ భవనాలు, అధికారులు, ఉద్యోగుల క్వార్టర్లను వేగంగా నిర్మించాలని, ఈ మూడు ప్రాజెక్టులను వచ్చే ఏడాదిలోనే వినియోగంలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. హైకోర్టు శాశ్వత భవనాల డిజైన్, నిర్మాణ ప్రణాళికలు ఫిబ్రవరి మొదటి వారంలో రానున్నాయని చెప్పారు. అసెంబ్లీ భవనం డిజైన్లు మరో రెండు వారాల్లో వస్తాయన్నారు. వచ్చే అక్టోబర్ నాటికి ప్రభుత్వ క్వార్టర్లు సిద్ధం కానున్నాయని, 69 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతున్నట్టు తెలిపారు.

రెండు ఐటీ టవర్లు

ఐటీ కంపెనీల కోసం అమరావతిలో పది లక్షల చదరపు అడుగుల్లో రెండు టవర్లు నిర్మించడానికి ప్రణాళిక రూపొందించామని, తొలుత తామే ఈ ప్రాజెక్టును చేపట్టి నిర్మాణాలను అభివృద్ధిదారులకు అప్పగిస్తామని సీఆర్‌డీఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. 12 నెలల్లో మొదటి దశ, 24 నెలల్లో రెండో దశ నిర్మాణాలను పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. ఆఫీస్ స్పేస్‌ను విక్రయించడం ద్వారా చదరపు అడుగుకు రూ.3 వేల వంతున ధర రావచ్చునని, మొత్తం రూ.90.6 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు.

మరో రెండు పార్కులు..

నీరుకొండ గ్రామంలో కొండపై 108 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహం, మరోచోట 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై కూడా సమావేశంలో చర్చించారు. శాఖమూరులో నిర్మిస్తున్న పార్కుకు 'గాంధీ టు మహాత్మా' అని పేరు పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. బాబూ జగజ్జీవన్‌రామ్, జ్యోతిరావు పూలే పేరుతో కూడా మరో రెండు పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆరు ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే అమరావతి మెరీనాను పీపీపీ పద్ధతిలో చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు.

భవానీ ద్వీపంలో సంతోష నగరాల సదస్సు!

ఆంధ్రప్రదేశ్‌లో ఏప్రిల్ 10 నుంచి 12వ తేదీ వరకు జరిగే సంతోష నగరాల సదస్సుకు రావాలని ఈ సూచికలో తొలి 50 స్థానాలలో ఉన్న నగరాలకు లేఖలు రాయాలని సీఎం ఆదేశించారు. విజయవాడ భవానీ ద్వీపంలో ఈ సదస్సు నిర్వహణకు అనుకూలంగా ఉంటుందని ప్రాథమికంగా ఓ నిర్ణయానికి వచ్చారు. అతిథులకు విజయవాడ, గుంటూరులోని హోటళ్లలో వసతి కల్పించాలని, అవసరమైతే భవానీ ద్వీపంలోనే 200 తాత్కాలిక గదులతో వసతి ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అమరావతిలో నెలకొల్పాలనుకుంటున్న 100 కంటెయినర్ హోటల్ గదులను ప్రయోగాత్మకంగా ఇక్కడ ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలన్నారు. రాక్ ఫెల్లర్ ఫౌండేషన్, బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రోపీస్ ఈ సదస్సుకు ప్లాట్‌ఫామ్, మీడియా పార్టనర్లుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. యూఏఈ, భూటాన్, సింగపూర్ ప్రభుత్వ ముఖ్యులను, కేంద్ర మంత్రులను ఈ సదస్సుకు ఆహ్వానించాలని సీఎం సూచించారు.

విభజనపై హైకోర్టు లేఖకు స్పందించని రాష్ట్ర సర్కారు

- ఒకవైపు గుర్తించిన భవనాల పరిశీలనకు రావాలని సీఎం చంద్రబాబు లేఖ
- మరోవైపు రూ.108 కోట్లతో తాత్కాలిక నిర్మాణానికి ఆమోదం

సాక్షి, హైదరాబాద్: హైకోర్టు విభజన విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తాత్కాలిక హైకోర్టు కోసం గుర్తించిన భవనాలను పరిశీలించేందుకు తాము సంసిద్ధత వ్యక్తం చేస్తూ లేఖ రాసినా ఏపీ ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు స్పందన లేకపోవడంపై హైకోర్టు వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయి. ఏపీలో హైకోర్టు కోసం తాము కొన్ని భవనాలను గుర్తించామని, వాటి పరిశీలనకు కమిటీని పంపాలని కోరిన చంద్రబాబు ఇప్పుడు అందుకు భిన్నంగా రూ.108 కోట్లతో తాత్కాలిక హైకోర్టును నిర్మించాలని తాజాగా నిర్ణయించటం గమనార్హం.

ఏసీజేకు లేఖ రాసిన సీఎం: ఉమ్మడి హైకోర్టును విభజించి ఏపీ రాజధాని ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, ఇందుకోసం తాత్కాలికంగా గుర్తించిన కొన్ని భవనాలను పరిశీలించాలని కోరుతూ సీఎం చంద్రబాబు గత ఏడాది డిసెంబర్ 27న ఏసీజే జస్టిస్ రమేశ్ రంగనాథన్‌కు లేఖ రాయటం తెలిసిందే. మే నెలాఖరుకల్లా తరలింపు పూర్తి చేసి జూన్ 2వతేదీ నుంచి కొత్త హైకోర్టు ఏపీలో పని చేసేలా ఏర్పాట్లు చేస్తామని సీఎం రాసిన లేఖను అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఏసీజేకు అందచేశారు. ఈ నేపథ్యంలో జస్టిస్ వి.రామసుబ్రమణియన్ నేతృత్వంలోని కమిటీ తాత్కాలిక హైకోర్టు ఏర్పాటు కోసం గుర్తించిన భవనాలను ఫిబ్రవరి మొదటి వారంలో పరిశీలించాలని నిర్ణయించింది. ఇదే నిర్ణయాన్ని లేఖ రూపంలో ఏపీ ప్రభుత్వానికి తెలిపింది. అయితే హైకోర్టు లేఖ రాసి దాదాపు 20 రోజులకుపైగా కావస్తున్నా ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదు. ఇదే అంశాన్ని మంగళవారం నాడు తనను కలిసిన రాయలసీమ న్యాయవాదులతో ఏసీజే ప్రస్తావించారు.

వరాలు కురిపిస్తారా!

పరోక్ష పన్నుల ఊసులేని తొలి కేంద్ర బడ్జెట్ ● ఏడాదిలో ఎన్నికల నేపథ్యంలో భారీ రాయితీలపై అంచనాలు



న్యూఢిల్లీ: మోదీ సర్కారు మరోసారి బడ్జెట్ ఇన్నింగ్స్‌కు సిద్ధమైంది. ఎనిమిది కీలక రాష్ట్రాల ఎన్నికలకుతోడు సార్వత్రిక ఎన్నికలు తరుముకొస్తున్న నేపథ్యంలో.. ఈ బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. దీంతో అటు ప్రజాకర్షక మంత్రాన్ని జపిస్తూనే, ఇటు ఆర్థిక క్రమశిక్షణ గాడి తప్పకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీపై పడింది. మంద గమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం, ఉద్యోగాల సృష్టి, వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టడం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వంటి అంశాలు ఈ బడ్జెట్లో కీలకమవుతాయని భావిస్తున్నారు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక తొలి బడ్జెట్ ఇదే. ఈ బడ్జెట్ వస్తువుల ధరలపై పెద్దగా ప్రభావం చూపకపోయినా మధ్య తరగతి, వేతన జీవులతో పాటు కార్పొరేట్ వర్గాలు మాత్రం పన్నుల ఊరట కోసం ఆశగా చూస్తున్నాయి.

తాయిలాలు ఉంటాయా?

అరుణ్ జైట్లీ గురువారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. 2019లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి కాబట్టి అప్పుడు ప్రవేశపెట్టేది మధ్యంతర బడ్జెట్ మాత్రమే. దీనికితోడు త్వరలో ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏవైనా తాయిలాలు ఇవ్వాలంటే.. ఈ బడ్జెట్‌లోనే సాధ్యం. ఈ నేపథ్యంలో జైట్లీ గ్రామీణ భారతావనిపై దృష్టి పెట్టవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొత్త గ్రామీణ పథకాలతోపాటు ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఏ), పల్లెల్లో ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానికి భారీ నిధులను కేటాయించవచ్చని అంచనా వేస్తున్నారు. సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ బీమాకు కూడా నిధులను కుమ్మరించవచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

జీఎస్టీ, నోట్ల రద్దు 'గాయాల'కు చికిత్స!

వస్తు సేవల పన్ను (జీఎస్టీ), నోట్ల రద్దు ప్రభావంతో దేశవ్యాప్తంగా వ్యాపార వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నాయని ఇటీవలి ఎన్నికల్లో బయటపడింది. దీంతో బీజేపీకి సంప్రదాయ మద్దతుదారులైన చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలిగించేలా.. జీఎస్టీ, నోట్ల రద్దు (డీమోనిటైజేషన్) ప్రభావం నుంచి కొంతైనా బయటపడేలా ప్రోత్సాహకాలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

ఆదాయ పన్ను ఊరట

ప్రస్తుత ప్రభుత్వానికి ఇదే చివరి పూర్తి స్థాయి బడ్జెట్ కనుక ఎన్నికల్లో మధ్య తరగతి, వేతన జీవులను తమవైపు తిప్పుకోవటానికి ఆదాయ పన్ను ఊరట అస్త్రాన్ని జైట్లీ ప్రయోగించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితి పెంచడం, పన్ను శ్లాబ్‌లలో మార్పులు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఐటీ మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని చాలాకాలంగా డిమాండ్లు ఉన్నాయి. కానీ పన్ను పరిధిలోకి వచ్చే వారి సంఖ్యను పెంచేందుకు విస్తృతంగా ప్రయత్నిస్తున్న మోదీ ప్రభుత్వం.. దీనిపై ఏ మేరకు ముందుకెళుతుందనే సందేహం నెలకొంది.

మౌలిక రంగానికి చేయూత

ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 2017–18లో నాలుగేళ్ల కనిష్టానికి (6.75) పడిపోవచ్చని తాజాగా ఆర్థిక సర్వే సైతం అంచనా వేసింది. దీనికి ప్రధాన కారణాల్లో నోట్ల రద్దు, జీఎస్టీ కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో పెట్టుబడుల వాతావరణాన్ని పెంచేందుకు ఇన్‌ఫ్రా ప్రాజెక్టులపై దృష్టి సారించే అవకాశముంది. జాతీయ రహదారులు, రైల్వేల ఆధునీకరణకు భారీ కేటాయింపులు ఉంటాయనే అంచనాలున్నాయి.

ద్రవ్యలోటు గుబులు

బడ్జెట్ వరాలకు అడ్డంకిగా నిలిచేదేమైనా ఉంటే అది కచ్చితంగా ద్రవ్యలోటే (ప్రభుత్వ ఆదాయ, వ్యయాల మధ్య వ్యత్యాసం). ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ద్రవ్యలోటును 3.2 శాతానికి కట్టడి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా.. ఇప్పటికే ఆ పరిధి దాటిపోయింది. ఒకవేళ అదనంగా రుణాలు తీసుకువచ్చి, ద్రవ్యలోటు లక్ష్యానికి కట్టుబడకపోతే స్టాక్ మార్కెట్లకు ప్రతికూల సంకేతాలు పంపే ప్రమాదముంది. భారత రేటింగ్‌పైనా ప్రభావం చూపుతుందని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు ఇప్పటికే స్పష్టం చేశాయి. ఇక ముడి చమురు ధరలు పెరిగిపోతుండటంతో ద్రవ్యోల్బణం, కరెంట్ ఖాతా లోటు పెరిగిపోతాయన్న ఆందోళనలు ఉన్నాయి.

స్టాక్ మార్కెట్లకు షాకిస్తారా..?

ఈసారి బడ్జెట్‌పై అత్యంత ఉత్కంఠతో ఉన్నది స్టాక్ మార్కెట్ వర్గాలే. ఎందుకంటే షేర్లపై ఆదాయానికి పన్ను మినహాయింపు వ్యవధిని ఏడాది నుంచి మూడేళ్లకు పెంచవచ్చన్న భయాలు మార్కెట్‌ను వెంటాడుతున్నాయి. ప్రస్తుతం షేర్లు కొని ఏడాది తర్వాత విక్రయిస్తే... తద్వారా వచ్చే లాభాలపై పన్ను లేదు. ఆలోపు విక్రయిస్తే 15 శాతం స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను చెల్లించాలి. అయితే మోదీ ప్రభుత్వం స్టాక్ మార్కెట్ నుంచి మరిన్ని నిధులు రాబట్టాలన్న ఉద్దేశంతో ఉందని.. ఏడాది దాటితే వచ్చే మూలధన లాభాలపై 7 నుంచి 10 శాతం పన్ను విధించవచ్చని అంచనా వేస్తున్నారు. అలాకాకుండా పన్ను మినహాయింపు పరిమితిని మూడేళ్లకు పెంచవచ్చని మరికొందరు పేర్కొంటున్నారు. అంటే షేర్లు కొని మూడేళ్లలోపు విక్రయిస్తే వచ్చే లాభాలపై 15 శాతం పన్ను చెల్లించాల్సిందే. ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు (ఎఫ్‌పీఐ) ప్రస్తుతం ఎలాంటి మూలధన లాభాల పన్ను లేదు. ఇప్పుడు అమల్లోకి తేవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ నిర్ణయాల్లో ఏవైనా గురువారం స్టాక్ మార్కెట్లను తీవ్రంగా ప్రభావితం చేయొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.

కార్పొరేట్ టాక్స్ తగ్గిస్తారా?

కార్పొరేట్ సంస్థలపై పన్నును ప్రస్తుతమున్న 30 శాతం నుంచి 25 శాతానికి తగ్గిస్తామని 2015లో జైట్లీ హామీనిచ్చారు. కానీ గతేడాది బడ్జెట్లో కొన్ని వర్గాలకు మాత్రమే కాస్త ఊరట (29 శాతానికి తగ్గించారు) ఇచ్చారు. మొత్తం అన్ని కంపెనీలకూ ఈసారి కార్పొరేట్ పన్నును తగ్గించాలన్న డిమాండ్ వస్తోంది. ఇక డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్ ట్యాక్స్ (డీడీటీ) తొలగింపు, కనీస ప్రత్యామ్నాయ పన్ను (మ్యాట్)ను ఎత్తివేయడం వంటి డిమాండ్లపైనా ఎలాంటి నిర్ణయం వెలువడుతుందన్నది ఆసక్తిగా మారింది.

పరోక్ష పన్నుల ప్రస్తావన లేనట్టే!

కేంద్ర ఎక్సైజ్ సుంకం, సేవల పన్నులను జీఎస్టీలో కలిపేయడంతో.. ఈసారి బడ్జెట్లో పరోక్ష పన్నుల ప్రస్తావన పెద్దగా ఉండదని భావిస్తున్నారు. దీంతో కస్టమ్స్ సుంకంలో మాత్రమే మార్పుచేర్పులు చేసే ఆస్కారం ఉంది. ఎందుకంటే జీఎస్టీ రేట్లను సవరించే అధికారం జీఎస్టీ మండలికి మాత్రమే ఉంది.

కాంట్రాక్టు సహాయాచార్యుల డిమాండ్ల పరిశీలన కమిటీ రద్దు

జీఓ జారీ చేసిన విద్యాశాఖ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న తమకు బోధనా పోస్టుల భర్తీలో ప్రాధాన్యమివ్వాలన్న కాంట్రాక్టు సహాయాచార్యుల డిమాండ్ల పరిశీలనకు ఏర్పాటైన కమిటీని ప్రభుత్వం రద్దు చేసింది. కమిటీని ఏర్పాటుచేస్తూ గతంలో జారీచేసిన జీఓ 8ని రద్దుచేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ బుధవారం జీఓ 13 విడుదల చేశారు. రాష్ట్రంలోని 14 యూనివర్సిటీల్లోని 1,110 సహాయాచార్యుల పోస్టుల భర్తీకి ఆయా యూనివర్సిటీలు ఇటీవల నోటిఫికేషన్లు విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాము దాదాపు గత 15 ఏళ్లుగా ఈ వర్సిటీల్లో తాత్కాలిక ప్రాతిపదికన సహాయాచార్యులుగా పనిచేస్తున్నామని, తమను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు అసిస్టెంటు ప్రొఫెసర్లు ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై వారు ఆందోళనలు కూడా చేశారు. వీరి డిమాండ్ల పరిశీలన కోసం ప్రభుత్వం మాజీ ఉప కులపతులు ఇద్దరితో ప్రత్యేక కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే కమిటీ నివేదిక ఇవ్వకుండానే పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారని, స్క్రీనింగ్ టెస్టు నిర్వహించడానికి నిర్ణయించారని పేర్కొంటూ మూడు యూనివర్సిటీల నోటిఫికేషన్లపై సహాయాచార్యులు కొందరు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో ఆయా నోటిఫికేషన్లపై న్యాయస్థానం స్టే విధించింది. ఈ నేపథ్యంలో కమిటీని ఏర్పాటు చేస్తూ ఇచ్చిన జీఓను రద్దు చేసి ఉన్నత న్యాయస్థానానికి నివేదించడం ద్వారా స్టేను తొలగింపచేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మనస్తాపంతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

- ఆస్పత్రి గదిలో పురుగుమందు తాగిన వైనం
- పిల్లలు చూసేందుకు రాలేదని అఘాయిత్యం
- విజయవాడలో సంఘటన




ఆత్మహత్య చేసుకున్న వృద్ధ దంపతులు తుమ్మలపల్లి రామకృష్ణ, సత్యనాగమణి

సూర్యారావుపేట (విజయవాడ సెంట్రల్): పిల్లలు పట్టించుకోవడం, చూసేందుకు కూడా రావడం లేదని కలత చెందిన వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న హృదయవిదారక సంఘటన బుధవారం విజయవాడ నక్కలరోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది. నగరంలోని భవానీపురానికి చెందిన తుమ్మలపల్లి రామకృష్ణ (60), సత్యనాగమణి (59) దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కొడుకు రాజేశ్‌కుమార్ భవానీపురంలో ఉంటూ కారును బాడుగకు తిప్పుతున్నాడు. చిన్న కుమారుడు భానుచందర్ ముత్యాలంపాడులో ఉంటూ పవర్ టూల్స్ సర్వీసింగ్ చేస్తుంటాడు. కుమార్తెకు వివాహం కావడంతో కొండపల్లిలో నివాసం ఉంటోంది. కాగా, మూడేళ్ల క్రితం వ్యాపారంలో రామకృష్ణకు నష్టం రావడంతో అప్పులు తీర్చేందుకు నగరంలో తనకు ఉన్న రెండు ఫ్లాట్లను అమ్మాలని నిర్ణయించుకున్నాడు. తన పేరున ఉన్న ఫ్లాట్‌లు తీసుకుని డబ్బులు ఇవ్వాలని కుమారులిద్దరినీ అడుగగా రాజేశ్ వద్దనడంతో ఒక ఫ్లాట్‌ను బయట వ్యక్తికి అమ్మాడు. రెండో ఫ్లాట్‌ను చిన్న కుమారుడు భానుచందర్ తీసుకున్నాడు. ఫ్లాట్లు అమ్మగా వచ్చిన నగదుతో అప్పులు తీర్చి మిగిలిన నగదుతో భార్యాభర్తలు మచిలీపట్నంలో వృద్ధాశ్రమంలో చేరారు. రెండేళ్లు వృద్ధాశ్రమంలో ఉన్న దంపతులు అనారోగ్యానికి గురికావడంతో రెండు నెలల క్రితం భవానీపురంలో ఉన్న పెద్ద కుమారుడు రాజేశ్ వద్దకు వచ్చారు. ఈ క్రమంలో జనవరి 25న సత్యనాగమణికి పక్షవాతం రావడంతో భర్త రామకృష్ణ నక్కలరోడ్డులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించాడు. ఆస్పత్రిలో ఉన్న తల్లిని రాజేశ్ మంగళవారం భార్యతో వచ్చి చూసి వెళ్లాడు. వారి వెళ్లిన కొద్దిసేపటికి ఆస్పత్రి సిబ్బంది ఇంజక్షన్ ఇచ్చేందుకు రాగా నిరాకరించారు. బుధవారం ఉదయం షుగర్ టెస్ట్ చేసేందుకు ల్యాబ్ టెక్నీషియన్ వారి గదికి వెళ్లగా ఇద్దరూ చలనం లేకుండా ఉండడాన్ని గమనించి డాక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. డాక్టర్ వచ్చి పరిశీలించి చనిపోయినట్లు నిర్ధారించి సూర్యారావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాలు, అక్కడ ఉన్న పురుగుమందుల బాటిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేశారు.

కుమారులు పట్టించుకోక పోవడమే కారణమా?

వారం రోజులుగా పక్షవాతంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తల్లిని చూసేందుకు పిల్లలు ఎవరూ రాలేదు. పెద్ద కుమారుడు వచ్చినా ఏదో చుట్టపు చూపుగా వచ్చి వెళ్లినట్టు దంపతులు అనుకుని ఉండొచ్చని బంధువులు భావిస్తున్నారు. రామకృష్ణ తన భార్యకు సపర్యలు చేయలేకపోవడంతో ఇద్దరూ మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు చెబుతున్నారు. తమ చావుకు ఎవరూ బాధ్యులు కారని, దహన సంస్కారాలకు నగదు ఇస్తున్నానని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోండని సూసైడ్ నోట్ రాశారు. రామకృష్ణ జేబులో రూ.8 వేలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రెండేళ్లుగా వృద్ధాశ్రమంలో గడుపుతుండటం, మృతి చెందే సమయంలో సైతం తమ కర్మకాండలకు నగదును సమకూర్చడం చూస్తే వారి పిల్లల నుంచి ఆదరణ కొరవడినట్లు తెలుస్తోంది.

పోలవరం కాంట్రాక్టర్‌కు మరో వరం!

రోజువారీ ఖర్చుల నిధిని రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్లకు పెంచాలని చంద్రబాబు ఒత్తిడి

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్(జలాశయం) కాంట్రాక్టు సంస్థ టీడీపీ ఎంపీ రాయపాటి సాంబశివరావుకు చెందిన ట్రాన్స్‌ట్రాయ్‌కు సీఎం చంద్రబాబునాయుడు మరో వరం ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. రోజువారీ ఖర్చుల కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ ఇంప్రెస్ట్ నిధిని రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్లకు పెంచే ప్రతిపాదను ఆర్థికశాఖ వ్యతిరేకించడంతో, ఈనెల 2న కేబినెట్‌లో దానిపై ఆమోదముద్ర వేయాలని నిర్ణయించారు. కాంట్రాక్టర్ నుంచి స్పెషల్ ఇంప్రెస్ట్ అమౌంట్ కింద ఇప్పటికే చెల్లించిన రూ.150 కోట్లను వసూలు చేసి.. వాటిని మళ్లీ వినియోగించుకోవాలని ఆర్థిక శాఖ సూచించింది. కానీ ఆర్థికశాఖ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ఆ మొత్తాన్ని రూ.200 కోట్లకు పెంచుతూ కేబినెట్‌కు ప్రతిపాదనలు పంపాలని జలవనరుల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. దాంతో ఈనెల 2న జరిగే కేబినెట్ సమావేశానికి ప్రతిపాదనలు పంపేందుకు జలవనరుల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. బ్యాంకులకు రూ.4300 కోట్లకు పైగా రుణం ఎగ్గొట్టి, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ట్రాన్స్‌ట్రాయ్‌కి ఉపశమనం కల్పించేందుకు సర్కారు మరోసారి సిద్ధమవడంపై అధికారవర్గాలు విస్తుపోతున్నాయి.

పొత్తిళ్లలోనే ప్రాణాలు పోతున్నాయి



రాష్ట్రంలో నెలకు	ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే
782	460
పసిబిడ్డల మరణాలు	మాతా మరణాలు

ప్రణాళిక శాఖ నివేదికలో స్పష్టీకరణ

సాక్షి, అమరావతి

రాష్ట్రంలో మానవ వనరుల అభివృద్ధి సూచికలు నేల చూపులు చూస్తున్నాయి. మాతా, శిశు మరణాలను తగ్గించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. పౌష్టికాహార లోపం, రక్తహీనత వంటివి రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్నాయి. కాన్పు సమయంలో తల్లీబిడ్డల మరణాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ అది ఆచరణలో సఫలం కావడం లేదని తాజాగా ప్రణాళికా శాఖ నివేదిక స్పష్టం చేసింది. రాష్ట్రంలో శిశు మరణాలు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు మూడు త్రైమాసికాలను పరిశీలిస్తే తొలి త్రైమాసికంలో శిశు మరణాల సంఖ్య కంటే ఆ తరువాత రెండు, మూడు త్రైమాసికాల్లో మరణాల సంఖ్య పెరగడం గమనార్హం. నెలకు 782 మంది చొప్పున ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 9 నెలల్లో 7,037 మంది శిశువులు మృతిచెందారు. గత ఆర్థిక సంవత్సరంలో మొత్తం 6,966 మంది పసిబిడ్డలు మరణించగా, ఈ ఆర్థిక సంవత్సరంలో 9 నెలల్లోనే అంతకంటే ఎక్కువమంది మృత్యువాత పడ్డారు. కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో రెండో త్రైమాసికం కంటే మూడో త్రైమాసికంలో శిశు మరణాలు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. చిత్తూరు జిల్లాలో రెండో త్రైమాసికంలో 164 శిశు మరణాలు సంభవించగా, మూడో త్రైమాసికంలో ఆ సంఖ్య 253కి పెరిగింది. పశ్చిమగోదావరి జిల్లాల్లో రెండో త్రైమాసికంలో 29 మంది, మూడో త్రైమాసికంలో 60 మంది శిశువులు మృతిచెందారు.

పసిప్రాయం.. పౌష్టికాహారానికి దూరం

కాన్పు సమయంలో తల్లుల మరణాల సంఖ్య కూడా పెరిగిపోతోంది. గత ఆర్థిక సంవత్సరంలో మాతా మరణాల సంఖ్య 517 కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 9 నెలల్లోనే 460 మరణాలు సంభవించాయి. రాష్ట్రంలో ఐదేళ్లలోపు పిల్లల్లో పెరుగుదల లోపం ఉన్న వారు గతంలో 27.7 శాతం కాగా, ప్రస్తుతం 31.4 శాతానికి పెరిగింది. ఐదేళ్ల లోపు పిల్లల్లో బరువు తక్కువగా ఉన్న వారు గతంలో 27.3 శాతం కాగా, ఇప్పుడు 31.9 శాతానికి పెరిగింది. రాష్ట్రంలో 10 లక్షల మంది గర్భిణులు రక్తహీనత, కాల్షియం లోపంతో బాధపడుతున్నారని, వీరిలో కేవలం 3.1 లక్షల మందికే పౌష్టికాహారం అందుతోందని ప్రణాళికా శాఖ నివేదిక స్పష్టం చేసింది. అలాగే ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు వయసున్న 19 లక్షల మంది పిల్లలకు పౌష్టికాహారం అందించాల్సి ఉండగా, 15.58 లక్షల మందికే అందుతోందని వెల్లడించింది. మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు వయసున్న 24 లక్షల మంది పిల్లలకు పౌష్టికాహారం అందించాల్సి ఉండగా, 8.31 లక్షల మందికే పేర్కొంది.

రాష్ట్రంలో గత మూడు త్రైమాసికాల్లో శిశు మరణాలు

జిల్లా	ఏప్రిల్-జూన్	జూలై-సెప్టెంబర్	అక్టోబర్-డిసెంబర్
శ్రీకాకుళం	95	109	97
విజయనగరం	60	134	40
విశాఖపట్టణం	119	213	275
తూర్పుగోదావరి	242	390	291
పశ్చిమగోదావరి	47	29	60
కృష్ణా	180	155	143
గుంటూరు	281	288	273
ప్రకాశం	77	62	89
నెల్లూరు	37	53	57
వైఎస్సార్	191	152	161
కర్నూలు	377	442	434
అనంతపురం	200	306	293
చిత్తూరు	168	164	253
మొత్తం	2,074	2,497	2,466

సీపీఎస్‌ను రద్దు చేయండి

ప్రధానికి ఏపీ ఎస్టీయూ విజ్ఞప్తి

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సామాజిక భద్రతకు గొడ్డలిపెట్టుగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్)ని రద్దు చేయాలని ప్రధానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ యూనియన్ (ఏపీఎస్టీయూ) విజ్ఞప్తి చేసింది.

వాటాలు తేల్చుకుని పనులు మొదలు పెడుతున్నారు

పోలవరం విషయంలో మండిపడ్డ కేవీపీ



సాక్షి, న్యూఢిల్లీ: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు సంస్థలతో వాటాలు తేల్చుకున్నాక పనులు మొదలు పెడుతోందని రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రారావు మండిపడ్డారు. బుధవారం కేవీపీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర చర్చా వేదిక నేతలు.. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, ఎంపీ కొత్తపల్లి గీత తదితరులు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిశారు. చట్టప్రకారం ప్రాజెక్టు నిర్మాణానికయ్యే పూర్తి ఖర్చును కేంద్రమే భరించాలని, 2013 భూసేకరణ చట్టప్రకారం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం చెల్లించాలని గడ్కరీని కోరారు. పునరావాసానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఇప్పటివరకు ప్రతిపాదనలు పంపలేదని, అవి అందాక కేంద్ర కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని గడ్కరీ చెప్పినట్టు కేవీపీ, కొణతాల మీడియాకు తెలిపారు. కాగా మాజీ మంత్రి కొణతాల బుధవారం ఉదయం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కలసి విభజన హామీల అమలులో కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని వివరించారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

- కృష్ణా జిల్లా గన్నవరంలో ఘటన
- తిరువూరులో మరొక విద్యార్థి ఆత్మహత్యాయత్నం



సంజయ్ (ఫైల్)



ఆత్మహత్యాయత్నం చేసిన నాగుల్‌మీరా

గన్నవరం: కళాశాలల ఒత్తిడిని తట్టుకోలేక మరో విద్యా కుసుమం రాలిపోయింది. తల్లిదండ్రులు పెట్టుకున్న అంచనాలను అందుకోలేక.. కళాశాలలో ర్యాంకుల కోసం చేస్తున్న ఒత్తిడిని తట్టుకోలేక ఓ ఇంటర్మీడియట్ విద్యార్థి అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరం మండలం రాయ్‌నగర్‌లో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రాయ్‌నగర్ కల్యాణ మండపం రోడ్డులోని స్వర్ణముఖి అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న అల్లంకి రాజశేఖర్‌కి ఇద్దరు కుమారులు. పెద్దవాడైన సంజయ్ (16) విజయవాడలోని ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. సరిగా చదవడం లేదంటూ కళాశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం కళాశాలకు వెళ్లకుండా సంజయ్ ఇంటి వద్దనే ఉన్నాడు. ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్న విద్యార్థి తల్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి కళాశాలకు ఎందుకు వెళ్లలేదని సంజయ్‌ను మందలించింది. ఒకవైపు కళాశాల ఒత్తిడి, తల్లి మందలింపుతో ఆవేదనకు గురైన సంజయ్ ఆరు అంతస్తుల అపార్ట్‌మెంట్‌పైకి వెళ్లి కిందకు దూకాడు. దీంతో తీవ్ర గాయాలతో మరణించాడు. కుమారుడిని విగతజీవిగా చూసి తల్లిదండ్రులు బోరున విలపించారు. కాగా, సంజయ్ నేత్రాలను విజయవాడలోని కంటి వైద్యశాలకు దానం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు.

తిరువూరులో ప్రిన్సిపాల్ మందలించాడని..

తరగతి గదిలో సెల్‌ఫోన్ వినియోగించాడని ప్రిన్సిపాల్ మందలించడంతో కృష్ణా జిల్లా తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి బుధవారం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. షేక్ నాగుల్‌మీరా ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. నాగుల్‌మీరా కళాశాలలో సెల్‌ఫోన్ వినియోగిస్తున్నట్టు కుటుంబ సభ్యులకు తెలియజేస్తానని ప్రిన్సిపాల్ హెచ్చరించారు. మీరా సోదరులు ప్రిన్సిపాల్‌ను కలిసిన సమయంలోనే అతడు పురుగుమందు తాగి అపస్మారక స్థితికి చేరాడు. బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

కార్మిక సంక్షేమ బోర్డు బడ్జెట్ ఆమోదం

సాక్షి, అమరావతి: 2018–19 సంవత్సరానికి గానూ కార్మిక సంక్షేమ బోర్డు రూ. 14.96 కోట్లతో రూపొందించిన నూతన బడ్జెట్‌కు బుధవారం జరిగిన సంక్షేమ బోర్డు సమావేశంలో ఆమోదం తెలిపారు. కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయణ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్మికుల పిల్లలకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌లు ఆలస్యం కాకుండా చూడాలని సభ్యులు మంత్రిని కోరారు. ఇప్పటికే చాలా మంది పిల్లలకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీనిపై స్పందించిన మంత్రి స్కాలర్‌షిప్‌లు వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంక్షేమ బోర్డులో ఉద్యోగుల ఖాళీలు భర్తీ చేయాలని సభ్యులు ఆర్ రవీంద్రనాథ్ మంత్రికి విజ్ఞప్తి చేశారు. మేడే ఉత్సవాల నిర్వహణకు జోన్ స్థాయిలో ప్రభుత్వం చేసే ఖర్చు ప్రస్తుతం రూ. 1లక్ష ఉందని, దీనిని రెండు లక్షలకు పెంచాలని కోరుతూ రవీంద్రనాథ్ చేసిన ప్రతిపాదనను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

భూములకు ‘భూధార్’

- ఆధార్ తరహాలో స్థిరాస్తులకు విశిష్ట గుర్తింపు సంఖ్య
- భూ యజమాని పేరు, విస్తీర్ణం, మార్కెట్ విలువ తదితర 20 అంశాలు అందులోనే
- ప్రతి సర్వే నంబరు జియోట్యాగింగ్



సాక్షి, అమరావతి: పౌరులకు ఆధార్ నంబర్ కేటాయిస్తున్నట్లుగానే రాష్ట్రవ్యాప్తంగా పొలాలు, స్థలాలకు ‘భూధార్’ పేరుతో విశిష్ట గుర్తింపు సంఖ్యను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. భూముల లావాదేవీల్లో అక్రమాలను నిరోధించేందుకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి స్థిరాస్తికి దీన్ని వర్తింప చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది అక్టోబర్ చివరి నాటికి 4.19 కోట్ల స్థిరాస్తులకు భూధార్ నంబర్‌ను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూధార్ అమలు తీరు, ఉపయోగాలపై బుధవారం నిర్వహించిన సమీక్షలో అధికారులు పవర్‌పాయింట్ ద్వారా రెవెన్యూ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తికి వివరించారు.

ప్రభుత్వ భూములకు రెండు సున్నాలు

ప్రభుత్వ భూములు, స్థలాలకు మొదట రెండు సున్నాలతో నంబరు కేటాయిస్తారు. జియోట్యాగింగ్ చేయడం వల్ల భూదార్ నంబరు నొక్కగానే ఆ భూమి ఎక్కడ ఉందో స్పష్టంగా తెలిసిపోతుంది. అందులోనే భూ యజమాని పేరు, భూమి విస్తీర్ణం, ఏ తరహా భూమి, మార్కెట్ విలువతోపాటు 20 అంశాలు కనిపిస్తాయి. ఈ భూమిని ఎవరైనా కొనుగోలు చేస్తే ఆటో మ్యుటేషన్ అయిపోతుంది. రుణాలు తీసుకున్నా అందులోనే డేటా కనిపిస్తుంది. క్రయ విక్రయాలకు కూడా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్లు (క్రయ విక్రయ లావాదేవీలు), దస్తావేజు నకళ్లు లాంటివి తీసుకోవాల్సిన పని ఉండదు.

జగ్గయ్యపేట, ఉయ్యూరులో పైలెట్ ప్రాజెక్టు

కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలంలోని 24 గ్రామాలు, ఉయ్యూరు మున్సిపాలిటీలో ఇప్పటికే చేపట్టిన భూధార్ పైలెట్ ప్రాజెక్టును ఫిబ్రవరి 15 కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో భూములు, స్థలాలు, ఇళ్లకు భూధార్ నంబరు కేటాయించి డిజిటలైజ్ చేస్తే తప్పుడు, డబుల్ రిజిస్ట్రేషన్లు, మోసపూరిత రుణాలు పొందే ఆస్కారం ఉండదని అధికారులు పేర్కొన్నారు.

4.19 కోట్ల ఆస్తులకు భూధార్

ఈ ఏడాది అక్టోబరు నెలాఖరుకల్లా రాష్ట్రంలో 2.84 కోట్ల వ్యవసాయ భూములు, 50 లక్షల పట్టణ ఆస్తులు, 85 లక్షల గ్రామీణ ఆస్తులు కలిపి మొత్తం 4.19 కోట్ల స్థిరాస్తులకు భూధార్ నంబరు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి ఆదేశించారు. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడంలో భాగంగా దేశంలోనే తొలిసారిగా భూసేవ పేరుతో భూధార్ కార్యక్రమం చేపడుతున్నట్లు కేఈ కృష్ణమూర్తి వివరించారు. రైతుల సమయం, డబ్బు ఆదా చేయాలనే ఆటోమ్యుటేషన్‌కు శ్రీకారం చుట్టామని చెప్పారు.

భూధార్ ఇలా

- భూధార్ విధానంలో ప్రతి స్థిరాస్తికి 11 అంకెలతో కూడిన నంబరు కేటాయిస్తారు.
- ఇందులో మొదటి రెండు అంకెలు రాష్ట్రానికి సంబంధించిన సెన్సెస్ కోడ్ కాగా తర్వాత తొమ్మిది అంకెలు ఉంటాయి.
- ఒకవేళ ఈ ప్రాజెక్టును దేశమంతా చేపడితే ఇబ్బంది లేకుండా ఉండేందుకు మొదటి రెండు అంకెలు రాష్ట్ర సెన్సెస్ కోడ్ (28) కోసం కేటాయిస్తారు.
- తప్పులు దొర్లకుండా జాగ్రత్తల్లో భాగంగా తొలుత 28కి బదులు 99తో ఆరంభించి 11 అంకెల తాత్కాలిక నంబరు ఇస్తారు.
- భూ వివరాలను సమగ్రంగా విశ్లేషించి అన్నీ పక్కాగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత రాష్ట్ర సెన్సస్ కోడ్ 28తో ప్రారంభమయ్యే శాశ్వత భూధార్ నంబరు కేటాయిస్తారు.

బాబు గొప్పలతో రాష్ట్రానికి అన్యాయం

- నాలుగేళ్ల టీడీపీ పాలనలో సంక్షోభంలో సాగు
- వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నేత ఎంవీఎస్ నాగిరెడ్డి ధ్వజం..



సాక్షి, హైదరాబాద్: వ్యవసాయరంగంలో లేని అభివృద్ధిని చూపిస్తూ సీఎం చంద్రబాబు గొప్పలు చెబుతుండడంతో రైతులకు తీరని అన్యాయం జరుగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి మండిపడ్డారు. ఒకవైపు మునుపటికన్నా సాగుభూమి విస్తీర్ణం తగ్గుతూ పోతూంటే, రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొని ఉంటే అసలు అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. బుధవారం ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయరంగం బాగా ఉండేదని, చంద్రబాబు పాలనలో రోజురోజుకూ సంక్షోభంలో కూరుకుపోతోందని తెలిపారు. వైఎస్ హయాంలో 13 జిల్లాల్లో ఖరీఫ్‌లో 43.56 లక్షలు, రబీలో 27.26 లక్షల హెక్టార్లలో పంటల సాగు జరగ్గా.. ప్రస్తుతం చంద్రబాబు పాలనలో 2017–18 నాటికి ఖరీఫ్‌లో 35.9 లక్షలు, రబీలో 20.62 లక్షల హెక్టార్లకు సాగు విస్తీర్ణం తగ్గిపోయిందని చెప్పారు. వాస్తవాలిలా ఉంటే వ్యవసాయరంగంలో వృద్ధిరేటు ఎలా పెరుగుతుందని నిలదీశారు. ప్రభుత్వ గణాంకాల్లోని డొల్లతనంపై చర్చకు రావాలని టీడీపీకి సవాలు విసిరారు. వ్యవసాయ వృద్ధిరేటు 14 శాతమున్నట్టుగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న చంద్రబాబు తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయడం శోచనీయమన్నారు. పాల ఉత్పత్తిలో రాష్ట్రం 16 శాతం వృద్ధి సాధిస్తోందని, సుమారుగా 300 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని రాష్ట్రప్రభుత్వం మోసపూరితమైన డేటాను ప్రచురిస్తోందని నాగిరెడ్డి దుయ్యబట్టారు. రాష్ట్రంలోని అన్ని సహకార డెయిరీలకు కలిపి జరుగుతున్న పాలసేకరణ 11.2 లక్షల లీటర్లు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 300 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుంటే.. కర్ణాటక నుంచి రాష్ట్రానికి పాలపొడి, నెయ్యి ఎందుకు దిగుమతి అవుతోందని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాల మూలంగా ఈ నాలుగేళ్లలో వ్యవసాయరంగం, పాడిపరిశ్రమ సంక్షోభంలో పడిపోయాయని, ఇప్పటికైనా మేల్కొనకపోతే ఏపీ దుర్భిక్షాంధ్రప్రదేశ్‌గా మారుతుందని హెచ్చరించారు.

అమెరికాలో బందరు విద్యార్థి అనుమానాస్పద మృతి



చైతన్యకుమార్ (ఫైల్)

కోనేరుసెంటర్ (మచిలీపట్నం): కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన ఓ విద్యార్థి అమెరికాలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మచిలీపట్నం పురపాలక సంఘంలో ఉద్యోగిగా చేస్తున్న బొమ్మల రామ్మోహనరావు కుమారుడు చైతన్య(24) ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఎంఎస్ చేసేందుకు రెండేళ్ల కిందట అమెరికాలోని ఫ్లోరిడా వెళ్లాడు. ఎంఎస్ పూర్తవ్వడంతో ప్రస్తుతం ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నాడు. కొద్దిరోజుల కిందట తండ్రికి ఫోన్ చేసిన చైతన్య.. అమెరికాలో ఉండలేకపోతున్నానని, ఇంటికి వచ్చేస్తానని చెప్పగా.. రామ్మోహనరావు నచ్చజెప్పాడు. ఈ నేపథ్యంలో చైతన్య మరణించాడంటూ బుధవారం సాయంత్రం రామ్మోహనరావుకు అమెరికా నుంచి ఫోన్ వచ్చింది. దీంతో కుటుంబసభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

సాక్షి

గురువారం, ఫిబ్రవరి, 1

ఆచితూచి అడుగేయాలి

సమస్య ఎదురైనప్పుడు సకాలంలో దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించకపోతే ఉన్నకొద్దీ అది జటిలంగా మారుతుంది. ఫిబ్రవరి 27న జరిగే నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలను బహిష్కరించాలని మొన్న సోమవారం పాలక నాగా పీపుల్స్ ఫ్రంట్, బీజేపీ, కాంగ్రెస్‌లతోసహా 11 రాజకీయ పక్షాలు, వివిధ గిరిజన మండళ్లకు ప్రాతినిధ్యంవహించే హోహో, ఇతర పౌర సమాజ సంస్థలు నిర్ణయించడం దీన్నే సూచిస్తోంది. ఈ ఉమ్మడి ప్రకటన నుంచి రాష్ట్ర బీజేపీ విభాగం ఆ తర్వాత తప్పుకుని, సమావేశానికి పార్టీ తరఫున వెళ్లిన ఇద్దరు నేతలను సస్పెండ్‌చేసి ఉండొచ్చుగానీ... అంతమాత్రాన పరిస్థితి తీవ్రత తగ్గదు. దాదాపు రెండున్నరేళ్ల క్రితం నాగాలాండ్ సమస్యపై కేంద్రం కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా ఎన్నికల్లోగా పరిష్కారాన్ని ప్రకటించాలన్నదే వారి ఏకైక డిమాండు. కేంద్రంలో అధికారంలోకొచ్చినవెంటనే ఎన్‌డీఏ ప్రభుత్వం నాగాలాండ్ సమస్యపై దృష్టి పెట్టి ఏడాది తిరగకుండానే 2015లో అక్కడి ప్రధాన మిలిటెంట్ సంస్థ నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ఆఫ్ నాగాలాండ్–ఇసాక్, మ్యూవా (ఎన్ఎస్‌సీఎన్–ఐఎం) వర్గంతో ఒప్పందం కుదుర్చుకున్నప్పుడు సర్వత్రా హర్షామోదాలు వ్యక్తమయ్యాయి. నిజానికది పూర్తి స్థాయి ఒప్పందం కాదు. ఒప్పందానికి సంబంధించిన స్వరూపం (ఫ్రేమ్‌వర్క్) మాత్రమే. దీని ప్రాతిపదికన రాగలకాలంలో విస్పష్టమైన విధివిధానాలతో, సవివరమైన ఒప్పందం రూపొందుతుందని అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇంతకాలమైనా ఆ ఫ్రేమ్‌వర్క్‌లోని అంశాలూ బయటకు రాలేదు. ఆ ప్రాతిపదికన ఒప్పందమూ ఖరారు కాలేదు. పర్యవసానంగా ఇప్పుడీ సంక్షోభం ఏర్పడింది.

నాగాలాండ్ అసెంబ్లీ మొన్న డిసెంబర్ 14న ఎన్నికలకు ముందే నాగా రాజకీయ సమస్యకు 'గౌరవనీయమైన, ఆమోదయోగ్యమైన' పరిష్కారాన్ని ప్రకటించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది. ఆ తర్వాత జనవరిలో నాగా హోహో, ఇతర పౌర సమాజ సంస్థల ప్రతినిధులు ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఎన్నికలను కొద్దికాలం వాయిదా వేసి ముందుగా పరిష్కారాన్ని ఖరారు చేయాలని కోరారు. 2015 నుంచి ఇప్పటివరకూ అనేక దఫాలు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకూ, ఎన్ఎస్‌సీఎన్(ఐఎం) ప్రతినిధులకూ మధ్య చర్చలు జరిగినా కొలిక్కిరాని వ్యవహారం కొన్ని రోజుల వ్యవధిలో తేలిపోతుందని అనుకోవడం సహేతుకం కాకపోయినా నాగా ప్రతినిధులకు కేంద్రం కనీసం నచ్చజెప్పే ప్రయత్నం చేయాల్సింది. ఎన్ఎస్‌సీఎన్–ఐఎంతో ఒప్పందం కుదిరినప్పుడు న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో స్వయంగా నరేంద్రమోదీ పాల్గొన్నారు. 'ఇది ఒక సమస్యకు అంతం పలకడం మాత్రమే కాదు... నూతన భవిష్యత్తు దిశగా వేస్తున్న ముందడుగు కూడా...' అని ఆ రోజు ఆయన వ్యాఖ్యానించారు. ఒప్పందానికి ముందు నరేంద్ర మోదీ కాంగ్రెస్, సీపీఎం, తృణమూల్‌తోసహా వివిధ పక్షాల నాయకులతో మాట్లాడారు. దురదృష్టవశాత్తూ అనంతరకాలంలో ఒప్పందం ఖరారుకు సంబంధించిన కార్యాచరణ కనబడలేదు. నాగాలాండ్ సమస్య అత్యంత క్లిష్టమైనదనడంలో సందేహం లేదు. ఇప్పుడున్న నాగాలాండ్‌కు తోడు నాగా ప్రజలు అధికంగా నివసించే మణిపూర్‌లోని నాలుగు జిల్లాలు, అస్సాంలోని రెండు జిల్లాలు, అరుణాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలూ కలిపి విశాల నాగాలాండ్ కావాలని ఎన్ఎస్‌సీఎన్(ఐఎం) కోరుతోంది. అంతేకాదు... మయన్మార్‌లో నాగాలు నివసించే ఒకటి రెండు ప్రాంతాలను కూడా దీంతో విలీనం చేయాలంటున్నది. ఈ ప్రాంతాల్లో తమ జాతి ప్రజలు 12 లక్షలమంది ఉన్నారని, వారు నిత్యం వివక్షను ఎదుర్కొంటున్నారని ఎన్ఎస్‌సీఎన్(ఐఎం) ఆరోపిస్తోంది.

నాగా ప్రజలు నివసించే ప్రాంతాలను భారత్‌లో విలీనం చేసి విశాల నాగాలాండ్ ఏర్పాటుకు సహకరించమని మయన్మార్‌ను కోరడం అసాధ్యం. వారి వరకూ ఎందుకు... అస్సాం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లను ఒప్పించడం కూడా కష్టతరమైన విషయం. అందుకే ఎన్ఎస్‌సీఎన్(ఐఎం)తో ఒప్పందం కుదిరినట్టు ప్రకటన వెలువడినప్పుడు అందరూ సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ఒప్పందం వివరాలేమిటో చెప్పాలని మణిపూర్, అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల పార్టీలు, ఇతర సంస్థలు కోరినప్పుడు ఇప్పుడున్న భౌగోళిక సరిహద్దులు మారబోవని కేంద్రం హామీ ఇచ్చింది. అలా మారకుండా విశాల నాగాలాండ్ ఎలా సాధ్యమని అందరూ ఆశ్చర్యపోయారు. అటు ఎన్ఎస్‌సీఎన్(ఐఎం) నాయకత్వం కూడా దీన్ని గురించి మాట్లాడలేదు. తమ దీర్ఘకాల డిమాండుకు 'గౌరవనీయమైన పరిష్కారం' లభించిందన్నదే వారి జవాబు. సమస్య ఇరుగు పొరుగు రాష్ట్రాలతో ముడిపడి ఉన్నది కనుక ఆ రాష్ట్రాల సీఎంలను కూడా చర్చల్లో భాగస్వాములను చేసి ఉంటే, నాగాల డిమాండులోని సహేతుకతను వారు గుర్తించేలా చేయగలిగితే బహుశా అలాంటి 'గౌరవనీయమైన పరిష్కారం' సాధ్యమయ్యేదేమో. ఒప్పందం ఖరారుకు ఇంత సమయం కూడా పట్టేది కాదేమో. ప్రస్తుతం అస్సాం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాలు. ఆ రాష్ట్రాలకు చెందిన భూభాగాన్ని నాగాలాండ్‌కు ధారాదత్తం చేస్తారని ఏమాత్రం అనుమానాలు తలెత్తినా అక్కడ రాజకీయంగా తీవ్ర నష్టం చవిచూడాల్సివస్తుందని బీజేపీ అగ్ర నాయకత్వానికి తెలుసు. అందుకే కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఆర్‌ఎన్ రవికి, నాగా ప్రతినిధులకు మధ్య కొన్నాళ్లుగా సాగుతున్న చర్చల గురించి ఎవరూ నోరువిప్పలేదు. బ్రిటిష్ వలస పాలకుల హయాంలో రగుల్కొని స్వాతంత్ర్యానంతరం కూడా కొనసాగుతూ దశాబ్దాలుగా ఎంతో హింసను చవిచూసిన నాగాలాండ్ విషయంలో అన్ని పక్షాలూ పట్టువిడుపులతో వ్యవహరించాలి. ఎన్నికలు సజావుగా సాగడానికి నాగాలాండ్‌లోని పార్టీలనూ, సంస్థలనూ ఒప్పించేందుకు... అది సాధ్యపడకపోతే కొద్దికాలం వాటిని వాయిదా వేయడానికి కూడా కేంద్రం వెనకాడకూడదు. సమస్యపై ఒప్పందం కుదిరి, దానికి కొనసాగింపుగా చర్చలు సాగుతున్న ఈ దశలో ఎవరు మొండి పట్టుదలకు పోయినా సమస్య మళ్లీ మొదటికొచ్చిందని మరువకూడదు.



జాతులు, జాతుల ఉనికి పట్ల సున్నితంగా వ్యవహరించడం సమాజ శాంతికి అత్యంత అవశ్యం.

– జెన్ వెయిన్‌గార్టెన్, అమెరికన్ కాలమిస్టు

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు మాఘ మాసం, తిథి బ.పాడ్యమి సా.5.43 వరకు, తదుపరి విదియ, నక్షత్రం ఆశ్లేష సా.5.11 వరకు, తదుపరి మఖ, వర్జ్యం ఉ.6.38 నుంచి 9.08 వరకు దుర్ముహూర్తం ఉ.10.19 నుంచి 11.04 వరకు, తదుపరి ప.2.49 నుంచి 3.34 వరకు, అమృతఘడియలు ప.3.40 నుంచి 5.11 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.50
రాహుకాలం : ప.1.30 నుంచి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుంచి 7.30 వరకు

నమాజ్ వేళలు

ఫజర్ : 5.34
జొహర్ : 12.30
అసర్ : 4.35
మగ్రీబ్ : 6.11
ఇషా : 7.26

మంచుసీమలో మనువాద సెగ



మల్లెపల్లి లక్ష్మయ్య

నేపాల్ దేశ జనాభాలో దళితులు 13.6 శాతం. కానీ ఈ గణాంకాలు వాస్తవం కాదనీ, వారు అంతకన్నా ఎక్కువేననీ దళిత సంఘాల వాదన. భౌగోళిక ప్రాంతాల వారీగా, మదేశి (తరాయి) హిల్(కొండలు), మౌంటెన్స్(పర్వతాలు)లలో దళితులు విస్తరించి ఉన్నారు. భారతదేశానికి ఆనుకొని ఉన్న తరాయి ప్రాంతంలోనే వీరు అధికంగా నివసిస్తున్నట్టు లెక్కలు చెపుతున్నాయి. దళితుల్లో అక్షరాస్యత తక్కువ. జాతీయ సగటు అక్షరాస్యత 65.9 శాతం ఉండగా, దళితుల అక్షరాస్యత 52.40 శాతం.

మంచుకొండల మధ్య నేపాల్ ప్రజల జీవితం ప్రశాంతంగానే కనిపిస్తుంది దూరం నుంచి చూసేవారికి. కానీ పదేళ్ల క్రితం అక్కడ జరిగిన సాయుధ తిరుగుబాటు ఇంకో విషయం చెబుతుంది. నాటి నెత్తుటి వరదలను చూసిన వారికి ప్రజలెదుర్కొన్న అణచివేత, దోపిడీ, పీడనల తీవ్రత గుర్తుకు వస్తాయి. మావోయిస్టుల నాయకత్వంలో రాచరికానికి వ్యతిరేకంగా జరిగిన యుద్ధంలో పేద ప్రజల భాగస్వామ్యం చరిత్రాత్మకమైనది. అందులో దళితుల భాగస్వామ్యాన్ని ప్రత్యేకించి చెప్పుకోవాలి. ఆ సాయుధ తిరుగుబాటులో పాల్గొన్న దాదాపు 19 వేల మంది సైన్యంలో, 7వేలకు పైగా అంటరాని కులాల వారే. వీరిలో 1100 మంది ప్రాణాలు కోల్పోయారు. నిరాశ్రయులైనవారు, నేటికీ ఆచూకీ లేనివారు వందల మంది ఉన్నారు. 2006లో ముగిసిన ఆ ప్రజాయుద్ధంలో దళితుల పాత్ర ప్రముఖమైనది. ఆ యుద్ధంలో పాల్గొన్న దళితులందరూ మంచి సమాజం కోసం కలలుగన్నారు. అయితే యుద్ధం ముగిసినా నేటికీ స్థిరమైన రాజకీయ ప్రభుత్వం ఏర్పడలేదు. ఇంతటి స్తబ్దతలో కూడా నేపాలీలు రాజ్యాంగాన్ని రూపొందించుకోగలిగారు. వారం క్రితం గౌతమ బుద్ధుని జన్మస్థలి లుంబిని (నేపాల్) వెళ్లిన సందర్భంగా కొంతమంది దళిత మేధావులతో మాట్లాడినప్పుడు అనేక విషయాలు తెలిశాయి. కుల వివక్ష, అంటరానితనపు వికృత రూపాలు అర్థమయ్యాయి. లోకానికి తెలియని వివక్ష ఎన్నో రూపాలలో వేళ్లూనుకొని ఉంది. జనాభాలో దళితులు దాదాపు 15 శాతం. తరతరాలుగా ఎదుర్కొంటోన్న అణచివేత, దోపిడీ, వివక్ష, అంటరానితనం వారిచేత ఆయుధాలను పట్టించింది. చిన్న చిన్న పోరాటాల రూపంలో ప్రారంభమై, అంతిమంగా సాయుధ పోరాట రూపం దాల్చింది.

భారత్ నమూనాలోనే

నేపాల్ కుల సమాజం ఆవిర్భావానికీ, భారతదేశ కులాల పుట్టుకకూ దగ్గరి సంబంధం ఉంది. నేపాల్ భారతదేశానికి కొనసాగింపు, ఒక నమూనా మాత్రమే. మనుస్మృతిని ఇక్కడ తు.చ. తప్పకుండా అమలు చేశారు. బ్రాహ్మణ, చెత్రి(క్షత్రియ), నెవారి కులాలను జంధ్యం ధరించే ద్విజులుగాను; దాహం తీర్చుకోవడానికి నీరు కూడా పుచ్చుకోకూడని కులాలను నిమ్న కులాలుగా, ఆ తర్వాత అంటరాని కులాలుగా ప్రకటించారు. ఈ అంతరాలను చట్టబద్ధం చేస్తూ 1854లో అప్పటి ప్రధానమంత్రి జంగ్ బహదూర్ రాణా ఒక పౌర చట్టాన్ని తీసుకొచ్చారు. అలా మతపరంగా ఉన్న కుల కట్టుబాట్లు, చట్టబద్ధ రూపాన్ని తీసుకున్నాయి. ఆపై దాదాపు వందేళ్ల తర్వాత నేపాల్ దళిత ఉద్యమానికి రూపకల్పన జరిగింది. భారత దేశంలో రగిలిన దళిత చైతన్యం, అంబేడ్కర్ ఆలోచనా విధానం అక్కడి విద్యావంతులైన అతి కొద్దిమంది దళితులకు ఒక స్ఫూర్తి.

1946లో సర్బజిత్ బిశ్వకర్మ బిశ్వ సర్బజన సంఘ్‌ను, నేపాల్ సమాజ్ సుదార్ సంఘ్‌ను, సద్‌బిర్ బిశ్వకర్మ, సహర్షనాథ్ నాయకత్వంలో 1947లో మరొక సంఘాన్ని స్థాపించి కుల వివక్షకు సవాలు విసిరారు. 1950 సంవత్సరం వచ్చేనాటికల్లా నేపాల్ అంటరాని కులాల్లో చైతన్యం రగిలి, ప్రజాస్వామిక ఉద్యమానికి అంకురార్పణ జరిగింది. ఈ సంఘాల నాయకత్వంలో మొట్టమొదటిసారిగా 1952లో ఖట్మాండులోని పశుపతినాథ దేవాలయంలో దళితుల ప్రవేశం కోసం ఆందోళన జరిగింది. ఈ క్రమంలోనే మరిన్ని సంఘాలు, సంస్థలు ఈ ఉద్యమంలో చేరాయి.

ఆ సంస్థలలో సమాజ్ సుదార్ సంఘ్ నేపాల్ రాష్ట్రీయ దళిత్ జన బికాస్ పరిషత్‌గా పేరు మార్చుకున్నది. 1972లో మొదటి మహాసభ జరిపి దళితులకు రిజర్వేషన్లు అనే అంశంపై వాణిని వినిపించింది. 1990 నుంచి నేపాల్ దళితుల ఉద్యమం నూతన శకంలోకి అడుగుపెట్టింది. ఆ ప్రయాణమే 1996 నుంచి 2006 వరకు మావోయిస్టు ప్రజాయుద్ధంగా కొనసాగింది. మావోయిస్టులు బలంగా ఉన్న ప్రాంతంలో దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నించారనీ, కొన్ని ప్రాంతాల్లో భూములను కూడా దక్కించుకున్నారనీ నివేదికలున్నాయి. నేపాల్ అంతర్యుద్ధం ముగిసి, శాంతి ఒప్పందాలు జరిగి, రాజ్యాంగం ఏర్పాటయ్యే వరకు కూడా దళిత సంఘాలు, సంస్థలు, మేధావులు తమ హక్కుల కోసం కృషి చేశారు. దాని ఫలితంగానైతేనేమి, ప్రపంచ వ్యాప్తంగా, మరీ ముఖ్యంగా భారతదేశంలో అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో వల్లనైతేనేమి– నేపాల్ రాజ్యాంగంలో ప్రజాస్వామిక హక్కులు భాగమయ్యాయి. అప్పటి వరకు అధికారికంగా హిందూదేశంగా ఉన్న నేపాల్ లౌకికదేశమైంది. ఇది గొప్ప విజయం. ఈ విజయం వెనుక నేపాల్ దళిత జాతుల రక్తతర్పణం కూడా ఉన్నదన్న వాస్తవం విస్మరించలేనిది.

కొత్త రాజ్యాంగంతో ఊరట

నూతన రాజ్యాంగం కోసం 2007లో ప్రారంభమైన ప్రక్రియ 2015 వరకు సాగింది. 2015, సెప్టెంబర్ 20న నేపాల్ రాజ్యాంగం అధికారికంగా ఆవిర్భవించింది. దీనికి ఒక సుదీర్ఘ పీఠికను రాసుకున్నారు. స్వేచ్ఛగా పాలించుకునే స్వతంత్రదేశంగా నేపాల్ రూపొందుతుందనీ, అన్ని రకాల వివక్షలను నిర్మూలిస్తుందనీ, ప్రజాస్వామిక విలువలపై ఆధారపడి సోషలిజాన్ని నిర్మించుకునే కార్యక్రమానికి అంకితమవుతామనీ పీఠిక గర్వంగా ప్రకటించింది. ప్రజాస్వామ్య, రిపబ్లిక్, ఫెడరల్ విధానాల ద్వారా సుపరిపాలనను అందించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నది.

రాజ్యాంగంలోని మూడవ విభాగంలో ప్రాథమిక హక్కులను పొందుపరిచారు. గౌరవప్రదంగా జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వ హక్కు, సమాచార హక్కు, న్యాయాన్ని పొందే హక్కులతో పాటు అంటరానితనం, వివక్షను వ్యతిరేకించే హక్కులను ఇందులో పొందుపరిచారు. దళిత హక్కుల గురించి 40వ ఆర్టికల్ ప్రస్తావిస్తున్నది. విద్య, ఉద్యోగ సంబంధమైన అవకాశాలను కల్పించే నిబంధనలను కూడా ఇందులో చేర్చారు. భూమిలేని దళితులకు భూవసతి కల్పించే అంశానికి కూడా ఇందులో చోటు ఇచ్చారు. 40వ ఆర్టికల్‌ను ప్రాథమిక హక్కులలో భాగం చేయడం విశేషం. అయితే రాజ్యాంగం ఇచ్చేది హక్కులు మాత్రమే. వీటి అమలుకు మళ్లీ ప్రత్యేక చట్టాలు కావాలి. సామాజిక అసమానతల వికృత రూపాలను నిర్మూలించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి.

కొత్త కోణం



బుద్ధుని జన్మస్థలి లుంబిని

నేపాల్ దేశ జనాభాలో దళితులు 13.6 శాతం. కానీ ఈ గణాంకాలు వాస్తవం కాదనీ, వారు అంతకన్నా ఎక్కువేననీ దళిత సంఘాల వాదన. భౌగోళిక ప్రాంతాల వారీగా, మదేశి(తరాయి)హిల్(కొండలు), మౌంటెన్స్(పర్వతాలు)లలో దళితులు విస్తరించి ఉన్నారు. భారతదేశానికి ఆనుకొని ఉన్న తరాయి ప్రాంతంలోనే వీరు అధికంగా నివసిస్తున్నట్టు లెక్కలు చెపుతున్నాయి. దళితుల్లో అక్షరాస్యత తక్కువ. జాతీయ సగటు అక్షరాస్యత 65.9 శాతం ఉండగా, దళితుల అక్షరాస్యత 52.40 శాతం. పదవ తరగతి చేరుకున్న వాళ్లు 1.6 శాతం, డిగ్రీ చేసిన వాళ్లు 0.8 శాతం మాత్రమే. దళితుల్లో మరింత వెనుకబాటుతనానికీ, వివక్షకూ గురవుతున్న ముషాహర్, డోమ్ కులాల్లో అక్షరాస్యత 17 శాతమే. దళిత బాలబాలికల పట్ల ఉపాధ్యాయులు చూపిస్తున్న వివక్ష కూడా వీరిని విద్యకు దూరం చేస్తున్నది. ఇప్పటికీ దళిత బాలబాలికలను ప్రత్యేకంగా కూర్చోబెడుతున్న పరిస్థితి. నీటి కుండల నుంచి, కుళాయిల నుంచి నీటిని తాగే హక్కు దళితులకు లేదు. అదేవిధంగా పిల్లలను హీనంగా చూడడం, మాట్లాడడం వల్ల చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నట్టు లెక్కలు చెబుతున్నాయి.

యాభై శాతం దారిద్ర్య రేఖకు దిగువనే...

జీవనాధారమైన భూమి కూడా వీరికి చాలా తక్కువ. అరకొర భూమి కలిగిన వాళ్లను వదలిపెడితే దాదాపు 50 శాతానికిపైగా ఎటువంటి భూమీ దళితుల చేతిలో లేదని తేలింది. దానితో వీళ్లందరూ కూడా రోజు కూలీలుగా బతుకుతున్నారు. అంతే కాకుండా గల్ఫ్ దేశాలకు, ఇండియాకు కూలీలుగా వలసపోయి దుర్భర దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. దాదాపు దళితులంతా దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. ప్రతి అయిదుగురిలో ముగ్గురు కటిక దారిద్ర్యంలో, పౌష్టికాహార లోపంతో కుంగి కృశించి పోతున్నారు. కులవృత్తులకు ఆదరణలేక, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ప్రవేశం లేక ఉపాధి, ఉద్యోగం కరువైపోయాయి. ఇప్పటి వరకు ప్రభుత్వోద్యోగాల్లో రిజర్వేషన్లు లేకపోవడంతో. దీనితో ఆధిపత్య కులాలే నూటికి నూరు శాతం ఉద్యోగాలు అనుభవిస్తున్నారు. ఆరోగ్యరంగంలో కూడా దళితులు తీవ్రమైన అవస్థలు భరిస్తున్నారు. దళితులకు వైద్య సౌకర్యాలు అందించే సమయంలో కూడా అవమానాలు, వివక్షలు ఎదురవుతున్నాయి. మరుగుదొడ్ల లాంటి సౌకర్యాలు గగన కుసుమమే. భారతదేశంలో వలెనే దళిత మహిళలు మూడు రకాల వివక్షలకు గురవుతున్నారు. మహిళగా కుటుంబంలో, దళితురాలిగా, దళిత మహిళగా సమాజంలో వివక్షను, అణచివేతను భరిస్తున్నారు. ఇప్పటికీ దళితుల్లో ఉన్న పేదరికాన్ని ఆసరాచేసుకొని వీరిని సెక్సువర్కర్లుగా మారుస్తున్నారు. ఇతర దేశాలకు అక్రమ రవాణా చేస్తున్నారు.


మదేశి, తరాయి ప్రాంతంలోని దళితులు మరింత వివక్షకు గురవుతున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో గానీ హోటళ్లకు వెళితే, దళితులకు విడిగా గ్లాసులు, పళ్లాలు ఉంటాయి. బస్సుల్లో, ఆటోల్లో కూడా వీరికి అవమానాలే ఎదురవుతుంటాయి. వీళ్లు బస్సుల్లో ఎక్కి కూర్చుంటే ఆధిపత్య కులాల వాళ్లు వస్తే లేచి నిలబడాలి. లేదంటే దిగి వెళ్లిపోవాలి. ఒకవేళ ఎవరైనా ధైర్యంగా అలాగే కూర్చుంటే, ప్రాణం తీసేవరకు ఆధిపత్య కులాలు వెనకాడవు. కులాంతర వివాహాలు చేసుకున్న వాళ్లను ప్రాణాలతో వదిలిపెట్టరు. కానీ, 2015లో అమలులోనికి వచ్చిన రాజ్యాంగం దళితులకు కొంత ఊరట. ఈ రాజ్యాంగం సరిగా అమలు కావాలన్నా మళ్లీ దళితులు నూతన ఉద్యమాన్ని ప్రారంభించాల్సిందే. అందుకోసమే నేపాల్ దళితులు ప్రయత్నాలు ప్రారంభించారు. అందుకు బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆలోచనలను కరదీపికగా మార్చుకోవాలని చూస్తున్నారు. గౌతమ బుద్ధుని జన్మస్థలమైన లుంబినిలో అంబేడ్కర్ సోషల్ ఫౌండేషన్‌ను స్థాపించి, దాని నాయకత్వంలో దళితుల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని కల్పించి, రాజ్యాంగం ఆధారంగా అనేక అంశాలపై ప్రత్యేక చట్టాల కోసం పోరాడాలని భావిస్తున్నారు. ఆ విధంగా నేపాల్ దళిత రాజకీయ ఉద్యమంలో అంబేడ్కర్ సోషల్ ఫౌండేషన్ మైలురాయి అవుతుందని వారి విశ్వాసం.

వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు | 97055 66213

బువ్వపెట్టే రైతు నోట మట్టి!

లోకపు చూపుడు వేలుకి పచ్చలపొడి ఉంగరం రైతు! అతనేమైనా సెజ్జులకోసం కారుచౌకగా భూమిని, కరెంటుని, కన్సెషన్లనీ, కోట్లరూపాయల బేంకు రుణాలనీ అడిగేడా? తన కష్టానికి వెల కట్టమన్నాడు. తిండిగింజకి న్యాయం చేయమన్నాడు.

సందర్భం



అట్టాడ అప్పల్నాయుడు

"..పంట అమ్మదామంతే కొనీ వోళ్లు కనబడ్డంలేదు. అందికని పంటంతా కుప్పలు బోసి పొలానే వుంచీసినాను. దాన్నెంగింజలు పటుకొని గవర్మెంటు కొనుగోలు కేంద్రానికెళ్తే మిల్లర్లకి సూపించమంతన్రు. మిల్లర్లేమో తక్కువ ధరకి అడగతన్నారు".

– పడసాన అప్పలరాజు, తోనంగి గ్రామ రైతు.

'..మిల్లర్లు ఊరూరా దళారీలని పెట్టుకున్నారు. దళారీలు బస్తాకి అయిదుకేజీలు అదనం కొలుస్తారు. బస్తాకి 20 రూపాయలు కమీసనడుగుతారు. మద్దతుధర 1,400 నుండి 1,500 పైబడి బస్తా ధర ఉంటే మిల్లర్లేమో, రూ. 1,000 ఇవ్వడానికే గింజుకుంటన్నారు.''

– పాలవలస సంగంనాయుడు, రేగిడిమండలం.

ఇది ప్రతిపక్షనేత ఆరోపణకాదు. ఇది కొందరి శ్రీకాకుళం జిల్లా రైతుల వేదన. తెలుగునాట యింకెందరు రైతన్నల గుండెల్లో దిగులుగూళ్లు కట్టుకున్నయో చెప్పలేం. గత యేడాది యీ తేదీ నాటికి ఒక్క శ్రీకాకుళం జిల్లాలో ఎనిమిది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేయాల్సిన కొనుగోలు కేంద్రాలు అప్పటికి ఒక లక్ష ఇరవై మెట్రిక్ టన్నులు సేకరించారు. అదీ అధిక శాతం మిల్లర్లూ, దళారీలద్వారా సేకరించినవేనని కాస్తా ప్రభుత్వ లక్ష్యాల పరిజ్ఞానమున్న సింగుపురం గ్రామ రైతు దూసి శివప్రసాద్ లెక్కలు చూపేరు.

ఔను, యేటా యిదే అన్యాయం. ఏటా పంట రైతు కళ్లంలోకి వచ్చాక జరిగే దురంతమిది. మట్టినుండి మణిమయ ఖనులెన్నో అందించే రైతు నోట్లో మట్టి గొడుతున్నారు అధికార యంత్రాంగమూ, మిల్లర్లూ, దళారీలూ వారికి వత్తాసు పలికే అధికారపార్టీ నాయకులూ. రైతుకి మద్దతు ధర అందదు. రైతుకందాల్సిన మద్దతుధర, రవాణాఛార్జీలను మిల్లర్లు ప్రభుత్వం నుంచి వసూలు చేసుకుంటున్నారు. అంచేత యేటకేటా రైతు అప్పులపాలయి చిదిగిపోతున్నాడు.

ఇదీ విషాదం. ఇదీ రైతు దుస్థితి. ఇంట, పంటపొలాన తన రెక్కలకష్టం, అప్పోసప్పో చేసి మట్టిలో పోసిన కాసులూ కొరగానివైపోతే యెంత దుఖంగా వుంటుందో యెవ్వరాలోచించరు. ఎదిగొచ్చిన కొడుకు మరణానికి మించిన దుఃఖం తండ్రికింకేదీ వుండదంటారు గానీ, సంతానమంతా స్మశానానికి చేరిన దుఃఖంగా రైతు గుండెలు రోదిస్తున్నాయిపుడు. అది ఒంటరి దుఃఖం కాదు, సామూహిక దుఃఖం. సామూహిక దుఃఖం సామాజిక హెచ్చరిక.

నువ్వూ, నేనూ, అతనూ... అందరం ఒక ఉద్యోగిగా, ఒక వ్యాపారిగా, ఒక నేతగా, ఒక దూతగా, ఒక నటుడిగా, రకరకాలుగా మనమంతా కార్యాలయాల మీద, మార్కెట్‌మీద, దేశమ్మీద, అవతలి మనిషి మీద బతుకుతాం. కానీ, రైతు రుతువులా జీవిస్తాడు. ఆరు రుతువులతని బతుకులు. మట్టిబతుకనీ, మట్టిమనిషనీ అంటాం గానీ మనం మట్టి అనుకున్న దాంట్లోంచే



అతను మణిమయ ఖనులెన్నో తీసి లోకానికందిస్తాడు. వరుణుడ్ని పూజించి మట్టిని తడుపుతాడు. అగ్నిని ఆరాధించి అడవినీ, బీడుల్ని సేద్య సీమలను చేస్తాడు. పంచభూతాల్ని అభ్యర్థించి, అదుపుచేసీ మట్టిని మంత్రించుతాడు. అతని చేతిలో మట్టి పురుడు పోసుకుంటుంది.

బువ్వా, బుట్టా, మేడా, మిద్దే, పండూ, కాయా, పిల్లా, పిచుకా, వెండీ, బంగారం, వెలుగూ, లోకమంతటికీ చేర్చుతాడు. లోకపు చూపుడు వేలుకి పచ్చలపొడి ఉంగరం రైతు. అతనేమైనా సెజ్జులకోసం చవకమచ్చుగా భూమిని, కరెంటుని, కన్సెషన్లనీ, కోట్లరూపాయల బేంకు రుణాలనీ అడిగేడా? అతని కష్టానికి వెల కట్టమన్నాడు. తిండిగింజకి న్యాయం చేయమన్నాడు. పంటను పొడుచుకు తినే పక్షులు తమ చిన్ని గొంతుకు సరిపడా గింజల్నే పొడిచి వొదిలేస్తాయిగానీ మార్కెట్, మార్కెట్ యార్డ్ అధికార్లు, దళారులూ పొల్లుగింజ కూడా మిగల్చకుండా పొడుచుకు తినేస్తున్నారు. ఎరువులూ, విత్తనాలూ, పురుగుల మందులూ అమ్ముకునే వాళ్లు కోట్లు గడిస్తుంటే.. ఆ వ్యాపారాలకన్నిటికీ ఆధారమయిన అమాయక రైతు పురుగులమందు తాగి చస్తున్నాడు.

ప్రపంచంలో సాటిలేని రాజధానిని కడతానంటాడొక నేత. బంగారపు నేల చేస్తానంటాడొక నేత. రాజధాని కోసం, అక్కరకు రాని పరిశ్రమల కోసం, అవసరం లేని రోడ్లకోసం, విధ్వంసకర సెజ్‌ల కోసం నేల తల్లిని బలి పెడతారు. ఈ నేతలు కూడా రైతు పుత్రులే. గానీ రైతు మనస్తత్వానికి, రైతు శ్రమతత్వానికి దూరమైన వారు. రైతు బతుకుని మరచినవారు. ఓట్లనాడు తప్పా మరెన్నడూ రైతు భుజమ్మీద చేయి వేయనివారు. లోకంలోని సకలజీవులూ సేద్యం నుంచి వివిధ వృత్తుల్లోకి మళ్లినవారే. అందరికీ ఆహారం అందించే రైతు నోట్లో మట్టి కొడితే... దేశం మట్టి గొట్టుకుపోతుంది.

నా చిన్నపుడు మా మేనమామ ఒక కథ చెప్పేవాడు పండగొస్తంది, పండగొస్తంది... యేటిజేద్దుం, యేటిజేద్దుం అని చిటికెన వేలు ప్రశ్నించిందట. అప్పు చేద్దుం, అప్పు చేద్దుమని ఉంగరం వేలు సూచించిందట. ఔనందట మధ్యవేలు. అప్పుచేస్తే యెలాగ తీరస్తామని చూపుడు వేలు ప్రశ్నించిందట. ఎగమెడ్డేద్దాం, యెగమెడ్డేద్దాం అని బొటనవేలు ఊపిందట. సంక్రాంతి రోజుల్లో ఒకసారి తన అయిదువేళ్లతో చూపించి యీ చిన్న కథను నాకు వినిపించేడు. అప్పటికి నాకు పండగలు తెలుసేమో గానీ, దండగయిన బతుకులు తెలీవు! దండగయిన బతుకులు దండు గడితేనో..? భూమిని తలకిందులు చేసి బువ్వను పండించే రైతు పాలననూ తలకిందులు చేయడా..?

వ్యాసకర్త అధ్యక్షుడు, ఉత్తరాంధ్ర రచయితలు, కళాకారుల వేదిక | 94400 31961

కొత్త ఉపద్రవం

బతికున్నవారు బుద్ధిగా, బాధ్యతగా 'చావడం' ఎంత ముఖ్యమో, ఎంత తప్పనిసరో ప్రచారం చేసే ఉద్యమాలు రావచ్చు. స్వచ్ఛందంగా చచ్చిపోయేవారికి ప్రభుత్వాలు తాయిలాలు ప్రకటించవచ్చు.



గొల్లపూడి మారుతీరావు

దావోస్‌లో జరుగుతున్న సర్వదేశ సమ్మేళనంలో సత్య నాదెళ్ల ప్రసంగిస్తూ కొద్దికాలంలో మానవుడు 140 సంవత్సరాలు జీవించబోతున్నాడని సోదాహరణంగా వక్కాణించారు. ఇది మానవాళి మీద పెద్ద గొడ్డలిపెట్టు.

మా చిన్నతనంలో ఏదైనా అనర్థం జరిగినప్పుడు మా నాయనమ్మ అంటూండేది: 'ఈ ఘోరాలు చూడటానికా నేను ఇంకా బతికి ఉన్నాను. నన్ను త్వరగా తీసుకుపో దేవుడా!' అని.


ఇది తేలికగా 70 సంవత్సరాల కిందటిమాట. ఇప్పటి మనుషులు 140 ఏళ్లు బతకబోతున్నారు. రోజుకి లక్షల గాలన్ల చమురును తవ్వుకుంటున్న నేపథ్యంలో భూమిలో చమురు నిల్వలు మరో 22 సంవత్సరాలలో పూర్తిగా నిండుకుంటున్నాయి. మనం ఇప్పుడే తాగే మంచినీళ్లని కొనుక్కుంటున్నాం. అచిరకాలంలో పీల్చే గాలిని కొనుక్కోవలసిన రోజులు వస్తాయని ఒక శాస్త్రజ్ఞుడు అన్నాడు. 70 సంవత్సరాల తర్వాత ఇప్పటిలాగ విరివిగా వాడుకోడానికి నీరు దొరకదు. స్నానానికి బదులు రసాయనాలతో ఒళ్లు శుభ్రం చేసుకునే ప్రత్యామ్నాయ ధోరణులు వస్తాయన్నారు. ధృవాలలో మంచు కరిగిపోతోంది. ఈ సీజనులోనే ఒక హరియాణా రాష్ట్రమంత మంచు శకలం కరిగి సముద్రంలోకి దూసుకువచ్చిందట. ఇది ఒక పార్శ్వం.

ఈ మధ్య అమెరికాలో ఉద్యోగం చెయ్యని పిల్లలు లేని కుటుంబాలు లేవు. లక్షల ఆస్తి ఉన్న, పోస్టు మాస్టర్‌గా రిటైరయి పెన్షన్ తీసుకుంటున్న ఒకాయన తమ కూతురు అమెరికాలో 40 ఏళ్లుగా ఉంటూ చుట్టపుచూపుగా వచ్చిపోతూంటే– ఆయన వృద్ధాశ్రమంలో కాలం చేశారు. ఒక దశలో సంపాదనకి విలువ పోయి, జీవితం యాంత్రికమై, తమ పిల్లలు–బంధువులకీ, భాషకీ, భారతీయ జీవన విధానానికీ దూరమై బతుకుతూంటే– నిస్సహాయంగా ఆత్మవంచన చేసుకుంటున్నారు. ఇది మరొక పార్శ్వం.

ఈ దేశంలో సుప్రీంకోర్టు తీర్పులనే ఖాతరు చేయకుండా–ఓ సినీమాలో లేని అభ్యంతరాలని, లేవని నిరూపించినా–మారణహోమాన్ని సృష్టించే గూండాలు, వారి అకృత్యాలకు భయపడి, సుప్రీంకోర్టు అదిలించినా చేష్టలుడిగిన రాష్ట్ర ప్రభుత్వాలు, పరీక్షలు వాయిదా కోసం హత్య అవసరమని భావించే హింసాత్మకమైన 'ఆలోచన'లకి పసితనంలోనే పునాదులు పడుతున్న విష సంస్కృతి, చదువుకోలేదని గదమాయించిన టీచర్ని కాల్చి చంపిన విద్యార్థి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రతీ దశలోనూ కోట్లు నొల్లుకునే 'నీచపు' ఆఫీసర్ల ఉద్యోగుల వీర విహారం– ఇది మరొక పార్శ్వం.

సరే. 140 సంవత్సరాల తర్వాత ఏమవుతుంది? ప్రతీ పౌరుడికీ కనీసం రెండు హత్యలు– సజావయిన కారణాలకు చేసుకునే రాయితీని ప్రభుత్వం కలిగించవచ్చు. లల్లూ వంటి మహా నాయకుల ఆరో తరం మునిమనుమడు– ప్రతీ మనిషీ తన జీవితంలో 570 టన్నుల గడ్డి తినే అనుమతిని కల్పించవచ్చు. ప్రతి పౌరుడూ విధిగా మోసుకుతిరిగే ఆక్సిజన్ సిలిండర్ల దొంగతనం చేసి అమ్ముకునే వ్యాపారాలు దావూద్ ఇబ్రహీం ఏడో తరం వారసుడు ప్రారంభించవచ్చు. ఏ భక్తుడయినా తన జీవితకాలంలో తనకు నచ్చిన మూడు క్షేత్రాలలో క్షుద్ర పూజలు చేసుకునే అవకాశాన్ని కల్పించవచ్చు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు–సాలీనా కనీసం 120 కోట్లు భక్షించవచ్చునని అనుమతిని ఇవ్వవచ్చు.

జీవన కాలమ్



తన ఆరో తరం ముని మనుమడు చదువుతో హింసిస్తున్న బడిపంతుల్ని క్లాసులో బాంబు పెట్టాలనుకుంటున్నట్టు 120 ఏళ్ల ముత్తాతకి తెలిస్తే– రెండు హత్యలకు రాయితీ ఉన్న ఈ మనుమడు– తాతని పొడిచి చంపవచ్చు. గూండాలు నాయకులవొచ్చు. హంతకులు ప్రవచనాలు చెప్పవచ్చు. సెక్స్ కథలు పాఠ్య పుస్తకాలలోనే చోటు చేసుకోవచ్చు.

సాయంకాలం పార్కుల్లో కనిపించే ముసిలి గుంపుల లక్ష్యం 'ఆరోగ్యం' కాదు– ఇంట్లో వారి చాదస్తాన్ని భరించలేని పిల్లలు, కోడళ్లూ కనీసం ఆ రెండు గంటలు విశ్రాంతికి వాళ్లకి కార్లిచ్చి తగలెయ్యడం. మరి 80, 100, 120, 130 సంవత్సరాల ముసిలి వొగ్గుల మాటేమిటి? వృద్ధాశ్రమాలు మాత్రమే కాక, ముసిలి వారి 'చాదస్త' విముక్తి ఆశ్రయాలు కల్పిస్తారేమో!

ఇర్విన్ షా అనే ఆయన 'బరీ ది డెడ్' (Bury the Dead) అనే నాటిక రాశాడు. చచ్చిపోయినవాళ్లు చచ్చినట్టు సమాధుల్లో ఉండక లేచి నిలబడ్డారు. ఎంత పెద్ద విపత్తు? ఎవరి బంధువులు వారి దగ్గరికి వచ్చి 'చచ్చిన వారు చచ్చినట్టు' ఉండటం ఎంత అవసరమో నచ్చచెప్తారు. ఈ ఇబ్బంది ఇప్పుడు బతికున్నవారికి రాబోతోంది. బతికున్నవారు బుద్ధిగా, బాధ్యతగా 'చావడం' ఎంత ముఖ్యమో, ఎంత తప్పనిసరో ప్రచారం చేసే ఉద్యమాలు రావచ్చు. స్వచ్ఛందంగా చచ్చిపోయే వారికి ప్రభుత్వాలు తాయిలాలు ప్రకటించవచ్చు. ఇందులో మళ్లీ దొంగదారిన అనుమతులు తెచ్చుకుని బతి కేస్తున్నవారూ, లంచాలిచ్చి బతికేసేవారు...

'అయ్యో దేవుడా! నన్ను ఎప్పుడు తీసుకుపోతావు!' అని మా నాయనమ్మలాగా ప్రాధేయపడే రోజులు ముందున్నాయి.

కోయంబత్తూరులో చందమామ



న్యూయార్క్‌లో...



జకార్తాలో చంద్రగ్రహణం ఇలా..



హాంకాంగ్‌లో సాయంత్రంవేళ టెలిస్కోప్‌తో సూపర్‌మూన్‌ను వీక్షిస్తున్న దృశ్యం



కనువిందు చేసిన జాబిల్లి

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా సూపర్ బ్లూ బ్లడ్‌మూన్ బుధవారం కనువిందు చేసింది. అమెరికాతోపాటు ఆస్ట్రేలియా, పలు ఆసియా దేశాలు, రష్యాలోని కొన్ని భాగాల్లో కోట్లాది మంది ప్రజలు ఈ ఖగోళ అద్భుతాన్ని ఉత్సాహంగా వీక్షించారు. కాలిఫోర్నియాతోపాటు పశ్చిమ కెనడాలోని ప్రజలు చంద్ర గ్రహణాన్ని పూర్తిగా చూశారని నాసా వెల్లడించింది. దక్షిణ అమెరికా ఖండం, పశ్చిమ యూరప్‌తోపాటు ఆఫ్రికాలోని చాలా దేశాల్లో సూపర్ బ్లూ బ్లడ్ మూన్ కనిపించలేదు. ఇటు భారత్‌లోనూ అనేక మంది ప్రజలు చంద్రగ్రహణాన్ని మరింత స్పష్టంగా వీక్షించేందుకు వివిధ నగరాల్లోని నక్షత్రశాలలకు క్యూ కట్టారు. ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద వేలాది మంది విద్యార్థులు ఖగోళ వింతను చూసేందుకు గుమిగూడారు. దక్షిణ భారతంలోని పలు నగరాల్లోనూ ప్రజలు ఖగోళ వింతను ఆసక్తిగా తిలకించారు. పౌర్ణమినాడు చంద్రుడు భూమికి అత్యంత దగ్గరగా వచ్చినప్పుడు సూపర్‌మూన్ అంటారు. అలాగే ఒకే నెలలో రెండుసార్లు పౌర్ణమి వస్తే దానిని బ్లూ మూన్ అంటారు. చంద్రగ్రహణం నాడు ముదురుఎరుపు రంగులో కనిపించే చంద్రుడిని బ్లడ్‌మూన్ అంటారు. బుధవారం ఈ మూడు ఏకకాలంలో ఆవిష్కృతమయ్యాయి.

ఆరెస్సెస్‌లో మహిళా నేతలేరి?



షిల్లాంగ్‌లో వృద్ధురాలిని పలకరిస్తున్న రాహుల్

షిల్లాంగ్: ఆరెస్సెస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్)లో మహిళలకు ప్రాధాన్యం ఉండదనీ, అందులో నాయకత్వ స్థానాల్లో స్త్రీలు లేనే లేరని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. ఈశాన్య రాష్ట్రం మేఘాలయలో ఈ నెల 27న శాసన సభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా ప్రస్తుతం రాహుల్ అక్కడ ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం ఓ చోట ఆయన మాట్లాడుతూ 'ఆరెస్సెస్‌లో ఎన్ని నాయకత్వ స్థానాల్లో మహిళలు ఉన్నారో మీలో ఎవరికైనా తెలుసా? సున్నా' అన్ని అన్నారు. 'మీరెప్పుడైనా మహాత్మా గాంధీ ఫొటో చూస్తే ఆయన చుట్టూ మహిళలు కనిపిస్తారు. కానీ మోహన్ భాగవత్ ఫొటోను ఎప్పుడైనా చూశారా? ఆయన ఒంటిరిగా లేదా చుట్టూ పురుషులతోనే ఉంటారు. ఆయన చుట్టూ మహిళలు ఎప్పుడూ ఉండరు' అని రాహుల్ పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఇంకా 'సూటు–బూటు' మనిషిలానే వ్యవహరిస్తున్నారనీ, ఆయన చుట్టూ ఎప్పుడు వివిధ కంపెనీల ప్రతినిధులే ఉంటారు తప్ప పేదలతో మోదీ మాట్లాడరని రాహుల్ మరోసారి దుయ్యబట్టారు.

రైతులపై 'మమత' చూపారు!

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం 2018–19 వార్షిక బడ్జెట్‌లో పలు రైతు అనుకూల చర్యలను ప్రకటించింది. రైతులకు పింఛన్లు, రుణ ఊబిలో చిక్కుకున్న వారికి సాయపడేందుకు కార్పస్ ఫండ్ ఏర్పాటును ప్రకటించింది. రైతుల భూములపై మ్యుటేషన్ ఫీజు, గ్రీన్‌టీ ఆకులపై సెస్సు, వ్యవసాయ పన్నును మినహాయించింది. గ్రామీణ ప్రాంతాల్లో స్టాంప్‌డ్యూటీని గణనీయంగా తగ్గించింది. దివ్యాంగుల పింఛను నెలకు రూ.750 నుంచి రూ.1,000కి పెంచింది. మహిళల కోసం రూ.1,500 కోట్లతో కన్యశ్రీ, రూపశ్రీ పథకాలను ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థికమంత్రి అమిత్ మిత్రా బుధవారం అసెంబ్లీలో రూ.2,14,958 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

జస్టిస్ శుక్లా తొలగింపునకే సీజేఐ నిర్ణయం



న్యూఢిల్లీ: మెడికల్ కళాశాల ప్రవేశాలకు సంబంధించి అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించిన అలహాబాద్ హైకోర్టు జడ్జి ఎస్ఎన్ శుక్లా తొలగింపునకు రంగం సిద్ధమైంది. ఆయన్ని తొలగించడానికి సిఫార్సు చేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నిర్ణయించారు. ఈ మేరకు ఆయన నేడోరేపో రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్సు లేఖ రాసే అవకాశాలున్నాయి. జస్టిస్ శుక్లాపై వచ్చిన ఆరోపణలు.. ఆయన తొలగింపు ప్రక్రియను ప్రారంభించేంత తీవ్రమైనవని ముగ్గురు జడ్జీలతో కూడిన కమిటీ నిర్ధారించింది. ఈ కమిటీ నివేదిక సమర్పించిన తరువాత.. రాజీనామా చేయాలని లేదా స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవాలని జస్టిస్ శుక్లాకు సీజేఐ సలహా ఇచ్చారు. అందుకు శుక్లా నిరాకరించడంతో ఆయనకు ఎలాంటి కేసు విచారణ బాధ్యతలు అప్పగించొద్దని అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సీజేఐ ఆదేశించారు. దీంతో జస్టిస్ శుక్లా దీర్ఘకాల సెలవుపై వెళ్లారు.

బీఎస్ఎఫ్‌కు మరో ఆరు బెటాలియన్లు

న్యూఢిల్లీ: పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న సరిహద్దు భద్రతా దళం(బీఎస్ఎఫ్) కొత్తగా ఆరు బెటాలియన్‌లు ఏర్పాటు చేయనుంది. వీటికి 7 వేల మంది సిబ్బందిని కేటాయిస్తూ కేంద్రం ఆమోదం తెలిపింది. అలాగే బీఎస్ఎఫ్‌కు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ రూ.2,090.94 కోట్లు మంజూరు చేసింది. ఏడాదిలోగా కొత్త బలగాలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆరు కొత్త బెటాలియన్ల ఏర్పాటుకు సత్వరమే చర్యలు చేపట్టాలని హోం శాఖ జనవరి 19నే బీఎస్ఎఫ్ ప్రధాన కార్యాలయానికి ఆదేశాలు జారీచేసినట్లు తెలిసింది. ఇందులో నాలుగింటిని పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కాపలాకు వినియోగించుకుంటారు. రెండింటిని ఆ బలగాలకు ప్రత్యామ్నాయంగా ఎల్లవేళలా సిద్ధంగా ఉంచుతారు.

షారూక్ ఖాన్ ఫాంహౌస్ అటాచ్



ముంబై: మహారాష్ట్ర అలీబాగ్‌లో ప్రముఖ బాలీవుడ్ నటుడు షారూక్ ఖాన్ పేరిట ఉన్న ఫాంహౌస్‌ను ఆదాయ పన్ను శాఖ తాత్కాలికంగా అటాచ్‌చేసింది. వ్యవసాయం కోసం అనుమతి తీసుకున్న భూమిలో నిబంధనలు ఉల్లంఘించి విలాసవంతమైన ఫాంహౌస్‌ను నిర్మించారని ఆరోపించింది. షారూక్ ఐటీ శాఖకు 90 రోజుల్లోగా వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ఇదే వ్యవహారంలో రాయ్‌గడ్ జిల్లా కలెక్టర్ కూడా షారూక్‌కు నోటీసులు పంపారు. షారూక్ బంధువులు డైరెక్టర్లుగా ఉన్న కంపెనీ దెజావు ఫార్మ్స్ వ్యవసాయ కార్యకలాపాలకు 19,960 చ.మీ. భూమిని కొనుగోలు చేసింది. కానీ ఆ స్థలంలో పెద్ద భవంతి, ఈత కొలను, హెలిప్యాడ్‌లను నిర్మించారు. ఇలా చేయడం నిబంధనలకు విరుద్ధమని, అందుకే షారూక్‌కు నోటీసులు పంపామని ఓ అధికారి తెలిపారు.

బ్రిటన్‌లో వీసాలపై భారతీయుల నిరసన

లండన్: బ్రిటన్‌లో వీసా విధానాలపై భారత వృత్తినిపుణులు నిరసనకు దిగారు. ఇందుకు ప్రధాని థెరిసా మే అధికారిక నివాసముండే డౌనింగ్ స్ట్రీట్‌నే వేదికగా ఎంచుకున్నారు. ప్రభుత్వ విధానాలు అమానవీయం, అన్యాయమని వారు విమర్శించారు. భారత వృత్తి నిపుణులతో పాటు ఇతర దేశాలకు చెందిన డాక్టర్లు, ఇంజినీర్లు, ఐటీ ప్రొఫెషనల్స్, ఉపాధ్యాయులు లాంటి వలసదారులు కూడా బుధవారం జరిగిన ఆందోళనలో పాల్గొన్నారు. యూకే ప్రభుత్వ వీసా విధానాలను కోర్టులో సవాలుచేయడానికి 25 వేల పౌండ్లను సేకరించారు. యూకే హోం శాఖ అవలంబిస్తున్న విధానాల వల్ల తాము చాలా నష్టపోతున్నామని వృత్తినిపుణులు, వలసదారులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో శాశ్వత నివాసానికి వీలు కల్పించే 'ఇన్‌డెఫినిట్ లీవ్ టు రిమేన్'(ఐఎల్ఆర్) దరఖాస్తులను హోం శాఖ తిరస్కరించడం లేదా వాయిదా వేయడానికి వ్యతిరేకంగానే తాజా ఆందోళన చేపట్టారు. నేరస్తులు, పన్ను ఎగవేతదారులను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన చట్టంలోని నిబంధనల ఆధారంగా తమ దరఖాస్తులను నిలిపివేస్తున్నారని ఆరోపించారు.

ఇంజినీరింగ్ బోధనకు ఐఐటీ పట్టభద్రులు



న్యూఢిల్లీ: వెనుకబడిన ప్రాంతాల్లోని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులకు బోధించేందుకు ఎన్ఐటీ, ఐఐటీలకు చెందిన 1225 మంది పట్టభద్రులను ఎంపికచేసినట్లు కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ తెలిపారు. వీరంతా 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఉన్న 53 ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలల్లో మూడేళ్లపాటు బోధన చేస్తారని వెల్లడించారు. తమ మంత్రిత్వ శాఖ ఇచ్చిన పిలుపుమేరకు ఐఐటీలు, ఎన్ఐటీల్లోని 5వేల మంది ఎంటెక్, పీహెచ్‌డీ పట్టభద్రులు స్పందించారని, వీరి నుంచి 1,225 మందిని ఎంపిక చేశామని చెప్పారు. వీరికి నెలకు రూ.70వేలు వేతనంగా చెల్లిస్తామన్నారు. అర్హులైన అధ్యాపకులు దొరక్కపోవటంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ఈ కళాశాలల్లోని 60% బోధనా సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అమెరికా కోసం కలసి పనిచేద్దాం

రాజకీయ, వ్యక్తిగత విభేదాలను పక్కనపెడదాం

- తొలి 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగంలో ట్రంప్ పిలుపు
- స్వాప్నికులకు అనుకూలంగా నిబంధనల సడలింపునకు నిర్ణయం
- 'నాలుగు స్తంభాల' వీసా విధానం ప్రతిపాదన
- చైనా, రష్యాలు సవాల్ విసురుతున్నాయ్..
- ప్రత్యేక ఆహ్వానితురాలిగా హాజరైన సునయన



'స్టేట్ ఆఫ్ ది యూనియన్'లో ప్రసంగిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్



ట్రంప్ ప్రసంగ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా తులసీ గబార్డ్, కెవిన్ యోడర్‌లతో సునయన (మధ్యలో)

వాషింగ్టన్: అమెరికా ప్రయోజనాలు, ఆర్థిక వ్యవస్థ, విలువలను చైనా, రష్యా వంటి దేశాలు సవాల్ చేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (71) పేర్కొన్నారు. ఇందుకోసం దేశ రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. స్వాప్నికులకు మేలుచేయడంతో పాటు, వలస విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అధ్యక్ష పగ్గాలు చేపట్టాక తొలిసారి స్టేట్ ఆఫ్ యూనియన్‌ను ఉద్దేశించి బుధవారం తెల్లవారుజామున (భారత కాలమానం ప్రకారం) ఆయన ప్రసంగించారు. 80 నిమిషాలసేపు కొనసాగిన ఈ ప్రసంగంలో 'అమెరికా ఫస్ట్' నినాదం, నాలుగు స్తంభాల వలస విధానం, నైపుణ్యాధారిత వలసలు (భారత్ వంటి దేశాల నిపుణులకు మేలుచేసే) ఏడాది పాలనలో ఆర్థిక విజయాలు, స్టాక్‌మార్కెట్ వృద్ధి, నిరుద్యోగం తగ్గటం వంటి విజయాలనూ పేర్కొన్నారు. దేశ స్థితిగతులు, తన విజయాలు, ప్రణాళికలను కాంగ్రెస్ ఉభయసభలకు దేశాధ్యక్షుడు వివరించేదే ఈ 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగం.

విభేదాలను పక్కనపెట్టి

'మనమంతా రాజకీయాలకు అతీతంగా ఏకమై దేశానికి మేలు చేసే లక్ష్యంతో ముందుకెళ్లాలి' అని ట్రంప్ డెమొక్రాట్, రిపబ్లికన్ సభ్యులకు పిలుపునిచ్చారు. 'మన పౌరులను వర్ణం, మతం, జాతితో సంబంధం లేకుండా కాపాడాలనేదే నా అభిప్రాయం. అమెరికన్లు తమ దేశాన్ని ప్రేమిస్తారు. వారికి ప్రేమను పంచే ప్రభుత్వాలనే కోరుకుంటారు' అని ట్రంప్ పేర్కొన్నారు. 'ఇది నవ అమెరికా క్షణం. అమెరికా కలలో జీవించాలనుకునే వారికి ఇంతకన్నా గొప్ప అవకాశం ఉండదు' అని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా పనిచేయటం వ్యాపారాన్ని నడిపినట్లు కాదని అర్థమైందని.. ప్రభుత్వం నడిపేందుకు హృదయంతో పనిచేయాల్సి ఉంటుందని ఈ ఏడాదిలో తెలుసుకున్నానన్నారు. అమెరికాలోని వివాదాస్పద గ్వాంటనమో జైలును మూసివేయటం లేదని ట్రంప్ తెలిపారు. దీనికి సంబంధించిన ఆదేశాలపై సమావేశానికి ముందే ట్రంప్ సంతకం చేశారు.

నాలుగు స్తంభాల విధానం

18లక్షల మంది స్వాప్నికులకు లబ్ధిచేకూర్చటం, వలసల విధానంలో సంస్కరణలకోసం నాలుగు స్తంభాల విధానాన్ని ట్రంప్ ప్రతిపాదించారు. 'మన ప్రణాళిక ప్రకారం, విద్య, పనికి సంబంధించిన నిబంధనలకు సరిపోతారో, నీతివంతమైన ప్రవర్తనను కనబరుస్తారో వారు అమెరికా పూర్తిస్థాయి పౌరులుగా ఉండేందుకు అనుమతి పొందుతారు' అని మొదటి స్తంభాన్ని వివరించారు. ఇది స్వాప్నికులకు మేలుచేసే నిర్ణయంగా భావిస్తున్నారు. మెక్సికో సరిహద్దుల్లో గోడ నిర్మించటమే రెండో స్తంభం. ట్రంప్ మొదట్నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న లాటరీ వీసా విధానాన్ని రద్దుచేయటమే మూడో పిల్లర్ ఉద్దేశం. గొలుసుకట్టు వీసాల విధానానికి చరమగీతం పాడటమే నాలుగో పిల్లర్. అమెరికా పౌరసత్వం పొందిన వ్యక్తి ఎందరైనా తన బంధువులు, కావాల్సిన వారిని అమెరికాకు తీసుకొచ్చి ఉపాధి కల్పించటమే ఈ వీసా విధానం.

నిరుద్యోగం తగ్గింది

దేశంలో 45 ఏళ్ల అత్యల్ప స్థాయికి నిరుద్యోగం చేరుకుందని ఆయన పేర్కొన్నారు. చిరు వ్యాపారుల విశ్వాసం అపరిమితంగా పెరిగిందన్నారు. స్టాక్ మార్కెట్ రికార్డులను బద్దలు చేస్తూ దూసుకెళ్తోందన్నారు. వ్యాపార పన్నురేటును 35 శాతం నుంచి 21 శాతానికి తగ్గించటం పెద్ద పన్నుల సంస్కరణన్నారు.

ఉత్తరకొరియాకు హెచ్చరిక

ఉత్తరకొరియా నిర్లక్ష్యపూరిత ధోరణిపై ట్రంప్ తన ప్రసంగంలో మండిపడ్డారు. అణు క్షిపణులను పరీక్షించటం ద్వారా అమెరికా నగరాలను బెదిరించాలని చూస్తోందన్నారు. గత ప్రభుత్వాలు అమెరికాను ప్రమాదకర స్థితిలోకి నెట్టేలా చేసిన తప్పులను తను చేయబోనని స్పష్టం చేశారు. 'అంతర్గతంగా అమెరికా బలాన్ని, విశ్వాసాన్ని పునర్నిర్మిస్తున్నాం. విదేశీగడ్డపైనా మన బలాన్ని పెంచుకునే ప్రయత్నాల్లో ఉన్నాం. ప్రపంచవ్యాప్తంగా విలువల్లేని కొన్ని దేశాలు, ఉగ్రవాద సంస్థలు, చైనా, రష్యా వంటి శత్రుదేశాలు మన ప్రయోజనాలు, ఆర్థిక వ్యవస్థ, విలువలకు సవాల్ విసురుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో మనం బలహీనంగా ఉంటే ముందడుగు వేయలేం' అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రథమ మహిళ మెలానియా ట్రంప్, ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, ట్రంప్ కేబినెట్ సభ్యులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, గతేడాది అమెరికన్ కాల్పుల్లో మృతిచెందిన భారతీయుడు శ్రీనివాస్ కూచిభొట్ల భార్య సునయన కూడా ఈ ప్రసంగానికి ఆహ్వానితురాలిగా హాజరయ్యారు.

ట్రంప్ స్వీయ కరతాళాలు

వివాదాస్పద వ్యాఖ్యలకు, వింత హావభావాలకు పేరుగాంచిన ట్రంప్ 'స్టేట్ ఆఫ్ ది యూనియన్' ప్రసంగం సమయంలోనూ వింతగా వ్యవహరించారు. ప్రసంగిస్తూ మధ్యలో తన వ్యాఖ్యలకు ప్రశంసగా తనకు తానే చప్పట్లు కొట్టుకుంటూ ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచింది. దీనిపై సోషల్ మీడియాలో భారీగా స్పందనలు వచ్చాయి. చాలా మంది ప్రజలు ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు.



ముంబై దగ్గర్లోని మజ్‌గావ్ డాక్ వద్ద జలాంతర్గామి కరంజ్

కరంజ్ జలప్రవేశం

ముంబై: భారత నావికాదళంలో స్కార్పిన్ శ్రేణికి చెందిన మూడో అత్యాధునిక జలాంతర్గామి ఐఎన్ఎస్ కరంజ్ జలప్రవేశం చేసింది. నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లాంబా భార్య రీనా లాంబా బుధవారం నాడిక్కడ ఐఎన్ఎస్ కరంజ్‌ను ప్రారంభించారు. ఫ్రెంచ్ నౌకా తయారీ సంస్థ డీసీఎన్ఎస్ భాగస్వామ్యంతో స్కార్పిన్ జలాంతర్గాముల్ని ముంబైలోని మజ్‌గావ్ డాక్ లిమిటెడ్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఐఎన్ఎస్ కరంజ్‌తో నేవీలో మూడు స్కార్పిన్ శ్రేణి జలాంతర్గాములను ప్రవేశపెట్టినట్లయింది. అనంతరం లాంబా మీడియాతో మాట్లాడుతూ.. ఏడాది పాటు పరీక్షించిన తర్వాతే కరంజ్‌ను విధుల్లోకి తీసుకుంటామని తెలిపారు. ఛత్రపతి శివాజీ నావికాదళం ఆధీనంలోని కరంజా ద్వీపం పేరు మీదుగా ఈ జలాంతర్గామికి ఐఎన్ఎస్ కరంజ్‌గా నామకరణం చేశామన్నారు. విధుల నుంచి తప్పించిన యుద్ధనౌక ఐఎన్ఎస్ విరాట్‌ను వైజాగ్‌లో మ్యూజియంగా మార్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రతిపాదన వచ్చిందని, దీనిపై పూర్తిస్థాయి నివేదిక అందితే విరాట్‌ను అప్పగించే విషయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

కాస్‌గంజ్ అల్లర్ల ప్రధాన నిందితుడి అరెస్టు

లక్నో: ఉత్తరప్రదేశ్‌లోని కాస్‌గంజ్‌లో జరిగిన చందన్ గుప్తా హత్యకేసులో ప్రధాన నిందితుడు సలీమ్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. గతవారం మత ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాస్‌గంజ్ మత ఘర్షణలపై ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర హోం శాఖకు పూర్తిస్థాయి నివేదికను అందజేసింది. ఈ ఘర్షణలు ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగినట్లుగా పోలీసుల విచారణలో తేలిందని ఆ నివేదికలో పేర్కొంది. సలీమ్‌తోపాటు అతని సోదరులు నసీమ్, వసీమ్‌లను కూడా పోలీసులు అరెస్టు చేశారు.

కశ్మీర్ పోలీసులకు ఆర్మీ కౌంటర్

షోపియాన్ ఘటనపై సైన్యం ఎఫ్ఐఆర్



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలో జరిగిన కాల్పుల ఘటనలో ఓ మేజర్ సహా 10 మంది సైనిక సిబ్బందిపై ఆ రాష్ట్ర పోలీసులు కేసులు నమోదు చేయడంపై ఆర్మీ తీవ్రంగా స్పందించింది. కశ్మీర్ పోలీసులపై బుధవారం సైన్యం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. షోపియాన్ జిల్లాలోని గనోవ్‌పొరా నుంచి వెళ్తున్న ఆర్మీ కాన్వాయ్‌పై అల్లరిమూకలు జనవరి 27న దాడిచేసిన సంగతి తెలిసిందే. ఏడుగురు జవాన్లను గాయపర్చడంతో పాటు రాళ్లదాడిలో స్పృహ కోల్పోయిన జూనియర్ కమిషన్డ్ అధికారిని హతమార్చేందుకు, అతని సర్వీస్ తుపాకీని లాక్కునేందుకు ఆందోళనకారులు యత్నించడంతో ఆత్మరక్షణ కోసం ఆర్మీ కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో అప్పట్లో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. కాల్పుల ఘటనపై కశ్మీర్‌లో తీవ్ర నిరసన వెల్లువెత్తడంతో సీఎం మెహబూబా ముఫ్తీ విచారణకు ఆదేశించారు. దీంతో పోలీసులు ఘర్వాల్ ఆర్మీ యూనిట్‌లోని ఓ మేజర్ సహా 10 మంది జవాన్లపై కేసు నమోదు చేశారు. జనవరి 27న ఆర్మీ కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డ మరో యువకుడు బుధవారం చనిపోవడంతో మొత్తం మృతుల సంఖ్య మూడుకు చేరుకుంది.

అఫ్గానిస్తాన్‌లో భూకంపం..

- పాక్, భారత్‌లోనూ ప్రకంపనలు
- క్వెట్టాలో బాలిక మృతి



భూకంపం ధాటికి శ్రీనగర్‌లో కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్

కాబూల్/ఇస్లామాబాద్: ఉత్తర అఫ్గానిస్తాన్‌లో 6.1 తీవ్రతతో బుధవారం భూకంపం సంభవించింది. హిందూకుష్ పర్వతాల్లోని తజకిస్తాన్ సరిహద్దు సమీపంలో 191 కి.మీ. లోతులో ఇది కేంద్రీకృతమైంది. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12:37 గంటలకు సంభవించిన ఈ భూకంపం ధాటికి పాకిస్తాన్, భారత్‌లోని కొన్ని ప్రాంతాలు కూడా ప్రకంపనలకు లోనయ్యాయి. పాకిస్తాన్‌లోని క్వెట్టాలో ఇంటి పైకప్పు కూలి ఓ బాలిక మృతిచెందింది. క్వెట్టా, ఖైబర్ ఫఖ్తున్వాలో భవనాలు కూలిన ఘటనల్లో 20 మంది గాయపడ్డారు. అఫ్గానిస్తాన్‌లోని జురుమ్ జిల్లాలో ముగ్గురు గాయపడ్డారు. కూలిపోయిన పాఠశాల భవనం కింద విద్యార్థులు చిక్కుకుని ఉంటారని భావిస్తున్నారు. భారత్‌లో ఢిల్లీ, జమ్మూ కశ్మీర్‌లోనూ స్వల్ప ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. అఫ్గాన్–తజకిస్తాన్ సరిహద్దులో భూకంపం నేపథ్యంలో కశ్మీర్‌లోని పలు జిల్లాల్లో హిమపాత హెచ్చరికలు జారీచేశారు. ఇవి గురువారమంతా అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు.

భారత్ @ 42

ప్రజాస్వామ్య సూచీలో దిగజారిన భారత్ స్థానం

ఈఐయూ ప్రపంచ ప్రజాస్వామ్య సూచీ ● 165 దేశాలతో జాబితా



న్యూఢిల్లీ: పెచ్చుమీరుతున్న హిందూ అతివాదం, మైనారిటీలపై దాడుల నేపథ్యంలో ప్రజాస్వామ్య సూచీలో భారత్ స్థానం మరింత పడిపోయింది. 2016లో భారత్‌కు 32వ స్థానం దక్కగా 2017లో 42వ స్థానానికి దిగజారి 'దోషపూరిత ప్రజాస్వామ్య' దేశాల జాబితాలోనే కొనసాగుతోంది. కాగా, ఈ లిస్ట్‌లో అమెరికాకు 21వ స్థానం, రష్యాకు 135వ, చైనాకు 139వ స్థానం దక్కాయి. మొత్తం పది మార్కులకు గాను భారత్ 7.23 పాయింట్లు స్కోరు చేయగలిగింది. నార్వేకు అగ్రస్థానం (9.87 పాయింట్లు) దక్కగా ఐస్‌లాండ్, స్వీడన్, న్యూజిలాండ్, డెన్మార్క్, ఐర్లాండ్, కెనడా, ఆస్ట్రేలియా, ఫిన్లాండ్, స్విట్జర్లాండ్ వరుసగా మొదటి పది స్థానాల్లో నిలిచాయి. 165 దేశాలు, రెండు ప్రత్యేక ప్రాంతాలతో ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) జాబితా రూపొందించింది. మొదటి 19 స్థానాల్లో నిలిచిన దేశాల్లోనే పూర్తిస్థాయి ప్రజాస్వామ్యం ఉన్నట్లు చెప్పింది.

బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మీడియా సంస్థ 'ది ఎకనమిస్ట్ గ్రూప్'లోని పరిశోధన, విశ్లేషణ విభాగమే ఈఐయూ. ఇది 1946 నుంచి ఏటా ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్యంపై సూచీలను విడుదల చేస్తోంది. ఆయా దేశాల్లో ఎన్నికల ప్రక్రియ, బహుళత్వం, పౌర స్వేచ్ఛ, ప్రభుత్వం పనితీరు, రాజకీయ ప్రాతినిధ్యం, రాజకీయ సంస్కృతి, మీడియా స్వేచ్ఛ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని.. సంపూర్ణ ప్రజాస్వామ్యం, దోషపూరిత ప్రజాస్వామ్యం, మిశ్రమ పాలన, నిరంకుశ పాలన ఉన్న దేశాలుగా విభజిస్తుంది.

భారత్‌లో దోషపూరిత ప్రజాస్వామ్యం!

దేశంలో ఎన్నికల ప్రక్రియ, బహుళత్వం అంశాల్లో మొత్తమ్మీద పది పాయింట్లకు గాను 9.17 దక్కగా పౌరస్వేచ్ఛ, రాజకీయ సంస్కృతి, ప్రభుత్వ పనితీరు, రాజకీయ ప్రాతినిధ్యం అంశాల్లో వెనుకబడినట్లు ఈఐయూ పేర్కొంది. లౌకిక దేశంలో అతివాద హిందూ ధోరణులు, మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలపై హింస పెరగటమే భారత్ స్థానం పడిపోవటానికి కారణమంది. భారత్‌లో మీడియా స్వేచ్ఛ కూడా పాక్షికంగానే ఉందని, ఛత్తీస్‌గఢ్, కశ్మీర్ వంటి రాష్ట్రాల్లో పాత్రికేయులు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నారని తెలిపింది.

అట్టడుగున ఉత్తరకొరియా: దోషపూరిత ప్రజాస్వామ్య దేశాల్లో.. భారత్‌తోపాటు అమెరికా(21), జపాన్, ఇటలీ, ఫ్రాన్స్, ఇజ్రాయెల్, సింగపూర్, హాంగ్‌కాంగ్ కూడా ఉన్నాయి. మిశ్రమపాలన ఉన్న పొరుగుదేశాలు.. బంగ్లాదేశ్ 92, నేపాల్ 94, భూటాన్ 99, పాకిస్తాన్ 110వ స్థానాల్లో ఉన్నాయి. నిరంకుశపాలిత దేశాల జాబితాలో మయన్మార్ 120, రష్యా 135, చైనా 139, వియత్నాం 140, సిరియా 166వ స్థానంలో ఉండగా, ఉత్తర కొరియాకు అట్టడుగు 167 స్థానం దక్కింది. ప్రపంచ జనాభాలో కేవలం 4.5% మంది సంపూర్ణ ప్రజాస్వామ్య ప్రభుత్వాల పాలన కింద జీవిస్తున్నారు. దాదాపు సగం (49.3%) మందికి ఏదో ఒకరకమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఉన్నట్లు ఈఐయూ గుర్తించింది.



పొదలకూరు బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహిని

రైతులకు ఉచితంగా బోర్లు

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి: రాష్ట్రంలో రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తామని ప్రతిపక్ష నేత, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. తొమ్మిది గంటల పాటు పగటిపూట ఉచిత విద్యుత్ అందించి వ్యవసాయాన్ని పండుగలా చేసుకునే పరిస్థితి తీసుకువస్తామన్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రానికి చంద్ర గ్రహణం పట్టిందని, ఇది రాష్ట్రాన్ని పూర్తిగా అమ్మేసే దాకా విడిచి పెట్టేట్టు లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 76వ రోజు బుధవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గంలోని పొదలకూరులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రైతులకు సంబంధించిన వడ్డీ లెక్కలు బ్యాంకులకు కట్టడం మానేశాడని, దీంతో ఇవాళ ఏ బ్యాంకూ వడ్డీ లేని రుణాలు ఇవ్వడం లేదన్నారు. మనందరి ప్రభుత్వం రాగానే ప్రతి రైతుకూ వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తామని, పెట్టుబడుల కోసం ప్రతి రైతుకూ మే నెలలోనే రూ.12,500 ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ సభలో జగన్ ఇంకా ఏమన్నారంటే..

గ్రహణం ఏ స్థాయిలో ఉందంటే..

''నాలుగేళ్లుగా రాష్ట్రానికి చంద్ర గ్రహణం పట్టింది. ఆకాశంలో పట్టిన గ్రహణమైతే కొన్ని గంటల్లోనే పోతుంది. కానీ రాష్ట్రానికి పట్టిన చంద్ర గ్రహణం మాత్రం ఈ రాష్ట్రాన్ని పూర్తిగా అమ్మేసే వరకూ విడిచిపెట్టేట్టు లేదు. సాక్షాత్తు ముఖ్యమంత్రే అక్రమ నివాసంలో ఉంటాడు. రిపబ్లిక్ డే రోజు ఆయన కన్పించడు. ఆయన భార్య అదే అక్రమ నివాసంలో రిపబ్లిక్ డే రోజు జెండా వందనం చేస్తారు. ముఖ్యమంత్రి విదేశాలకు వెళ్తే ఆయన బావమరిది బాలకృష్ణ సీఎం సీట్లో కూర్చుంటాడు. గుళ్లలో సాధారణంగా అర్చకులు, పూజారులు పూజలు చేస్తారు. కానీ దుర్గమ్మ గుడిలో తాంత్రికులు, మాంత్రికులు పూజలు చేస్తున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు రూ.30 కోట్లు చొప్పున ఇచ్చి కొంటారు. రాజీనామాలు చేయించరు.. అనర్హులుగా ప్రకటించరు. వారికే మంత్రి పదవులిస్తారు. కాపాడాల్సిన వ్యక్తులే రాజ్యాంగానికి తూట్లు పొడుస్తారు. రాష్ట్రానికి రాష్ట్రపతి వస్తే.. అనుమతి లేని అక్రమ బోటులో ఆయన కుటుంబాన్ని తిప్పుతారు. పుష్కరాల పర్వ దినాన ఆయన (చంద్రబాబు) హీరోగా కన్పించేందుకు 29 మంది భక్తులను బలి తీసుకునే స్థాయిలో చంద్ర గ్రహణం పట్టింది. సీఎం వెళ్లకూడని ఘాట్‌కు వెళ్లి స్నానం చేయడం.. ఎఫెక్ట్ కోసం ఒక్కసారిగా గేట్లు ఎత్తి జనాన్ని పంపడం.. దీంతో తొక్కిసలాట జరగడం వల్లే నాడు అంతమంది బలయ్యారు. పక్క రాష్ట్రంలో ఓటుకు కోట్లు ఇస్తూ ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ సీఎం ఆడియో, వీడియోలతో దొరికిపోయారు. నల్లధనం ఇస్తూ, తీసుకుంటూ ఎవరైనా పట్టుబడితే అలాంటి వ్యక్తిని ఉద్యోగం నుంచి తొలగిస్తారు. అదే సీఎం ఆధారాలతో సహా దొరికిపోయినా ఎలాంటి కేసులు ఉండవు. ఆయనే సీఎంగా కొనసాగుతారు. దీంతో ఈ ముఖ్యమంత్రి చివరకు కేంద్రాన్ని మన హక్కుల గురించి అడిగే పరిస్థితి కూడా లేదు. ఎక్కడ సీబీఐ చేత విచారణ చేస్తారో అని కేంద్రానికి భయపడి, చివరకు ప్రత్యేక హోదాను అమ్మేసిన స్థాయిలో రాష్ట్రానికి గ్రహణం పట్టింది. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చారని హోదాను అమ్మేశానని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు ఒక్క రూపాయి కూడా దాని వల్ల మేలు జరగడం లేదని చెబుతున్నాడు.

ఉద్యోగులకూ చంద్ర గ్రహణమే..

రాష్ట్ర ఉద్యోగులకు చంద్రబాబు రూ.5 వేల కోట్లు బకాయి పడ్డాడు. పదో వేతన సవరణ అయిపోయింది.. పదకొండవది వచ్చింది. అయినా ఇప్పటికీ ఉద్యోగులకు రెండు డీఏలు బకాయిలే. నాలుగేళ్ల చంద్ర గ్రహణంలో ఏ రైతుకు కూడా గిట్టుబాటు ధర లేదు. రుణాలు మాఫీ కాలేదు. ఆయనిచ్చిన రుణమాఫీ పథకం కనీసం వడ్డీలకు కూడా సరిపోలేదు. అక్కా చెల్లెమ్మల రుణాలు మాఫీ కాకపోగా.. వాళ్లకు బ్యాంకు నోటీసులొచ్చే స్థాయిలో గ్రహణం వెంటాడుతోంది. బాబు దిగిపోతేగానీ జాబు నిలబడదనే స్థితిలో కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. జాబు రాకపోతే భృతి కల్పిస్తానన్న చంద్రబాబు ప్రతీ ఇంటికీ రూ. 90 వేలు బకాయి పడ్డాడు. ఇసుక నుంచి మట్టి దాక దోపిడీనే. బొగ్గు, కాంట్రాక్టులు, కరెంటు కొనుగోలు, రాజధాని భూములు, గుడి భూములు.. ఈ చంద్ర గ్రహణం దేన్నీ విడిచి పెట్టడం లేదు. పింఛన్ కావాలన్నా, మరుగుదొడ్డి కావాలన్నా గ్రామ స్థాయిలో జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సిందే. చంద్రబాబు నోరు తెరిస్తే రాజధాని గురించే చెబుతాడు. నాలుగేళ్లలో శాశ్వత రాజధానికి కనీసం ఇటుకైనా పడిన దాఖలాలు లేవు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారు. అవినీతి ఏపీగా మార్చారు. అరాచకాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దారు. రాజ్యాంగం, చట్టం అమలు కాని రాష్ట్రంగా పేరు తెచ్చారు. మహిళలకు రక్షణలేని రాష్ట్రంగా చేశారు.

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ హామీ



ఇనుకుర్తిలో నిమ్మరైతులతో మాట్లాడుతున్న వైఎస్ జగన్

కృష్ణపట్నంకు నువ్వు చేసిందేంటి?

చంద్రబాబు నాటి తొమ్మిదేళ్ల పాలనలో కృష్ణపట్నం పోర్టుకు టెంకాయలు మాత్రం కొట్టాడు. చేసింది మాత్రం ఏమీ లేదు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇందుకు నిరసనగా అప్పట్లో మొక్కలు నాటారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ పోర్టు కార్యరూపం దాల్చి, జిల్లాకు ఆణిముత్యమైంది. ఇదే పోర్టు పురోగతి ఇప్పుడెలా ఉంది? అక్కడున్న మత్స్యకారులను ఈ ప్రభుత్వం పట్టించుకోదు. ఉప్పు రైతులకు పరిహారం అందించిన పాపానపోలేదు. మత్స్యకారులకు అందాల్సిన ప్యాకేజీ నిధులు అందడం లేదు. చేపలు పట్టే వారే కాకుండా, సముద్రంపై బతికే పదివేల మందిని గుర్తించి ఒక్కొక్కరికీ రూ.40 వేలు ఇవ్వాలని భావించి, అప్పట్లో వైఎస్ రూ.8 కోట్లు సాయం చేశారు. ఇవాళ వారిని పట్టించుకోవడం లేదు. పోర్టు వస్తే జిల్లా బాగుపడుతుందని అందరం భావించాం. నాన్నగారి హయాంలో అక్కడే ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ పట్టించుకోవడం లేదు. పోర్టు వచ్చినా.. ఎస్‌ఈజెడ్ వచ్చినా మనందరం భూములు ఇస్తాం. ఉద్యోగాలు వస్తాయనే ఆశ. ఇవాళ పోర్టు వచ్చినా.. ఎస్‌ఈజెడ్లు వచ్చినా మనకు ఉద్యోగాలు మనకు రావడం లేదు. వేరే రాష్ట్రాల వాళ్లకిస్తున్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ పరిస్థితి మారుస్తాం. ప్రతి పరిశ్రమలోనూ 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలని చట్టం తెస్తాం.

కండలేరు ప్రాజెక్టు ఏమైంది?

కండలేరు హై లెవల్ కెనాల్ ద్వారా పొదలకూరు మండలానికి మేలు జరుగుతుందని లిఫ్ట్ పెట్టేందుకు నాన్నగారి హయాంలో రూ.22 కోట్లు మంజూరు చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక ఆ కాంట్రాక్ట్ ధర రూ.50 కోట్లకు పెంచారు. ఆ లిఫ్టులు ఇప్పుడు పనిచేయక, రైతులు వ్యవసాయానికి దూరంగా ఉన్నారు. ముఖ్యమంత్రి హోదాలో వచ్చిన చంద్రబాబు.. ఇదే ప్రాంతానికి చెందిన మంత్రి చంద్రమోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నా. ఇలాంటి చిన్న చిన్న ప్రాజెక్టులను కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇదే నియోజకవర్గంలో పెన్నా నదిపై చేపట్టిన ఆధునికీకరణ పనులు రాజశేఖరరెడ్డిగారి హయాంలోనే 80 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులు బాబు పాలనలో అడుగు కూడా ముందుకు సాగడం లేదు.

నిమ్మ రైతు కంట కన్నీరే

ఇదే నియోజకవర్గంలో నిమ్మ రైతులు నా వద్దకు వచ్చారు. రోడ్డుపై నిమ్మ కాయలు పోసి వారి గోడు చెప్పుకున్నారు. నియోజకవర్గంలో 20 వేల ఎకరాల్లో నిమ్మకాయలు పండిస్తారు. కనీసం బస్తా రూ.500కు కూడా కొనే దిక్కులేదని చెప్పారు. కనీసం రూ.2 వేలన్నా బస్తాకు ఇవ్వకపోతే ఎలా బతుకుతామన్నారు. ఒక్కసారి ఆలోచన చేయండి. ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర రావడం లేదు. సీఎం అనే వ్యక్తి రైతులకు తోడుగా ఉండాలి. మన ఖర్మ ఏంటో తెలుసా? సీఎం అనే వ్యక్తి దళారిగా మారాడు. చంద్రబాబుకు హెరిటేజ్ షాప్ ఉంది. తాను కూడా దళారులకు తోడై రైతులను మోసం చేస్తున్నారు. రైతుల వద్ద ఉన్నప్పుడు తక్కువ ధరలకు కొనుగోలు చేసి ఆ తర్వాత ధరలు ఆకాశాన్నంటించేలా దారుణమైన పాలన రాష్ట్రంలో సాగుతోంది.

మోసం చేయడానికి మళ్లీ వస్తాడు జాగ్రత్త..

ఇలాంటి అన్యాయమైన పాలనను క్షమిస్తే రేప్పొద్దున ఇదే చంద్రబాబు మీ వద్దకు వచ్చి.. ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంజి కారు కొనిస్తా అంటాడు. నమ్ముతారా? (నమ్మం.. నమ్మం అని జనం స్పందన) అవినీతితో సంపాదించిన డబ్బుతో ప్రతి ఒక్కరినీ కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తాడు. ఆ డబ్బులు తీసుకోండి.. ఆ డబ్బంతా మన వద్ద నుంచి దోచుకున్నదే. కానీ అబద్ధాలు చెప్పి, మోసం చేసినందుకు కచ్చితంగా బుద్ధి చెప్పండి. చెడిపోయిన రాజకీయ వ్యవస్థలోకి నిజాయితీ అన్న పదం రావాలి. ఎవరైనా నాయకుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఇంటికి పోవాలి. ఈ వ్యవస్థను బాగుపరిచేందుకే పాదయాత్రగా బయలుదేరాను. ఈ వ్యవస్థను మార్చడం నా ఒక్కడి వల్ల కాదు. జగన్‌కు మీ అందరి చల్లని దీవెనలు కావాలి. అప్పుడే ఈ వ్యవస్థలో విశ్వసనీయత, నిజాయితీ అన్న పదాలకు అర్థం వస్తుంది. ప్రతి పేద వాడి ముఖంలో చిరునవ్వు చూడాలని నవరత్నాలు ప్రకటించాం. అందులో మార్పులు చేర్పులు చేయాల్సి వస్తే మీ అందరూ కూడా సలహాలు, సూచనలు ఇవ్వండి'' అని వైఎస్ జగన్ కోరారు.



పొదలకూరు వద్ద 108కు దారి ఇచ్చి.. పాదయాత్ర సాగిస్తున్న జగన్

ప్రజాసంకల్ప యాత్ర 76వ రోజు	76వ రోజు
ఇప్పటి వరకూ నడిచిన దూరం **1,034.3** కిలో మీటర్లు	నడిచిన దూరం **14.4** కిలో మీటర్లు

ప్రారంభం: ఉదయం 8 గంటలకు తలుపూరు క్రాస్‌రోడ్డు

ముగింపు: సా. 5 గంటలకు పొదలకూరు

ముఖ్యాంశాలు
- సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని పొదలకూరు మండలం మలిచేడు క్రాస్, డేగపూడి, ఇనుకుర్తి, మర్రిపల్లి, పొదలకూరులో ప్రజలతో మమేకం.
- పొదలకూరులో బహిరంగ సభ

నేటి పాదయాత్ర షెడ్యూల్

ప్రారంభం
ఉ. 8 గంటలకు పొదలకూరు

ముఖ్యాంశాలు
- తోడేరు క్రాస్ రోడ్డు, ఉప్పటూరు క్రాస్ రోడ్డు, మరుపూరులో ప్రజలతో మమేకం.
- చాటగట్లలో పార్టీ పతాకావిష్కరణ

ప్రజా సంకల్పం పాదయాత్ర డైరీ



76వ రోజు
31-01-2018, బుధవారం
పొదలకూరు,
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

మాటల ముఖ్యమంత్రికి, చేతల ముఖ్యమంత్రికి ఉన్న తేడా అదే..

సర్వేపల్లి నియోజకవర్గంలో ఈ రోజు సాగిన పాదయాత్రలో నన్ను పలకరించిన ప్రతి వ్యక్తీ.. ఈ ప్రాంతానికి నాన్నగారు చేసిన సేవలను గుర్తుచేశారు. చనిపోయి ఇన్నేళ్లయినా ఇప్పటికీ జనం గుండెల్లో చిరస్థాయిగా ఉండటానికి కారణం.. ఆయన చేసిన మంచి పనులే. చంద్రబాబు నాటి తొమ్మిదేళ్ల పాలనలో కృష్ణపట్నం పోర్టుకు టెంకాయ కొట్టడం తప్ప ఒక ఇటుక కూడా వేయలేదు. ఆ తర్వాత వచ్చిన నాన్నగారు అకుంఠిత దీక్షతో కృష్ణపట్నం పోర్టును పూర్తిచేశారు. మాటల ముఖ్యమంత్రికి, చేతల ముఖ్యమంత్రికి ఉన్న తేడా అదే. పోర్టు ఏర్పాటుతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోయాయి. ఇప్పుడది ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైంది.

ఇనుకుర్తి వద్ద నిమ్మ రైతులు కలిసి, తమ కష్టాలను కళ్లారా చూడాలని రోడ్డు పక్కన రాశులుగా పోసిన నిమ్మకాయల వద్దకు నన్ను తీసుకెళ్లి.. తమ గోడు వినిపించారు. గిట్టుబాటు ధరలేక, నష్టాలకు అమ్ముకోలేక, రోడ్లపై పారబోయలేక సతమతమవుతున్నారు. చాలా చోట్ల కూలి కూడా గిట్టుబాటు కాక, నిమ్మ కాయలను చెట్లకే వదిలేశారు. చెట్ల పాదుల్లో రాలిపోయిన నిమ్మ కుప్పలను చూస్తే.. గుండె తరుక్కుపోయింది. రైతు వద్ద ఒక్కో కాయ 30 పైసలు కూడా పలకదట. మరి హెరిటేజ్ షాపులో ఒక్కోటి రూ.4 నుంచి రూ.5కు అమ్ముతున్నారే! జాతీయ స్థాయిలో ప్రఖ్యాతిగాంచిన ఈ ప్రాంత నిమ్మ రైతులకు నేడు ఎంత దుస్థితి!

పొదలకూరు వద్ద సిరి గోల్డ్ వల్ల మోసపోయిన బాధితులు కలిశారు. తినీతినక కూడబెట్టిన సొమ్ము అందులో పెట్టామని కొందరు, ఆ సంస్థ మాటలు నమ్మి జనం సొమ్ము కట్టించామని మరికొందరు చెప్పారు. నాలుగేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, ఆత్మహత్యలే శరణ్యమని కన్నీళ్లు పెట్టుకున్నారు. నాకు జాలేసింది. ఇలాంటి బాధితుల కోసం ప్రత్యేక కోర్టులు పెడతానని, బాధితులకు న్యాయం చేస్తానని ప్రగల్భాలు పలికే ముఖ్యమంత్రికి.. ఇన్నేళ్లుగా వీళ్ల గోడు ఎందుకు వినపడలేదు? అగ్రి గోల్డ్, అక్షయ గోల్డ్, సిరి గోల్డ్.. ఏదేమైనా బాధితులు మాత్రం పేద ప్రజలే. ప్రతినాయకులు నేటి పాలకులే. అధైర్య పడొద్దని, మంచి రోజులు రానున్నాయని, ఆ బాధితులకు భరోసా ఇస్తూ ముందుకు కదిలాను.

'అయ్యా.. ఈ రోజు చంద్రగ్రహణం. కొద్ది గంటల సేపు ఉండి ఆ గ్రహణం వీడిపోతుంది. మరి నాలుగేళ్లుగా ఈ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంతోషానికి పట్టిన ఈ చంద్ర గ్రహణం కూడా తొందరగా వీడిపోవాలయ్యా..' అంటూ పెంచలయ్య అనే అన్న చెప్పిన పదాలు పదేపదే గుర్తుకొచ్చాయి.

ముఖ్యమంత్రిగారికి నాదో ప్రశ్న.. నాన్నగారి హయాంలో రైతులందరికీ గిట్టుబాటు ధర లభించేది. మీరు అధికారంలో ఉన్న ప్రతిసారీ.. గిట్టుబాటు ధరలేక, తీవ్ర ఇబ్బందులతో రైతన్నలు ఎందుకు విలవిల్లాడుతున్నారు? రైతాంగం పట్ల, వ్యవసాయం పట్ల మీకున్న దృక్పథమే కారణం కాదా?

వైఎస్. జగన్.

రైతన్నకు చేయూత..

మనందరి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు తొమ్మిది గంటల పాటు పగటి పూట ఉచిత విద్యుత్ అందిస్తాం. రైతులకు పెట్టుబడులు తగ్గించేందుకు, ప్రతి రైతుకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తాం. దీని వల్ల రైతులకు బ్యాంకుల నుంచి డబ్బులు వస్తాయి. రైతులకు పెట్టుబడి తగ్గుతుంది. దీనికి తోడు ప్రతి రైతుకు మే నెలలోనే రూ.12,500 ఇస్తాం. దీనివల్ల ఎకరా ఉన్న రైతుకు దాదాపు 90 శాతం పెట్టుబడి ఖర్చులు వస్తాయి. పంట వేసే ముందే గిట్టుబాటు ధర ప్రకటించి ఆ పంటను కొనుగోలు చేస్తాం. ఇందుకోసం రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి తోడుగా ఉంటాం. పాడి పరిశ్రమ వల్ల రైతులకు మేలు జరుగుతుంది. అందుకే సహకార రంగంలో ఉండే డెయిరీలకు పాలు పోస్తే లీటర్‌కు రూ.4 సబ్సిడీ ఇస్తాం. ప్రతి మండల కేంద్రంలో కోల్డు స్టోరేజీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తాం. ఏ రైతు కూడా కరువు, అకాల వర్షాలతో నష్టపోకుండా ఉండేందుకు రూ.4 వేల కోట్లతో ప్రకృతి వైపరీత్యాల నిధి ఏర్పాటు చేస్తాం. వ్యవసాయం అన్నది ఒక పండుగలా చేసుకునే పరిస్థితి తీసుకు వస్తాం. రైతులకు ఉచితంగా బోరు వేయిస్తాం. చంద్రబాబు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి కాంట్రాక్టర్ల నుంచి డబ్బులు దండుకుంటున్నారు. అందుకే ప్రాజెక్టులు పూర్తి కావడం లేదు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యుద్ధ ప్రాతిపాదికన పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.

పోటెత్తిన పొదలకూరు

పొదలకూరు పోటెత్తింది. జన ప్రవాహం ఉప్పొంగింది. మేడలు, మిద్దెలు నిండిపోయాయి. రహదారులు కిక్కిరిసాయి. అడుగడుగునా జనం.. జననేతకు నీరాజనం. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు పాత బస్టాండ్ వద్ద జరిగిన భారీ బహిరంగ సభ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. జగన్ ఉపన్యాసం ప్రత్యేకించి రైతుల్ని ఆకట్టుకుంది. జగన్ హామీలతో కార్మిక, కర్షక, మహిళా లోకం హర్షం వ్యక్తం చేసింది. స్థానికంగా ఏర్పాటయ్యే పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా చట్టాన్ని తీసుకువస్తామన్న హామీతో యువత కేరింతలు కొట్టింది. అన్నా.. జగనన్నా.. కాబోయే సీఎం మీరే అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. కండలేరు కాలువ, కృష్ణపట్నం పోర్టు వంటి స్థానిక సమస్యల ప్రస్తావన వచ్చినప్పుడు.. వచ్చే ఎన్నికల్లో పంచబోయేది మన దగ్గర దోచిన డబ్బేనని జగన్ అన్నప్పుడు, దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు ప్రస్తావనకు వచ్చినప్పుడు జనం నుంచి విశేష స్పందన కనిపించింది. బోర్లు ఉచితంగా వేయిస్తానని జగన్ ఇచ్చిన హామీపై సభ అనంతరం రైతులు ఆనందంగా చర్చించుకోవడం కనిపించింది. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని పదికి పది అసెంబ్లీ సీట్లను గెలిచి జగనన్నకు కానుకగా ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పినప్పుడు సైతం ప్రజలు ఆయనకు మద్దతుగా ప్రతిస్పందించారు. బుధవారం పాదయాత్రలో ఆద్యంతం ఊరూరా మహిళలు బారులు తీరి ఘన స్వాగతం పలికారు. వివిధ వర్గాలకు చెందిన ప్రజలు సమస్యలు విన్నవించారు.

అన్నా.. మా కష్టాలు తీర్చరూ..

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు తమ సమస్యలు చెప్పుకొన్న మత్స్యకారులు



నెల్లూరు (సెంట్రల్): 'అన్నా.. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మత్స్యకారులు సముద్ర వేటపై ఆధారపడి జీవిస్తున్నారు. 2008లో దివంగత వైఎస్సార్ మత్స్యకారుల్ని ఎస్టీ జాబితాలో చేర్చడానికి కేబినెట్ తీర్మానం చేశారు..' అంటూ సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలోని పొదలకూరు మత్స్యకారులు కె.బాలకృష్ణ, పి.కృష్ణయ్య, ఎ.వెంకటరమణయ్య తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌తో చెప్పారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. మత్స్యకారులకు జీవనోపాధి కోసం నెల్లూరు సమీపంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో గీత కార్మికులకు, చేనేత కార్మికులకు ప్రకటించిన తరహాలోనే మత్స్యకారులకూ 45 సంవత్సరాలకే పింఛన్ ఇవ్వాలని, చేపల వేట నిషేధ సమయంలో.. తమిళనాడు తరహాలో కరువు భత్యం రూ.5 వేలు ఇవ్వాలని, వేటకు సంబంధించి రిజిస్ట్రేషన్ అయిన పడవలన్నింటికీ సబ్సిడీపై ఆయిల్ అందించాలని, సముద్రంలో వేటకు వెళ్లి గల్లంతైన, లేదా చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాను రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలు పెంచాలని మత్స్యకారులు కోరారు. అధికారంలోకి రాగానే మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తానని వైఎస్ జగన్ వారికి భరోసా ఇచ్చారు.







1 మర్రిపల్లిలో జగన్‌తోపాటు అడుగులు వేస్తున్న కల్లుగీత కార్మికులు
2 డేగపూడిలో కుమ్మరి చక్రాన్ని పరిశీలిస్తున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్
3 డేగపూడి వద్ద ఐక్యదళిత మహానాడు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జగన్

ఆత్మీయ కానుక



సూళ్లూరుపేటకు చెందిన పాల నాగరాజు మూగవాడైనా చిత్రలేఖనంలో ప్రతిభావంతుడు. వైఎస్ జగన్‌పై కొండంత అభిమానంతో ఆయన చిత్రాన్ని గీసి పాదయాత్రలో బహుమతిగా ఇచ్చాడు. సైగల ద్వారా జగన్‌పై తనకున్న అభిమానాన్ని చాటాడు. – పొదలకూరు

అన్న భరోసా



అధికారంలోకి రాగానే మీ రుణాలన్నీ నాలుగు విడతల్లో మీచేతికే ఇస్తానన్ని డేగపూడిలో అక్కచెల్లెమ్మలకు చెబుతున్న జగన్

ప్రజా సంకల్ప యాత్ర – మరిన్ని చిత్రాలు టాబ్లాయిడ్‌లో

సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
గురువారం, 1-2-2018

ఏమిటి?
10వేల మంది బాలికలతో 'వాక్'

ఎందుకు?
బాలికల కనీస వివాహ వయసును 18 నుండి 21కి పెంచాలని.

ఎప్పుడు?
4 ఫిబ్రవరి 2018

ఎక్కడ?
హైదరాబాద్ (లాల్ దర్వాజా నుంచి చార్మినార్ వరకు)

ఎవరు?
బాలల హక్కుల సంఘం
చిల్డ్రన్స్ స్పర్శ్ ఫౌండేషన్

2K వాక్

గర్ల్స్.. నాట్ బ్రైడ్స్



''అక్కా.. నందిని మొహంలో మళ్లీ మునపటి కళ కనిపిస్తుందే..'' అప్పుడే కాలేజ్ నుంచి వచ్చిన నందినిని చూస్తూ అన్నాడు శ్రీరామ్.

''అవున్రా.. అది అట్లా నవ్వుతూ, గలగలా మాట్లాడుతూ సరదాగా ఉంటే ఇల్లే సందడిగా ఉంది. పాతరోజులు గుర్తొస్తే ఎంత తప్పు చేశాం? అనిపిస్తుంటుందిరా..'' తమ్ముడికి టీ కప్ అందించి అతని పక్కనే కూర్చుంటూ అన్నది అనంతలక్ష్మి.

నిట్టూర్చాడు ఆమె తమ్ముడు!

నందిని గతం.. ఒక గందరగోళం!

నందిని చిన్నప్పటి నుంచీ చురుకైన పిల్ల. ఆటలంటే ఆసక్తి. ఉత్సాహంగా ఉండేదెప్పుడూ. టెన్త్‌లో స్కూల్ టాపర్. మేథమెటీషియన్ కావాలని ఆ పిల్ల కోరిక. చదువంటే బిడ్డకున్న ఇంట్రెస్ట్ చూసి మురిసిపోయాడు ఆయన. కాని ఆ వారమే పిల్ల ఆశను తుంచేసే నిర్ణయం తీసుకుంటాడని ఆ క్షణంలో అతనికి తెలియదు.

ఏమైంది?

నందిని మేనత్త ఓ సంబంధం తీసుకొని వచ్చింది. బాగా ఆస్తిపరులు, అబ్బాయికి సర్కార్ కొలువు. బంధువుల పెళ్లిలో నందినిని ఆ అబ్బాయి చూశాడు. మనసు పారేసుకున్నాడు. నందినినే చేసుకోవాలనుకుంటున్నాడు. అదీ ఆమె రాయబారం. ''పెళ్లి వయసా దానిది? సమస్యే లేదు''... నందిని తండ్రి కళ్లెర్రజేశాడు చెల్లి మీద. అయినా ఆమె ప్రయత్నం వీడక తన తల్లి ద్వారా విషయాన్ని ముందుకు కదిల్చింది. నువ్వు కట్నకానుకలిచ్చే పరిస్థితుల్లో లేవు. దాని వెనక ఇంకా ఇద్దరు ఆడపిల్లలున్నారు. వారసుడి కోసం ముగ్గురు ఆడపిల్లలను కంటివి. ఈ ముగ్గురికీ చదువులు, కట్నాలు ఇచ్చి పెళ్లి చేయగల స్థితిలో ఉన్నావా? నా మాటవిని.. ఉష తెచ్చిన సంబంధానికి ఊ అను'' అని పోరింది నందిని నానమ్మ. ఈ నసకు నందిని, ఆమె తల్లి అనంతలక్ష్మి భయపడిపోయారు.

నందిని తండ్రి ఆలోచనలో పడ్డాడు. ''నందినికి చదువుకోవాలనుంది. చదివిద్దాం. దాని భవిష్యత్ అది చూసుకుంటుంది''అంది రాత్రి భోజనాలయ్యాక భర్తతో అనంతలక్ష్మి.

''నాకెందుకో మా అమ్మ చెప్పింది కరెక్టే అనిపిస్తోంది. దానికి చదువు మీద మోజు ఉంది కాని చదివించి, అంతే ఖర్చుతో పెళ్లిచేసే స్థోమత మనకుండొద్దూ..? నందిని విషయంలో అమ్మ చెప్పినట్టే చేద్దాం'' అని అటు తిరిగి పడుకున్నాడు అతను. అవాక్కయింది అనంతలక్ష్మి.

పెళ్లయింది!

నందినికి చేసిన ప్రామిస్‌ను ఆ తండ్రి ఆ రకంగా బ్రేక్‌చేసి ఆమెను పెళ్లి పీటల మీద కూర్చోబెట్టాడు బలవంతంగా.. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్‌తో. కళ్లనిండా నీళ్లతో తలవంచి తాళి కట్టించుకుంది నందిని. భవిష్యత్ కలలు, లక్ష్యాలన్నిటినీ పమిట చెంగుకు కట్టేసుకొని మౌనంగా కాపురానికి బయలుదేరింది. ఏమీ తెలియని అమ్మాయిని ఏమేమో అడిగాడు ఆమెకన్నా సగం వయసు ఎక్కువున్న భర్త. బిక్క మొహం వేసింది నందిని. కొట్టాడు. భరించింది. కాపురం చేయడం చేతకాదని చీత్కరించాడు. అంటే ఏంటో అర్థంకాని అమ్మాయి తప్పు తనదేకామోసని నోర్మూసుకుంది. దాదాపు రోజూ లైంగికంగా దాష్టీకమే. పెళ్లయి ఆర్నెల్లయినా గర్భం రాలేదని అత్తగారి పోరూ ప్రారంభమైంది. ఆ వంకతో అత్త, భర్త చేయిచేసుకున్నారు. మనసుకు, శరీరానికి తగిలిన గాయాలతో పుట్టిల్లు చేరింది.

నందినిని చూసిన తల్లి మనసు తరుక్కుపోయింది. ఇక్కడ మళ్లీ మేనత్త, నానమ్మ పెత్తనం తీసుకొని 'అత్తింట్లో అవన్నీ మామూలే, సర్దుకోవడం నేర్పించు పిల్లకు' అని అనంతలక్ష్మికి చెప్పి, నందిని తిరిగి అత్తింటికి పంపించారు. అక్కడా షరా మామూలే. ఈసారి పిల్లలు పుట్టడం కోసం మందులు, మాకులు ఇప్పిస్తామని నాటువైద్యుల చుట్టూ తిప్పారు. పిల్ల ఆరోగ్యం చెడింది. పుట్టింటికి పంపారు. ఆరునూరైనా సరే వెళ్లనని భీష్మించుకుంది నందిని. చదువుకుంటానని తండ్రి కాళ్లు పట్టుకుంది. ఈసారి అనంతలక్ష్మి గట్టిగా ఉంది తన పట్టు మీద. తండ్రికీ బిడ్డ పరిస్థితి అర్థమైంది. కోర్టుకు వెళ్లాలనుకున్నారు. బాల్య వివాహంకింద వీళ్లకూ అక్షింతలు పడ్తాయని బంధువుల్లో ఒకరు బెదిరించడంతో కుల పెద్దలను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించుకున్నారు. నందిని అత్తింటికి వెళ్లకుండా కాలేజ్‌కు వెళ్లడం మొదలుపెట్టింది.

● ❖ ●

ఇది నిజంగా జరిగిన ఘటన. ఎక్కడో మారుమూల పల్లెల్లో కాదు. హైదరాబాద్‌లోనే. ఇదొకటే కాదు, బాల్య వివాహాల సంఖ్య రెండు రాష్ట్రాల్లో ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదని 'బాలల హక్కుల సంఘం' ఆందోళన వ్యక్తం చేస్తోంది. బాల్య వివాహాల వల్ల గృహహింస కూడా పెరుగుతోందని, అందుకే బాలికల కనీస వివాహ వయస్సు 21 ఏళ్లు ఉండాలని బాలల హక్కుల సంఘం డిమాండ్ చేస్తోంది. ఇందు కోసం పదివేల మంది బాలికలతో ఫిబ్రవరి 4న హైదరాబాద్‌లో 'వాక్' నిర్వహిస్తోంది. చిల్డ్రన్స్ స్పర్శ్ ఫౌండేషన్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆ కార్యక్రమంలో వివిధ రంగాల్లో రాణించిన మహిళలకు ప్రతిబింబంగా పిల్లల వేషధారణ కూడా ఉంటుంది.

- సరస్వతి రమ



చట్టం వైపు 'వాక్'

పద్దెనిమిదేళ్లు అంటే ఇంకా చదువు సగంలోనే ఉంటుంది. 21 ఏళ్లకు ఒక సెటిల్‌మెంట్ వస్తుంది. జీవితం పట్ల ఓ దృక్పథం ఏర్పడుతుంది. మెంటల్లీ, ఫిజికల్లీ మెచ్యూరిటీ వస్తుంది. ఫైనాన్షియల్‌గా, సోషల్‌గా నిర్ణయాలు తీసుకోగలరు. ఫైగా ఓ డిగ్రీ వరకు చదువూ ఉంటుంది. అందుకే అమ్మాయిల పెళ్లి వయసును 18 నుంచి 21 మార్చాలి. ఇలాంటి ఈవెంట్‌ల ద్వారా 'చట్టం'లో మార్పు తెచ్చుకునే వీలుంటుంది.

- పద్మజ, డీసీపీ



భద్రత కోసం అభద్రతలోకి!

"పెళ్లికాని అమ్మాయికి సెక్యూరిటీ లేదు. పెళ్లిచేసి ఓ అయ్య చేతిలో పెడితే అన్నీ వాడే చూసుకుంటాడు" అని అంటారు! అమ్మాయి మన బాధ్యత కాదా? రక్షణ లేకపోవడం వ్యవస్థ తప్పు. అందుకని అమ్మాయిల జీవితాలు బలి కాకూడదు కదా. ఒక దాన్నుంచి భద్రత కావాలని ఇంకో అభద్రతలోకి నెట్టడం ఎంతవరకు కరెక్ట్? కనీసం 21 ఏళ్లకు గానీ స్వతంత్రంగా ఆలోచించే శక్తి రాదు. సమాజానికీ ఆలోచన రావాలంటే ఇలాంటి 'వాక్'లు అవసరం.

- పద్మావతి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్



అవగాహన, మద్దతు కావాలి

చట్టాలు చేసినప్పుడు.. ప్రభుత్వం అందుకు తగ్గ సౌకర్యాలు కూడా కల్పించాలి. అమ్మాయి నిరాటంకంగా చదువుకునేలా.. లేదా ఆర్థిక స్వావలంబన కోసం ఆమెకు నచ్చే ఏ రంగం ఎంచుకున్నా అందుకు తగిన వెసులుబాటు కల్పించాలి. అందుకే ఈ వాక్. ఆడపిల్లల హక్కులు, వాళ్ల చాయిస్‌కు సంబంధించి సమాజంలో ఒక అవగాహన, దాని నుంచి ఒక మద్దతు కలిగించేలా ఇలాంటి వాక్స్ ఉపయోగపడ్తాయి.

- రేవతీదేవి, ఎస్‌పీసీఆర్ సభ్యురాలు



21 ఏళ్లే సరైన వయసు

శారీరకంగానే కాదు మానసికమైన పరిపక్వత కూడా చాలా అవసరం. ఇప్పటి పిల్లలు చాలా ప్రేమగా పెరుగుతున్నారు. పద్దెనిమిదేళ్లొచ్చినా ఇంకా అమ్మానాన్నను పట్టుకునే ఉంటున్నారు. ఫైగా చదువూ ఇంటరే కదా! లోకం తెలియని వయసు. అంతేకాదు వాళ్ల జీవితంలోకి వచ్చే కొత్త వ్యక్తిని యాక్సెప్ట్ చేయలేరు. కాబట్టి 21 ఏళ్లు అనేది అమ్మాయిల పెళ్లికి కరెక్ట్ ఏజ్. అప్పటికీ ఓ డిగ్రీ వస్తుంది. వాళ్ల జీవితాన్ని వాళ్లు లీడ్ చేసుకునే శక్తీ వస్తుంది. డిగ్రీ వరకు చదువుంటే మ్యారేజ్ తర్వాత ఏవైనా సమస్యలు వచ్చి రిలేషన్ బ్రేక్ అయినా ధైర్యంగా బతకగలరు. కాబట్టి ఫ్యామిలీపరంగా.. సోషల్లీ 21 ఏళ్లు సరైన వయసు. ఫిజికల్లీ.. మెంటల్లీ కూడా 21 ఏళ్లు అమ్మాయిలకు కరెక్ట్ ఏజ్ ఫర్ మ్యారేజ్.

- డాక్టర్ వి. శోభ, గైనకాలజిస్ట్,
రెయిన్‌బో హాస్పిటల్, హైదరాబాద్



రెస్టారెంట్

రాణులకాలం వస్తోంది

రాజుల కాలం నాటి సెట్టింగులతో అమెరికాలో 'మెడీవల్ టైమ్స్' అని తొమ్మిది రెస్టారెంట్‌లు ఉన్నాయి. 1983 నుంచీ ఉన్నాయి. అవన్నీ కూడా కోటల్లా ఉంటాయి. వాటిలోకి వెళ్లి ఫుడ్‌ని ఎంజాయ్ చేస్తూ మధ్యయుగాలనాటి పోరాట సన్నివేశాలను, కత్తి యుద్ధాలను చూడొచ్చు. అప్పటి యుద్ధ క్రీడల్ని కూడా లోపలి స్టాఫ్ ఆర్టిస్టులు ప్రదర్శిస్తుంటారు. డిన్నర్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ కోరుకునే సంపన్న విలాసవంతులకు ఇవి మంచి కాలక్షేపం. రాజులు, మంత్రులు, గుర్రాలు, విలు విద్యలు, రంగస్థల నాటకాలు అన్నీ అక్కడే! తొమ్మిది రెస్టారెంట్‌లలో కలిపి దాదాపు పది వేల మందికి పైగా సిబ్బంది ఉంటారు. అవసరాన్ని బట్టి అక్కడివారు ఇక్కడికి మారుతుంటారు. ఫ్లోరిడా, కాలిఫోర్నియా, న్యూజెర్సీ, ఇల్లినాయిస్, టెక్సాస్, ఆంటారియో, సౌత్ కరోలినా, మేరీల్యాండ్, జార్జియా.. ఈ తొమ్మిది చోట్లా రాజులూ, రాజ్యాలే థీమ్. ఏడాది పొడవునా రెస్టారెంట్ టేబుళ్లు భార్యాభర్తల్తో, పిల్లాజెల్లల్తో, బ్యాచిలర్‌లతో కిటకిటలాడుతుంటాయి. ఏడాదికి 25 లక్షలమంది కస్టమర్లు వచ్చిపోతుంటారు.

విషయం ఏంటంటే.. ఇప్పుడీ రెస్టారెంట్‌లన్నీ థీమ్‌ని మార్చుకోబోతున్నాయి. ఇంతవరకు లోపల సింహాసనాలపై రాజులు కూర్చునేవారు. ఇప్పుడు రాణులు కూర్చొని ఈ చెయిన్ రెస్టారెంట్‌లలో రాజ్యపాలన చేయబోతున్నారు. అంటే.. కస్టమర్‌లకు ఎప్పుడూ కనిపించే రాజులు కాకుండా, ఇంతవరకు కనిపించని రాణులు ప్రత్యక్షమౌతారు. ఆ విధంగా థీమ్‌ని మార్చేసుకుంది.. 'మెడీవల్ టైమ్స్' గ్రూపు. ''అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందుకే మేమూ మా ప్రాధాన్యాన్ని పెంచుకోవాలనుకున్నాం'' అని కంపెనీ ఓనర్లు అంటున్నారు. అయితే ఇక్కడికి తరచూ వచ్చే మగధీరులు కొందరు మాత్రం.. 'సీట్లో రాజుగారు ఉంటే ఆ కిక్కే వేరప్పా' అని పెదవి విరుస్తున్నారు. రాణిగారి పాలనను చూశాకైనా వీళ్లు మనసు మార్చుకుంటారేమో చూడాలి. మోడలింగ్‌లోకి కొత్తగా వచ్చిన హాలీవుడ్ అమ్మాయిల్ని రాణులుగా ఎంపిక చేసుకునే పనిలో ప్రస్తుతం బిజీబిజీగా ఉన్నాయి ఈ రెస్టారెంట్‌లు.

వివాదం

పద్మావతి 2



'ఆమీ'లో కమలాదాస్ గా మంజు వారియర్

ఆశ్చర్యపోకండి! 'ఆమీ' అనే మలయాళీ సినిమా ఇది! దీన్ని బ్యాన్ చెయ్యాలని కేరళలో ఇప్పుడు ప్రదర్శనలు జరుగుతున్నాయి. కేరళ హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలయింది. 'పద్మావతి' స్టోరీ, 'ఆమీ' స్టోరీ వేర్వేరు. అయినప్పటికీ, పద్మావతికి ఎన్ని అడ్డంకులు ఎదురయ్యాయో, అన్ని అడ్డంకులూ 'ఆమీ'కీ ఎదురవుతున్నాయి. ఇస్లాం మతం స్వీకరించిన కమలాసురయ్య (కమలాదాస్) అనే కేరళ రచయిత్రి బయోగ్రఫీ 'ఆమీ'. 75 ఏళ్ల వయసులో 2009లో ఆమె మరణించారు. కేరళలో 'లవ్ జిహాద్' ధోరణి మొదలైందే కమలాదాస్ వల్ల కాబట్టి, ఇప్పుడు ఆమె జీవిత చరిత్రపై వస్తున్న సినిమాను విడుదల కాకుండా సెన్సార్ బోర్డును ఆదేశించాలని కేరళ సంప్రదాయవాదులు కోరుతున్నారు. మతాంతర వివాహాలకు ఈ సినిమా ప్రేరణ కలిగించి, సమాజాన్ని దారి తప్పించే ప్రమాదం ఉందని వారి ఆందోళన. పిటిషన్ వేసింది కె.పి.రామచంద్రన్ అనే లాయర్. కమలాదాస్ బయోగ్రఫీ ఇప్పటికే 'లవ్ క్వీన్ ఆఫ్ మలబార్' అనే పుస్తకంగా కూడా తర్జుమా అయింది. దాన్నుంచి కొన్ని ముఖ్యమైన భాగాలను తీసుకుని దర్శకులు కమల్ 'ఆమీ'ని చిత్రీకరించారు. పుస్తకం రాసింది కెనడా రచయిత్రి మెర్రీలీ వైస్‌బోర్డ్. కమల తను స్వీకరించిన మతంపై తర్వాత్తర్వాత విశ్వాసం కోల్పోయిందని మెర్రీలీ ఆ పుస్తకంలో రాసినట్లు కూడా రామచంద్రన్ తన పిటిషన్‌లో ప్రస్తావించారు.



మంజు వారియర్

చెట్టు నీడ

మొదటి ప్రయాణం

కల్పనా చావ్లా రెండుసార్లు అంతరిక్షంలోకి వెళ్లారు. ఒకసారి మాత్రమే భూమి మీదకు తిరిగొచ్చారు! (మొదటిసారి 1997 నవంబరులో, రెండోసారి 2003 జనవరిలో) రెండోసారి ఆమె ప్రయాణిస్తున్న వ్యోమనౌక 'కొలంబియా' భూమి మీదకు తిరిగి వస్తుండగా ఫిబ్రవరి 1న పేలిపోయి, మిగతావాళ్లతో పాటు కల్పన చనిపోయారు. రెండో ప్రయాణానికి ఏర్పాట్లు జరుగుతుండగా మొదటి ప్రయాణం గురించి కల్పనను ఎవరో అడిగారు. ''స్పేస్‌లోకి వెళ్లొచ్చాక జీవితం పట్ల మీ దృక్పథం మారిందా?'' అని. ''మారకుండా ఉంటుందా? ఈ అనంత విశ్వంలో మనం ఎంతటివాళ్లమో తెలుసుకున్నపుడు... వేటికోసమైతే నిత్యం మనమిక్కడ గొడవలు పడుతున్నామో అవి ఏమంత ప్రాముఖ్యమైనవి కావని తెలుస్తుంది'' అన్నారు కల్పన. ''మీకు ఇన్‌స్పిరేషన్ ఎవరు?'' అని ఇంకొక ప్రశ్న.



> **మనసులోని హద్దుల్ని చెరిపేసుకుంటే ఈ విశ్వంలోని ప్రేమంతా మన చుట్టూనే పరిభ్రమిస్తూ ఉంటుంది.**

''ఒకరని ఎలా చెప్పడం! పని చేస్తూ కనిపించే ప్రతి ఒక్కరూ నాకు స్ఫూర్తిని ఇస్తారు. డ్యూటీ అవర్స్ దాటి పని చేసేవారు నన్ను మోటివేట్ చేస్తారు. కొత్త కొత్త ఆలోచనలు చేస్తుండేవారు, నిరంతర అన్వేషకులు, గిరిగీసుకుని బతకనివారు, సర్వస్వాన్నీ పనికి ధారపోసేవారు.. వీరంతా నన్ను నడిపించేవారే'' అని చెప్పారు కల్పన. కల్పన తొలి ప్రయాణంలో టకావ్ డోయి అనే మిషన్ స్పెషలిస్టు కూడా కల్పనతో ఉన్నారు. 'మీ ఇండియన్స్‌కి నిగ్రహం ఎక్కువ కదా' అనేవారట డోయి. కల్పన తన అయిష్టాన్ని, ఇబ్బందుల్నీ వ్యక్తం చేసేవారు కాదట. అందుకని ఆయన అలా అడిగేవారు. ఆ విషయాన్ని గుర్తు చేసుకుంటూ... నేను ఇండియనా? వ్యోమనౌక పైభాగంలో లైట్లను మసకబరిచి నక్షత్రాలను చూస్తూ కూర్చున్నప్పుడు నేను ఏ ఒక్క భూభాగానికో పౌరురాలిని కాదనిపించేది. నేనొక పాలపుంత పౌరురాలిననిపించేది' అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు కల్పన.

పసుపు

మెదడుకు కూడా!

పసుపుతో మేనికి మెరుపు వస్తుందనే సంగతి చాలాకాలం నుంచే మన దేశంలోని మహిళలకు తెలుసు. పసుపులో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నట్లు పలు ఆధునిక పరిశోధనలు కూడా తేల్చాయి. పసుపుతో మేనికి మాత్రమే కాదు, మెదడుకు కూడా మేలు జరుగుతుందని ఒక తాజా పరిశోధనలో వెలుగులోకి వచ్చింది. ఆహారంలో భాగంగా పసుపును తరచూ వాడుతున్నట్లయితే జ్ఞాపక శక్తి దాదాపు ముప్పయి శాతం మేరకు మెరుగుపడుతుందని అమెరికన్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో తేల్చారు. ఆహారంలో పసుపు వినియోగం వల్ల జ్ఞాపకశక్తి క్షీణతకు దారితీసే అల్జీమర్స్ వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని కాలిఫోర్నియా వర్సిటీ శాస్త్రవేత్త డాక్టర్ గ్యారీ స్మాల్ వెల్లడించారు. పద్దెనిమిది నెలల పాటు రోజుకు 90 మిల్లీగ్రాముల చొప్పున రోజుకు రెండుసార్లు ఆహారంలో పసుపు తీసుకున్న వృద్ధుల మెదడు పనితీరులో గణనీయమైన మెరుగుదలను తమ పరిశోధనల్లో గుర్తించామని ఆయన తెలిపారు.



లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హలో అన్నా. నేను ఒక అమ్మాయిని వన్ ఇయర్ నుంచి లవ్ చేస్తున్నా. మా విషయం వాళ్ల ఇంట్లో తెలిసి బ్రెయిన్ వాష్ చేశారు. దాంతో ఎంత రిక్వెస్ట్ చేసినా నాతో మాట్లాడటం లేదు. తన ముందు హ్యాండ్ కట్ చేసుకున్నా నవ్వి వెళ్లిపోయింది. గతంలో మా మధ్య జరిగిన గొడవలకు చాలాసార్లు సారీ చెప్పాను. కానీ నో యూజ్. తను లేకపోతే నేను బతకలేను. తను నంబర్ కూడా మార్చేసింది. ఇప్పుడు నేనేం చెయ్యాలో సలహా ఇవ్వండి ప్లీజ్...

\- దుర్గా రావు

చెబుతా దుర్గన్నా చెబుతా...!

'అందుకే కదా సార్ దుర్గ ఉత్తరం రాసింది.. పెద్ద బిల్డప్ ఇస్తున్నారు.. చెబుతా, చెబుతా అని. కొంప తీసి ఏమి చెప్పాలో అర్థం కావడం లేదా సార్???'

నీకలా అనిపించిందా నీలాంబరీ..?

'అవును సార్..! మీరు దుర్గా క్వశ్చన్‌తో క్లీన్ బోల్డ్ అయిపోయారనిపిస్తుంది సార్...!'

అయితే నువ్వే బ్యాటింగ్ చెయ్యి నీలూ..!!

'దుర్గా.. ఆ అమ్మాయికి వేరే మంచి ఫ్రెండ్ దొరికాడు.. అందుకే నువ్వు అక్కర్లేదు...

తాను చాలా హ్యాపీగా ఉంది.. నువ్వు కూడా హ్యాపీగా ఉండటం నేర్చుకో...!

జీవితంలో సాధ్యం కానిది ఏదీ లేదు... ప్రయత్నం చేస్తే నువ్వు ఆ అమ్మాయి ఊహించలేనంత గ్రేట్ కావచ్చు.. అప్పుడు, ఆ ఒక్క అమ్మాయేం ఖర్మ.. అందరూ నువ్వే కావాలనుకుంటారు. వద్దనుకున్న అమ్మాయి వెంటపడి.. నీ సెల్ఫ్ రెస్పెక్ట్ పాడు చేసుకోకు..! నా ఆన్సర్ విని మీ లవ్ డాక్టర్ నర్వస్ అయిపోయి.. అరటిపండ్లు మెక్కుతున్నారు.. బై!'

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి.
లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. lovedoctorram@sakshi.com

కాసుకో సుడోకు

			8	1		6	9	3
8		9				5	7	1
	1		5	9			4	
4	3		7					6
				2				
6					9		2	4
	2			7	8		6	
3	5	8				7		9
1	7	6		3	5			

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

3	2	4	6	1	5	9	8	7
1	5	8	3	9	7	2	6	4
6	7	9	8	2	4	1	5	3
4	3	2	1	5	8	6	7	9
5	1	6	7	4	9	3	2	8
8	9	7	2	6	3	5	4	1
2	4	3	5	7	1	8	9	6
9	8	5	4	3	6	7	1	2
7	6	1	9	8	2	4	3	5

వచ్చాడయ్యో.. సామి!


● మహేశ్‌బాబు

ఇతరులకు మంచి చేయాలనుకుంటే దేవుడే దిగి రావక్కర్లేదు. మంచి మనసు ఉంటే చాలు. ఆలాంటోడు సీయం పవర్‌తో ప్రజలను పాలిస్తే రాష్ట్రం బాగుంటుంది. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న 'భరత్ అనే నేను'లో హీరో మహేశ్ బాబు ఇలాంటి పాత్రే చేస్తున్నారు. శ్రీమతి డి. పార్వతి సమర్పణలో డీవీవీ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ స్వరకర్త. సీయం భరత్ పాత్రలో మహేశ్‌బాబు కనిపించనున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ చిత్రీకరణ జరుగుతోంది. ఈ సినిమాలోని 'వచ్చాడయ్యో సామి' అనే సాంగ్‌ను రికార్డ్ చేశారు చిత్రబృందం. ఈ పాటను కైలాష్ ఖేర్ పాడారు. ఈ సంగతలా ఉంచితే వంశీ పైడిపల్లి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా రూపొందుతున్న సినిమాలో పూజా హెగ్డేను కథానాయికగా తీసుకున్నారు. ''మహేశ్‌బాబు హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో రూపొందనున్న సినిమాలో హీరోయిన్‌గా నటించబోతున్నందుకు ఆనందంగా ఉంది'' అన్నారు పూజా.


● ఈషా, అనుష్క, నిత్యామీనన్, కీరవాణి. ప్రశాంతి, రాజమౌళి, ప్రశాంత్ వర్మ, నాని, కాజల్, ప్రియదర్శి, రెజీనా

అ! ట్రెండ్‌సెట్టర్ అవుతుంది - రాజమౌళి

''అ' ట్రైలర్ చూశా. చాలా బాగుంది ప్రశాంత్. ట్రైలర్ చూడగానే సినిమా చూడాలనిపించింది'' అని దర్శకుడు రాజమౌళి అన్నారు. కాజల్ అగర్వాల్, నిత్యామీనన్, రెజీనా, ఈషా, అవసరాల ముఖ్య తారలుగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో హీరో నాని సమర్పణలో టి. ప్రశాంతి నిర్మించిన చిత్రం 'అ!'. ఫిబ్రవరి 16న రిలీజ్ కానున్న ఈ సినిమా ప్రీ–రిలీజ్ వేడుకలో రాజమౌళి మాట్లాడుతూ– ''రిలీజ్‌కు ఓ రోజు ముందుగానే షో వేయించుకుని చూడాలనిపిస్తోంది. ట్రైలర్ చూశాక ఈ సినిమా సూపర్‌హిట్ అనే ఫీలింగ్ వచ్చింది. నాని హిట్స్ మీద హిట్స్ సాధిస్తున్నాడు. ఓ భారీ హిట్ తర్వాత తనకి 'వరుసగా హిట్స్ అందుకుంటున్నావ్.. దాన్ని దాటి నువ్వింకా ఓ మెట్టు పైకి ఎదగాలి' అని మెసేజ్ పెట్టా. ట్రై చేస్తా సార్ అన్నాడు. సడెన్‌గా చేపకి వాయిస్ ఓవర్ ఇస్తూ కనిపించాడు. నాని సినిమా చేస్తున్నాడంటే అది హిట్టే అని అందరికీ గ్యారెంటీ వచ్చేసింది. ఈ చిత్రంలో నేను చూసిన ఫస్ట్ లుక్ రెజీనాది. మైండ్ బ్లోయింగ్. ఇంతమంది నటులు ఈ సినిమా చేస్తున్నారంటే కథలో ఏదో ఉందనే ఫీలింగ్ కలిగింది. ఈ సినిమా ట్రెండ్ సెట్టర్ అవుతుంది'' అన్నారు. నాని మాట్లాడుతూ– ''మనందరి లోనూ ఓ తిక్క ఉంటుంది. ఆ తిక్కను సంతృప్తిపరిచే సినిమా ఇది. హీరోగా బాగా సంపాదిస్తున్నాడు? ఎందుకు ప్రొడక్షన్ చేస్తున్నాడని చాలామంది అనుకున్నారు. డబ్బుల కోసం నిర్మాతగా మారలేదు. ఈ సినిమా తీశాక నిర్మాతలపై గౌరవం పెరిగింది. చేప వాయిస్ ఓవర్ కోసం వచ్చిన ప్రశాంత్ కథ చెప్పాడు. కానీ తనకు ప్రొడ్యూసర్స్ లేరు. నేను నిర్మాతలను సెట్ చేస్తానన్నాను. కానీ, ఎవరికీ చెప్పలేకపోయా. ఫైనల్లీ నేనే నిర్మిస్తానని చెప్పా. ఇప్పటివరకూ నేను సంపాదించినదంతా సినిమాలతోనే. కాబట్టి సినిమాపై ఇన్వెస్ట్ చేయడానికి ఆలోచించను. ఈ చిత్రకథ విన్న రవితేజ అన్న వాయిస్ ఓవర్ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. అయితే మనమిద్దరం ప్రొడ్యూస్ చేద్దామా? అన్నారు. కథపై అంత కాన్ఫిడెన్స్ ఆయనకి. 'అ!' సినిమా చూశాక గర్వంగా అనిపించింది. ట్రేడ్ విశ్లేషకులు ఒకరు.. ఇందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటే రిలీజ్ చేయండి. లేవు.. రిస్క్ అనుకుంటే అమ్మేయండన్నారు. వాణిజ్య అంశాలు లేవు. రిస్క్ అనిపించింది. అందుకే నేనే రిలీజ్ చేస్తున్నా'' అన్నారు. ''కొత్తవాళ్లతో చిన్న సినిమాగా నేనే తీద్దామనుకున్నా. బట్ నానీగారు వచ్చాక ఈ సినిమా పెద్దది అయింది. రోహిణీగారికి కథ చెబితే తెలుగులో ఇలాంటి సినిమా తీస్తున్నారా? అన్నారు. కాజల్‌గారు హిందీలో తీద్దామన్నారు. నానీతో సినిమా అంటే ఆయన ఇన్‌వాల్వ్ అవుతారని, మార్పులు చేర్పులు చేస్తారని కొందరు భయపెట్టారు. ఆయన ఎటువంటి మార్పులు అడగలేదు'' అన్నారు ప్రశాంత్ వర్మ. ''అ!' సినిమా ఫస్ట్ లుక్ నుంచి మంచి ఇంట్రెస్ట్ ఉంది. కచ్చితంగా ఫస్ట్ డే ఫస్ట్ షో చూస్తాను'' అన్నారు అనుష్క. ''ఇప్పటివరకూ ఇలాంటి పాత్ర చేయలేదు'' అన్నారు కాజల్ అగర్వాల్. ''తెలుగులో ఇలాంటి మూవీ వస్తుందనుకోలేదు'' అన్నారు నిత్యామీనన్. ''ప్రశాంత్ కథ చెప్పినప్పుడే నా పాత్ర బాగా నచ్చింది'' అన్నారు రెజీనా. సంగీత దర్శకుడు కీరవాణి, చిత్రసంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ తదితరులు పాల్గొన్నారు.


● అనిల్ సుంకర, తేజ, సంయుక్త, నిఖిల్, సిమ్రాన్, శరణ్, సుధీర్ వర్మ

హ్యాపీడేస్ గుర్తొచ్చాయి - నిఖిల్

''ట్రైలర్ మళ్లీ మళ్లీ చూడాలనిపిస్తోంది. చాలా ఫ్రెష్‌గా ఉంది. నిఖిల్‌కు ఫ్రెండ్స్‌గా నటించినవాళ్లంతా న్యాచురల్‌గా, ఫ్రెష్‌గా కనిపిస్తున్నారు. సినిమా తప్పకుండా బాగుంటుందని, టీమ్ అందరికీ మంచి పేరు వస్తుందని భావిస్తూ అందరికీ శుభాకాంక్షలు'' అని దర్శకుడు తేజ అన్నారు. నిఖిల్, సిమ్రాన్ పరీన్జా, సంయుక్తా హెగ్డే హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'కిరాక్ పార్టీ'. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై శరణ్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర నిర్మించారు. ఈ సినిమా ట్రైలర్‌ను దర్శకుడు తేజ విడుదల చేశారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ– ''ఈ సినిమాలో నేను గ్యాంగ్ లీడర్‌గా కనిపించినా మా అందరి లీడర్ మాత్రం అనిల్ సుంకరగారే. ఈ సినిమా చేస్తున్నప్పుడు 'హ్యాపీ డేస్' మూవీ చేసిన రోజులు గుర్తుకు వచ్చాయి. షూటింగ్ పూర్తవ్వగానే అందరం ఏడ్చేశాం. ఈ సినిమా నాకు ప్రత్యేకమైనది'' అన్నారు. ''ఎంతో అనుభవం ఉన్నవాళ్లు ఈ సినిమాకు పని చేశారు. కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సినిమాల్లో 'కిరాక్ పార్టీ' బెస్ట్ మూవీగా నిలుస్తుందని చెప్పగలం'' అన్నారు నిర్మాత అనిల్ సుంకర. ''కన్నడ సూపర్ హిట్ సినిమా 'కిరిక్ పార్టీ'. ఆ సినిమా ఫ్లేవర్ పోకుండా మన నేటివిటీకి తగ్గట్టుగా తీశాం. అవకాశం ఇచ్చిన నిర్మాతలకు, హీరో నిఖిల్‌కు చాలా థాంక్స్'' అన్నారు శరణ్. ఈ సినిమాకు సంగీతం: అంజనీష్ లోకనాథ్, స్క్రీన్‌ప్లే: సుధీర్ వర్మ, డైలాగ్స్: చందూ మొండేటి.

కన్‌ఫ్యూజన్ వద్దని...


● బీవీయస్‌యన్ ప్రసాద్, 'దిల్' రాజు

వరుణ్ తేజ్ హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో బీవియస్‌యన్ ప్రసాద్ నిర్మించిన చిత్రం 'తొలి ప్రేమ'. సాయిధరమ్ తేజ్ హీరోగా వీవీ వినాయక్ దర్శకత్వంలో సి. కల్యాణ్ నిర్మించిన చిత్రం 'ఇంటిలిజెంట్'. ఈ రెండు సినిమాలను ఫిబ్రవరి 9న విడుదల చేయాలనుకున్నారు. దాంతో రెండు చిత్రాల నిర్మాతలు డిస్కస్ చేసుకొని 'తొలిప్రేమ' సినిమాను ఫిబ్రవరి 10న విడుదల చేయడానికి డిసైడ్ అయ్యారు. ఈ సందర్భంగా బీవియస్‌యన్ ప్రసాద్, 'దిల్' రాజు విలేకరులతో మాట్లాడారు. 'దిల్' రాజు మాట్లాడుతూ – ''కష్టపడి సినిమా చేశాక రెవెన్యూ తెచ్చుకోవడం ముఖ్యం. అందుకని ప్రసాద్‌గారు 'తొలిప్రేమ' సినిమాను 10న రిలీజ్ చేస్తున్నారు. ఈ మధ్య హీరోలు సినిమాలు వేగంగా చేస్తున్నారు. దాంతో ప్రతి శుక్రవారం నాలుగైదు సినిమాలు రిలీజవుతున్నాయి. అందుకని క్లాష్ ఏర్పడుతోంది. నేను 'తొలి ప్రేమ' చూశాను. ప్రసాద్‌గారి బ్యానర్‌లో వచ్చిన 'డార్లింగ్, అత్తారింటికి దారేది'లాగా మంచి సక్సెస్ సాధిస్తుంది. డిస్ట్రిబ్యూటర్‌గా లాస్ట్ ఇయర్ ఫెయిలయ్యాను. ఈ ఇయర్ 'భాగమతి'తో హిట్ సాధించాను. 'తొలిప్రేమ' కూడా సక్సెస్ అవుతుందనుకుంటున్నా'' అన్నారు. ''తొలిప్రేమ'ను ఫిబ్రవరి 9న విడుదల చేద్దామనుకున్నాం. అదే రోజు 'ఇంటిలిజెంట్' రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. వరుణ్, ధరమ్‌తేజ్ ఫ్యాన్స్ మధ్య కన్ఫ్యూజన్ ఏర్పడకూడదని 'దిల్ ' రాజుగారితో మాట్లాడి ఫిబ్రవరి 10న విడుదలను ప్లాన్ చేశాం'' అని బీవియస్‌యన్ ప్రసాద్ అన్నారు.



తెలివిగా తీశారని ప్రేక్షకులు అంటారు

\- సి. కల్యాణ్

''నా సినిమాలు సూపర్ హిట్ సాధించకపోవచ్చు. నా కెరీర్‌లో సూపర్ ఫ్లాప్ సినిమా లేదు. బ్యాడ్ లేదా వల్గర్ సినిమాలను కల్యాణ్ తీశాడని అనిపించుకోలేదు. సెట్ అయ్యే ప్రాజెక్ట్ కోసమే తపన పడతాను. పెద్ద పెద్ద హీరోలతో సినిమాలు తీయాలని ఎగబడలేదు. రామానాయుడిగారిని స్ఫూర్తిగా ఫీలయ్యి కెరీర్‌లో ముందుకు సాగుతున్నాను. ఈ జర్నీ ఎక్కడ ఆగుతుందో తెలీదు. నిర్మాతగా వంద చిత్రాలను కంప్లీట్ చేయాలన్నది నా ప్రయత్నం'' అన్నారు నిర్మాత సి. కల్యాణ్. సాయిధరమ్‌తేజ్, లావణ్య త్రిపాఠి జంటగా వీవీ వినాయక్ దర్శకత్వంలో సీకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సి. కల్యాణ్ నిర్మించిన 'ఇంటిలిజెంట్' చిత్రం ఈ నెల 9న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కల్యాణ్ విలేకరులతో చెప్పిన విశేషాలు.

● ఈ ఏడాది 'జై సింహా' చిత్రంతో నిర్మాతగా నాకు శుభారంభం జరిగింది. చిరంజీవి గారి 'ఖైదీ నంబర్ 150' తర్వాత వీవీ వినాయక్‌గారు దర్శకత్వం వహించిన 'ఇంటిలిజెంట్'అందరి అంచనాలను మించేలా ఉంటుందన్న నమ్మకం ఉంది. తేజూ కెరీర్ గ్రాఫ్‌లో ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్ సాధిస్తుంది. తేజూ డ్యాన్స్ ఇరగదీశాడు. చాలా కష్టపడ్డాడు. 'ఇంటిలిజెంట్' చూసిన తర్వాత, వీళ్లు చాలా ఇంటెలిజెంట్‌గా తీశారని ప్రేక్షకులు అనుకుంటారు. తమన్ మంచి సంగీతం ఇచ్చారు. వినాయక్ సినిమాల్లో ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా ఉంటుందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అందుకే ఆడుతూ పాడుతూ సినిమాను కంప్లీట్ చేశాం.

● ఒకే టైమ్‌లో మోహన్‌బాబుగారి 'గాయత్రి', 'ఇంటిలిజెంట్'.. ఇంకా వేరే సినిమాలు రిలీజ్ కాబోతున్నాయి. ఆ నెక్ట్స్ డే 'తొలి ప్రేమ' రిలీజ్ అవుతుంది. మోహన్‌బాబుగారి ఇంటి నుంచే నా సినీ ప్రయాణం మొదలైంది. నాగబాబు, వరుణ్‌తేజ్‌లతో మంచి ఎటాచ్‌మెంట్ ఉంది. మా సినిమాతో పాటు రిలీజ్ కానున్న అన్ని సినిమాలూ ఆడాలి.

● న్యూమరాలజీ మీద నాకు నమ్మకం ఉంది. అందుకే 'ఇంటిలిజెంట్' అని పెట్టాం. స్పెల్లింగ్ మిస్టేక్ కాదు. సుమన్ హీరోగా 'నేటి న్యాయం' చిత్రంతో నేను డైరెక్టర్‌గా పరిచయం కావాల్సింది కానీ కుదర్లేదు. తర్వాత ప్రొడ్యూసర్ అయ్యాను. నిర్మాతగా 70వ సినిమా 'ఇంటిలిజెంట్'. కథలో ఇన్‌వాల్వ్ అవుతాను. కాకపోతే నా ఆలోచనలను సూచనలుగా పరిశీలించమని డైరెక్టర్‌కు చెబుతాను.

● ఓ చిన్న డైరెక్టర్‌తో 'భారతి' అనే సినిమాను తీయబోతున్నాను. పూర్తి వివరాలు త్వరలో చెబుతాను. శివ దర్శకత్వంలో రానా హీరోగా చేస్తున్న '1945' చిత్రం ఫైనల్ స్టేజ్‌లో ఉంది. వినాయక్‌తో మరో సినిమా ప్లాన్ చేస్తున్నా.

"గతంలో నా సినిమాల విషయంలో ఇన్‌వాల్వ్ అయ్యే వాణ్ణి కాదు. అయితే సినిమా పోతే ముందు నన్నే క్వొశ్చన్ చేస్తున్నారు. అందుకే కొంచెం ఎక్కువ బాధ్యత తీసుకుని ఈ కథ కోసం వెంకీతో కలిసి ఏడెనిమిది నెలల పాటు కష్టపడ్డాం. నాకు ఏదైనా నచ్చకపోతే వెంకీకి చెప్పి మార్పించుకునేవాణ్ణి. అయితే షూటింగ్ స్టార్ట్ చేశాక ఇన్‌వాల్వ్ కాలేదు" అన్నారు నాగశౌర్య. వెంకీ కుడుముల దర్శకత్వంలో నాగశౌర్య, రష్మికా మండన్న జంటగా శంకర్‌ప్రసాద్ మూల్పూరి సమర్పణలో ఉషా మూల్పూరి, నిర్మించిన 'ఛలో' ఈ శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా నాగశౌర్య చెప్పిన విశేషాలు.

లేఛలో నుంచి ఛలో వచ్చింది


● నాగశౌర్య

■ అమ్మానాన్న ఈ సినిమా నిర్మాణ వ్యవహారాలు చూసుకున్నారు. నిర్మాతలుగా ఫస్ట్ టైమ్ కాబట్టి, మొదట్లో కాస్త ఇబ్బందిపడినా ఆ తర్వాత ఈజీ అయింది. ఎక్కడా రాజీపడలేదు. అమ్మ దగ్గరుండి క్వాలిటీగా వచ్చేట్లు చూసుకుంది. అనుకున్నట్లుగా బాగా తీయగలిగాం. సినిమా బిజినెస్ పూర్తయింది. నైజాం మాత్రం మేం ఉంచుకుని మిగతా ఏరియాలు అమ్మేశాం. హిందీ రైట్స్ కూడా అమ్ముడయ్యాయి.

■ మా బేనర్‌కి 'ఐరా' అని పేరు పెట్టడానికి కారణం నాకు ఏనుగులంటే ఇష్టం. ఇంద్రుడు వాహనం ఐరావతం వచ్చేట్లు ఐరా క్రియేషన్స్ అని పెట్టాం. నా ఇష్టదైవం వినాయకుడు. మా బుజ్జి అంకుల్, శ్రీనివాసరెడ్డిగారు బ్యాక్‌బోన్‌లా నిలబడ్డారు. కెమెరామేన్ సాయిశ్రీరామ్ బాగా సహకరించారు. సాగర్ మహతి మంచి పాటలిచ్చారు.

■ రామ్‌చరణ్ 'బ్రూస్‌లీ' సినిమా చూస్తున్నప్పుడు 'లేఛలో..' పాట చూసి, అదే టైటిల్‌గా పెడితే? అనుకున్నాం. లేఛలోని కుదించి, ఛలో అని పెట్టాం. కథకు తగ్గ టైటిల్ ఇది. ఆంధ్ర, తమిళనాడు సరిహద్దులోని ఒక ఊరు తెలుగు, తమిళ్ అని రెండుగా విడిపోతుంది. రెండు ఊళ్లకు మధ్యన ఉన్న కంచెను ఎవరైనా దాటితే రూల్ ప్రకారం చంపేస్తారు. అలాంటి ఊళ్లోకి నేనెందుకు వెళ్లాను? అనేది మెయిన్ థీమ్. హీరోయిన్‌తో చేసిన సీన్స్ మినహా మిగతా అన్ని సీన్స్‌లోనూ నేను రియల్ లైఫ్‌లో ఉన్నట్లే ఉంటాను.

■ వెంకీ కుడుములకు డైరెక్టర్‌గా మంచి పేరు వస్తుంది. 'జాదూగాడు' సినిమా అప్పుడు ఏర్పడిన మా పరిచయం మంచి స్నేహంగా మారింది. తను నన్ను 'చిట్టి' అని పిలుస్తాడు. నాతో సినిమా చేయాలని ఉన్నా, చెప్పలేదు. అది గ్రహించి, స్టోరీ రెడీ చేయమన్నాను. 'సినిమా కన్నా స్నేహం ముఖ్యం' అంటే.. కథ రెడీ చేసుకోమన్నాను. ఓ రెండు లైన్స్ అనుకున్నాక.. అవి కాదనుకుని 'ఛలో' స్టోరీ బాగుందనిపించి, ఫైనలైజ్ చేశాం.

నిహారికతో పెళ్లా?

నటుడు నాగబాబు కుమార్తె నిహారికతో మీ పెళ్లి అనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి? అని అడిగితే –"ఆ వార్తలకు, నాకు ఎలాంటి సంబంధం లేదు. ఇలాంటి ఓ న్యూస్ స్ప్రెడ్ అవుతోందని మంగళవారం నా ఫ్రెండ్స్ చెబితే నాకు తెలిసింది. ఇప్పుడు పెళ్లి ఆలోచనే లేదు. మరో మూడు నాలుగేళ్ల తర్వాత అమ్మ బలవంతపెడితే అప్పుడు చేసుకుంటా.

పరి పరిశోధన

స్టెతస్కోపు కాలం చెల్లినట్లే!

గుండె కొట్టుకునే వేగాన్ని గుర్తించేందుకు డాక్టర్లు వాడుతున్న స్టెతస్కోపునకు ఇక కాలం చెల్లినట్లే. యూటా స్టేట్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు దీనికో ప్రత్యామ్నాయాన్ని అభివృద్ధి చేయడం దీనికి కారణం. బుల్లి వీడియో కెమెరా, ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ల సాయంతో గుండె వేగాన్ని ఇట్టే పసిగట్టవచ్చునని, ప్రతి లబ్‌డబ్‌కు మన చర్మం రంగు సూక్ష్మ స్థాయిలో మారుతూండటం దీనికి కారణమని ఈ కొత్త పద్ధతిని ఆవిష్కరించిన శాస్త్రవేత్తల్లో ఒకరైన డాక్టర్ జేక్ గంతర్ తెలిపారు. రక్తంలోని హిమోగ్లోబిన్‌కు పచ్చ రంగును శోషించుకునే లక్షణం ఎక్కువ అన్న అంశం ఆధారంగా ఈ కొత్త పద్ధతి పనిచేస్తుందని ఆయన వివరించారు. చర్మం తాలూకు వీడియోలని, రంగులను ప్రత్యేక సాఫ్ట్‌వేర్ విశ్లేషించి గుండె కొట్టుకునే వేగాన్ని నేరుగా అందిస్తుందని చెప్పారు. చిన్న పిల్లలను పరిశీలించేందుకు మాత్రమే కాకుండా.. వ్యాయామ శాలల్లోను, ఆసుపత్రుల్లోను ఈ టెక్నాలజీ బాగా ఉపయోగపడుతుందని తాము అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఫోటో రిథమ్ అనే కంపెనీని ఏర్పాటు చేసి తాము ఈ టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.



పాలలోని బ్యాక్టీరియాతో కీళ్లనొప్పులు?

మనం రోజూ తాగే పాలలో ఉండే ఒకరకమైన బ్యాక్టీరియా కీళ్లనొప్పుల సమస్యకు కారణం కావచ్చునని అంటున్నారు సెంట్రల్ ఫ్లోరిడా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు. అబ్బే... ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదులెండి. ఎందుకంటే ఈ బ్యాక్టీరియా అందరికీ చేటు చేయదు. కొన్ని ప్రత్యేకమైన జన్యుమార్పులు ఉన్న వారిని మాత్రమే ఇబ్బంది పెడుతుంది. మైకోబ్యాక్టీరియం అవియం అని పిలిచే ఈ బ్యాక్టీరియా పేవుల్లో వాపు/మంటకు కారణమని గతంలోనే తెలిసిన నేపథ్యంలో సలేహ్ నాసర్ అనే శాస్త్రవేత్త దీనిపై పరిశోధనలు చేశారు. కీళ్లనొప్పులు కీళ్లల్లో వాపు/మంట అన్న విషయం తెలిసిందే. కీళ్లనొప్పులతో బాధపడుతున్న కొంత మందిని పరిశీలించినప్పుడు వారిలో పీటీపీఎన్2/22 జన్యువులో మార్పు ఉన్నట్లు గుర్తించారు. వీరిలో 40 శాతం మందిలో మైకోబ్యాక్టీరియం ఆవియం ఉన్నట్లు స్పష్టమైంది. దీన్నిబట్టి పీటీపీఎన్2/22 జన్యులోపం ఉన్నవారికి బ్యాక్టీరియా కారణంగా కీళ్లనొప్పులు వచ్చే అవకాశాలు ఎక్కువని నాసర్ అంటున్నారు. అయితే ఇవి ప్రాథమిక పరిశోధనలు మాత్రమేనని మరిన్ని ప్రయోగాల ద్వారా మాత్రమే కీళ్లనొప్పులకు, బ్యాక్టీరియాకు సంబంధం ఉందని నిర్ధారించగలమని నాసర్ తెలిపారు.



విటమిన్ డీ3తో గుండెకు మేలు!

ఉదయాన్నే కాస్త నీరెండలో నడిస్తే రోజంతా ఉత్సాహంగా ఉండటమే కాదు...చ గుండెజబ్బులు వచ్చే అవకాశాలూ గణనీయంగా తగ్గుతాయి. అంతేకాదు... లేలేత సూర్య కిరణాల ద్వారా మన శరీరంలో ఉత్పత్తి అయ్యే విటమిన్ డీ3 గుండెజబ్బులతో బాధపడే వారికీ ఎంతో మేలు చేకూరుస్తుందని అంటున్నారు ఓహాయో స్టేట్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు. అధిక రక్తపోటు, మధుమేహం, రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యల వల్ల గుండె తాలూకూ వ్యవస్థకు కొంత నష్టం జరుగుతూంటుందని.. విటమిన్ డీ3 ఈ నష్టాన్ని సరిచేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని వీరు జరిపిన అధ్యయనం స్పష్టం చేస్తోంది. విటమిన్ డీ3 ఎముకలకు సంబంధించిన పోషకమని చాలా మంది అనుకుంటూ ఉంటారని, అయితే ఇటీవలి కాలంలో జరిగిన పరిశోధనల్లో గుండెజబ్బులతో బాధపడే వారిలో అధికులు ఈ విటమిన్ లేమితో ఉన్నట్లు తెలిసిందని ఈ అధ్యయనంలో పాల్గొన్న శాస్త్రవేత్త మార్విన్ అంటున్నారు. నానోస్థాయి సెన్సర్లను ఉపయోగించి జరిపిన పరిశీలనల్లో రక్త ప్రసరణకు మేలు చేసే నైట్రిక్ ఆక్సైడ్‌ను ఇది ప్రభావితం చేస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా ఈ విటమిన్ ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా గణనీయంగా తగ్గించినట్లు తెలిసింది.



సాక్షి ఫ్యామిలీ
విజయవాడ
గురువారం
1-2-2018

టెస్ట్‌కు తరలండి క్యాన్సర్‌ను తరమండి

ఫిబ్రవరి 4 వరల్డ్ క్యాన్సర్ డే

క్యాన్సర్ గురించి భయపడకండి. వచ్చినా సరే త్వరగా గుర్తించి చికిత్స చేయించుకుంటే తగ్గుతుంది. ఇలా చెప్పడం ఆశ్చర్యంగా ఉన్నా ఇది వాస్తవం. ఆధునిక వైద్య విజ్ఞాన పురోభివృద్ధి తర్వాత ఇప్పుడు క్యాన్సర్ వచ్చిందని తెలిసినా... ఆందోళన పడక్కర్లేదు. అయితే ఒకవేళ క్యాన్సర్‌ను గుర్తించడంలో ఆలస్యం అయ్యిందంటే... కాస్త ఆందోళన తప్పదు. క్యాన్సర్‌ను ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా మంచి చిక్సిత అందించవచ్చు. అది దాదాపుగా క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేసుకోవడంతో సమానం. అయితే మరి క్యాన్సర్స్‌ను ముందే గుర్తించడం ఎలా? వేర్వేరు క్యాన్సర్లకు పరీక్షలేమిటి? అవేమిటో తెలుసుకునేందుకు ఉపయోగపడేదే ఈ కథనం.



క్యాన్సర్‌ను ఎంత త్వరగా తెలుసుకుంటే...అంత త్వరగా, పూర్తిగా నయం అవుతుందని తెలుసుకున్నాం. అలాగే క్యాన్సర్ గుర్తింపు ఎంత ఆలస్యం అవుతుంటే... చికిత్సతో తగ్గే అవకాశాలు అంతగా తగ్గుతుంటాయని కూడా గ్రహించాలి. కొన్ని రకాల క్యాన్సర్ల లక్షణాలు ముందుగా కనిపించవు. అంటే బాగా ముదిరాకే కనిపిస్తాయన్నమాట. ఇలా చూసినప్పుడు... లక్షణాల ఆధారంగా క్యాన్సర్‌ను తెలుసుకోవాలంటే అప్పటికే విలువైన సమయం గడచిపోయి, అది బాగా ముదిరిపోయే అవకాశం ఉంది. అందుకే ప్రతి ఏడాదీ కొన్ని స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటే లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్లను ముందుగానే గుర్తించవచ్చు. ఇక ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ దాదాపూ నయమైనట్లే అని చెప్పుకున్నాం కాబట్టి ఆ గుర్తింపు పరీక్షలే... రక్షించే పరీక్షలవుతాయనీ గ్రహించాలి, అందుకే వాటిని చేయించుకోవాలి. అయితే ఇలాంటి ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు కొన్ని క్యాన్సర్లకు మాత్రం అందుబాటులో లేవు. అవి మినహాయిస్తే, మిగతావి... (అంటే గుర్తించేందుకు అవకాశం ఉన్నవాటిని మాత్రం) పరీక్షలతో తెలుసుకోవడం మేలు. లక్షణాలేమీ కనిపించకపోయినా... పూర్తి ఆరోగ్యకరంగా ఉన్నవారు కూడా ముందుజాగ్రత్త కోసం క్యాన్సర్ ఉందేమోనని చేయించుకునే పరీక్షలనే స్క్రీనింగ్ అంటారు. మరి ఈ స్క్రీనింగ్ ఎవరికి అవసరం? 'మాకు లక్షణాలేమీ లేవు. మరెందుకు చేయించుకోవాలి?' అని కొందరు అడగవచ్చు. ముందే తెలుసుకోవడం నివారణతో సమానం కాబట్టి అందరూ చేయించుకోవడం మంచిది. ఇక రిస్క్ గ్రూపులకైతే ఇవి తప్పనిసరి.

పురుషులు మాత్రమే చేయించాల్సిన స్క్రీనింగ్ పరీక్షలు

ప్రోస్టేట్ క్యాన్సర్ : కాస్తంత వయస్సు పైబడ్డ తర్వాత పురుషుల్లో ఎక్కువగా కనిపించేది... 'ప్రోస్టేట్ క్యాన్సర్'. దీన్ని చాలా చిన్న పరీక్షతోనే కనిపెట్టవచ్చు. పీఎస్ఏ (ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్) అనే చవకైన, సులభమైన పరీక్ష సహాయంతో క్యాన్సర్‌ను ఎంతో ముందుగానే కనుక్కోవచ్చు. యాభై ఏళ్లు పైబడ్డ పురుషులు ప్రతి ఏడాదీ చేయించుకోవాల్సిన పరీక్ష ఇది. ఇదేగాక మలద్వారం ద్వారా వేలితో చేసే మరో పరీక్ష డిజిటర్ రెక్టల్ ఎగ్జామినేషన్ (డీఆర్ఈ). ఈ పరీక్షలతో డాక్టర్లు ప్రోస్టేట్ క్యాన్సర్‌ను కనుగొంటారు.

మహిళలకు మాత్రమే అవసరమైన స్క్రీనింగ్స్ పరీక్షలు



సర్వికల్ క్యాన్సర్:... సర్వికల్ క్యాన్సర్ ఒక సానుకూలత ఉంది. అదేమిటంటే... ఈ క్యాన్సర్ వచ్చేందుకు చాలా ముందుగానే గుర్తించేందుకు వీలుగా దీనికి సుదీర్ఘమైన ప్రీ-క్యాన్సర్ దశ ఉంటుంది. దాంతో ఈ వ్యాధి రావడానికి పదేళ్ల ముందే దాన్ని పసిగట్టవచ్చు. దీనికి చేయించుకోవాల్సిందల్లా పాప్‌స్మియర్ అనే ఒక సింపుల్ పరీక్ష. దీన్ని ప్రతి మహిళా 25 ఏళ్లు దాటాక చేయించాలి. ప్రీ-క్యాన్సర్ కనిపించకపోతే... అప్పట్నుంచి ప్రతి మూడేళ్లకోమారు ఈ పరీక్ష చేయించుకుంటే చాలు.

రొమ్ము క్యాన్సర్: రొమ్ము క్యాన్సర్ విషయంలో వయస్సుకూ వ్యాధికీ సంబంధం ఉంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ వ్యాధి వచ్చే అవకాశాలు (రిస్క్) పెరుగుతుంటాయి.

రిస్క్ గ్రూప్‌లో ఎవరెవరు?

● కుటుంబ చరిత్రలో ఈ వ్యాధి వచ్చిన వారు ● పిల్లలు లేని వాళ్లు ● ముప్పయి ఏళ్లు దాటాక మొదటి బిడ్డను కన్న మహిళలు... వీరంతా రొమ్ము క్యాన్సర్‌కు రిస్క్ గ్రూప్. ఈ రిస్క్ గ్రూపులకు మూడు పరీక్షలు అవసరం. అందులో మొదటిది ఎవరికి వారే చేసుకునే రొమ్ము పరీక్ష. ప్రతి మహిళా తమ రుతుక్రమం ముగిసిన వారం తర్వాత ఎడమ రొమ్మును కుడి చేత్తో, కుడి రొమ్మును ఎడమ చేత్తో తాకుతూ పరీక్ష చేసుకోవాలి. దాంతో రొమ్ములో ఏ చిన్నమార్పు వచ్చినా డాక్టర్ కంటే ముందే... తమకే తెలిసిపోతుంది. ఫలితంగా ముందస్తు లక్షణాలేమైనా కనిపిస్తుంటే త్వరగా కనిపెట్టగలరు. ఇతరత్రా కాస్తంత తేడా ఏమైనా ఉంటే దాన్ని డాక్టర్/గైనకాలజిస్ట్ దృష్టికి తీసుకెళ్తే అదేమైనా ప్రమాదకారా లేక మామూలు గడ్డా అన్నది చెబుతారు.

మమోగ్రఫీ అనే మరో పరీక్షతోనూ రొమ్ము క్యాన్సర్‌ను తేలిగ్గా గుర్తించవచ్చు. ఇది ఎవరికి అవసరం అంటే...

30 ఏళ్లప్పుడు ఓసారి మామోగ్రామ్ చేయించాలి. **35** ఏళ్లప్పుడు ఒకసారి... **40** ఏళ్ల వయసప్పుడు మరోసారి చేయించాలి **40**ఏళ్లు దాటక **50**వ ఏటి వరకూ ప్రతి రెండేళ్లకోసారి చొప్పన చేయిస్తుండాలి **50**ఏళ్లు వచ్చాక ఏడాదికోమారు చేయించడం మంచిది. ఎక్కువ రిస్క్ ఉన్నవాళ్లకు డాక్టర్ సలహా మేరకు ఇంకా త్వరితంగానే అవసరం కావచ్చు.

చాలా హై రిస్క్ గ్రూపు వారికి ఈ కింది పరీక్షలు... : కొందరిలో ఈ వ్యాధి వచ్చే అవకాశం చాలా చాలా ఎక్కువ అని డాక్టర్లు భావిస్తే... ఒక చిన్న రక్తపరీక్ష ద్వారా దాన్ని కనుక్కోవచ్చు. జన్యుపరీక్షల ద్వారా- బీఆర్‌సీఏ1, బీఆర్‌సీఏ2 అనే జీన్ మ్యూటేషన్స్ ఉన్నాయా లేవా అన్న దాన్ని బట్టి వాళ్లకు రొమ్ము క్యాన్సర్ వచ్చేదీ రానిది తెలుసుకోవచ్చు.

అందరిలోనూ వచ్చే సాధారణ క్యాన్సర్లు... వాటి రిస్క్ ఫ్యాక్టర్లు...

FEBRUARY 4... WORLD CANCER DAY

మహిళలకూ, పురుషులకూ... ఈ ఇరువురిలోనూ కనిపించే సాధారణ క్యాన్సర్లూ, అవి వచ్చే రిస్క్ గ్రూప్‌ల వివరాలివి. ఈ కింద పేర్కొన్న రిస్క్ ఫ్యాక్టర్లు మీలో ఉంటే మీరు వెంటనే డాక్టర్‌ను సంప్రదించి... విషయం వివరించి... వారు సూచించిన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి.

మలద్వారం, పెద్ద పేగు క్యాన్సర్... (కోలో రెక్టల్ క్యాన్సర్): ఇందులోని రిస్క్ గ్రూపులను లెవెల్-1, లెవెల్-2, లెవెల్-3, లెవెల్-4 అని నాలుగుగా విభజించవచ్చు. ఇందులో

లెవెల్-1 అంటే... కుటుంబ చరిత్రలో ఈ రకం క్యాన్సర్ వచ్చిన రోగులున్నవారు.

లెవెల్-2 అంటే... కుటుంబ చరిత్రలో ఈ వ్యాధి ఉండి, 50 ఏళ్లు పైబడ్డవారు.

లెవెల్-3 అంటే... 50 ఏళ్లకు ముందుగానే ఈ వ్యాధి వచ్చిన దగ్గరి బంధువులున్నవారు, వారితో పాటు మరో ఇద్దరు ముగ్గురికి ఈ వ్యాధి ఉంటే...

లెవెల్-4 అంటే... చాలా స్ట్రాంగ్ ఫ్యామిలీ హిస్టరీ, 50 పైబడి ఉండటంతో పాటు... చాలా దగ్గరి బంధువులు అంటే తల్లిదండ్రుల్లో ఒకరికి వ్యాధి రావడం...

లెవెల్-1 స్థాయి రోగులైతే... మలంలో ఏవైనా రక్తకణాలున్నాయేమో తెలుసుకునేందుకు చేసే 'ఫీకల్ అక్కల్ట్ బ్లడ్ టెస్ట్' అనే సాధారణ మలపరీక్షను 50 ఏళ్లు పైబడ్డవారిలో ఏడాదికోసారి చేయించాలి. వారికి సిగ్మాయిడోస్కోపీ విత్ రెక్టల్ ఎగ్జామినేషన్ అనే పరీక్షను ప్రతి ఐదేళ్లకు ఓసారి చేయించాలి.

లెవెల్-2 రోగులకు... పై పరీక్షలే. అయితే... అవి వీటిని ప్రతి మూడేళ్లకోమారు చేయిస్తుండాలి.

లెవెల్-3 రోగులకు... కొలనోస్కోపీతో పాటు డాక్టర్లు వేలితో చేసే డిజిటల్ రెక్టమ్ ఎగ్జామినేషన్ పరీక్షలను 35 ఏళ్లు దాటిన దగ్గర్నుంచి ప్రతి 3-5 ఏళ్లకు చేయిస్తుండాలి. దాంతో పాటు ఫీకల్ అక్కల్ట్ బ్లడ్ టెస్ట్‌ను 35 ఏళ్ల వయస్సు నుంచి ప్రతి ఏడాదీ చేయిస్తుండాలి.

లెవెల్-4 రోగులకు... కొలనోస్కోపీ పరీక్షతో పాటు డిజిటల్ రెక్టమ్ పరీక్షను 25 ఏళ్ల వయసప్పటి నుంచే ప్రతి 1-3 ఏళ్లకోమారు చేయిస్తుండాలి.

ఇటీవలే కొత్తగా మల పరీక్షలో ఒకరకమైన స్టూల్ డీఎన్ఏ పరీక్షతో పాటు, సీటీ కొలనోస్కోపీ అనే నొప్పి లేని వర్చువల్ కొలనోస్కోపీ పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. వాటి వల్ల కోలోరెక్టల్ క్యాన్సర్లను ముందుగానే తెలుసుకోవచ్చు.



డాక్టర్ పి. విజయానంద్ రెడ్డి
డైరెక్టర్, అపోలో క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్,
జూబ్లీహిల్స్, హైదరాబాద్

హెడ్ అండ్ నెక్ క్యాన్సర్స్... దక్షిణ భారత దేశంలోని పురుషుల్లో కొలనోరెక్టల్ క్యాన్సర్ తర్వాత అత్యంత ఎక్కువగా కనిపించేవి హెడ్, నెక్ క్యాన్సర్లే. పురుషుల్లో పొగాకు, ఆల్కహాల్ అలవాట్లు ఎక్కువగా ఉండటంతో ఇవి వారిలోనే ఎక్కువగా కనిపిస్తాయి. ఒకసారి హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ వచ్చిన వారు ఏడాదికోమారు డాక్టర్‌ను కలిసి, వారు సూచించిన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి. ఒకసారి వచ్చి తగ్గినవాళ్లు ఆ ఏడాది మొదటి ఏడాదిలో ప్రతి మూడు నెలలకొకసారి, ఆ తర్వాత నాలుగేళ్ల వరకు ప్రతి ఆర్నెల్లకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలి.

ఊపిరితిత్తుల క్యాన్సర్: ఇది సిగరెట్ తాగే అలవాటు ఉన్నవాళ్లలో చాలా ఎక్కువ. ప్రధానంగా మనదేశంలో పురుషుల్లో చాలా ఎక్కువ. సాధారణ చెస్ట్ ఎక్స్-రే ద్వారా, స్పూటమ్ సైటాలజీ పరీక్షతో పాటు హై రెజల్యూషన్ సీటీ స్కాన్ ద్వారా దీన్ని కనుక్కోవచ్చు. పొగతాగేవారు ఈ క్యాన్సర్‌కు హైరిస్క్‌గా భావించాలి. వారు తమలో కొద్దిపాటి అసౌకర్యంగాని, లక్షణాలుగాని కనిపిస్తే... వెంటనే ఈ పరీక్షలు చేయించుకోవాలి.

స్టమక్ క్యాన్సర్... : ఇది రావడానికి ఎక్కువ అవకాశం ఉన్న హైరిస్క్ వర్గాలవారు ఎవరంటే...
● పర్నీసియస్ ఎనిమియా అనే ఒక రకం రక్తహీనతతో బాధపడుతున్న... కాస్తంత వయస్సు పైబడ్డ వారు.
● గతంలో అల్సర్‌కు ఆపరేషన్ (గ్యాస్ట్రెక్టమీ) చేయించుకున్నవారు.
● ఫెమీలియల్ అడెనోమేటస్ పాలిపోసిస్ అనే తరహా పాలిప్స్ ఉన్నవారు.
● హెలికోబాక్టర్ పైలోరీ (హెచ్ పైలోరీ) అనే సూక్ష్మజీవి వల్ల ఇన్ఫెక్షన్ వచ్చినవాళ్లు.

స్క్రీనింగ్ పరీక్ష : వీళ్లంతా కడుపులో క్యాన్సర్ కోసం తరచూ డబుల్ కాంట్రాస్ట్ బేరియం పరీక్ష, ఎండోస్కోపీ చేయించుకోవాలి. ● వాళ్లతో పాటు ఆహారంలో ఉప్పు ఎక్కువగా తినేవాళ్లూ, పొగతాగేవాళ్లూ, ఆహారంలో విటమిన్ ఏ, విటమిన్ సీ తక్కువగా తీసుకునేవారితో పాటు రబ్బరు, బొగ్గు పని చేసేవాళ్లు తరచూ ఈ పరీక్షలు చేయంచుకోవడం మంచిది.



ఫ్యామిలీ డాక్టర్

అలర్జిక్ రైనైటిస్‌కు చికిత్స ఉందా?

నా వయసు 29 ఏళ్లు. చాలాకాలంగా చల్లగాలి, దుమ్ముధూళి సోకిన వెంటనే ముక్కుకారడం, వెంటనే తుమ్ములు ఎక్కువగా రావడం జరుగుతోంది. కళ్లలో దురద, నీరుకారడం వంటి సమస్యలతో బాధపడుతన్నాను. డాక్టర్‌ను సంప్రదించాను. అలర్జిక్ రైనైటిస్ అన్నారు. మందులు వాడినా ప్రయోజనం కనిపించడం లేదు. హోమియోలో శాశ్వత చికిత్స ఉందా?

– వినయ్‌కుమార్, నెల్లూరు

అలర్జిక్ రైనైటిస్‌తో బాధపడే వారి పరిస్థితిని వాతావరణంలో మార్పులు, చల్లగాలి, దుమ్ముధూళి, ఇతర వాతావరణ కాలుష్యం వంటి సమస్యలు మరింత దుర్భరం చేస్తాయి. ఈ సమస్య ఉన్నవారు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ తరచూ దీని బారిన పడుతూనే ఉంటారు. మనకు సరిపడని పదార్థాలు శ్వాస ద్వారా శరీరంలోకి ప్రవేశించినప్పుడు ముక్కులోని శ్లేష్మం పొర వాపునకు గురవుతుంది. ఇలా ఈ పొరలు వాపునకు గురికావడాన్ని అలర్జిక్ రైనైటిస్ అంటారు.

కారణాలు : ● అలర్జీని కలిగించే పదార్థాలు మన శరీరంలోకి ప్రవేశించినప్పుడు మన రోగనిరోధక వ్యవస్థ సాధారణ స్థాయికి మించి ప్రతిక్రియ జరుపుతుంది. దాని వల్ల అలర్జిక్ రైనైటిస్ సమస్య వస్తుంది. ● పూలమొక్కల నుంచి వెలువడే పుప్పొడి రేణువులు ఈ సమస్యకకు ప్రధానమైన కారణం ● దుమ్ము ధూళి జంతుకేశాలు, బూజు, కుటుంబ చరిత్ర వంటి అంశాలు ఈ సమస్యకు ఇతర కారణాలు ● పొగతాగే అలవాటు, కొన్ని రసాయనాలు, వాతావరణంలోని కాలుష్యాలు, సుగంధద్రవ్యాల వంటివి అలర్జిక్ రైనైటిస్ సమస్యను ప్రేరేపిస్తాయి. **లక్షణాలు :** ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, విపరీతంగా తుమ్ములు, ముక్కులో అంగిలిలో దురద, కళ్ల నుంచి నీరుకారడం, కళ్లు దురదగా ఉండటం, ముఖంలో వాపు, దగ్గు, తరచూ తలనొప్పి, నీరసం, ఒళ్లునొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. **చికిత్స :** జెనెటిక్ కన్‌స్టిట్యూషన్ పద్ధతిలో అందించే ఈ చికిత్సలో రోగి శారీరక, మానసిక లక్షణాలను, శరీర తత్వాన్ని పరిగణనలోకి తీసుకొని చికిత్స చేస్తారు. రోగనిరోధక వ్యవస్థలలో గల అసమతౌల్యతను సరిచేయడం ద్వారా అలర్జిక్ రైనైటిస్ సమస్యను మళ్లీ తిరగబెట్టకుండా నయం చేయడం సాధ్యమవుతుంది.



డాక్టర్ శ్రీకాంత్ మోర్లావర్
సీఎండీ, హోమియోకేర్
ఇంటర్నేషనల్, హైదరాబాద్

కాలు తిమ్మిరి, లాగుతోంది... ఎందుకిలా?

నా వయసు 52 ఏళ్లు. ఈమధ్య ఒక కాలు తిమ్మిరిగా ఉంటోంది. కాలు లాగుతోంది. ఎక్స్-రే తీయిస్తే డిస్క్ ప్రాబ్లమ్ అన్నారు. దీనికి హోమియోపతిలో చికిత్స ఉందా?

– రమణారావు, నిడదవోలు

మన శరీరంలో వెన్నెముక నిర్మాణం చాలా విశిష్టంగా, సంక్లిష్టంగా ఉంటుంది. మన దైనందిన జీవితంలో శారీరకంగా ఎదురయ్యే ఎన్నో ఒత్తిడులను తట్టుకొని నరాల మీద ఏ విధమైన ఒత్తిడీ పడకుండా కాపాడుకోవడం ఈ వెన్నెముక ప్రధాన లక్షణం. దీనికి వెన్నునొప్పితో డిస్క్ సమస్యలు, స్పాండిలోసిస్, కణుతులు, స్కోలియోసిస్, ట్యూమర్స్, సయాటికా సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన శరీర వ్యవస్థలో వెన్నెముక మూలస్తంభం మాదిరిగా పనిచేస్తుంది. వెన్నెముకకు తోడుగా కండరాలు, లిగమెంట్లు, డిస్క్‌లు పనిచేస్తాయి. వెన్నెముక సులభంగా వంగడానికి డిస్క్‌లు, లిగమెంట్లు తోడ్పడతాయి. వెన్నుపూసల మధ్య రబ్బరు కుదురులాంటి పదార్థం ఉంటుంది. దాన్ని డిస్క్ అంటారు. సాధారణంగా డిస్క్ సమస్యలు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి డిస్క్ ప్రొలాప్స్, రెండు డీజనరేటివ్ డిస్క్ డిసీజ్. డిస్క్‌కు బయట ఉన్న పొర బలహీనమవడం వల్ల డిస్క్ పక్కకు జరుగుతుంది. దాంతో అది వెన్నుపాము నుంచి బయటకు వచ్చే నరాలపై ఒత్తిడి తెస్తుంది. దీనివల్ల కాళ్లలో తిమ్మిర్లు, మొద్దుబారినట్లు ఉండటం జరుగుతుంది. దీన్ని స్లిప్ డిస్క్ అంటారు. ఒక్కోసారి డిస్క్ పొర చిట్లి జెల్లీ లాంటి ద్రవం (డిస్క్ మెటీరియల్) కూడా బయటికి రావచ్చు. కాలును వంచకుండా తిన్నగా ఉంచి, పైకి ఎత్తినప్పుడు కాలిలో నొప్పి పెరిగితే అది 'డిస్క్ ప్రొలాప్స్' అనే సమస్య వల్ల కావచ్చు.

మీ సమస్యకు సాధారణ కారణాలు : ● అధిక బరువు, శక్తి మించిన బరువులు ఎత్తడం ● ఎక్కువ దూరం పరుగెత్తడం ● రోజంతా వంగి పనిచేయడం ● వెన్నెముకకు దెబ్బ తలగడం ● బైక్ ఎక్కువగా నడపడం. **లక్షణాలు :** ● నడుమునొప్పి ● తిమ్మిర్లు ● స్పర్శ తగ్గడం ● వంగినా లేచినా నొప్పి ఎక్కువ కావడం ● అరికాళ్లలో మంటలు. **వ్యాధి నిర్ధారణ :** సీటీ స్కాన్, ఎమ్మారై, ఎక్స్‌రే, సీబీపీ **చికిత్స:** మీ సమస్యకు హైపరికం, కాల్కేరియా ఫ్లోర్, బ్రయోనియా ఆల్బ్, సిమిసిఫ్యూగా మొదలైన మందులు అందుబాటులో ఉన్నాయి. వాటిని అనుభవజ్ఞులైన హోమియో డాక్టర్ల పర్యవేక్షణలో వాడాలి.



డాక్టర్ మురళి కె. అంకిరెడ్డి,
ఎండీ (హోమియో) స్టార్
హోమియోపతి, హైదరాబాద్

ఒళ్లంతా తెల్లమచ్చలు... తగ్గుతాయా?

నా శరీరమంత తెల్లమచ్చలు వచ్చాయి. డాక్టర్‌ను సంప్రదిస్తే బొల్లి అని చెప్పారు. వీటితో నలుగురిలో వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది. ఈ సమస్య ఎందుకు వస్తుంది? హోమియో మందులతో తగ్గుతుందా?

– నాగాంజనేయులు, మార్కాపురం

చర్మంలో రంగునిచ్చే మెలనోసైట్స్ అనే కణాలు తగ్గినప్పుడు అక్కడ తెల్ల మచ్చలు వస్తాయి. ఈ మచ్చలనే బొల్లి లేదా ల్యూకోడెర్మా అంటారు. చర్మం వెలుపల పొరల్లో ఉండే మెలనోసైట్ కణజాలాలు విడుదల చేసే 'మెలనిన్' అనే ప్రత్యేక పదార్థం, టైరోసినేజ్ అనే ఎంజైమ్ వల్ల సరైన మోతాదులో విడుదల అవుతుంది. బొల్లి వ్యాధిలో ఈ ఎంజైమ్ అనేక కారణాల వల్ల క్షీణిస్తుంది. ఫలితంగా మెలనిన్ విడుదలకు అంతరాయం ఏర్పడి, చర్మం రంగును కోల్పోతుంది. ఈ టైరోసినేజ్ అనే ఎంజైమ్ తగ్గుదలకు ఈ కింది పరిస్థితులు కారణం కావచ్చు.

కారణాలు : ● దీర్ఘకాలిక మానసిక ఒత్తిడి ● కొన్నిసార్లు కాలిన గాయాలు ● పోషకాహారలోపం ● జన్యుపరమైన కారణాలు ● దీర్ఘకాలిక గ్యాస్ట్రిక్ సమస్యలు ● మందులు, రసాయనాలు ● కొన్ని ఎండోక్రైన్ గ్రంథులు స్రవించే హార్మోన్‌లలో లోపాలు ● వ్యాధి నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) తగ్గడం లేదా మన సొంత వ్యాధి నిరోధక కణాలు మనపైనే దాడి చేయడం వంటి అంశాలు బొల్లి వ్యాధి వచ్చేందుకు కొన్ని కారణాలు.

లక్షణాలు : మొదట చిన్న చిన్న మచ్చలుగా ఏర్పడి, ఆ తర్వాత శరీరం అంతటా వ్యాపిస్తాయి. చివరకు తెలుపు రంగులోకి మారతాయి. చర్మం పలుచబడినట్లు అవుతుంది. కొన్నిసార్లు ఎండవేడిని తట్టుకోలేరు. జుట్టు రంగుమారడం, రాలిపోవడం, వంటి లక్షణాలు ఉంటాయి. ఈ మచ్చలు ముఖ్యంగా చేతులు, పెదవులు, కాళ్ల మీద రావచ్చు. ఇవి పెరగవచ్చు లేదా అని పరిమాణంలో ఉండిపోవచ్చు.

చికిత్స: తెల్లమచ్చలకు హోమియోలో మంచి చికిత్స అందుబాటులో ఉంది. ఇందుకు దీర్ఘకాలిక చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. మానసికంగా, శారీరకంగా రోగిని పూర్తి స్థాయిలో అవగాహన చేసుకున్న తర్వాత వ్యాధికి అవసరమైన కాన్‌స్టిట్యూషనల్ మెడిసిన్‌ను ఇస్తారు. తూజా, నైట్రిక్ యాసిడ్, నేట్రమ్‌మ్యూరియాటికమ్, ఆర్సెనికమ్ ఆల్బమ్, లాపిస్ అల్బా, రస్టాక్స్ వంటి మందులతో తెల్లమచ్చలకు సమర్థంగా చికిత్సను అందించవచ్చు.



డాక్టర్ టి.కిరణ్ కుమార్,
డైరెక్టర్, పాజిటివ్ హోమియోపతి,
విజయవాడ, వైజాగ్

సాక్షి ఫ్యామిలీ
సినిమా
విజయవాడ
గురువారం
1-2-2018



● సాయి కొర్రపాటి, గుణ్ణం గంగరాజు, కల్యాణ్ దేవ్, చిరంజీవి, సెంథిల్, కీరవాణి, రాజమౌళి, మాళవికా నాయర్, రాకేష్ శశి, ఎన్వీ ప్రసాద్

అల్లుడి సినిమాకి మామ క్లాప్

సన్ ఇన్ లా... అంటే అల్లుడు అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందులోనే 'సన్' కూడా ఉంది. అంటే కుమారుడు. ఓన్ సన్ రామ్‌చరణ్‌ని సక్సెస్‌ఫుల్ హీరోగా చూస్తున్న చిరంజీవి ఇప్పుడు అల్లుడు కల్యాణ్ దేవ్ లోనూ సన్‌ని చూసుకుంటారని ఊహించవచ్చు. చిరు చిన్న అల్లుడు కల్యాణ్ దేవ్ హీరోగా పరిచయం అవుతోన్న సినిమా బుధవారం ప్రారంభమైంది. 'ఈగ', 'లెజెండ్' వంటి భారీ చిత్రాలతో పాటు 'ఊహలు గుసగుసలాడె', 'దిక్కులు చూడకు రామయ్య' వంటి స్మాల్ బడ్జెట్ హిట్ మూవీస్ కూడా తీసిన వారాహి చలన చిత్రం పై ఈ చిత్రం రూపొందనుంది. 'జత కలిసె' ఫేమ్ రాకేష్ శశి దర్శకత్వంలో రజని కొర్రపాటి ఈ సినిమా నిర్మిస్తున్నారు. 'ఎవడే సుబ్రమణ్యం' ఫేమ్ మాళవికా నాయర్ కథానాయిక. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి చిరంజీవి క్లాప్ ఇవ్వగా, దర్శకుడు రాజమౌళి గౌరవ దర్శకత్వం వహించారు. సంగీత దర్శకుడు కీరవాణి కెమెరా స్విచ్చాన్ చేశారు. నిర్మాత సాయి కొర్రపాటి మాట్లాడుతూ– ''చిరంజీవిగారి అల్లుడు కల్యాణ్ దేవ్‌ని మా సినిమాతో టాలీవుడ్‌కి పరిచయం చేయడం చాలా ఆనందంగా ఉంది. రాకేష్ శశి తయారు చేసిన అద్భుతమైన కథను ఎక్కడా రాజీపడకుండా భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తాం. 'బాహుబలి' చిత్రానికి పని చేసిన సెంథిల్ కుమార్ మా సినిమాకి కెమెరా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అతి త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం'' అన్నారు. ఎన్వీ ప్రసాద్, గుణ్ణం గంగరాజు, కల్యాణ్ కోడూరి, అవసరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తనికెళ్ల భరణి, పోసాని కృష్ణమురళి, నాజర్, రాజీవ్ కనకాల, మురళీశర్మ, 'సత్యం' రాజేష్, ప్రగతి, కళ్యాణి నటరాజన్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: యోగేష్, సమర్పణ: సాయి శివాని, నిర్మాణం: సాయి కొర్రపాటి.



● అశోక్, ప్రమోద్, వంశీ, అనుష్క, విక్కీ, తమన్

మంచి టీమ్ కుదిరితేనే అది సాధ్యం - అనుష్క

'అరుంధతి, రుద్రమదేవి' చిత్రాలకు అనుష్క ఎంత ఎఫర్ట్ పెట్టి పని చేశారో 'భాగమతి'కి కూడా అంతే కష్టపడ్డారు. అందుకు తనకు హ్యాట్సాఫ్. ఈ సినిమా పాయింట్‌ను నమ్మి అశోక్ ఇన్నేళ్లు ట్రావెల్ చేశాడు. తన నమ్మకం ఈరోజు నిజమైంది'' అని నిర్మాత 'దిల్' రాజు అన్నారు. అనుష్క టైటిల్ రోల్‌లో అశోక్ దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించిన 'భాగమతి' ఇటీవల విడుదలైంది. హైదరాబాద్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో 'దిల్' రాజు మాట్లాడుతూ– ''భాగమతి' హిట్‌తో కొత్త కాన్సెప్ట్ సినిమాలను ఆదరిస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. వంశీ, ప్రమోద్, విక్కీలను చూస్తుంటే నన్ను నేను చూసుకుంటున్నట్లు ఉంది. నేను ఆరేళ్లలో ఐదు హిట్స్ కొట్టినట్లే, యు.వి. క్రియేషన్స్‌పై ఆరేళ్లలో ఐదు హిట్స్ సాధించారు'' అన్నారు. ''భాగమతి' విడుదలైన రోజు నుంచి నేటి వరకు పాజిటివ్ టాక్‌తో రన్ అవుతోంది. లేడీ ఓరియంటెడ్ సినిమాలు బాగా చేస్తున్నావని చాలామంది అంటుంటారు. ఒక మంచి బ్యానర్, టీమ్ కుదిరినప్పుడే అది సాధ్యమవుతుంది'' అన్నారు అనుష్క. ''ఇది సక్సెస్‌మీట్ కాదు.. సక్సెస్‌ఫుల్ ప్రయాణం. 2012లో స్టార్ట్ చేసిన జర్నీ ఇది. అప్పటి నిర్ణయం సరైనదని ఈరోజు రుజువైంది. ఈ సక్సెస్ క్రెడిట్ అంతా అనుష్క, నిర్మాతలకే చెందుతుంది'' అన్నారు అశోక్. ఈ కార్యక్రమంలో వంశీ, ప్రమోద్, విక్కీ, రవీందర్, తమన్, ప్రభాస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



● పరిణీతి చోప్రా

మాల్దీవుల్లో మస్తీ

... చేస్తూ ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు పరిణీతి చోప్రా. స్కూబా డైవింగ్ అంటే ఈ బ్యూటీకి చాలా ఇష్టం. ఆల్రెడీ ఆమె సర్టిఫైడ్ డైవర్ కూడా. సో.. రొటీన్‌గా కాకుండా కొంచెం డిఫరెంట్ డైవ్స్ చేయాలని డిసైడై మరీ మాల్దీవులకి వెళ్లారు. మరి పరిణీతికి చేతిలో సినిమాల్లేవా? అంటే.. అలాంటిదేమీ లేదండి బాబు. ఆల్రెడీ దిబాకర్ బెనర్జీ దర్శకత్వంలో అర్జున్ కపూర్ హీరోగా రూపొందుతున్న 'సందీప్ ఔర్ పింకీకీ ఫరార్' చిత్రంలో ఆమె హీరోయిన్‌గా నిన్నమొన్నటి వరకు జరిగిన షూట్‌లో పాల్గొన్నారు. ఇంకో వైపు విశాల్ షా దర్శకత్వంలో రూపొందనున్న 'నమస్తే లండన్' సినిమాలోనూ పరిణీతి హీరోయిన్‌గా నటించనున్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న అంటే.. వేలంటేన్స్ డే నాడు సెట్స్‌పైకి వెళుతుంది. ఇందులోనూ అర్జున్ కపూర్‌నే హీరో కావడం విశేషం. ఈ రెండు సినిమాల్లోనే కాకుండా అనురాగ్ సింగ్ దర్శకత్వంలో అక్షయ్ కుమార్ హీరోగా రూపొందనున్న 'కేసరి' చిత్రంలోనూ పరిణీతినే కథానాయిక అన్న విషయం తెలిసిందే. ఇలా వరుస చాన్స్‌లతోపాటు వీలు చిక్కినప్పుడుల్లా ఎంజాయ్ చేస్తూ లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటున్నారు పరిణీతి. ప్రొఫెషన్‌ని, పర్సనల్ లైఫ్‌ని చక్కగా బాల్యెన్స్ చేసుకుంటున్నారంటే.. పేరులోనే కాదు.. ఆలోచనలపరంగా కూడా పరిణితి చెందినట్లు ఉన్నారు కదూ.

బెస్ట్ బర్త్‌డే గిఫ్ట్ అదే!

రీసెంట్ (జనవరి 5)గా బర్త్‌డేను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు దీపికా పదుకోన్. ఆ రోజు ఆమెకు ఎన్నో గిఫ్ట్స్ వచ్చి ఉండొచ్చు. ఎందరో విషెస్ చెప్పి ఉండొచ్చు. ''అయితే నా బెస్ట్ బర్త్‌డే గిఫ్ట్ అంటే దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ చెప్పిన ఒక మాట'' అంటున్నారు దీపికా పదుకోన్. 'పద్మావత్' చిత్రం జనవరి 25న రిలీజైన విషయం తెలిసిందే. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో దీపికా పదుకోన్, రణ్‌వీర్ సింగ్, షాహిద్ కపూర్ ముఖ్య తారలుగా నటించారు. ఈ సినిమా సెన్సార్ జనవరి 5న కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డ్ ఏమంటుందో? రివైజింగ్ కమిటీకి పంపడంటూ సర్టిఫికెట్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందేమో అనే టెన్షన్ చిత్రబృందంలో ఉండేది. అయితే సెన్సార్ వైజ్‌గా యూనిట్ ఇబ్బందిపడ లేదు. ఇక్కడ విశేషం ఏంటంటే.. దీపికా బర్త్‌డే నాడే 'పద్మావత్' సెన్సార్ కంప్లీట్ అయిన విషయాన్ని భన్సాలీ ఫోన్‌లో దీపికకు చెప్పారట. ''ఫ్యామిలీ మెంబర్స్‌తో బర్త్‌డే పార్టీని ఎంజాయ్ చేస్తున్నాను. ఆ టైమ్‌లో సంజయ్‌లీలా భన్సాలీ ఫోన్ చేసి 'పద్మావత్' సెన్సార్ కంప్లీట్ అయిన విషయాన్ని చెప్పారు. మోస్ట్ ప్రిషియస్ అండ్ బెస్ట్ బర్త్‌డే గిఫ్ట్ అదే'' అని దీపికా పదుకోన్ పేర్కొన్నారు.



బాలీవుడ్ స్పైస్

● దీపికా పదుకోన్

తొలి అడుగు ముగిసింది

ఎవరిది అంటే.. రాజ్‌కుమార్ రావ్ అండ్ టీమ్ ది. ఎందుకు అంటే.. థియేటర్‌లో నవ్విస్తూ భయపెట్టడానికి. ఎలా అంటే మాత్రం సిల్వర్ స్క్రీన్‌పై చూడాల్సిందే అంటున్నారు 'స్త్రీ' చిత్రబృందం. రాజ్‌కుమార్ రావ్, శ్రద్ధా కపూర్ జంటగా అమర్ కౌశిక్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'స్త్రీ'. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ సినిమాకు రాజ్ నిడిమోరు, కృష్ణ డీకే కథను అందించారు. ఈ సినిమా షూటింగ్ చందేరీలో జరిగింది. మంగళవారంతో ఫస్ట్ షెడ్యూల్‌ను కంప్లీట్ చేశారు. ''బ్యూటిఫుల్ టౌన్ చందేరిలో ఫస్ట్ షెడ్యూల్‌ను కంప్లీట్ చేశాం. సెట్‌లో అందరం ఎంజాయ్ చేస్తూ వర్క్ చేస్తున్నాం. మోస్ట్ అమేజింగ్ టీమ్‌తో వర్క్ చేస్తున్నాను'' అని పేర్కొన్నారు రాజ్‌కుమార్ రావ్.



● రాజ్‌కుమార్ రావ్

ఇప్పుడు రీల్ డాడ్ అండ్ డాటర్

'ఏక్ లడ్కీ కో దేఖా తో ఏశా లగా....' అంటూ '1942 ఎ లవ్ స్టోరీ' సినిమాలో మనీషా కొయిరాలా కోసం అనిల్ కపూర్ పాడిన లవ్ సాంగ్ ఎంత ఫేమసో మనందరికీ తెలిసిందే. ఈ సినిమా విడుదలైన 24 ఏళ్లకు అనిల్ కపూర్ 'ఏక్ లడ్కీ కో దేఖా తో ఏశా లగా' పేరుతో సినిమా చేయడం విశేషం. మరో విశేషం ఏంటంటే.. ఇందులో ఆయన ముద్దుల కూతురు సోనమ్ కపూర్ కూడా నటిస్తున్నారు. ఇంకో విశేషం కూడా ఉంది. ఈ సినిమాలో అనిల్ కపూర్‌కు జోడిగా జూహీ చావ్లా నటిస్తున్నారు. దాదాపు 11 ఏళ్ల తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తుండటం విశేషం. ఈ సినిమా ఫస్ట్ డే షూటింగ్ క్లాప్ బోర్డ్‌ను పోస్ట్ చేసి, ''ఇండస్ట్రీకు వచ్చిన పదేళ్లకు ఫస్ట్ టైమ్ మా నాన్నగారితో కలిసి యాక్ట్ చేస్తున్నాను. మీకు 'ఆన్ స్క్రీన్ డాటర్'గా కనిపించబోతున్నందుకు చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. థాంక్యూ షెల్లీ చోప్రధర్ (చిత్రదర్శకుడు). ఇంత ఇంట్రెస్టింగ్ స్టోరీ రాసినందుకు. ఈ సినిమాను నిర్మిస్తున్నందుకు విధు వినోద్ చోప్రాకు ప్రత్యేక కృతజ్ఞతలు'' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు సోనమ్. దానికి అనిల్ కపూర్ ''మనిద్దరం కలిసి యాక్ట్ చేద్దాం అంటే నువ్వు డైరెక్ట్‌గా రిజెక్ట్ చేసిన రోజులు ఉన్నాయి. ఇప్పుడు చూడు.. ఎక్కడున్నామో? నీకు ఎగ్జైటెడ్‌గా ఉందేమో.. నాకు మాత్రం చాలా నెర్వస్‌గా ఉంది'' అని సరదాగా రిప్లై ఇచ్చారు. రియల్ లైఫ్‌లో తండ్రీ కూతురైన అనిల్, సోనమ్‌లను రీల్‌పై డాడ్ అండ్ డాటర్‌గా చూడటం అభిమానులకు పండగలా ఉంటుంది. ఈ సినిమా అక్టోబర్ 12న విడుదల కానుంది.



● అనిల్ కపూర్

● సోనమ్ కపూర్

ఐ యామ్ అవినాష్



● దుల్కర్ సల్మాన్

అవినాష్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఐదంకెల జీతం. వీకెండ్ పార్టీలు, పబ్‌లు. అప్పుడప్పుడు ఫ్రెండ్స్‌తో అవుటింగ్‌లు. ఫుల్ బిందాస్ లైఫ్. ఎప్పుడూ ఒకేలా ఉంటే అది లైఫ్ ఎందుకవుతుంది? సడన్‌గా లైఫ్‌లో బిగ్ టర్న్. అంతే ఆల్ చేంజ్. జాబ్‌లోనే కాదు అతని లైఫ్‌లో కూడా. హిందీ చిత్రం 'కర్వాన్' స్టోరీ లైన్ ఇదేనట. దుల్కర్ సల్మాన్, ఇర్ఫాన్ ఖాన్, కృతి కర్భందా, మిథిలా పాల్కర్, రోనీ స్క్రూవాలా ముఖ్య తారలుగా ఆకాశ్ ఖురానా తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాతోనే మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ హిందీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నారు. ''ఇర్ఫాన్ ఖాన్, రోనీ స్క్రూవాలాతో స్క్రీన్ షేర్ చేసుకోవడం చాలా హ్యాపీ. ఈ సినిమా జర్నీలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటున్నాను. స్టార్టింగ్ డే నుంచి షూటింగ్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నా. ఇంత మంచి టీమ్, ఇలాంటి మంచి సినిమాతో హిందీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది'' అన్నారు దుల్కర్ సల్మాన్. రోడ్ జర్నీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా సాగుతుందట. అది సరే.. ఇంతకీ అవినాష్ ఎవరో చెప్పలేదు కదూ. తెలుగులో అయితే.. అఖిల్ గుర్తుకు రావొచ్చు. 'హలో'లో తను చేసిన పాత్ర పేరది. బట్... 'కర్వాన్'లో మై నేమ్ ఈజ్ అవినాష్ అంటున్నారు దుల్కర్ సల్మాన్.

గన్నవరం నుంచి మామిడి ఎగుమతికి నో చాన్స్

కార్గో సేవల్లో మరింత జాప్యమే కారణం..



సాక్షి, అమరావతి: గన్నవరం విమానాశ్రయం నుంచి ఈ ఏడాది కూడా మామిడి ఎగుమతులకు అవకాశాలు కనిపించట్లేదు. కార్గో సేవలు ఇప్పటివరకు అందుబాటులోకి రాకపోవడమే ఇందుకు కారణం. రాష్ట్రంలో 4,97,000 హెక్టార్లలో మామిడి సాగు చేస్తున్నారు. ఏటా సుమారుగా 25,22,000 టన్నుల దిగుబడి వస్తోంది. ఇది దేశంలోని మొత్తం మామిడి సాగులో 14.8 శాతానికి సమానం. కార్గో సేవలు అందుబాటులోకొస్తే ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలకు నేరుగా త్వరితగతిన ఎగుమతి చేయడానికి వీలవుతుందని భావిస్తున్న మామిడి ఎగుమతిదారులు ఇందుకోసం ఎప్పట్నుంచో ఎదురుచూస్తున్నారు. మూడేళ్లుగా ఇదిగో అదిగో అంటూ ఊరిస్తూ వస్తున్న కార్గో సేవలు ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. కనీసం మరో రెండు నెలల సమయం పట్టే వీలుందని గన్నవరం విమానాశ్రయ అధికారులు అంటున్నారు. దీంతో ఈ ఏడాదికి గన్నవరం నుంచి మామిడి ఎగుమతికి అవకాశాల్లేనట్టేనని ఏపీ చాంబర్స్ వర్గాలు భావిస్తున్నాయి. కార్గో సేవలకు అవసరమైన ఎక్సరే మిషన్లు దిగుమతిలో ఆలస్యమవడం ఇందుకు ప్రధాన కారణమని విమానాశ్రయ అధికారులు చెబుతున్నారు. ఈ కార్గో సేవలను లీజు కింద రెండేళ్లకు హైదరాబాద్‌కు చెందిన శ్రీపా లాజిస్టిక్స్‌కు అప్పగించారు. వీటికి సంబంధించి ఎక్సరే మిషన్లు బిగించాల్సి ఉందని, అలాగే బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆఫ్ ఇండియా(బీసీఎస్ఐ)నుంచి అనుమతులు రావాల్సివుందని గన్నవరం ఎయిర్‌పోర్టు డైరెక్టర్ జి.మధుసూదనరావు చెప్పారు. ఇవన్నీ పూర్తయి మరో 45 రోజుల్లోగా సేవలు అందుబాటులోకి రాగలవని తెలిపారు. ముందుగా రోజుకు 8 నుంచి 10 టన్నుల సామర్థ్యం మేరకే కార్గో సేవలు అందుబాటులోకొస్తాయని, తర్వాత దీన్ని క్రమేపీ 100 టన్నులకు పెంచుతామని చెప్పారు. తొలిదశలో ఆక్వా ఉత్పత్తులు, ఎక్కువ కాలం నిల్వ ఉండని వ్యవసాయ, ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై ప్రధానంగా దృష్టి సారిస్తామన్నారు.

రక్షణ కేంద్రం ఏర్పాటుకు భూమి అప్పగింత



ఫారెస్ట్ రేంజ్ అధికారికి భూ బదలాయింపు పత్రాలు అందిస్తున్న ఎమ్మార్వో

నాగాయలంక (అవనిగడ్డ): దివిసీమలోని గుల్లలమోదలో రక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రధాన అడ్డంకి తొలగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బుధవారం 381 ఎకరాల రెవెన్యూ భూమిని అటవీ శాఖ అధికారులకు అప్పగించడంతో మార్గం సుగమమైంది. కృష్ణా జిల్లా నాగాయలంక మండలం గుల్లలమోదలో కేంద్ర రక్షణశాఖ (డీఆర్‌డీవో) ఆధ్వర్యంలో రక్షణ కేంద్రం (మిస్సైల్ లాంచింగ్ స్టేషన్) ఏర్పాటు కోసం నాలుగేళ్ల కిందట అంకురార్పణ చేశారు. రూ.వెయ్యి కోట్లు నిధులు సైతం కేటాయించారు. తీర ప్రాంతంలో 381.61 ఎకరాల అటవీ భూమిని కేటాయించారు. అప్పటి నుంచి పర్యావరణ, అటవీశాఖ అనుమతులు, రైతులకు నష్టపరిహారం వంటి సమస్యలతో ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం నెలకొంటూ వచ్చింది. ఈ కేంద్రం ఏర్పాటుకు కేటాయించిన అటవీ భూములకు ప్రతిగా అంతే విస్తీర్ణం ఉన్న రెవెన్యూ భూమిని అటవీ శాఖకు బదలాయించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో సార్లగొంది గ్రామం ఆర్ఎస్ నంబర్ 674లో ఉన్న రెవెన్యూ భూమిని అప్పగిస్తూ తహసీల్దార్ ఎస్.నరసింహారావు ఫారెస్ట్ రేంజ్ అధికారిణి భవానీకి బుధవారం భూ బదలాయింపు పత్రాలు అందజేశారు.

కృష్ణా వర్సిటీ రిజిస్ట్రార్‌గా ఆచార్య కింగ్



ఆచార్య కింగ్‌ను అభినందిస్తున్న ఏయూ వీసీ నాగేశ్వరరావు

ఏయూక్యాంపస్ (విశాఖ తూర్పు): కృష్ణా వర్సిటీ (మచిలీపట్నం) రిజిస్ట్రార్‌గా ఆంధ్ర యూనివర్సిటీ కెమికల్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ ఆచార్యులు పులిపాటి కింగ్ నియమితులయ్యారు. గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించనున్న ఆయన్ని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు తన కార్యాలయంలో బుధవారం అభినందించారు. వర్సిటీ ఆచార్యులు విభిన్న వర్సిటీలకు పరిపాలనా బాధ్యతలను చేపట్టడంపై వీసీ హర్షం వ్యక్తం చేశారు. కృష్ణా వర్సిటీ ప్రగతికి అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి పటిష్టంగా అమలు చేయాలని ఆకాంక్షించారు. ఆచార్య కింగ్ మాట్లాడుతూ..ఏయూలో గతంలో చేపట్టిన పదవుల అనుభవంతో తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. కృష్ణా వర్సిటీ వీసీ ఆచార్య రామకృష్ణారావు, పాలక మండలి సభ్యులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని అన్నారు.

పోలీసుల వేధింపులు తాళలేక వ్యాపారి మృతి



శ్రీనివాసరావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న కొడాలి నాని



శ్రీనివాసరావు (ఫైల్)

గుడివాడ టౌన్ (గుడివాడ): పోలీసుల వేధింపులు తట్టుకోలేక ఓ చిరువ్యాపారి గుండెపోటుతో మృతి చెందిన ఘటన కృష్ణాజిల్లా గుడివాడలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కాకర్ల వీధి గీతాభవన్ రోడ్డుకు చెందిన బేర శ్రీనివాసరావు(48) చిరు వ్యాపారి. గుట్కా వ్యాపారం చేస్తున్నాడని ఈ నెల 7వ తేదీన వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్ బెయిల్‌పై విడిచిపెట్టి, 8వ తేదీన మరో కేసులో నిందితుడిగా పేర్కొని అరెస్టు చేశారు. అప్పటి నుంచి పోలీసులు తరచు శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి హింసించారు. మంగళవారం రాత్రి 11 గంటలకు శ్రీనివాసరావు ఇంటికి వచ్చిన పోలీసులు గంటసేపు అతనితో వాదులాటకు దిగారు. తెల్లవారుజామున 4 గంటలకు వస్తామని, రాజమండ్రిలో గుట్కా ప్యాకెట్లు అమ్మే వ్యక్తిని చూపించాలని బెదిరించారు. తెల్లవారు జామున పోలీసులు శ్రీనివాస్ కుమారుడు గణేష్‌ను కారులో ఎక్కించుని రాజమండ్రికి తీసుకెళ్లారు. దీంతో శ్రీనివాస్ తీవ్ర ఆందోళన చెంది మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుండెపోటుతో మృతి చెందారు. తండ్రి మృతి చెందిన గంటకు గణేష్‌ను పోలీసులు బస్టాండ్ సమీపంలో వదిలి వెళ్లిపోయారు. వన్ టౌన్ పోలీసులు తమ తండ్రిని చిత్రహింసలు పెట్టారని, పోలీసుల వల్ల తమకు ప్రమాదం ఉందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) పరామర్శించి ధైర్యం చెప్పారు.

రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ‘పర్యాటక’ అండ!

- ఏప్రిల్ నుంచి నవంబర్ నాటికి జీఎస్‌డీపీ రూ.36 వేల కోట్లు
- ఏటా రాష్ట్రానికొచ్చే పర్యాటకులు 10 కోట్ల మంది
- తిరుపతికి పోటెత్తుతున్న పర్యాటకులు
- రాజధాని పరిధిలో కృష్ణాలో తగ్గుదల, గుంటూరులో పెరుగుదల

సాక్షి, అమరావతి: ఏటా రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య 2.84 లక్షలు పెరిగింది. తద్వారా రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)కి పర్యాటక రంగం అండగా నిలుస్తోంది. 2017–18 (ఏప్రిల్–నవంబర్)లో రాష్ట్రానికి పర్యాటకుల ద్వారా రూ.36,034 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ కాలంలో రాష్ట్రాన్ని 10,62,80,739 మంది సందర్శించారు. కాగా, రాష్ట్రంలో పర్యాటక రంగం ద్వారా ఎక్కువ ఆదాయం చిత్తూరు జిల్లా నుంచే వస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండటమే దీనికి కారణం. గతేడాది తిరుపతి సందర్శించిన పర్యాటకులతో పోల్చితే ఈ ఏడాది పర్యాటకుల సంఖ్య 2.84 లక్షలు పెరిగింది.

రాజధాని పరిధిలో: రాజధాని జిల్లాల్లో ఒకటైన కృష్ణా జిల్లాలో గతేడాదితో పోల్చితే ఈ ఏడాది పర్యాటకులు 65.76 లక్షల మేర తగ్గిపోయారు. గుంటూరు జిల్లాలో మాత్రం గతేడాదితో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో పర్యాటకుల సంఖ్య పెరిగింది. గతేడాది కంటే 11 లక్షల మంది అదనంగా గుంటూరు జిల్లాలో పర్యటించారు. శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం జిల్లాలను సందర్శించిన పర్యాటకుల సంఖ్య పెరిగింది. ఇలా ఉండగా పుట్టపర్తి సత్యసాయిబాబా మృతి చెందిన తర్వాత అనంతపురానికి వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. సాయిబాబా జీవించి ఉన్న సమయంలో ఏటా అనంతపురం జిల్లాకు 50 లక్షలకు తగ్గకుండా పర్యాటకులు వచ్చేవారు. ఇప్పుడు ఆ సంఖ్య పది లక్షలకు తగ్గిపోయింది. గత ఆర్థిక సంవత్సరం చిత్తూరు జిల్లా పర్యాటక రంగంనుంచి రాష్ట్ర స్థూల ఉత్పత్తికి రూ.9,576 కోట్లు వస్తే ఈ ఆర్థిక సంవత్సరం రాష్ట్ర స్థూల ఉత్పత్తికి రూ.10,220 కోట్లు జమ అయింది. రాష్ట్రం మొత్తం మీద గత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు పర్యాటక రంగం ద్వారా రాష్ట్ర స్థూల ఉత్పత్తికి రూ.32,934 కోట్లు వస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.36,034 కోట్లు వచ్చింది.

స్థూల ఉత్పత్తి అంటే: ఏడాది కాలంలో రాష్ట్రంలో తయారైన అంతిమ వస్తు సేవల విలువ. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఏటా లెక్కిస్తారు. వ్యవసాయ రంగం, దాని అనుబంధ రంగాలు, పరిశ్రమల రంగం, సేవల రంగం ఇందులోకి వస్తాయి. సేవల రంగంలోనే పర్యాటక రంగం ఉంటుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి.. ఉదాహరణకు రూ.6,90,000 కోట్లుంటే సేవా రంగం ద్వారా లక్షన్నర కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి అయితే ఇందులో పర్యాటక రంగం ద్వారా వచ్చే రాష్ట్ర స్థూల ఉత్పత్తి 36 వేల కోట్లుగా ఉన్నట్లు. పర్యాటకులు ఎక్కువ మంది సందర్శించి వారు హోటల్స్‌లో దిగడం, పన్నులు చెల్లించడం వంటి కార్యకలాపాల ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తుంది.

అధికారిక లెక్కల ప్రకారం జిల్లాల వారీగా గత ఏడాది, ఈ ఏడాది పర్యాటకుల సందర్శన సంఖ్య.. తద్వారా రాష్ట్ర స్థూల ఉత్పత్తికి వచ్చిన ఆదాయం వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

జిల్లా పేరు	పర్యాటకుల సంఖ్య		రాష్ట్ర స్థూల ఉత్పత్తి (కోట్లలో)	
	2016-17 (ఏప్రిల్-నవంబర్)	2017-18 (ఏప్రిల్-నవంబర్)	2016-17 (ఏప్రిల్-నవంబర్)	2017-18 (ఏప్రిల్-నవంబర్)
అనంతపురం	11,21,66	10,37,540	359	352
చిత్తూరు	2,99,37,649	3,01,44,095	9,576	10,220
తూర్పుగోదావరి	87,13,931	75,16,217	2,787	2,548
గుంటూరు	68,61,191	79,81,016	2,195	2,706
వైఎస్ఆర్	22,62,888	29,60,381	724	1,004
కృష్ణా	1,80,01,400	1,14,24,440	5,758	3,873
కర్నూలు	50,94,206	49,53,670	1,629	1,680
నెల్లూరు	25,15,987	23,09,906	805	783
ప్రకాశం	6,85,219	25,57,370	219	867
శ్రీకాకుళం	1,04,01,267	1,24,55,679	3,327	4,223
విశాఖపట్టణం	1,00,41,249	1,33,03,904	3,212	4,511
విజయనగరం	24,93,620	31,56,404	798	1,070
పశ్చిమగోదావరి	48,34,576	64,80,117	1,546	2,197
మొత్తం	10,29,64,849	10,62,80,739	32,934	36,034



కొండవీడులో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

- రూ240 కోట్లతో ప్లాంటు ఏర్పాటుకు సన్నాహాలు
- గుంటూరు, విజయవాడతో పాటు ఆరు మున్సిపాలిటీల్లో చెత్తను తరలించే యత్నం

సాక్షి, అమరావతి బ్యూరో: రాష్ట్రంలో ప్రప్రథమంగా వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ గుంటూరు జిల్లా నాదెండ్ల మండలం కొండవీడులో ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టును ప్రజల, ప్రైవేటు భాగస్వామ్యంలో నెలకొల్పుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం 15 ఎకరాల భూమిని సైతం 25 సంవత్సరాల లీజుకు జిందాల్ సంస్థకు అప్పగించింది. ఈ భూమికి ప్రభుత్వ మార్కెట్ విలువ ఎంత ఉందో, అందులో 10 శాతాన్ని లీజు మొత్తంగా నిర్ణయించారు. రూ.240 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. ఇప్పటికే సివిల్ పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేసేలా కంపెనీ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కంపెనీ లీజు ముగిసిన తర్వాత ప్రాజెక్టును ప్రభుత్వానికి అప్పగిస్తారు.



వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నమూనా

చెత్త కనిపించదు... వాసన రాదు

కొండవీడు డంపింగ్ యార్డులో నెలకొల్పే ‘జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్ మెంట్ గుంటూరు లిమిటెడ్’ తో పరిసరాల శుభ్రత మెరుగుపడుతుంది. చెత్త కనిపించదు, వాసన రాకుండా ఉంటుంది. ఈ ప్లాంటు అంతా ఆటోమేటిక్‌గా పనిచేస్తుంది. సిబ్బంది అవసరం కూడా తక్కువే. జిందాల్ మేనేజ్‌మెంట్ ఇలాంటి ప్లాంటును ఐదేళ్ల క్రితమే ఢిల్లీలో ఏర్పాటు చేసి విజయవంతంగా నడిపిస్తోంది. ప్రధానంగా గుంటూరు కార్పొరేషన్ పరిధిలో రోజుకు వచ్చే చెత్త 320 టన్నులు, విజయవాడలో 500 టన్నులు, సత్తెనపల్లిలో 60 టన్నులు, తాడేపల్లిలో 30టన్నులు, మంగళగిరిలో 70 టన్నులు, తెనాలిలో 30 టన్నులు, నరసరావుపేటలో 45 టన్నులు, పిడుగురాళ్లలో 40 టన్నులు.. ఇలా రోజుకు వచ్చే 1200 టన్నుల తడి, పొడి చెత్తను మండించి గంటకు 12–15 మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తారు. 1 యూనిట్ విద్యుత్‌ను తయారు చేసేందుకు రూ.6.75 ఖర్చు అవుతుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. దీని ద్వారా చివరకు 20 టన్నుల వేస్ట్ మాత్రమే మిగులుతుందని పేర్కొంటున్నాయి. చైనాలో ఇలాంటి ప్లాంట్‌లు 400కు పైగా ఉన్నాయి. ఇండియాలో ఢిల్లీలో రెండు ప్లాంట్లు ఇప్పటికే పని చేస్తున్నాయి. మధ్య ప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో మూడో ప్లాంట్ ఉంది. ఈ ప్లాంట్ల ద్వారా శాశ్వతంగా ప్రజలకు డంపింగ్ యార్డు సమస్య తీరనుంది. ఇలాంటి ప్రాజెక్టులతో నగరాలు, పట్టణాల్లో చెత్త సమస్య తీరనుంది.

వనమిత్రలుగా అటవీ నర్సరీలు

మంత్రి శిద్దా రాఘవరావు వెల్లడి

సాక్షి, అమరావతి: అటవీ నర్సరీలను అటవీసేవా కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. వీటికి ‘‘వనమిత్ర’’అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. వనమిత్ర కార్యక్రమం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రహదారుల సమీపంలో 20 నర్సరీలను ఇప్పటికే గుర్తించామన్నారు. బుధవారం వెలగపూడి తాత్కాలిక సచివాలయంలో అటవీశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కాగా, రొయ్యల ఉత్పత్తిలో యాంటి బయాటిక్స్ అవశేషాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు రొయ్యలసాగు రైతుల సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో మంత్రి ఆదినారాయణరెడ్డి తెలిపారు. అలాగే బీసీలకు కొత్తగా 65 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నట్టు బీసీ సంక్షేమ శాఖ మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. మరోవైపు, ఫేస్‌బుక్ అభివృద్ధి చేసే టెక్నాలజీని పరిశీలించడానికి ఏపీలో పైలెట్ ప్రాజెక్ట్‌లు ఏర్పాటు చేసేందుకు ఫేసుబుక్ అంగీకరించినట్టు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమెరికా పర్యటనలో భాగంగా మంత్రి శాన్‌ఫ్రాన్సిస్‌కోలోని ఫేస్‌బుక్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి ఆ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. అనంతరం గూగుల్ క్లౌడ్ టీంను కూడా కలసి రాష్ట్రాన్ని క్లౌడ్ హబ్‌గా మార్చడానికి సహకారం అందించాలని కోరారు.

రైతులు కాదట.. పరిహారం రాదట!

- కృష్ణా లంక భూములపై సర్కారు స్పష్టీకరణ
- అసైన్డ్ భూములకు పరిహారం రాదని వెల్లడి
- తమను రైతులుగా గుర్తించాలని లింగాయపాలెం దళితుల పోరాటం
- న్యాయం చేయకుంటే ఆందోళనకు సిద్ధమంటున్న రైతులు



లింగాయపాలెం లంక పొలాల్లో సాగులో ఉన్న మునగతోట వద్ద బాధిత రైతులు



లంక భూముల్లో బోర్లకు ప్రభుత్వం ఇచ్చిన విద్యుత్ కనెక్షన్

సాక్షి అమరావతి బ్యూరో/తుళ్లూరు రూరల్: తమ భూములను సర్వే చేసి, సరిహద్దులు గుర్తించాలని దళిత రైతులు 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అమరావతిని రాజధానిగా ప్రకటించిన తర్వాత గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం లింగాయపాలెం రైతన్నల కష్టాలు మరింత పెరిగాయి. లింగాయపాలెం దళిత రైతులు కృష్ణానదికి ఆనుకుని ఉన్న లంక భూములను దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వీరికి రుణాలు మంజూరు చేశాయి. ప్రత్యేక లైన్లను ఏర్పాటు, కరెంటు సౌకర్యం కల్పించాయి. రాజధాని నిర్మాణానికి తమ భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకొచ్చారు. అయితే, ఈ భూములకు సరైన పత్రాలు లేవని, వాటిని సాగుచేసుకుంటున్న వారికి పరిహారం రాదని అధికారులు తేల్చిచెబుతున్నారు.

వందల అర్జీలు.. వినతులు

తమ ఆధీనంలో ఉన్న 45 ఎకరాల లంక భూమిని సర్వే చేయాలని దళిత రైతులు నాలుగేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో, గుంటూరు కలెక్టరేట్‌లో వందల సార్లు అర్జీలు అందజేశారు. అయినా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. న్యాయం చేయాల్సిన అధికారులే భూములు అమ్ముకోండి, సమస్యలుండవు అని ఉచిత సలహాలు ఇస్తున్నారని దళిత రైతులు వాపోతున్నారు. తమ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కారించకపోతే ఆందోళనకు సిద్ధమని స్పష్టం చేస్తున్నారు.

నలభై ఏళ్లుగా తిరుగుతున్నా..



‘‘1977లో కృష్ణా నదికి భారీ వరద వచ్చింది. అప్పుడు మా ఊరంతా మునిగిపోయింది. నదీ ప్రవాహ వేగానికి భూముల సరిహద్దులు మారిపోయాయి. మా భూములను సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలని అప్పటి నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నాం. ఇప్పటిదాకా ఎవరూ మా సమస్యను పరిష్కరించడానికి ముందుకు రాలేదు’’

– జొన్నకూటి పెద్దపాములు, లింగాయపాలెం

పరిహారం రాదట!



‘‘రాజధాని నిర్మాణానికి మా భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చాం. మావి అసైన్డ్ భూములని, వాటికి పరిహారం రాదని అధికారులు చెబుతున్నారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతేడాది మా ఊరికి వచ్చినప్పుడు మా బాధలు చెప్పుకున్నాం. ఆయన మా తరపున పోరాటం చేసినా ప్రభుత్వానికి చీమ కుట్టిన్నట్లు కూడా లేకపోవడం దారుణం’’

– గెత్తం ప్రసాదరావు, లింగాయపాలెం

మార్చి 12న వ్యవసాయ కమిషనర్ కార్యాలయం ముట్టడి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం నిర్ణయం

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు రైతు మిత్ర, జాయింట్ లయబులిటీ, రుణ అర్హత కార్డులు కలిగిన కౌలు రైతులకు పూర్తి రుణ మాఫీ చేయాలని మార్చి 12న గుంటూరులోని వ్యవసాయ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించాలని ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతుల సంఘం నిర్ణయించింది. బుధవారం విజయవాడలోని సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్టు సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నాగబోయిన రంగారావు, పి జమలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2011– కౌలు రైతుల చట్టం ప్రకారం గుర్తింపు కార్డులు, పంటరుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమైందని, దీంతో సంస్థాగత రుణాలు అందక అధిక వడ్డీలకు రుణాలు తెచ్చి పెట్టుబడుల పెట్టి పీకలలోతు అప్పుల్లోకి కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధరలు కూడ దక్కడం లేదని, ఉత్పత్తి ఖర్చులు కూడ రాక చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం కనీసం ఎక్స్‌గ్రేషియో కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఈ–క్రాప్ బుకింగ్‌లో వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను నమోదు చేయటం లేదని, దీంతో పండించిన పంటలను అమ్ముకోవాలన్నా అనేక సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు.

● తెలంగాణ

తెలంగాణ కొత్త సీఎస్‌గా జోషి



ఎస్పీసింగ్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌కే జోషి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శైలేంద్ర కుమార్ జోషి నియమితులయ్యారు. ప్రస్తుత సీఎస్ ఎస్పీ సింగ్ పదవీకాలం బుధవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో కొత్త సీఎస్‌గా జోషిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎస్పీ సింగ్ పదవీ కాలాన్ని మూడు నెలల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినా కేంద్రం నుంచి అనుమతి లభించలేదు. దీంతో ఆయన స్థానంలో ఎస్‌కే జోషిని నియమిస్తూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు నిర్ణయం తీసుకున్నారు. బుధవారం ఉదయం ఆయన్ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సాధారణ పరిపాలనా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త సీఎస్‌గా నియమితులైన జోషి ప్రస్తుతం నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాలుగో సీఎస్‌గా జోషి నియమితులయ్యారు.

మధ్యాహ్నమే బాధ్యతలు: కొత్త సీఎస్‌గా నియమితులైన జోషి బుధవారం మధ్యాహ్నమే బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం చంద్ర గ్రహణం మొదలవటంతో అంతకుముందే 3 గంటల సమయంలో బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలోని సమత బ్లాక్‌లో సీఎస్ ఎస్పీ సింగ్ తన బాధ్యతలను జోషికి అప్పగించారు. ఈ సందర్భంగా జోషి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రైళ్ల ప్రత్యక్ష సమాచారం ‘హైలైట్స్’లో..

సాక్షి, హైదరాబాద్: నగరంలోని సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌ల నుంచి రాకపోకలు సాగించే ప్రధాన రైళ్లు, ఎంఎంటీఎస్ రైళ్ల రాకపోకలపై ప్రత్యక్ష సమాచారం మొబైల్ ఫోన్‌లలో లభించనుంది. దక్షిణమధ్య రైల్వే గతంలో ప్రవేశపెట్టిన హైదరాబాద్ లైవ్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్(హైలైట్స్) అనే మొబైల్ యాప్‌ను ఆధునీకరించి ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా నగరంలోని వివిధ మార్గాల్లో రాకపోకలు సాగించే 121 ఎంఎంటీఎస్ సర్వీసులు, ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ప్యాసింజర్ రైళ్లు ఏ సమయంలో ఎక్కడ ఉన్నాయో ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చు. రన్నింగ్ ట్రైన్‌ల సమాచారం కూడా లభిస్తుంది. ఆండ్రాయిడ్, స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు గూగుల్ ప్లేస్టోర్ నుంచి హైలైట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు. తమకు కావలసిన రైలు సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చు.

9 నుంచి ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ సదస్సు

సాక్షి, హైదరాబాద్: 16 ఏళ్ల అనంతరం ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ కార్యవర్గ, జాతీయ ప్రతినిధుల సమావేశాలకు హైదరాబాద్ వేదికైంది. గతంలో 2002లో ఈ సమావేశాలు జరిగాయి. ఇస్లామీ (షరియత్) ధర్మశాసనాల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటోందని, ట్రిపుల్ తలాక్ బిల్లు నేపథ్యంలో సమావేశాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముస్లిం ధర్మశాసనాలకు అనుగుణంగా ముస్లింల వ్యక్తిగత, సామూహిక జీవిత విధానం షరియత్ ప్రకారం ఉండాలని, ఇందులో ప్రభుత్వ జోక్యం సరికాదని ముస్లిం ధార్మిక సంస్థలు, మత గురువులు, ఉలేమాలతో 1973లో హైదరాబాద్‌లోనే ముస్లిం పర్సనల్ లా బోర్డు ఏర్పాటు జరిగింది. బోర్డు ఏర్పాటులో నగర ముస్లింలు కీలక పాత్ర పోషించారు. కాగా ఫిబ్రవరి 9 నుంచి మూడు రోజుల పాటు ఓవైసీ ఆసుపత్రిలో బోర్డు సమావేశాలు జరుగనున్నాయని మీడియా ఇన్‌చార్జ్ అబ్దుల్ మజీద్ బుధవారం తెలిపారు.

గద్దెనెక్కిన సారలమ్మ

మేడారం నుంచి సాక్షిప్రతినిధి: తెలంగాణలో మేడారం మహాజాతర మొదలైంది! కన్నెపల్లి నుంచి సారలమ్మ.. పూనుగొండ నుంచి పగిడిద్దరాజు.. కొండాయి నుంచి గోవిందరాజులు.. ఈ ముగ్గురి రాకతో బుధవారం మేడారం వన జాతర అంగరంగ వైభవంగా షురూ అయింది. బుధవారం రాత్రి భక్తుల జయజయధ్వానాల మధ్య సారలమ్మ గద్దెనెక్కింది. అంతకుముందు సాయంత్రం కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం వడ్డెలు(పూజారులు) ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 8.12 గంటల సమయంలో గుడి నుంచి మొంటె(వెదురు బుట్ట)లో అమ్మవారి ప్రతిరూపమైన పసుపు, కుంకుమలు తీసుకుని మేడారానికి బయలుదేరారు. మార్గం మధ్యలో జంపన్నవాగులో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ్నుంచి మేడారంలోని సమ్మక్క ఆలయానికి చేరుకున్నారు. అక్కడ పగిడిద్దరాజు–సమ్మక్క వివాహం కనులపండువగా సాగింది. అనంతరం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల రూపాలను మేడారం గద్దెలపై చేర్చారు.

తెలంగాణలో పెరిగిన హోంగార్డుల వేతనం

సాక్షి, హైదరాబాద్: పోలీసు కానిస్టేబుళ్లతో సమానంగా వివిధ రకాల విధుల్ని నిర్వర్తిస్తున్న హోంగార్డులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. వీరి రోజువారీ వేతనాన్ని పెంచుతూ హోంశాఖ కార్యదర్శి రాజీవ్ త్రివేది బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హోంగార్డులకు కానిస్టేబుళ్లకు ఉన్నట్లే అనేక సౌలభ్యాలు కల్పించారు. మొత్తంగా ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 14 విభాగాల్లో పనిచేస్తున్న 18,800 మంది హోంగార్డులు లబ్ధి పొందనున్నారు. గతేడాది డిసెంబర్ 13న ప్రగతి భవన్‌లో జరిగిన హోంగార్డుల సమావేశంలో సీఎం కేసీఆర్ పలు హామీలు ఇచ్చిన విషయం విదితమే. వీటిని అమలులోకి తీసుకువస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం హోంగార్డులకు రోజుకు రూ.400 చొప్పున నెలకు రూ.12 వేలు వేతనంగా లభిస్తోంది. ఇకపై రోజుకు రూ.675 చొప్పున నెలకు రూ.20,250 లభించనుంది. ప్రతి ఏడాదీ ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ 1 నుంచి రూ.వెయ్యి చొప్పున ఈ వేతనం పెరగనుంది.

కొత్తగా 28 పురపాలికలు!

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్త పురపాలికల ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. 28 కొత్త మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న పురపాలికల్లో 199 శివారు గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని జిల్లాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచి ఇంకా ప్రతిపాదనలు రావాల్సి ఉండటంతో కొత్త పురపాలికలు, విలీన గ్రామ పంచాయతీల సంఖ్య మరింత పెరగనుంది. సమీపంలోని రెండు, మూడు గ్రామ పంచాయతీలను విలీనం చేసి ఒక్కో కొత్త పురపాలిక ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు వచ్చాయి. ఇలా మొత్తం 52 గ్రామ పంచాయతీల విలీనం ద్వారా 28 కొత్త పురపాలికలు ఏర్పాటు చేయాలని 15 జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా ఐదు పురపాలికల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి.

జనాభా 15 వేలుంటే పురపాలికే!: 15 వేలకు మించిన జనాభా కలిగిన మేజర్ గ్రామ పంచాయతీలతో పాటు ప్రస్తుతం ఉన్న పురపాలికలకు చుట్టూ 1 నుంచి 5 కి.మీల పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలను కొత్త పురపాలికలుగా ఏర్పాటు చేయాలని లేదా ప్రస్తుతం ఉన్న పురపాలికల్లో విలీనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పట్టణ లక్షణాలు, స్వభావం కలిగిన గ్రామ పంచాయతీలను గుర్తించి పురపాలికలుగా ఏర్పాటు చేసేందుకు లేదా సమీప పురపాలికల్లో విలీనం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనల తయారీ కోసం ప్రభుత్వం గత నెలలో 9 మంది ప్రత్యేకాధికారులను నియమించింది. జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన ప్రత్యేకాధికారులు 28 కొత్త పురపాలికల ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న 73 పురపాలికల్లో 199 శివారు గ్రామ పంచాయతీలను విలీనం చేయాలని ప్రతిపాదనలు సమర్పించారు. కాగా, గ్రామ పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం వచ్చే జూలైతో ముగియనుంది. ఆ వెంటనే కొత్త పురపాలికల ఏర్పాటు, పురపాలికల్లో శివారు గ్రామ పంచాయతీల విలీనం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది.

'ఎక్సో'లెంట్ వైద్యం!

- శరీరంలోని ఎక్సోసోమ్‌లతో సరికొత్త వైద్యం
- నేరుగా మందులను అవయవాలకు పంపే అవకాశం
- పూర్తి వివరాలు తెలిస్తే కేన్సర్ వంటి వ్యాధులకు చికిత్స
- 'సాక్షి'ఇంటర్వ్యూలో శాస్త్రవేత్త కల్లూరి రఘు


సాక్షి హైదరాబాద్: మన శరీరంలో కోట్ల సంఖ్యలో ఉండే కణాల్లో డీఎన్ఏ, జన్యువులు ఉంటాయని తెలిసిందే. మరి ఎక్సోసోమ్స్ గురించి ఎప్పుడైనా విన్నారా? ఒకొక్కరిలో కనీసం వెయ్యి లక్షల కోట్ల వరకు ఉండే అతిసూక్ష్మమైన కొవ్వు తిత్తులివి. వీటివల్ల కలిగే ప్రయోజనం మాత్రం ఇప్పటికీ మిస్టరీనే! ఈ విషయాన్ని ఛేదిస్తే కేన్సర్ సహా అనేక వ్యాధులకు మెరుగైన చికిత్స లభిస్తుంది. ఇదే లక్ష్యంగా ఎక్సోసోమ్‌లపై ప్రయోగాలు చేస్తున్నారు శాస్త్రవేత్త రఘు కల్లూరి. హైదరాబాద్‌లో జరుగుతున్న 'ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆన్ సెల్ బయాలజీ'కి వచ్చిన సందర్భంగా 'సాక్షి'తో ఆయన పరిశోధనల వివరాలను పంచుకున్నారు.

ప్రశ్న: ఎక్సోసోమ్‌ల గురించి వివరిస్తారా?

రఘు: కణాలన్నీ విడుదల చేసే అతిసూక్ష్మమైన తిత్తుల్లాంటి నిర్మాణాలు ఇవి. సుమారు 30 ఏళ్ల కిందే వీటిని గుర్తించారు. తొలుత ఇవి కణవ్యర్థాలే అని భావించేవారు. గత పదేళ్లలో ఎక్సోసోమ్‌లకు సంబంధించి వివరాలు అర్థమవుతున్న కొద్దీ వీటిపై ఆసక్తి పెరుగుతోంది. ఇవి కొన్నిసార్లు ఇతర కణాల్లోకి చొచ్చుకుపోగలవని శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు. వీటి ఆధారంగా ఎక్సోసోమ్‌లు వేర్వేరు కణాల మధ్య సమాచారం ఇచ్చిపుచ్చుకునేందుకు ఉపయోగపడతాయని అంచనా. వీటిని నియంత్రించగలిగితే వైద్యరంగంలో సరికొత్త అధ్యాయం మొదలవుతుంది.



కల్లూరి రఘు



ప్ర: వ్యాధులకు, వీటికి సంబంధం ఏంటి?

రఘు: అన్ని ఎక్సోసోమ్‌లు ఒకేలా ఉండవు. కణాల స్థితికి అనుగుణంగా డీఎన్ఏ, ఆర్ఎన్ఏలు మారిపోతుంటాయి. కేన్సర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారి రక్తాన్ని పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. అందుకే ఇవి భవిష్యత్తులో వ్యాధి నిర్ధారణకు సాధనంగా వాడుకోవచ్చని భావిస్తున్నాం. ఇతర కణాల్లోకి సులువుగా చొచ్చుకుపోగలవు కాబట్టి శరీరంలోని వివిధ భాగాలకు మందులు నేరుగా చేరవేయొచ్చు. నేను పనిచేస్తున్న ఎండీ యాండర్సన్ కేన్సర్ సెంటర్ ఎక్సోసోమ్‌లలోకి మందులు చేర్చడంలో ఇప్పటికే విజయం సాధించింది.

ప్ర: ఇంకా ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి?

రఘు: రక్తం నుంచి ఎక్సోసోమ్‌లను వేరు చేసి.. వ్యక్తుల తాలూకా ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయొచ్చు. డీఎన్ఏ మార్పులు, ప్రొటీన్లను విశ్లేషించే అవకాశం ఉంటుంది. దీంతో కచ్చితమైన వైద్యం సాధ్యమవుతుంది. జన్యుమార్పులన్నింటినీ గుర్తించి కేన్సర్ చికిత్స పద్ధతులను అభివృద్ధి చేయొచ్చు. మధుమేహం, నాడీ సంబంధిత వ్యాధులను కూడా గుర్తించే అవకాశముంది.

ప్ర: మీరు కోడియాక్ అనే సంస్థను స్థాపించారు. అందులో ఏ రకమైన పరిశోధనలు జరుగుతున్నాయి?

రఘు: కేన్సర్ తీరుతెన్నులు, అవయవాలకు విస్తరించే తీరు తదితరాలపై పరిశోధనలు చేస్తున్నాం. ఎక్సోసోమ్‌లను పూర్తిస్థాయిలో అర్థం చేసుకునేందుకు తద్వారా సరికొత్త చికిత్స విధానాలను సిద్ధం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

ప్ర: కడుపు, పేగుల్లో ఉండే బ్యాక్టీరియాలు కూడా ఎక్సోసోమ్‌లను విడుదల చేస్తూంటాయా?

రఘు: విడుదల చేసే అవకాశం ఉంది. మన కణాలు విడుదల చేసేవి బ్యాక్టీరియాలోకి.. అలాగే బ్యాక్టీరియా ఎక్సోసోమ్‌లు మన కణాల్లోకి ప్రవేశిస్తుండవచ్చు. జీవశాస్త్రంలో ఎక్సోసోమ్‌లు తాజా సంచలనం. ప్రస్తుత పరిశోధనలను, ఎప్పటికప్పుడు మెరుగవుతున్న టెక్నాలజీలను దృష్టిలో పెట్టుకుంటే వచ్చే ఐదేళ్లలో ఎక్సోసోమ్‌ల ద్వారా వ్యాధుల నిర్ధారణ గానీ.. చికిత్స గానీ పూర్తిస్థాయిలో సాధ్యమవుతుంది.

ప్ర: ఇవి సాధారణ రసాయనాలకు స్పందిస్తాయా? హోమియో వంటి వైద్యవిధానాలు సూక్ష్మస్థాయి రసాయనాలపైనే ఆధారపడి ఉంటాయి కదా? వాటి ప్రభావం ఏంటి?

రఘు: హోమియో మందులు ఎక్సోపోమ్‌లపై ప్రభావం చూపుతాయని భావిస్తున్నాను. ఆయుర్వేద మందులు మొక్కల నుంచి తయారవుతాయి కాబట్టి మొక్కల ఎక్సోసోమ్‌లు కచ్చితంగా మన ఎక్సోసోమ్‌లపై ప్రభావం చూపుతాయి.

'కిలిమంజారో'ని అధిరోహించిన కవిత



విజయపురిసౌత్(మాచర్ల): దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని జనవరి 26న గుంటూరు జిల్లా మాచర్ల మండలం విజయపురి సౌత్‌లోని సాంఘిక సంక్షేమ కళాశాల విద్యార్థిని మేపూరి కవిత అధిరోహించింది. జనవరి 21న పర్వతారోహణ ప్రారంభించిన ఆమె 26న 5,895 మీటర్ల ఎత్తు ఉన్న కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించింది. ఈ సందర్భంగా 1,345 చదరపు అడుగుల జాతీయ జెండాను అక్కడ నెలకొల్పింది. కవిత స్వగ్రామం మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గంగలకుంట గ్రామం. ప్రస్తుతం కవిత ఇంటర్ ఎంపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ సందర్భంగా కవితను సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఎం.లక్ష్మీరాజ్యం, వైస్ ప్రిన్సిపల్ స్నేహలత, పీఈటీ సీహెచ్ జయశ్రీ బుధవారం అభినందించారు.

మూడు నగరాల్లో కుటుంబ వినోద కేంద్రాలు

ఆర్థిక మంత్రి యనమల

సాక్షి, అమరావతి: విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలలో భారీ స్థాయి కుటుంబ వినోద కేంద్రాలు(ఫ్యామిలీ ఎంటర్‌టెయిన్‌మెంట్ సెంటర్లు) ఏర్పాటుకు పర్యాటక శాఖ అధికారులు ప్రతిపాదించినట్లు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. పట్టణాభివృద్ధి విధానాల సంస్కరణలు, పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధిపైన బుధవారం యనమల నేతృత్వంలో మంత్రిమండలి ఉప సంఘం సమావేశమైంది. విశాఖ, విజయవాడల్లో ఒక ఐమాక్స్ థియేటర్, 8 వెండితెరల మల్టీప్లెక్స్, రెండువేల సీట్ల సామర్థ్యమున్న కాన్ఫరెన్స్ హాలు, 50 వేల అడుగుల వాణిజ్య స్థలం, త్రీస్టార్ హోటల్ చొప్పున, తిరుపతిలో ఐమాక్స్ థియేటర్‌తోపాటు ఆరు వెండితెరల మల్టీప్లెక్స్, 80 వేల అడుగుల్లో వాణిజ్యస్థలం, త్రీస్టార్ హోటల్ ఉంటాయని అధికారులు వివరించారు. ఈ మొత్తం ప్రాజెక్టులకు రూ.150 కోట్ల వరకు పెట్టుబడులొచ్చే వీలుందన్నారు. యనమల మాట్లాడుతూ ఏ ప్రాజెక్టులైనా నిర్ణయించిన సమయానికి పూర్తికాకపోతే వారికిచ్చిన భూముల్ని వెనక్కు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు ప్రాజెక్టులు చేపట్టడానికి నిబంధనలు అనుమతించనందున ప్రభుత్వ ఆధ్వర్యంలో సొసైటీలు ఏర్పాటు చేయడంపై పరిశీలించాలని సూచించారు. ఏపీ టూరిజం బోర్డు ఏర్పాటు, మహేంద్ర సంస్థకు శ్రీకాకుళంలో స్థలం కేటాయింపు, పలు పర్యాటక ప్రాజెక్టులపై సమావేశంలో చర్చించారు.

టిఫిన్ బాక్సుల్లో మాదకద్రవ్యాలు

మలేసియా తరలిస్తున్న యువకుడి అరెస్ట్



మాదకద్రవ్యాలతో పట్టుబడిన యువకుడు

తిరువొత్తియూరు (చెన్నై): కస్టమ్స్ అధికారుల కళ్లుగప్పి రూ.50 లక్షల విలువైన మాదకద్రవ్యాలను మలేసియాకు తరలిస్తున్న ఓ యువకుడిని తమిళనాడు తిరుచ్చిరాపల్లి విమానాశ్రయం కస్టమ్స్ అధికారులు అరెస్ట్ చేశారు. మాదకద్రవ్యాలు తరలిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు అధికారులు ప్రయాణికులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో రామనాథపురానికి చెందిన అజీమ్‌నాగూర్ (24) రెండు అట్టపెట్టెలతో ఎయిర్‌పోర్టుకి వచ్చాడు. అతడిపై అనుమానంతో అట్టపెట్టేలను తనిఖీ చేయగా ప్లాస్టిక్ కవర్‌లో ఉన్న 80 స్టెయిన్‌లెస్ స్టీల్ బాక్సులు బయటపడ్డాయి. ఆ టిఫిన్ బాక్కుల్లోని రహస్యపు అరల్లో సెడోపెట్ర అనే మాదకద్రవ్యం ఉన్నట్టు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. మొత్తం 11.30 కిలోల మారకద్రమాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడు అజీమ్‌నాగూర్‌ను అరెస్ట్ చేశారు.

నటి అమలాపాల్‌కు వేధింపులు

చెన్నై వ్యాపారవేత్త అరెస్ట్



తమిళసినిమా(చెన్నై): నటి అమలాపాల్‌ను వేధింపులకు గురి చేసిన వ్యాపారవేత్తను పోలీసులు అరెస్ట్ చేశారు. చెన్నై కొట్టివాక్కంకు చెందిన అళగేశన్ అనే వ్యాపారవేత్త రెండు రోజులగా తనను దుర్భాషలాడుతూ, వేధింపులకు గురిచేస్తున్నాడని పేర్కొంటూ అమలాపాల్ బుధవారం స్థానిక మాంబళం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మలేసియాలో జరగనున్న ఒక కార్యక్రమంలో తాను పాల్గొనడానికి స్థానిక టీనగర్‌లోని అళగేశన్‌కు చెందిన ఒక నృత్య పాఠశాలలో రిహార్సల్ చేస్తుండగా అళగేశన్ వేధింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. మలేసియాలోని స్నేహితుడితో కలిసి డిన్నర్ చేసి రమ్మని అసభ్యంగా మాట్లాడాడని అమలాపాల్ తెలిపారు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు కొద్ది గంటల్లోనే అళగేశన్‌ను అరెస్ట్ చేసి విచారించారు. దీనిపై అమలాపాల్ మీడియాతో మాట్లాడుతూ.. అళగేశన్‌కు తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. తన ఫిర్యాదుపై చర్యలు తీసుకున్న పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

మున్సిపల్ టీచర్ల పదోన్నతుల షెడ్యూల్ ఖరారు

సాక్షి, అమరావతి: మునిసిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి మునిసిపల్ డైరెక్టర్ కన్నబాబు బుధవారం షెడ్యూలు విడుదల చేశారు. ఫిబ్రవరి 5 నుంచి 26తేదీ వరకు పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని సూచించారు. మునిసిపల్ టీచర్ల పదోన్తుల షెడ్యూలు ప్రకారం సంబంధిత ప్రాంతీయ సంచాలకులు పదోన్తుల ప్రక్రియ ప్రారంభించి, యిచ్చిన షెడ్యూలు ప్రకారం పూర్తిచేయాలని మున్సిపల్ టీచర్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ కోరారు. పదోన్నతులు షెడ్యూలు విడుదల చేయించిన మంత్రి పి.నారాయణ, మునిసిపల్ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. షెడ్యూల్ వివరాలు ఇలా ఉన్నాయి.

తేదీ	అంశం
5వ తేది నుండి 7 వరకు	సీనియారిటీ లిస్టుల తయారీ
8వ తేది నుండి 14 వరకు	అభ్యంతరాలు స్వీకరణ
15వ తేది నుండి 16 వరకు	అభ్యంతరాలు పరిష్కారం
17వ తేది నుండి 20 వరకు	ఖాళీల భర్తీకి ప్యానల్ కమిటీ ఆమోదం పొందుట
21 వ తేది నుండి 24 వరకు	హెచ్.ఎం, పీఎస్ హెచ్.ఎం, ఎస్ఏ, ఎల్పీటీ, పీఈటీ పోస్టులకు కౌన్సెలింగ్
25 వ తేది నుండి 26 వరకు	నియామక ఉత్తర్వులు జారీ

'గూడు' కట్టుకున్న నిర్లక్ష్యం!

- హుద్‌హుద్‌కు విశాఖ మన్యంలో కూలిన ఇళ్లు
- మూడేళ్లు దాటినా ఇళ్ల నిర్మాణం ఇంకా పునాదుల దశలోనే
- రాష్ట్రంలో దారుణంగా గృహనిర్మాణాల పరిస్థితి
- 2019 నాటికి 19 లక్షల ఇళ్లు నిర్మిస్తామంటున్న ప్రభుత్వం
- ఇప్పటివరకు పూర్తయిన ఇళ్లు కేవలం 85,462 మాత్రమే
- లక్ష్యానికి దూరంగా గృహనిర్మాణం



అరకు మండలం నందివలసలో పునాదులు, పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయిన 39 ఇళ్ల నిర్మాణం



మూడేళ్లుగా పక్కా ఇళ్లు లేక రోడ్డు పక్కన తాత్కాలిక షెడ్లలోనే జీవనం కొనసాగిస్తున్న గిరిపుత్రులు

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: మూడేళ్ల క్రితం హుద్‌హుద్ తుపాను సృష్టించిన విలయానికి విశాఖ మన్యం అరకు లోయలోని మెదరసోల, చిట్టంగొంది, పాలమానివలస గ్రామాలు కొట్టుకుపోగా గిరిజనులు నిరాశ్రయులై కట్టుబట్టలతో మిగిలారు. అప్పట్లో సీఎం చంద్రబాబు ఈ మూడు గ్రామాలకు చెందిన 39 కుటుంబాలకు నందివలసలో ఇళ్లు కట్టిస్తామని 2014, అక్టోబర్ రెండో వారంలో హామీ ఇచ్చారు. దీంతో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తవుతుందని అమాయక గిరిజనులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ ఇంతవరకు ఇళ్లు పూర్తి కాలేదు. ఆరు ఇళ్లు స్లాబ్ దశలో, 33 ఇళ్లు పునాదుల దశలోనే ఆగిపోయాయి. నిర్మాణాలకు నిధులు మంజూరు కాక, కాంట్రాక్టర్లకు బిల్లులు రాక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. సీఎం దత్తత తీసుకున్న పెదలబుడు పంచాయతీకి సమీపంలోనే ఉన్న ఈ మోడల్ కాలనీ నిర్మాణ పరిస్థితే ఇలా ఉంటే.. రాష్ట్రంలో పేదల గూడు పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

గందరగోళం ఎన్టీఆర్ హౌసింగ్

అధికారంలోకి వచ్చిన మొదటి రెండేళ్లు ఒక్క ఇంటిని కూడా నిర్మించకుండా రెండేళ్ల క్రితం గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వం వాటిని పూర్తి చేసేందుకు ఆపసోపాలు పడుతోంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకాన్ని టీడీపీ ప్రభుత్వం ఎత్తేసింది. దీని పేరుమార్చి ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్, ఎన్టీఆర్ అర్బన్ హౌసింగ్, ఎన్టీఆర్ హౌసింగ్ గ్రామీణ, ప్రీ ఎన్టీఆర్ హౌసింగ్ రూరల్, ప్రీ ఎన్టీఆర్ హౌసింగ్ అర్బన్ ఇలా లెక్కలేనన్ని పథకాలతో గందరగోళం చేసేశారు. ఏ పథకంలో ఎవర్ని ఎంపిక చేస్తున్నారో ఆ శాఖాధికారులకే తెలియని పరిస్థితి.

ఇదిగో.. బాబు హయాంలో ఇళ్ల లెక్క

2019 నాటికి 19 లక్షల ఇళ్లు నిర్మిస్తామని ప్రభుత్వం అంటోంది. మధ్యలో నిలిచిన ఇందిరమ్మ ఇళ్లతోపాటు గత మూడేళ్లలో కేంద్రం మంజూరు చేసిన ఇందిర ఆవాస్ యోజన (ఐఏవై), హౌసింగ్ ఫర్ ఆల్ కలిపి 12,97,950 గృహాలు మంజూరు చేస్తే 11,19,716 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇప్పటివరకు 8,88,326 ఇళ్ల నిర్మాణం చేపట్టగా వాటిలో 4,06,941 పూర్తి చేసినట్టు ప్రభుత్వం చెబుతోంది. కానీ వాస్తవానికి పూర్తైనవి కేవలం 2,81,248 మాత్రమే. వీటిలో బీబీఎల్ (బిలో బేస్‌మెంట్ లెవల్), బీఎల్ స్థాయిలో నిలిచిన ఇందిరమ్మ పథకం కింద గతంలో మంజూరైన 51,725 ఇళ్లతోపాటు 2014–16 మధ్య మంజూరైన 1,40,692 ఐఏవై ఇళ్లు కూడా ఉన్నాయి. ఈ లెక్కన ఈ నాలుగేళ్లలో ఎన్టీఆర్ హౌసింగ్ కింద పూర్తయిన ఇళ్లు 88,831 మాత్రమే. వీటిలో హుద్‌హుద్ వల్ల దెబ్బతిన్న ఉత్తరాంధ్రలో స్పెషల్ హౌసింగ్ పథకం కింద పూర్తైన 3,369 ఇళ్లు కూడా ఉన్నాయి. అంటే ఇప్పటివరకు బాబు హయాంలో ఎన్టీఆర్ హౌసింగ్ కింద నిర్మించిన ఇళ్లు ప్రభుత్వ వెబ్‌సైట్ లెక్కల ప్రకారం 85,462 మాత్రమే. ఈ లెక్కన మరో ఏడాదిలోగా 19 లక్షల ఇళ్లను ఏ విధంగా పూర్తి చేస్తారో ప్రభుత్వానికే తెలియాలి.

వైఎస్ హయాంలో దేశానికే ఆదర్శం

దివంగత సీఎం డా.వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఇందిరమ్మ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచింది. 2004 నుంచి 2009 వరకు దేశంలో పేదలకు కేంద్రం కట్టిన ఇళ్ల కంటే ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన ఇళ్లే ఎక్కువ. వైఎస్ హయాంలో తెలంగాణలో 19 లక్షలు, ఏపీలో 26 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేశారు.

కారులోంచి రూ.5.36 లక్షలు అపహరణ

- తెనాలిలో పట్టపగలు భారీ చోరీ
- దోచుకెళ్లిన నగదు సామాజిక పింఛన్లకు సంబంధించినది



కారు అద్దం పగలగొట్టిన దృశ్యం

తెనాలి రూరల్: రోడ్డు పక్కన నిలిపి ఉంచిన కారులోంచి రూ.5.36 లక్షల నగదును దుండగులు దోచుకెళ్లారు. గుంటూరు జిల్లా తెనాలిలో పట్టపగలు ఈ ఘటన జరిగింది. అపహరణకు గురైన సొమ్ము సామాజిక పింఛన్లకు సంబంధించినది. తెనాలి మండలం జగ్గడిగుంటపాలెం గ్రామ కార్యదర్శి కె.రామసుబ్బారావు తన గ్రామానికి చెందిన వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్లకు సంబంధించిన రూ.5.36 లక్షలను తెనాలి మారీసుపేట వద్ద ఉన్న ఆంధ్రా బ్యాంకు బ్రాంచిలో బుధవారం ఉదయం డ్రా చేశారు. అలాగే రూ.1.10 లక్షల సొంత డబ్బును కూడా తీసుకుని తన కారులో కొత్తపేటలోని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పని ముగించుకుని ఐదు నిమిషాల్లో తిరిగి కారు వద్దకు రాగా ముందు సీటు వద్ద అద్దం పగిలిపోయి ఉంది. దీంతో వెంటనే కారులో నగదును పరిశీలించగా, ఒక ప్యాకెట్‌గా పెట్టి ఉంచిన పింఛన్ నగదు రూ.5.36 లక్షలు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. వెంటనే పోలీసులకు సమాచారమిచ్చాడు. తెనాలి డీఎస్పీ ఎం.స్నేహిత, వన్‌టౌన్ సీఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్ఐ పి.శివాజి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితుడితోపాటు బ్యాంకుకు వెళ్లి నగదు డ్రా వివరాలను పరిశీలించారు. సీసీటీవీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. కాగా, జగ్గడిగుంటపాలెంకు సంబంధించిన పింఛన్ పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎంపీడీవో జి.వాణి తెలిపారు.

గంజాయి సాగు, రవాణా చేసే వారిపై పీడీ చట్టం

- ఉదాసీనంగా వ్యవహరిస్తే ఉద్యోగం నుంచి తొలగింపు
- సీఎస్ దినేశ్‌కుమార్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో గంజాయి సాగు చేసే, రవాణా చేసే వారిపైన ఉక్కుపాదం మోపాలని, పీడీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ఆదేశించారు. గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించాలన్నారు. బుధవారం సచివాలయంలో గంజాయి సాగు నివారణపై డీజీపీతో కలిసి ఎక్సైజ్, అటవీ, పోలీసు శాఖల ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్షించారు. ఇందుకు ఎక్సైజ్, పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ తనిఖీ, నిఘా వ్యవస్థలను మరింత పటిష్టం చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు, రవాణా చేస్తున్నట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో పరిశీలించి ఆ పంటను ధ్వంసం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైతే హెలికాప్టర్ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. గంజాయి సాగుపై సమాచారం ఇచ్చే వారికి ప్రోత్సాహక బహుమతులును అందించాలని అధికారులను ఆదేశించారు. గంజాయి సాగు జరిగితే మండల స్థాయి అధికారులు, సిబ్బందిదే పూర్తి బాధ్యతని వారిని ఉద్యోగం నుంచి తొలగించే కఠిన చర్యలు తీసుకుంటామనే భయాన్ని కల్పించాలన్నారు. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న గంజాయిని ఫిబ్రవరి నెలాఖరులోగా ధ్వసం చేయాలని సీఎస్ సూచించారు. ఎక్సైజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డా.సాంబశివరావు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో ఎక్కువ ప్రాంతాల్లోను, తూర్పుగోదావరి జిల్లాలో కొంత మేర గంజాయి సాగు జరుగుతోందని, 3,107 ఎకరాల్లో ఈ సాగు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులు, గృహ, ఇతర అవసరాల నిమిత్తం ప్రజల నుంచి సేకరించిన భూములకు పరిహారం చెల్లింపునకు సంబంధించి పెండింగ్ కేసుల వివరాలను 5లోగా సమర్పించాలని సీఎస్ దినేశ్‌కుమార్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

శశికళను విచారించేందుకు బెంగళూరుకు ఐటీ అధికారులు

సాక్షి ప్రతినిధి, చెన్నై: గుట్కా అక్రమ అమ్మకాలు, దానికి వెనుకనున్న ప్రభుత్వ పెద్దల పేర్లను ఉటంకిస్తూ ప్రభుత్వానికి రాసిన లేఖ శశికళ వద్దకు ఎలా చేరిందనే అంశంపై బెంగళూరు జైలుకెళ్లి విచారణ చేపట్టాలని ఐటీ శాఖ నిర్ణయించింది. తమిళనాడులో నిషేధిత గుట్కా అమ్మకాలు జరగడంతో 2016లో ఐటీ అధికారులు దాడులు నిర్వహించి, వ్యాపారుల నుంచి ఒక డైరీని స్వాధీనం చేసుకున్నారు. ఈ డైరీలో వైద్యమంత్రి విజయభాస్కర్, పలువురు ఐపీఎస్ అధికారుల పేర్లు, వారు పుచ్చుకున్న భారీ ముడుపుల వివరాలు ఉన్నాయి. సదరు వ్యక్తులపై తగిన చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ఐటీశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి, డీజీపీకి లేఖ రాసింది. అయితే ఆ లేఖ సచివాలయం నుంచి గల్లంతైంది. ఈ లేఖ ఇటీవల పోయెస్ గార్డెన్ (జయ నివాసం)లో జరిపిన ఐటీ దాడుల్లో శశికళ గదిలో దొరికింది. అలాగే శశికళ బంధువులు, మిత్రుల ఇళ్ల కార్యాలయాలపై ఐటీ దాడులు జరిపినపుడు అనేక బోగస్ కంపెనీలు, వాటి డాక్యుమెంట్లలో శశికళ పేరును గుర్తించారు. ఈ అంశాలపై బెంగళూరుకు జైలు వెళ్లి విచారణ జరపాలని అధికారులు నిర్ణయించారు.

అభిమాన సంఘాల నిర్వాహకులతో కమల్ భేటీ

పెరంబూరు (చెన్నై): సినీ నటుడు కమల్ హాసన్ తన అభిమాన సంఘాల నిర్వాహకులతో బుధవారం అల్వార్‌పేటలోని తన కార్యాలయంలో భేటీ అయ్యారు. కమల్ ఈ నెల 21వ తేదీన రామనాథపురంలోని దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం నివాసం వద్ద తన పార్టీ పేరును, గుర్తు, సిద్ధాంతాలను వెల్లడించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కమల్ రాష్ట్రంలోని తన అభిమాన సంఘాలన్నిటినీ ఒక తాటిపైకి తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అభిమాన సంఘం నిర్వాహకులను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

'బొండా'గిరికి ప్రభుత్వ దన్ను

- బండారం బట్టబయలైనా అధికార యంత్రాంగం ఉదాసీనం
- ముఖ్యనేతతో బొండా సంప్రదింపుల ఫలితంగానే..
- ఇప్పటికీ ఆయన కుటుంబ అధీనంలోనే రూ.50 కోట్ల భూమి
- ఆక్రమణలను తొలగించేందుకు ప్రభుత్వం ససేమిరా



బొండా ఉమా కబ్జా చేసిన స్థలం

సాక్షి, అమరావతిబ్యూరో: టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమా భూబాగోతానికి ప్రభుత్వం కొమ్ముకాస్తోంది. ఆయన భూ బండారం బట్టబయలైనా చర్యల విషయంలో ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తోంది. ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసి కేసును నీరుగార్చాలని చూస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బొండా ఉమా రూ.50 కోట్ల భూబాగోతం కేసులో ఏ–1గా ఉన్న అబ్దుల్ మస్తాన్, ఏ–2గా ఉన్న రామిరెడ్డి కోటేశ్వరరావు అందులో తమ ప్రమేయం లేదని కుండబద్దలు కొట్టారు. ఆ 5.16 ఎకరాలను తాము కొనలేదని, అలాంటప్పుడు దాన్ని ఎమ్మెల్యే బొండా ఉమా భార్య సుజాతతోపాటు ఇతరులకు విక్రయించే ప్రశ్నే ఉత్పన్నం కాదని తేల్చి చెప్పారు. సీఐడీ, రెవెన్యూ, రిజిస్ట్రార్ అధికారుల విచారణలో ఈ విషయాన్ని వారిద్దరూ స్పష్టం చేశారు. సీఐడీ అధికారులు రెండురోజుల క్రితం అబ్దుల్ మస్తాన్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లారు. ఆయన మాట్లాడలేని స్థితిలో ఉండడంతో కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రోజు కూలీ చేసుకునే తమకు కోట్ల విలువైన భూమి కొనే స్తోమత ఎక్కడిదని వారు సీఐడీ అధికారులను ఎదురు ప్రశ్నించినట్లు తెలిసింది.

అయినా ప్రభుత్వం దన్ను...

ఎమ్మెల్యే బొండా ఉమా కుటుంబం భూదందాకు పాల్పడినట్లు స్పష్టం అవుతున్నా ప్రభుత్వం మాత్రం మౌనం వీడడంలేదు. ఎమ్మెల్యే బొండా ఉమా ప్రభుత్వ ముఖ్యనేతతో సంప్రదింపులు జరిపిన నేపథ్యంలోనే ప్రభుత్వం ఆయనకు దన్నుగా నిలుస్తోంది. అందుకే ఆ భూమిని ఎమ్మెల్యే బొండా కుటుంబం నుంచి విడిపించేందుకు చర్యలు తీసుకోవడమే లేదు. నిబంధనల ప్రకారం అయితే ప్రభుత్వం రెవెన్యూ అధికారులను ఆదేశించి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలి. అక్కడ నిర్మించిన షెడ్డు, ప్రహరీని కూల్చివేయాలి. ఆ దిశగా చర్యలు తీసుకునే ఉద్దేశమే లేనట్లు వ్యవహరిస్తుండటం సందేహాలకు కలిగిస్తోంది. జీపీఏ చేసుకోవడానికి రద్దుకు మధ్యలో ఆ భూమిపై ఎమ్మెల్యే బొండా ఉమా కుటుంబం పలు క్రయవిక్రయాలు నిర్వహించింది. అవన్నీ కూడా అధికారికంగా కొనసాగుతునే ఉన్నాయి. దాంతో ఈ కేసులో తదుపరి చర్యలు తీసుకోకుండా సీఐడీ, రెవెన్యూ అధికారులు నెమ్మదించినట్లు తెలుస్తోంది. కొన్ని రోజులు మౌనం తరువాత కేసును నీరుగార్చాలన్నది ప్రభుత్వ పెద్దల పన్నాగంగా ఉంది. ముఖ్యనేతతో సంప్రదింపుల తరువాత బొండా వర్గం ఎదురుదాడికి దిగడం గమనార్హం. సూర్యనారాయణ కుటుంసభ్యులపై ప్రత్యారోపణలు చేస్తున్నారు. వారు చూపించిన పత్రాలు నకిలీవని చెబుతూ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు యత్నిస్తున్నారు. మరోవైపు అబ్దుల్ మస్తాన్, రామిరెడ్డి కోటేశ్వరరావులను సామ, దాన, భేద, దండోపాయాలతో తమదారికి తెచ్చుకోవాలని భావిస్తున్నారు.

చంద్రబాబు, లోకేష్ అండతోనే భూ కబ్జాలు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లాది విష్ణు



విజయవాడ సిటీ: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు మంత్రి లోకేష్ అండతోనే... రెవెన్యూ, రిజిస్ట్రేషన్, పోలీసు శాఖలను బొండా ఉమామహేశ్వర రావు తన కనుసన్నల్లో పెట్టుకొని కబ్జాలు, అరాచకాలకు పాల్పడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లాది విష్ణు ఆరోపించారు. బీసెంట్ రోడ్డులోని తన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బొండా నడవడిక విజయవాడ చరిత్రకు మాయనిమచ్చగా నిలిచిందన్నారు. బొండా ఉమాపై మూడు నెలల కిందట సీఐడీ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే ఇప్పటి వరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని చెప్పారు. బొండా ఉమా దందాలలో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల పాత్రపై కూడా దర్యాప్తు చేయాలని కోరారు. ఎమ్మెల్యే బొండా ఉమా బాధితులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ప్రకటించారు. సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శార్వాణి మూర్తి, వెన్నం రత్నారావు, బీసీ సెల్ నేత బంకా భాస్కర్, లీగల్ సెల్ నగర అధ్యక్షుడు టి.సుబ్బారావు, నగర అధికార ప్రతినిధులు కొండలరావు, మారుతి మహావిష్ణు పాల్గొన్నారు.

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబర్-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

సెయిల్‌లో 382 మేనేజ్‌మెంట్ ట్రైనీ ఖాళీలు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎస్ఏఐఎల్:సెయిల్).. 382 మేనేజ్‌మెంట్ ట్రైనీ(టెక్నికల్) ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. కనీసం 65 శాతం(ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ/డిపార్ట్‌మెంటల్ కేటగిరీలకు 55శాతం) మార్కులతో ఇంజనీరింగ్ డిగ్రీ(మెకానికల్/ మెటలర్జీ/ ఎలక్ట్రికల్/ కెమికల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ మైనింగ్)తోపాటు సంబంధిత విభాగంలో గేట్-2018 ఉత్తీర్ణత స్కోర్ కార్డ్, నిర్దేశిత శారీరక ప్రమాణాలు(బరువు-కనీసం 45 కిలోలు, ఎత్తు-కనీసం 155 సెం.మీ,...) ఉండాలి. గరిష్ట వయోపరిమితి 28 ఏళ్లు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. చివరి తేదీ ఫిబ్రవరి 21, 2018. పూర్తి వివరాలకు వెబ్‌సైట్: www.sailcareers.com, www.sail.co.in


ఇంజనీరింగ్.. స్పెషల్

ఫైనల్ ఇయర్.. పక్కా ప్రణాళిక!

ఇంజనీరింగ్.. తెలుగు రాష్ట్రాల్లో లక్షల మంది విద్యార్థుల కలల కెరీర్. ఇంజనీరింగ్‌లో చేరి ఫైనల్ ఇయర్‌కు వచ్చిన విద్యార్థులకు.. 2018 అకడమిక్ ఇయర్ ముగింపునకు వచ్చింది. ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇది ఎంతో కీలక సమయం. బ్యాక్‌లాగ్స్ పూర్తిచేసుకోవడం..పర్సంటేజీ పెంచుకోవడం.. ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగం సాధించడం.. ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేసుకోవడం.. ఉన్నత విద్య కోసం గేట్ వంటి పరీక్షలకు సన్నద్ధమవ్వడం.. విదేశీ విద్యకు ప్రణాళికలు రూపొందించుకోవడం.. ఇలా ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అనేక లక్ష్యాలు. ఈ నేపథ్యంలో.. ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు తుది ఘట్టాన్ని విజయవంతంగా పూర్తి చేసుకునేందుకు నిపుణుల సలహాలు..

బ్యాక్‌లాగ్స్ వద్దు

ఇంజనీరింగ్‌లో బ్యాక్‌లాగ్స్.. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడంతోపాటు భవిష్యత్తు అవకాశాలపైనా ప్రతికూల ప్రభావం చూపుతాయి. ప్లేస్‌మెంట్స్‌కు వచ్చే కంపెనీలు ప్రథమ శ్రేణి మార్కులతోపాటు బ్యాక్‌లాగ్‌లు లేని విద్యార్థులకే ప్రాధాన్యత నిస్తున్నాయి. వాస్తవానికి ఇంజనీరింగ్‌లో రెగ్యులర్ విధానంలో మొదటి ప్రయత్నంలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థులు 28 శాతం దాటడం లేదు. ఇంటర్ వరకు 80శాతం మార్కులు పొందిన విద్యార్థులు సైతం ఇంజనీరింగ్‌కు వచ్చేసరికి కనీసం పాస్ మార్కులు సాధించలేకపోతున్న వైనం. నిర్దేశిత క్రెడిట్స్ పొంది తర్వాతి విద్యా సంవత్సరానికి ప్రమోటవుతున్నా.. పలు సబ్జెక్టులు బ్యాక్‌లాగ్స్‌లా మిగిలిపోతున్నాయి. ఫైనల్ ఇయర్ మొదటి సంవత్సరం ముగిసేనాటికి కూడా ఇంకా బ్యాక్‌లాగ్స్ ఉంటే కెరీర్ మీద ప్రతికూల ప్రభావం పడే అవకాశముంది అంటున్నారు నిపుణులు. అంతేకాకుండా ఫైనల్ ఇయర్ రెండో సెమిస్టర్ ముగిసేసరికి సప్లీ సబ్జెక్టులు లేకుండా జాగ్రత్త పడకుంటే.. అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే ప్రమాదముందని పేర్కొంటున్నారు.

ప్రాజెక్ట్ వర్క్ ప్రాధాన్యం

ప్రాజెక్ట్ ప్రక్రియను సెమిస్టర్ ఎగ్జామ్స్ సమీపించే దాకా ఎదురు చూడకుండా.. ముందస్తుగానే పూర్తి చేసుకోవాలి. దానివల్ల పరీక్షల సమయానికి ఒత్తిడి తగ్గుతుంది. ప్రాజెక్ట్‌కు ఉండే ఎక్కువ మార్కుల వెయిటేజీతో పర్సంటేజ్ పెంచుకునే అవకాశముంది. ఓవరాల్‌గా 2 శాతం పర్సంటేజీ పెంచుకునే సదవకాశం ప్రాజెక్టు వర్క్ రూపంలో లభిస్తుంది. కాబట్టి విద్యార్థులు మినీ, మేజర్ ప్రాజెక్టులను, వైవాలను నిర్లక్ష్యం చేయకూడదు. గరిష్టంగా మార్కులు పొందేందుకు ప్రొఫెసర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలి.

పర్సంటేజీ ముఖ్యమే

ఉద్యోగమే లక్ష్యంగా పనిచేసే విద్యార్థులకు కంపెనీల్లో కొలువు లభించాలంటే.. ఆయా కంపెనీలు పేర్కొనే నిర్దేశిత కటాఫ్ పర్సంటేజీ ఉండడం తప్పనిసరి. పలు ప్రముఖ సంస్థలు నిర్దేశిత కటాఫ్ పర్సంటేజీ ఉంటేనే ప్లేస్‌మెంట్స్ ప్రక్రియకు అనుమతినిస్తున్నాయి. ఎక్కువ శాతం సంస్థలు కనీసం 60 శాతం మార్కులు ఉన్న విద్యార్థులను, మరికొన్ని కంపెనీలు 65 శాతం ఉన్న వారిని ప్లేస్‌మెంట్స్‌కు పరిగణిస్తున్నాయి. కాబట్టి ఇంజనీరింగ్ కెరీర్ పరంగా పర్సంటేజీ అత్యంత ప్రధానం. ఇక ఫైనల్ సెమిస్టర్‌లో తక్కువ సబ్జెక్టులు ఉంటాయి కాబట్టి గరిష్టంగా స్కోర్ చేసుకునేందుకు ప్రయత్నించాలి.

కొలువు స్కిల్స్

ఇంజనీరింగ్ పూర్తయ్యాక ఉద్యోగంలో చేరడమే లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులు.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విజయం కోసం గట్టి ప్రయత్నం చేయాలి. అందుకు తగ్గట్లుగా సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో సుశిక్షితులై ఉండాలి. ఇంగ్లిష్‌లో తడబాటు లేకుండా మాట్లాడం అలవరచుకోవాలి. ఆన్ క్యాంపస్‌లో ఉద్యోగం రాకుంటే.. ఆఫ్ క్యాంపస్ ద్వారా ప్రయత్నాలు మొదలుపెట్టాలి. మరోవైపు ఇంటర్న్‌షిప్స్/అప్రెంటీస్ అవకాశాల గురించి కూడా తెలుసుకోవాలి. ఇంటర్న్‌షిప్స్ అనంతరం పనితీరు నచ్చితే ఆ కంపెనీలే ఉద్యోగ అవకాశం కల్పిస్తాయి.

గవర్నమెంట్ ఉద్యోగంపై గురి!

కార్పొరేట్ కంపెనీల్లో లక్షల జీతాలు లభిస్తున్నా... యువతకు నేటికీ ప్రభుత్వ ఉద్యోగాలపై ఆసక్తి తగ్గలేదు. సివిల్స్, గ్రూప్స్, ఇంజనీరింగ్ సర్వీస్, పీఎస్‌యూలు, టీఎస్‌పీఎస్సీ/ ఏపీపీఎస్సీలు చేపట్టే ఇంజనీర్ పోస్టులు, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే, బ్యాంకింగ్ లాంటి సర్కారీ కొలువుల కోసం ఆరాటపడుతున్నారు. ఒకసారి ప్రభుత్వం ఉద్యోగం సంపాదిస్తే.. ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా కెరీర్ సాఫీగా సాగిపోతుందని భావిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనుకునే వారు అందుకు అనుగుణంగా ప్రిపరేషన్ మొదలుపెట్టాలి. ఆయా పరీక్షల స్వభావం, ఎగ్జామ్ ప్యాట్రన్, నోటిఫికేషన్ తేదీలు, రిఫరెన్స్ పుస్తకాలు.. వంటి సమాచారాన్ని ముందుగానే సేకరించుకోవాలి. గేట్ ద్వారా ఉన్నత విద్యతో పాటు ప్రముఖ పీఎస్‌యూ సంస్థల్లో ఉద్యోగాలు పొందే అవకాశం లభిస్తుంది.

ఉన్నత విద్య వైపు

దేశంలోనే ఎంటెక్, పీహెచ్‌డీ, ఎంబీఏ వంటి కోర్సులు చేయాలనుకునే వారు గేట్, క్యాట్, పీజీఈసెట్, ఐసెట్ వంటి అడ్మిషన్ టెస్టులు రాయాలి. రాష్ట్ర స్థాయి పరీక్షలకు సంబంధించి నోటిఫికేషన్లు మరో నెల రోజుల్లో వెలువడుతాయి. కాబట్టి వీటిని కూడా దృష్టిలో పెట్టుకొని, అటు అకడమిక్ ప్రిపరేషన్ సాగిస్తూనే, వీటికి సన్నద్ధమవ్వాలి. ఇంజనీరింగ్ విద్యార్థులకు విభిన్న అవకాశాలు కల్పించే పరీక్ష గేట్. ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ, పీహెచ్‌డీ కోర్సుల్లో చేరేందుకు గేట్ స్కోరు ప్రధానం. మరోవైపు ఉద్యోగాలు కూడా అందుకునే సువర్ణ అవకాశం కల్పిస్తుంది. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్)లో మంచి స్కోర్ ఆధారంగా ప్రతిష్టాత్మక ఐఐటీలు, ఐఐఎస్సీ మొదలు రాష్ట్ర స్థాయిలోని యూనివర్సిటీల అనుబంధ కళాశాలల్లో ఎంటెక్‌లో చేరే అవకాశం లభిస్తుంది. గేట్ స్కోర్ ఆధారంగా ఎంటెక్‌లో చేరిన విద్యార్థులకు ఆర్థిక అవసరాలు తీరేలా స్కాలర్‌షిప్ సదుపాయం సైతం అందుబాటులో ఉంది.

విదేశీ చదువు

విదేశాల్లో చదవాలనుకుంటే కనీసం ఏడాది ముందు నుంచి అందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాలి. అంటే.. ఇప్పటికే ఫైనల్ ఇయర్ విద్యార్థులు అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి. జీఆర్‌ఈ, ఐఈఎల్‌టీఎస్, జీమ్యాట్ వంటి ప్రవేశ పరీక్షలకు హాజరు కావడం, వాటి స్కోర్ల ఆధారంగా యూనివర్సిటీలకు దరఖాస్తు చేసుకోవాలి. విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్ల ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. అప్లికేషన్ దరఖాస్తుకు ప్రాసెసింగ్ సమయం ఎక్కువగా ఉంటుంది.

> విద్యార్థులు తమ కెరీర్ లక్ష్యాన్ని నిర్దేశించుకొని పక్కా ప్రణాళికతో దాన్ని చేరుకోవాలి. జూన్ – జులైలోనే ప్లేస్‌మెంట్స్ ప్రారంభమై ఆగస్టు కల్లా పూర్తవుతాయి. కాబట్టి ఇక వారికి ప్రాజెక్ట్ కీలకంగా ఉంటుంది. విద్యార్థులు ఒక జట్టుగా ఏర్పడి ప్రాజెక్ట్ పూర్తి చేస్తుంటారు. అకడమిక్ ఇయర్ మధ్యలో ఉండే గేట్, క్యాట్ వంటి పరీక్షలకు హాజరవుతుంటారు కాబట్టి ఒక షెడ్యూల్ ప్రకారం పరీక్షలు ఉన్నప్పుడు ప్రాజెక్ట్ పక్కకు పెట్టి వాటికి ప్రిపేరవ్వాలి. కొన్ని కాలేజీల్లో ప్లేస్‌మెంట్స్ సరిగ్గా ఉండవు. ఇలాంటి కాలేజీలు ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ఇంటారాక్షన్, పూర్వ విద్యార్థులతో గైడెన్స్ ఇప్పించే ప్రయత్నాలు చేయాలి. దీనివల్ల విద్యార్థుల్లో కెరీర్‌పై స్పష్టత వస్తుంది. ఏఐసీటీఈ కొత్తగా ప్రవేశపెడుతున్న నిబంధనలతో విద్యార్థులకు ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ఇంటర్న్‌షిప్స్ తప్పనిసరిగా మారనున్నాయి. రెండో ఏడాది నుంచే ఇంటర్న్‌షిప్స్ చేయాల్సి ఉంటుంది. ఇది విద్యార్థులు జాబ్ స్కిల్స్ మెరుగుపరచుకునేందుకు దోహదపడుతుంది.
>
> **ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, ఈసీఈ, హెచ్‌వోడీ, యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, ఓయూ.**



అడ్మిషన్ ఇన్ఫో

Law@ ఐఐటీ ఖరగ్‌పూర్

ఐఐటీ ఖరగ్‌పూర్ విభిన్న కోర్సులకు పెట్టింది. ఇంజనీరింగ్ తోపాటు వినూత్న కోర్సులు ప్రవేశపెట్టడంలో ముందు వరుసలో ఉంటుంది. ఐఐటీ ఖరగ్‌పూర్.. రాజీవ్‌గాంధీ స్కూల్ ఆఫ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ లా పేరిట లా కోర్సులనూ ప్రారంభించింది. తాజాగా ఈ ఏడాది న్యాయ విద్యకు సంబంధించిన ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ విడుదల చేసింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదించిన 'బ్యాచిలర్ ఆఫ్ లా(ఆనర్స్)-ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా' మూడేళ్ల లా కోర్సును రెసిడెన్షియల్ విధానంలో ఐఐటీ ఖరగ్‌పూర్ అందించనుంది. మొత్తం 6 సెమిస్టర్లు ఉంటాయి. దీంతోపాటు రెండేళ్ల వ్యవధి ఉండే ఎల్ఎల్ఎం కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

విద్యార్హత

ప్రథమ శ్రేణి మార్కులతో ఇంజనీరింగ్/టెక్నాలజీ/మెడిసిన్‌లో బ్యాచిలర్ డిగ్రీ లేదా సైన్స్/ ఫార్మసీలో పీజీ ప్రథమ శ్రేణి ఉత్తీర్ణత లేదా ప్రథమ శ్రేణి మార్కులతో ఎంబీఏతో పాటు ఇంజనీరింగ్/టెక్నాలజీ/ మెడిసిన్‌లో యూజీ.

ఎంపిక

పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా సీట్లను కేటాయిస్తారు. రాతపరీక్ష ప్రశ్నపత్రం 200 మార్కులకు ఉంటుంది. ఇందులో ఇంగ్లిష్ 60 మార్కులు, లాజికల్ రీజనింగ్ 20 మార్కులు, మ్యాథమెటికల్ ఎబి లిటీ 15 మార్కులు, బేసిక్ సైన్స్ (కెమిస్ట్రీ, ఫిజిక్స్, లైఫ్ సైన్సెస్) 35 మార్కులు, లీగల్ ఆప్టిట్యూడ్ 70 మార్కులకు ఉంటాయి. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో అడుగుతారు.

ఎల్ఎల్ఎం అర్హత: మూడేళ్ల లేదా అయిదేళ్ల ఎల్ఎల్‌బీ లేదా బీఎల్‌లో ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత. రాత పరీక్షలో లీగల్ ఆప్టిట్యూడ్ నుంచి 120 మార్కులకు ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలోనే ఉంటాయి.

- **దరఖాస్తు:** ఈ రెండు కోర్సులకూ ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.2500; ఎస్సీ, ఎస్టీలకు రూ.1250. మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 2018 మార్చి 28
- **రాత పరీక్ష:** 2018 ఏప్రిల్ 29
- **పరీక్ష సెంటర్లు:** హైదరాబాద్, విశాఖపట్నం.
- **వెబ్‌సైట్:** http://www.iitkgp.ac.in/law

జీడీపీ వృద్ధి 7-7.5 శాతంగా ఆర్థిక సర్వే అంచనా

జాతీయం

భారత్-ఆసియాన్ ప్రత్యేక సదస్సు



భారత్–ఆసియాన్ సంబంధాలకు 25 ఏళ్లు పూర్తవుతుండటాన్ని పురస్కరించుకొని జనవరి 25న న్యూఢిల్లీలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ.. ఆసియాన్ నేతల సమక్షంలో స్మారక తపాల బిళ్ల విడుదల చేశారు. అనంతరం దక్షిణ చైనా సముద్రంపై భాగస్వామ్య పక్షాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని సమర్థంగా అమలుచేయాలని భారత్–ఆసియాన్ సదస్సు తీర్మానించింది. ఇందులో 10 ఆసియాన్ దేశాధినేతలు పాల్గొన్నారు.

జాతీయ ఓటరు దినోత్సవం

అర్హులంతా ఓటర్లుగా నమోదు చేసుకొని భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లకు శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 25న కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాటైంది. దీన్ని పురస్కరించుకొని ఏటా జనవరి 25న ఏటా జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తున్నారు.

గ్రీన్ ర్యాంకింగ్‌లో భారత్‌కు 177వ స్థానం

వాయు కాలుష్య నియంత్రణలో పేలవ పనితీరు, నామమాత్ర అటవీ సంరక్షణ చర్యలు.. భారత్‌ను 2018 గ్రీన్ ర్యాంకింగ్స్‌లో 177వ స్థానంలో నిలబెట్టాయి. వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)180 దేశాలతో కూడిన పర్యావరణ పనితీరు సూచీ(ఈపీఐ)ని జనవరి 23న స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో విడుదల చేసింది. ఈ సూచీలో స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, డెన్మార్క్, మాల్టా, స్వీడన్ తొలి ఐదు స్థానాల్లో; బురుండీ(180), బంగ్లాదేశ్(179), కాంగో(178), భారత్(177), నేపాల్(176) చివరి ఐదు స్థానాల్లో నిలిచాయి.

దేశంలో తగ్గిన మరణ శిక్షలు

ఉరిశిక్ష ఖరారైన ఖైదీలు 2017 చివరి నాటికి భారత్‌లో 371 మంది ఉన్నట్లు జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం వెల్లడించింది. 2016 చివరి నాటికి ఈ సంఖ్య 399గా ఉంది. 2016తో పోలిస్తే 2017లో 27 శాతం తక్కువగా ఉరి శిక్ష ఖారరైనట్లు పేర్కొంది. భారత్‌లో 'మరణశిక్ష వార్షిక గణాంకాలు' పేరుతో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం జనవరి 25న నివేదిక విడుదల చేసింది.

2017 సంవత్సర హిందీ పదంగా 'ఆధార్'

ఆధార్.. 2017 సంవత్సరపు హిందీ పదంగా ఎంపికైంది. జైపూర్ సాహితీ వేడుకలో భాగంగా జనవరి 27న ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ అంశంపై జరిగిన చర్చలో ఈ మేరకు గుర్తించారు.

అంతర్జాతీయం

140 ఏళ్లు బతికే అవకాశం

ఆరోగ్య రంగంలో వస్తోన్న ఆధునిక సాంకేతిక మార్పుల కారణంగా మనిషి ఆయుర్దాయం 140 ఏళ్లకు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో భాగంగా జనవరి 24న దావోస్‌లో 'ఆరోగ్య రంగాన్ని మారుస్తున్న నాలుగో తరం పారిశ్రామిక విప్లవం' పేరుతో ఒక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నిపుణులు రాబోయే కొన్ని దశాబ్దాల్లో మనిషి ఆయుర్దాయం పెరగనుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

అవార్డులు

పద్మ పురస్కారాలు



వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 85 మందికి కేంద్ర ప్రభుత్వం జనవరి 25న పద్మ పురస్కారాలు ప్రకటించింది. ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా; ప్రఖ్యాత హిందుస్తానీ గాయకుడు గులాం ముస్తఫాఖాన్; కన్యాకుమారిలోని వివేకానంద కేంద్రం అధ్యక్షుడు పరమేశ్వరన్‌లకు పద్మవిభూషణ్ పురస్కారం దక్కింది. ప్రముఖ క్రికెటర్ ఎం.ఎస్.ధోనీ సహా తొమ్మిది మందికి పద్మభూషణ్ పురస్కారం దక్కగా, 73 మంది పద్మశ్రీ పురస్కారం లభించింది. గ్రహీతల్లో 14 మంది మహిళలు ఉన్నారు. తెలుగు తేజం కిడాంబి శ్రీకాంత్(బ్యాడ్మింటన్)కు పద్మశ్రీ దక్కింది.

సాహస బాలల పురస్కారాలు

ధైర్యసాహసాలతో అందరినీ ఆశ్చర్యపరిచిన బాలలకు ప్రధాని నరేంద్రమోదీ జనవరి 24న జాతీయ సాహస బాలల పురస్కారాలు ప్రదానం చేశారు. మొత్తం 18 మంది చిన్నారులు అవార్డులు గెలుచుకోగా, వీరిలో ఏడుగురు బాలికలు ఉన్నారు. ముగ్గురికి మరణానంతరం పురస్కారం దక్కింది. అవార్డులను ఐదు విభాగాల్లో ప్రకటించారు.

- తీవ్రవాదుల బుల్లెట్ల నుంచి తప్పించుకుంటూ.. చాకచక్యంగా బస్సును నడిపి 52 మంది అమర్‌నాథ్ యాత్రికుల ప్రాణాలు కాపాడిన డ్రైవర్ షేక్ సలీం గఫూర్‌కు 'ఉత్తమ్ జీవన్ రక్ష పాదక్' అవార్డు లభించింది.

ప్రకాశ్ నిరోలాకు అశోక చక్ర

ఉగ్రవాదులతో పోరాడి అమరుడైన'గరుడ్ కమాండో ఫోర్స్'కు చెందిన ప్రకాశ్ నిరోలాకు కేంద్రం అశోక చక్ర పురస్కారం ప్రకటించింది. రాష్ట్రపతి జనవరి 25న మొత్తం 390 మందికి సాహస పురస్కారాలు ప్రకటించారు. ఇందులో ఒక కీర్తి చక్ర, 14 శౌర్య చక్ర, 28 పరమ్ విశిష్ట సేవా, 4 ఉత్తమ్ యుద్ధ్ సేవా పతకాలు ఉన్నాయి. ఉత్తమ సేవలు అందించిన 27 మంది సీబీఐ అధికారులకు రాష్ట్రపతి పురస్కారాలు దక్కాయి.

క్రిస్టల్ అవార్డు


ప్రముఖ బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ జనవరి 22న దావోస్‌లో 24వ క్రిస్టల్ అవార్డు అందుకున్నారు. భారత్‌లో మహిళలు, బాలల హక్కుల దిశగా షారుఖ్ చేస్తున్న సేవలను గుర్తించి వరల్డ్ ఎకనమిక్ ఫోరం(డబ్ల్యూఈఎఫ్)ఈ పురస్కారం అందించింది. షారుఖ్‌తోపాటు మ్యుజీషియన్ ఎల్టన్ జాన్, హాలీవుడ్ నటి కేట్ బ్లాంచెట్‌లకు ఈ అవార్డు దక్కింది. బ్లాంచెట్ శరణార్థుల పరిరక్షణకు కృషి చేయగా; ఎల్టన్ జాన్ ఎయిడ్స్ ఫౌండేషన్‌లో పనిచేశారు. ఈ అవార్డును సామాజిక సేవలో పాల్గొంటున్న కళాకారులకు అందిస్తారు.

మహారాష్ట్ర శకటానికి ప్రథమ బహుమతి

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జనవరి 26న రాజ్‌పథ్‌లో ప్రదర్శించిన శకటాలకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఈ బహుమతులను రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ జనవరి 28న న్యూఢిల్లీలో ప్రదానం చేశారు. రాష్ట్రాల కేటగిరీలో ఛత్రపతి శివాజీ పట్టాభిషేక ఘట్టాన్ని చూపుతూ మహారాష్ట్ర ప్రదర్శించిన శకటానికి ప్రథమ బహుమతి దక్కింది. అసోం, ఛత్తీస్‌గఢ్ శకటాలకు వరుసగా రెండు, మూడు స్థానాలు దక్కాయి. మంత్రిత్వ శాఖల కేటగిరీలో క్రీడలు, యువజన వ్యవహారాలు మంత్రిత్వ శాఖ శకటానికి ఉత్తమ అవార్డు దక్కింది. త్రివిధ దళాల్లో ఆర్మీ పంజాబ్ రెజిమెంట్; పారామిలటరీ దళాల్లో ఐటీబీపీలు ఉత్తమ కవాతు ట్రోఫీ పొందాయి.

ఆర్థికం

2017-18 ఆర్థిక సర్వే



2017–18 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ జనవరి 29న పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఈ సర్వే 2018–19 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధిని 7–7.5 శాతంగా అంచనా వేసింది.

కీలకాంశాలు

- 2017–18లో జీడీపీ వృద్ధిరేటు 6.75 శాతంగా నమోదు కానుంది. ఇది కేంద్ర గణాంక కార్యాలయం అంచాన వేసిన 6.5 శాతం కంటే ఎక్కువ.
- 2018–19లో ఎగుమతులు, పెట్టుబడులు తిరిగి పుంజుకోనున్నాయి. 2016–17లో 7.1 శాతం; 2015–16లో 8 శాతం; 2014–15లో 7.5 శాతం చొప్పున వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సర వృద్ధిపై జీఎస్‌టీ, పెద్ద నోట్ల రద్దు ప్రభావం పడింది.
- 2017–18లో రిటైల్ ద్రవ్యోల్బణం 3.3 శాతంగా నమోదైంది. గత ఆరు ఆర్థిక సంవత్సరాల్లో ఇదే కనిష్ఠం.
- 2017–18లో సంస్కరణల కారణంగా సేవల రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 15 శాతం మేర పెరిగాయి.
- వృద్ధి అంచనాలు బాగున్నప్పటికీ..కొన్ని సవాళ్లు ఎదురుకావొచ్చని సర్వే హెచ్చరించింది. ముఖ్యంగా పెరుగుతున్న ముడి చమురు ధరల నుంచి సవాల్ ఎదురుకావొచ్చని తెలిపింది.
- నిధుల కొరత ఉన్నా విద్య, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యం లభిస్తుంది.

బ్యాంకులకు రూ.88 వేల కోట్ల మూలధనం

మొండిబకాయిలతో సతమతమవుతున్న 20 ప్రభుత్వ రంగ బ్యాంకు(పీఎస్‌బీ)లకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.88,139 కోట్ల అదనపు మూలధనం అందనుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ జనవరి 24న ప్రకటన చేశారు. ఈ మొత్తంలో అత్యధికంగా ఐడీబీఐ బ్యాంక్‌కి రూ.10,610 కోట్లు, ఎస్‌బీఐకి రూ.8,800 కోట్లు దక్కనున్నాయి.

వార్తల్లో వ్యక్తులు

పాల్‌రాజ్, సుమితా: అమెరికా పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్ ఆఫీస్(యూఎస్‌పీటీఓ) నేషనల్ ఇన్వెస్టర్స్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో 2018 సంవత్సరానికి భారత సంతతికి చెందిన ప్రొఫెసర్ జోసెఫ్ పాల్‌రాజ్, సుమితాలకు చోటు దక్కింది.

గురు చరణ్ సింగ్ మృతి: ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త గురు చరణ్ సింగ్ కల్కట్(92) జనవరి 27న చండీగఢ్‌లో మరణించారు. పంజాబ్ హరిత విప్లవంలో కీలకపాత్ర పోషించిన కల్కట్.. పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు.



బిజు పట్నాయక్: ఒడిశా మాజీ ముఖ్యమంత్రి బిజు పట్నాయక్‌పై గణేశన్ రాసిన 'ది టాల్ మ్యాన్'పుస్తకాన్ని జనవరి 27న భువనేశ్వర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ పాల్గొన్నారు.



కృష్ణకుమారి: అలనాటి నటి కృష్ణకుమారి(84) జనవరి 24న బెంగళూరులోని నివాసంలో మరణించారు. 1933 మార్చి 6న బెంగాల్‌లో జన్మించిన ఆమె..1951లో 'నవ్వితే నవరత్నాలు' అనే చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు. పల్లె పడుచు, బంగారు పాప చిత్రాల ద్వారా విశేష గుర్తింపు పొందారు. అనంతరం తెలుగులో ఇలవేల్పు, జయ విజయ, అభిమానం, దేవాంతకుడు, భార్యభర్తలు, కులగోత్రాలు వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

సరస్ విమాన ప్రయోగం విజయవంతం

బెంగళూరులోని నేషనల్ ఏరోనాటిక్స్ ల్యాబొరేటరీ(ఎన్ఏఎల్) అభివృద్ధి చేసిన 14 సీట్ల సరస్ విమానాన్ని జనవరి 24న విజయవంతంగా పరీక్షించారు.

భూ అధ్యయనానికి నాసా గోల్డ్ మిషన్

భూ వాతావరణం, అంతరిక్షం కలిసే చోట.. వాతావరణ పొరల్లో జరిగే మార్పులను అధ్యయనం చేయడానికి అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రత్యేక మిషన్‌ను అంతరిక్షంలోకి పంపింది. 'గ్లోబల్ స్కేల్ అబ్జర్వేషన్స్ ఆఫ్ ది లింబ్ అండ్ డిస్క్ (గోల్డ్)'గా పిలిచే మిషన్‌ను జనవరి 25న ఫ్రెంచ్ గయానాలోని కౌరు అంతరిక్ష కేంద్రం నుంచి ఎస్ఈఎస్–14 సమాచార ఉపగ్రహానికి అనుసంధానించి ప్రయోగించింది. భూ వాతావరణ చిట్టచివరి పొరల్లోని ఉష్ణోగ్రతలు, విద్యుదయస్కాంత క్షేత్రాల్లో జరిగే మార్పులను ఈ మిషన్ అధ్యయనం చేస్తుంది.

కాంపిటీటివ్ గైడెన్స్
కరెంట్ అఫైర్స్

క్రీడలు

ఆస్ట్రేలియన్ ఓపెన్



ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) గెలుచుకున్నాడు. మెల్‌బోర్న్‌లో జనవరి 28న జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్(క్రొయేషియా)ను ఫెదరర్ ఓడించాడు. ఫెదరర్‌కు ఇది ఆరో ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్.

- మహిళల సింగిల్స్ టైటిల్‌ను కరోలినా వోజ్నియాకి(డెన్మార్క్)గెలుచుకుంది. దీంతో గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన తొలి డెన్మార్క్ క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది.
- పురుషుల డబుల్స్ టైటిల్‌ను మాట్ పవిచ్(క్రొయేషియా),ఒలివర్ మరాచ్(ఆస్ట్రియా) జోడీ; మహిళల డబుల్స్ టైటిల్‌ను టిమియా బాబోస్(హంగేరీ),క్రిస్టినా మడనోవిచ్(ఫ్రాన్స్) జోడీ; మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను దబ్రొస్కీ(కెనడా), పవిచ్(క్రొయేషియా) జోడీ గెలుచుకుంది.

టెస్ట్ సిరీస్ కైవసం చేసుకున్న సఫారీలు

భారత్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. జొహన్నెస్‌బర్గ్‌లో జనవరి 27న ముగిసిన మూడో టెస్టును భారత్ గెలుచుకోవడంతో సిరీస్ 2–1 తేడాతో దక్షిణాఫ్రికా వశమైంది.


ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి
కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్, హైదరాబాద్

సాక్షి బిజినెస్
గురువారం 1-2-2018
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
69 ▼	22 ▼
35,965	11,028

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తెల్ల రెండు రాత్రి 11.30కి)

నాస్‌డాక్	7,416	▲ 14
డోజోన్స్	26,202	▲ 125
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,549	▼ 39
డాక్స్	13,170	▼ 27
షాంఘై	3,482	▼ 6
నికాయ్	23,098	▼ 194

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	64.40	64.53
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	91.61	91.79
€	యూరో	ఎస్‌బీఐ	80.34	80.50
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	59.41	59.53
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	52.33	52.43
S$	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	49.35	49.45
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.40	18.26
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.77	18.43
¥	చైనా యువాన్	థామస్‌కుక్	7.12	11.54

ఐసీఐసీఐ లాభం డౌన్

క్యూ3లో 27 శాతం తగ్గుదల; రూ.1,894 కోట్లు

- తగ్గిన ట్రెజరీ ఆదాయం
- పెరిగిన మొండి బకాయిలు
- 10 శాతం రుణ వృద్ధి
- ఐసీఐసీఐ బ్యాంక్ చీఫ్ చందా కొచర్



న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగ ఐసీఐసీఐ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో రూ.1,894 కోట్ల నికర లాభం(కన్సాలిడేటెడ్) సాధించింది. గత ఆర్థిక సంవత్సరం క్యూ3లో సాధించిన నికర లాభం(రూ.2,611 కోట్లు)తో పోల్చితే 27 శాతం క్షీణత నమోదైందని ఐసీఐసీఐ బ్యాంక్ తెలిపింది. ట్రెజరీ ఆదాయం 92 శాతం తగ్గడం, ఇతర ఆదాయం కూడా తగ్గడంతో నికర లాభం ఈ స్థాయిలో తగ్గిందని ఐసీఐసీఐ బ్యాంక్ ఎండీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ చందా కొచర్ చెప్పారు. ట్రెజరీ ఆదాయం 92 శాతం క్షీణించి రూ.66 కోట్లకు పరిమితమైందని, ఫారెక్స్ లాభాలు రూ.82 కోట్లే వచ్చాయని వివరించారు. మొత్తం ఆదాయం మాత్రం రూ.27,876 కోట్ల నుంచి స్వల్పంగా వృద్ధిచెంది రూ.28,501 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. ఇక స్టాండెలోన్ ప్రాతిపదికన చూస్తే, నికర లాభం రూ.2,442 కోట్ల నుంచి 32 శాతం క్షీణించి రూ.1,650 కోట్లకు తగ్గిందని తెలిపారు.

వడ్డీ రేట్లు పెరిగే అవకాశాలున్నాయ్...

నికర వడ్డీ ఆదాయం రూ.5,363 కోట్ల నుంచి 6 శాతం వృద్ధితో రూ.5,705 కోట్లకు పెరిగిందని కొచర్ పేర్కొన్నారు. నిర్వహణ లాభం 10 శాతం వృద్ధితో రూ.4,992 కోట్లకు పెరిగిందని తెలిపారు. రిటైల్ రుణాలు 22 శాతం పెరగడంతో దేశీయ రుణ వృద్ధి 15.6 శాతానికి ఎగసిందని, ఇది ఐదు క్వార్టర్ల గరిష్ట స్థాయి అని వివరించారు. రుణాలు నిలకడగా 10 శాతం చొప్పున వృద్ధి చెందాయని తెలిపారు. రిటైల్ రుణాలు 18–20 శాతం రేంజ్‌లో, కార్పొరేట్ రుణాలు 10 శాతం మేర వృద్ధి చెందగలవని ఆమె అంచనా వేస్తున్నారు. ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో ఆర్‌బీఐ వడ్డీరేట్లను పెంచే అవకాశాలున్నాయని చందా కొచర్ వ్యాఖ్యానించారు.

3.14 శాతంగా నికర వడ్డీ మార్జిన్..

దేశీయ నికర వడ్డీ మార్జిన్ 3.53 శాతం సాధించామని, మొత్తం మీద నికర వడ్డీ మార్జిన్ 3.14 శాతంగా ఉందని చందా కొచర్ వివరించారు. గత క్యూ3లో 7.20 శాతంగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ3లో 7.82 శాతానికి పెరిగాయని పేర్కొన్నారు. నికర మొండి బకాయిలు 3.96 శాతం నుంచి 4.20 శాతానికి పెరిగాయని తెలిపారు. అయితే స్థూల మొండి బకాయిల జాబితాలోకి చేరిన తాజా రుణాలు తొమ్మిది క్వార్టర్ల కనిష్ట స్థాయి, రూ.4,380 కోట్లకు తగ్గాయని వివరించారు. మొండి బకాయిలకు కేటాయింపులు కూడా పెరిగాయని, గత క్యూ3లో రూ.2,713 కోట్లుగా ఉన్న ఈ కేటాయింపులు ఈ క్యూ3లో రూ.3,570 కోట్లకు పెరిగాయని పేర్కొన్నారు. క్వార్టర్ ఆన్ క్వార్టర్ ప్రాతిపదికన చూస్తే. ఈ క్యూ2లో రూ.44,488 కోట్లుగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ3లో రూ.46,039 కోట్లకు పెరిగాయని, నిక మొండి బకాయిలు మాత్రం రూ.24,129 కోట్ల నుంచి రూ.23,810 కోట్లకు తగ్గాయని వివరించారు. కేటాయింపులు క్వార్టర్ ఆన్ క్వార్టర్ ప్రాతిపదికన తగ్గాయని, ఈ క్యూ2లో రూ.4,503 కోట్లుగా ఉన్న కేటాయింపులు ఈ క్యూ3లో రూ.3,570 కోట్లకు తగ్గాయని తెలిపారు.

ఆర్‌బీఐ రెండో మొండి జాబితాలో తమ బ్యాంక్‌కు చెందిన 18 ఖాతాల రూ.10,000 కోట్ల రుణాలున్నాయని బ్యాంక్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఎన్ఎస్ కన్నన్ చెప్పారు. వీటికి రూ.500 కోట్ల మేర కేటాయింపులు జరిపామని వివరించారు. అంతర్జాతీయ రుణాలు 14.5 శాతం క్షీణించాయని పేర్కొన్నారు.

ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో ఐసీఐసీఐ బ్యాంక్ స్వల్ప లాభంతో రూ.353 వద్ద ముగిసింది.

ఫ్లిప్‌కార్ట్‌లో వాల్‌మార్ట్‌కు వాటా!!

20 శాతం దాకా కొనుగోలుపై ఆసక్తి ▪ 1 బిలియన్ డాలర్ల పెట్టుబడి యోచన



న్యూఢిల్లీ: ఇప్పటికే భారీ స్టోర్ల ద్వారా దేశ రిటైల్ రంగంలోకి అడుగుపెట్టిన వాల్‌మార్ట్... ఆన్‌లైన్‌లోనూ సత్తా చాటాలనుకుంటోంది. ఇందుకోసం ఫ్లిప్‌కార్ట్ మార్గాన్ని ఎంచుకుంది. అంటే... ఫ్లిప్‌కార్ట్‌లో 15 నుంచి 20 శాతం వాటా కొనుగోలు చేయటం ద్వారా భారత ఆన్‌లైన్ మార్కెట్లోకి ప్రవేశించటమన్న మాట. దీనికోసం సుమారు 1 బిలియన్ డాలర్ల వరకూ ఇన్వెస్ట్ చేయాలని కంపెనీ యోచిస్తున్నట్లు సమాచారం. దీనిపై ఇరు సంస్థలూ ఇప్పటికే చర్చలు మొదలుపెట్టాయి. ఇటీవలే భారత పర్యటనకి వచ్చిన వాల్‌మార్ట్ గ్లోబల్ సీఈవో డగ్ మెక్‌మిలన్.. బెంగళూరులోని ఫ్లిప్‌కార్ట్ కార్యాలయంలో కొంతసేపు గడిపారని కూడా సంబంధిత వర్గాలు తెలిపాయి. 'భారత మార్కెట్‌కి వాల్‌మార్ట్ చాలా ప్రాధాన్యమిస్తోంది. ఇందులో భాగంగానే మా గ్లోబల్ సీఈవో డగ్ మెక్‌మిలన్ ఇక్కడి మూడు వ్యాపార విభాగాలను (క్యాష్ అండ్ క్యారీ, గ్లోబల్ టెక్నాలజీ సెంటర్, గ్లోబల్ సోర్సింగ్) సమీక్షించేందుకు ఈ మధ్య భారత్ వచ్చారు. భారత మార్కెట్‌కి మేం కట్టుబడి ఉన్నాం' అని వాల్‌మార్ట్ ఇండియా ప్రతినిధి పేర్కొన్నారు. అయితే, ఫ్లిప్‌కార్ట్‌తో డీల్‌కు సంబంధించి మార్కెట్ వర్గాల ఊహాగానాలపై తాము వ్యాఖ్యానించబోమన్నారు.

మరింత బలపడనున్న ఫ్లిప్‌కార్ట్: ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులు పెట్టిన పక్షంలో భారీ భారత ఈ–కామర్స్ వ్యాపారంలో వాల్‌మార్ట్‌కూ వాటా దక్కినట్లవుతుంది. దేశీ ఈ– కామర్స్ వ్యాపారం ఈ ఆర్థిక సంవత్సరం 33 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుతుందని అంచనా. మరోవైపు, ఇప్పటికే సాఫ్ట్‌బ్యాంక్ పెట్టుబడులున్న ఫ్లిప్‌కార్ట్‌కి వాల్‌మార్ట్ కూడా తోడైతే... ఆర్థికంగా మరింత బలపడుతుంది. అలాగే, వ్యాపార విభాగాలూ పటిష్ఠమవుతాయి. అమెరికన్ దిగ్గజం అమెజాన్‌కి దీటుగా పోటీనివ్వగలదు. ఆధిపత్యాన్ని పెంచుకునేందుకు ఇరు కంపెనీలు ఇప్పటికే బిలియన్ల డాలర్లు మార్కెట్లో కుమ్మరిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఫ్లిప్‌కార్ట్ ఏకంగా 4 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకుంది. ఇందులో సాఫ్ట్‌బ్యాంక్ 2.5 బిలియన్ డాలర్లు.. టెన్సెంట్, మైక్రోసాఫ్ట్, ఈబే 1.4 బిలియన్ డాలర్లు అందించాయి.

వేదాంత ఆదాయం 24,934 కోట్లు

2 శాతం పెరిగిన నికర లాభం ◆ కలిసివచ్చిన కమోడిటీ ధరల పెరుగుదల



న్యూఢిల్లీ: మైనింగ్ దిగ్గజం వేదాంత ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో రూ.2,173 కోట్ల నికర లాభం(కన్సాలిడేటెడ్) సాధించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే క్వార్టర్‌లో సాధించిన నికర లాభం(రూ.2,133 కోట్లు)తో పోల్చితే 2 శాతం వృద్ధి సాధించామని వేదాంత తెలిపింది. ఆదాయం అధికంగా ఉండటంతో ఈ స్థాయి నికర లాభం సాధించామని వేదాంత సీఈఓ కుల్దీప్ కౌర్ తెలిపారు. మొత్తం ఆదాయం రూ.21,405 కోట్ల నుంచి 19 శాతం వృద్ధి చెంది రూ.24,934 కోట్లకు పెరిగిందని వివరించారు. అల్యూమినియమ్ వ్యాపారం పునర్వ్యవస్థీకరణ, జింక్ ఇంటర్నేషనల్ విక్రయాలు అధికంగా ఉండడం తదితర అంశాల కారణంగా ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు.

క్యూ4లో మరింత జోరు..

కంపెనీ ఆర్థిక స్థితిగతులను పటిష్టంగా కొనసాగిస్తున్నామని, మూలధన కేటాయింపుల ప్రణాళికకు కట్టుబడి ఉన్నామని కుల్దీప్ పేర్కొన్నారు. నాలుగో క్వార్టర్‌లో మరింత మెరుగైన ఫలితాలను సాధించనున్నామని, మొత్తం మీద ఈ ఆర్థిక సంవత్సరంలో నగదు నిల్వలు పుష్కలంగా ఉండనున్నాయని వివరించారు. ఈ క్యూ3లో ఇబిటా 13 శాతం వృద్ధితో రూ.6,780 కోట్లకు పెరిగిందని, కమోడిటీ ధరలు అధికంగా ఉండటం కలిసివచ్చిందని తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 31 నాటికి స్థూల రుణ భారం రూ.55,218 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. నికర రుణ భారం రూ.16,295 కోట్లుగా ఉందని, క్వార్టర్ ఆన్ క్వార్టర్‌తో పోల్చితే పెరిగిందని తెలిపారు. అవాన్‌స్ట్రాటే కంపెనీని కొనుగోలు చేశామని, అయితే ఈ క్యూ3లో నగదు నిల్వలు పటిష్టంగా ఉండడంతో ఈ కంపెనీ కొనుగోలు ప్రభావం ఒకింత తగ్గిందని వివరించారు. నిర్వహణ మార్జిన్ 30.2 శాతం నుంచి 27.8 శాతానికి తగ్గిందని తెలిపారు. ఇనుప ఖనిజం వ్యాపార ఆదాయం 42 శాతం తగ్గగా, అల్యూమినియమ్ వ్యాపారం ఆదాయం 69 శాతం, రాగి వ్యాపార ఆదాయం 8 శాతం చొప్పున పెరిగాయని పేర్కొన్నారు.

ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో వేదాంత షేర్ 0.2 శాతం నష్టంతో రూ.340 వద్ద ముగిసింది.

ఓఎన్‌జీసీ-హెచ్‌పీసీఎల్ కొనుగోలు డీల్ పూర్తి



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ (హెచ్‌పీసీఎల్)లో ప్రభుత్వ వాటాల కొనుగోలు ప్రక్రియ పూర్తయినట్లు ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) తెలిపింది. హెచ్‌పీసీఎల్‌లో ప్రభుత్వానికి ఉన్న మొత్తం 51.11 శాతం వాటాలను రూ. 36,915 కోట్లకు కొనుగోలు చేసినట్లు పేర్కొంది. డీల్‌లో భాగంగా షేరు ఒక్కింటికి రూ. 473.97 చొప్పున 77.88 కోట్ల షేర్లను కొన్నట్లు వివరించింది. బుధవారం బీఎస్‌ఈలో హెచ్‌పీసీఎల్ షేరు ముగింపు ధర రూ. 396.50 కన్నా ఇది అధికం కావడం గమనార్హం. ఈ డీల్‌తో డిజిన్వెస్ట్‌మెంట్ లక్ష్యాన్ని కేంద్రం తొలిసారిగా అధిగమించినట్లయింది. ఇంధన ఉత్పత్తి నుంచి విక్రయం దాకా పూర్తి స్థాయి కార్యకలాపాలు ఉన్న దిగ్గజ సంస్థగా ఓఎన్‌జీసీ ఆవిర్భవించేందుకు ఇది ఉపయోగపడుతుంది.

ఐడీబీఐ బ్యాంక్ నష్టాలు 1,524 కోట్లు

రూ.50,621 కోట్లకు స్థూల మొండి బకాయిలు



ముంబై: ఐడీబీఐ బ్యాంక్‌కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో రూ.1,524 కోట్ల నష్టాలు వచ్చాయి. గత ఆర్థిక సంవత్సరం క్యూ3లో రూ.2,255 కోట్ల నికర నష్టాలు వచ్చాయని, మొండి బకాయిలకు కేటాయింపులు పెరిగినా, ఈ క్యూ3లో నష్టాలు తగ్గాయని ఐడీబీఐ బ్యాంక్ తెలిపింది. మొత్తం ఆదాయం రూ.7,104 కోట్ల నుంచి రూ.6,645 కోట్లకు తగ్గిందని పేర్కొంది. మొండి బకాయిలకు కేటాయింపులు రూ.3,135కోట్ల నుంచి రూ.3,649 కోట్లకు పెరిగాయని, దీంతో మొత్తం కేటాయింపులు రూ.3,205 కోట్ల నుంచి రూ.4,179 కోట్లకు చేరాయని వివరించింది.

పెరిగిన మొండి బకాయిలు: గత క్యూ3లో రూ.35,245 కోట్లుగా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ3లో రూ.50,621 కోట్లకు పెరిగాయని, అలాగే నికర మొండి బకాయిలు రూ.20,949 కోట్ల నుంచి రూ.29,352 కోట్లకు ఎగిశాయని వివరించింది. శాతం పరంగా చూస్తే స్థూల మొండి బకాయిలు 15.16 శాతం నుంచి 24.72 శాతానికి, నికర మొండి బకాయిలు 9.61 శాతం నుంచి 16.02 శాతానికి పెరిగాయని పేర్కొంది. మొండి బకాయిల రద్దు రూ.778 కోట్ల నుంచి ఐదు రెట్లు పెరిగి రూ.4,214 కోట్లకు చేరిందని వివరించింది. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్‌ఈలో ఐడీబీఐ బ్యాంక్ షేర్ 1% నష్టంతో రూ.60 వద్ద ముగిసింది.

ఫోర్డ్ కొత్త కారు.. 'ఫ్రీస్టైల్'



ప్రముఖ వాహన తయారీ కంపెనీ 'ఫోర్డ్ ఇండియా' తాజాగా కొత్త కాంపాక్ట్ యుటిలిటీ వెహికల్ 'ఫ్రీస్టైల్'ను మార్కెట్‌లో ఆవిష్కరించింది. ఇది ఏప్రిల్‌లో కస్టమర్లకు అందుబాటులోకి రానుంది. ఇందులో 1.2 లీటర్ 3 సిలిండర్ పెట్రోల్ ఇంజిన్, 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 6.5 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్‌కార్ ప్లే వంటి ప్రత్యేకతలున్నాయి.

నంబర్ పోర్టబిలిటీ చార్జీలు ఇక 4 రూపాయలే

- పోర్ట్ అవుట్ చార్జీలు 79 శాతం తగ్గించిన ట్రాయ్



న్యూఢిల్లీ: టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ తాజాగా మొబైల్ నంబర్ పోర్టబిలిటీ (ఎంఎన్‌పీ) చార్జీలను ఏకంగా 79 శాతం తగ్గించింది. గరిష్టంగా రూ. 4కి పరిమితం చేసింది. ఇప్పటిదాకా ఎంఎన్‌పీ పోర్టబిలిటీ గరిష్ట రేటు రూ. 19గా ఉంది. మొబైల్ నంబర్ పోర్టబిలిటీ సర్వీస్ ప్రొవైడర్స్ (ఎంఎన్‌పీఎస్‌పీ) వ్యయాలు గణనీయంగా తగ్గడంతో పాటు ఎంఎన్‌పీ అభ్యర్థనలు పెరిగిన నేపథ్యంలో పోర్టింగ్ లావాదేవీల చార్జీలను తగ్గించాలని నిర్ణయించినట్లు ట్రాయ్ తెలిపింది. ఎంఎన్‌పీ చార్జీల సవరణపై డిసెంబర్‌లో ట్రాయ్ చర్చల ప్రక్రియ ప్రారంభించింది. 2015 జులై 3 నుంచి పెరిగిన పోర్టింగ్ అభ్యర్థనలు, ఎంఎన్‌పీఎస్‌పీల ఆర్థిక ఫలితాలను బట్టి చూస్తే వ్యయాలు, చార్జీలపరంగా రూ. 19 గరిష్ట పరిమితి చాలా ఎక్కువేనని భావించిన ట్రాయ్ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

రామ్‌కీ ఎన్విరో విదేశీ టూర్!

- కొత్త మార్కెట్లలో వేగంగా విస్తరణ
- రెండేళ్లలో రూ.3,500 కోట్లకు టర్నోవర్
- కొత్త ప్రాజెక్టులపై రూ.1,000 కోట్ల పెట్టుబడి
- కంపెనీ ఎండీ ఎం.గౌతమ్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో

వ్యర్థాల నిర్వహణలో ఉన్న దిగ్గజ సంస్థ రామ్‌కీ ఎన్విరో ఇంజనీర్స్... విదేశీ మార్కెట్లలో మరింత విస్తరిస్తోంది. అమెరికా, ఒమన్, సౌదీ అరేబియా, అబుదాబి, దుబాయ్, సింగపూర్, బంగ్లాదేశ్‌లో ప్రాజెక్టులను నిర్వహిస్తున్న ఈ సంస్థ.. ఇండోనేసియా, థాయ్‌లాండ్, వియత్నాం, మలేసియాల్లోనూ విస్తరణకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం సంస్థ ఆదాయంలో మూడింట ఒక వంతు అంతర్జాతీయ కార్యకలాపాల నుంచే వస్తోంది. 2022 నాటికి ఇది 50 శాతానికి చేరుతుందని రామ్‌కీ ఎన్విరో ఇంజనీర్స్ ఎండీ, సీఈవో ఎం.గౌతమ్ రెడ్డి చెప్పారు. బుధవారమిక్కడ విలేకరులతో మాట్లాడుతూ... వాణిజ్యపరంగా అనుకూలమైన ప్రపంచ స్థాయి పరిష్కారాలను తక్కువ ధరకే అందిస్తున్నామన్నారు.

పెట్టుబడి రూ.1,000 కోట్లు..

ఒమన్‌లో మున్సిపల్ వ్యర్థాల నిర్వహణ, సౌదీ అరేబియాలో వ్యర్థాల నిర్వహణ ప్లాంటు నిర్మాణం, దుబాయ్‌లో నిర్మాణ వ్యర్థాల రికవరీ ఫెసిలిటీ ఏర్పాటుకు రామ్‌కీ ఎన్విరో ఇటీవలే అంతర్జాతీయ కాంట్రాక్టులను దక్కించుకుంది. అలాగే పారిశ్రామిక, జీవ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ల ఏర్పాటు, నిర్వహణకు దోహా, జోర్డాన్, బంగ్లాదేశ్ నుంచి ఆర్డర్లు పొందింది. వీటి నిర్మాణానికి వచ్చే రెండేళ్లలో రామ్‌కీ సంస్థ రూ.900–1,000 కోట్లు పెట్టుబడి పెడుతోంది.

మెరైన్ సర్వీసుల్లోకి..

ఇటీవలే టెక్సాస్‌కు చెందిన నేచుర్ ఎన్విరాన్‌మెంటల్, మెరైన్ సర్వీసెస్‌లో 50 శాతం వాటాను రామ్‌కీ ఎన్విరో కొనుగోలు చేసింది. తద్వారా సముద్ర వ్యర్థాల నిర్వహణలోకి ప్రవేశించిన భారత కంపెనీగా రికార్డుకెక్కింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సేవల్లో 10 కంపెనీలే ఉన్నాయని గౌతమ్ రెడ్డి తెలిపారు. ''నేచుర్ ఎన్విరాన్‌మెంట్ సంస్థ ఏటా రూ.40 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోంది. భారత్‌తో పాటు పలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దీని సేవలను అందుబాటులోకి తెస్తాం'' అని వివరించారు.

అయిదేళ్లలో 50 శాతం..

రామ్‌కీ ఎన్విరో సంస్థ 2016–17లో రూ.1,550 కోట్ల టర్నోవర్ సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇది రూ.1,800 కోట్లు ఉండొచ్చని గౌతమ్ రెడ్డి చెప్పారు. ''దీన్లో విదేశీ వ్యాపారం వాటా రూ.600 కోట్లు ఉంటుంది. రెండేళ్లో మొత్తం టర్నోవర్ రూ.3,500 కోట్లకు చేరే అవకాశముంది. దీన్లో విదేశీ వాటా 30 శాతం ఉంటుంది. అంతర్జాతీయ వ్యాపారం వాటా ఐదేళ్లలో 50 శాతానికి చేరుతుందనే నమ్మకం ఉంది'' అని వివరించారు.

వ్యర్థాల నుంచి విద్యుత్..

హైదరాబాద్ జవహర్‌నగర్‌లో కంపెనీకి మున్సిపల్ వ్యర్థాల నిర్వహణ ప్లాంటుంది. రోజుకు సుమారు 6,000 టన్నుల వ్యర్థాలు ఈ కేంద్రానికి వస్తాయి. ఇక్కడే వ్యర్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే 20 మెగావాట్ల ప్లాంటు నిర్మాణంలో ఉంది. 2019 మార్చికల్లా విద్యుత్ ప్లాంటు అందుబాటులోకి రానుంది. రామ్‌కీ ఎన్విరో దీనికోసం రూ.340 కోట్లు వెచ్చిస్తోంది. ఇక జవహర్‌నగర్ డంప్ యార్డులో క్యాపింగ్ పనులు వేగం పుంజుకున్నాయి. క్యాపింగ్ పూర్తయితే పరిసరాల కాలుష్యానికి చెక్ పడుతుంది.

నేడే బడ్జెట్

ఇవీ.. కోరికలు! ఏవి తీరుస్తారో!!

మరికొద్ది గంటల్లో ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఇప్పటికే పలు వర్గాల నుంచి ఆయనకు వినతులు, డిమాండ్లు చాలా అందాయి. వాటిలో కొన్నిటికి ఈ బడ్జెట్లో చోటు కల్పించి ఉండొచ్చు కూడా. అయితే ఏ వర్గం ఏమాశిస్తోందో తెలిస్తేనే కదా... వాటికి ఈ బడ్జెట్లో స్థానమిచ్చారో లేదో తెలిసేది!! అందుకే... వివిధ పారిశ్రామిక వర్గాలు ఈ బడ్జెట్ నుంచి ఏమాశిస్తున్నాయనేది వారి మాటల్లోనే...

ఇన్వెస్ట్‌మెంట్లు, ప్రోత్సాహకాలపై దృష్టిపెట్టాలి..



కేంద్రం గతేడాది ప్రవేశపెట్టిన జీఎస్‌టీ సహా పలు ఇతర సంస్కరణలు ఆర్థిక వ్యవస్థకు సానుకూలమైనవే. ఈసారి బడ్జెట్‌లో పునరుత్పాదక ఇంధన రంగంలోని పెట్టుబడుల్లో వైవిధ్యాన్ని కొనసాగించాలి. చిన్న మధ్య తరహా పరిశ్రమలు, చిన్న ఇన్వెస్టర్లకు సానుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలి. పవన, సౌర విద్యుత్తు... సంబంధించిన అన్ని టెండర్లలో 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. విండ్ టర్బైన్ విడిభాగాలపై జీఎస్‌టీ సమస్యలను పరిష్కరించాలి. ఏడాదికి 10వేల మెగావాట్లకుపైగా ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేలా ఎగుమతి ప్రోత్సాహకాలు పెంచాలి. డిస్కమ్‌లకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు (పీబీఐ) అమలు చేయాలి. వినియోగం పెరుగుదలపై కూడా దృష్టి కేంద్రీకరించాలి. తయారీ, నిర్మాణ రంగ ఇన్వెస్ట్‌మెంట్లకు ప్రాధాన్యమివ్వాలి.

–తుల్సి తంతి, సుజ్లాన్ గ్రూప్ వ్యవస్థాపకుడు, సీఎండీ

కార్పొరేట్ ట్యాక్స్ తగ్గాలి...

ఈ బడ్జెట్ గురించి మార్కెట్లు ఆత్రుతగా చూస్తున్నాయి. పన్నులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సామాజిక రంగం, ఇన్‌ఫ్రాపై వ్యయాలు వంటి వాటికి సంబంధించిన ప్రకటనలను మార్కెట్లు నిశితంగా గమనిస్తాయి. జీఎస్‌టీ అమలు తర్వాత బడ్జెట్‌లో పరోక్ష పన్ను మార్పు అనేది కస్టమ్స్ డ్యూటీ తగ్గింపు రూపంలో జరగొచ్చు. ఇదివరకటి బడ్జెట్లలో కార్పొరేట్ ట్యాక్స్ తగ్గింపు ప్రణాళికలు ప్రకటించారు. 2022 నాటికి అందరికీ ఇల్లు లక్ష్యం సాకారం చేయటానికి ఈ విభాగానికి కేటాయింపులు కొనసాగొచ్చు. వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేయడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం అనే అంశాల గురించి చాలా మంది మాట్లాడారు. వీటికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఎక్కువగా కేటాయింపులివ్వాలి.

– కుంజ్ బన్సాల్, సెంట్రమ్ వెల్త్ మేనేజ్‌మెంట్ ఈడీ

డబుల్ ట్యాక్సేషన్‌పై స్పష్టత కావాలి



'పరిశ్రమలో అడ్వాన్స్ ప్రైసింగ్ అగ్రిమెంట్ (ఏపీఏ) విధానంలో ట్రాన్స్‌ఫర్ ప్రైసింగ్, డబుల్ ట్యాక్సేషన్ అంశంపై గందరగోళం ఉంది. దీనిపై మరింత స్పష్టత కోరుతున్నాం. డెవలప్‌మెంట్ సెంటర్లు సెక్షన్ 35 (2ఏబీ) కింద మరింత అనుకూలమైన మినహాయింపుల్ని కోరుతున్నాయి. ఏంజెల్ ట్యాక్స్ అనేది విదేశీ ఇన్వెస్టర్లతో పోలిస్తే దేశీ ఇన్వెస్టర్లపై ఎక్కువగా ఉంది. దీన్ని పరిష్కరించాలి. రి–స్కిల్లింగ్‌కు సంబంధించి ఐటీ అసోసియేషన్స్ అభ్యర్థనలను ప్రభుత్వం మన్నించాలి.

– సుమన్ రెడ్డి, ఎండీ, పెగాసిస్టమ్స్

పన్నుయేతర ఆదాయంపై దృష్టి పెట్టాలి

క్రమంగా, స్థిరంగా పన్నుయేతర ఆదాయాలు పెంచుకునేలా దీర్ఘకాలిక వ్యూహాన్ని బడ్జెట్‌లో ప్రకటించాలి. ప్రభుత్వాలు ఇన్నేళ్లుగా పన్నుయేతర ఆదాయాలను పెద్దగా పట్టించుకున్నది లేదు. ప్రత్యేక వ్యూహమంటూ లేదు. ఇకపై అలా కాకుండా.. పన్నుయేతర ఆదాయ పరిధిని మరింత విస్తృతం చేసేలా వ్యూహాలు అమలు చేయాలి. అసెట్స్ అమ్మకాలు, పన్నుయేతర వనరుల ద్వారా మరింత ఆదాయం సమకూర్చుకోవడంపై దృష్టి పెట్టాలి.

– రశేష్ షా, చైర్మన్, ఎడెల్వీస్ గ్రూప్

'విద్య'లో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం ఉండాలి



గత బడ్జెట్‌లలో మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ కాలేజ్‌లకు అధిక మొత్తంలో కేటాయింపులు జరిగాయి. కానీ ప్రాథమిక విద్యకు అంత ప్రాధాన్యం ఇవ్వలేదు. ప్రైవేట్ స్కూళ్లు మెరుగైన విద్యను అందిస్తున్నామంటూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. అందుకే విద్యా రంగంలో ప్రభుత్వ–ప్రైవేట్ భాగస్వామ్యం ఉండాలి. మేం దీన్నే కోరుతున్నాం. ఈఎస్ఐలోనూ పలు సంస్కరణలు రావాలి.

– దినేశ్ అగర్వాల్, ఇండియామార్ట్.కామ్ వ్యవస్థాపకుడు

వన్ నేషన్-వన్ రేట్..



జీఎస్టీ వచ్చినా వర్తకుల్లో గందరగోళం నెలకొంది. పన్నుల సరళీకరణ జరగాలి. వన్ నేషన్ -వన్ రేట్ కింద దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లోనూ ఒకే పన్ను రేటు అమలు కావాలి. రెడీమేడ్ దుస్తుల విషయంలో రూ.1,000 లోపు ధర ఉంటే 5 శాతం, రూ.1,000 దాటితే 12 శాతం జీఎస్టీ ఉంది. తయారీదారుగా విభిన్న పన్నులతో మార్జిన్ స్ట్రక్చర్‌ను మార్చాల్సి వస్తోంది. మరోవైపు దేశవ్యాప్తంగా నగదు కొరత ఉంది. పెద్ద నోట్ల రద్దు తర్వాత ఈ సమస్య పెరిగింది. మనది సంప్రదాయ వ్యాపార విధానం. ఒకేరోజు మార్కెట్ అంతా ఆన్‌లైన్‌కు మళ్లడం కష్టం. వ్యాపారాలు వృద్ధి కావాలంటే లిక్విడిటీ కూడా పెరగాలి.

– జొన్నలగడ్డ కృష్ణమోహన్, రెడీమేడ్స్ ట్రేడర్.

కంపెనీలకు సులభ రుణాలు..



మధ్య, చిన్న, సూక్ష్మతరహా కంపెనీలకు బ్యాంకు రుణాల లభ్యత కష్టంగా ఉంది. మంచి ప్రాజెక్టుతో వచ్చే ఔత్సాహిక వ్యాపారులకు తగినంత రుణమిచ్చి ప్రోత్సహించాలి. ప్రభుత్వ పథకాలు ఎన్నో ఉన్నా ఆచరణకు నోచుకోవడం లేదు. కొత్త ఉద్యోగాలను సృష్టిస్తున్న స్టార్టప్స్‌కు సముచిత స్థానం కల్పించి నిధులు సమకూర్చాలి. పెద్ద నోట్ల రద్దుతో వ్యాపారులకు సమస్యలు రెట్టింపయ్యాయి. జీఎస్టీ రిటర్నులు ఇంకా సరళం కావాలి. విదేశాల నుంచి చేసుకునే ముడిసరుకు దిగుమతులపై పన్నులు తగ్గించాలి. ఎగుమతులను ప్రోత్సహించేందుకు మరిన్ని ఉద్దీపనలు ప్రకటించాలి.

– గుండుబోయిన శ్రీకాంత్, ప్రమోటర్, క్రివి ఫ్యాబ్స్

టెలికం, ఐటీ, బ్రాడ్‌కాస్టింగ్‌లను కలపాలి..




టెలికం, ఐటీ, బ్రాడ్‌కాస్టింగ్ టెక్నాలజీ మధ్య వ్యత్యాసం చెరిగిపోయింది. అందుకే ఈ రంగాల అనుసంధానం అవసరం. బడ్జెట్‌లో ఈ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుంటే దేశంలో ఉపాధి పెరుగుతుంది. టెక్నాలజీ, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటు కోసం డీటీహెచ్, కేబుల్ సహా టెలివిజన్ బ్రాడ్‌కాస్టింగ్ ఆర్గనైజేషన్స్‌కు పెద్ద మొత్తంలో పెట్టుబడులు కావాలి. అందువల్ల సాఫ్ట్‌వేర్, టెలికం రంగాల్లాగే బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీల విలీనాల్లోనూ నష్టాలను క్యారీఫార్వర్డ్ చేసుకునే వెసులుబాటునివ్వాలి.

–పునీత్ గోయెంకా, ఐబీఎఫ్ ప్రెసిడెంట్



నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్, (వ్యాపారస్తులు))	మిర్చి (వరంగల్, తేజ)	పసుపు (నిజామాబాద్, కొమ్ము)	ఉల్లి (కర్నూలు)	చక్కెర (చెన్నై)	బియ్యం (కరీంనగర్)	కందిపప్పు (చెన్నై)	సుబాబులు (కృష్ణా)	ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)
--	--	--	--	రూ.3,500	3,800 (హెచ్ఎంటీ)	రూ.7,200	రూ.4,400 (టన్నుకు)	--
--	--	--	--					

53 శాతం పెరిగిన కోరమాండల్ లాభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: డిసెంబరు త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో కోరమాండల్ ఇంటర్నేషనల్ నికరలాభం క్రితంతో పోలిస్తే 53 శాతం పైగా పెరిగి రూ.172 కోట్లు నమోదు చేసింది. టర్నోవరు రూ.2,282 కోట్ల నుంచి రూ.2,707 కోట్లకు ఎగసింది. ఏప్రిల్–డిసెంబరు కాలంలో రూ.8,661 కోట్ల టర్నోవరుపై రూ.590 కోట్ల నికర లాభం పొందింది.

జీడీపీ గణాంకాల సవరణ

న్యూఢిల్లీ: భారత్ 2015–16, 2016–17 స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి గణాంకాలకు సంబంధించి లెక్కలను మరింత మదింపుచేస్తూ, కేంద్ర గణాంకాల కార్యాలయం (సీఎస్ఓ) తాజా ప్రకటన చేసింది. దీని ప్రకారం...

- 2015–16 జీడీపీ వృద్ధి రేటు 8 శాతం నుంచి 8.2 శాతానికి పెరిగింది. 2016–17 వృద్ధి రేటు యథాతథంగా 7.1 శాతంగా ఉంది.
- ఈ రెండేళ్లకు సంబంధించి జీడీపీ విలువలు వరుసగా రూ.113.86 లక్షల కోట్లు, రూ.121.96 లక్షల కోట్లుగా ఉన్నాయి.

వయాకామ్18లో టీవీ18కి మెజారిటీ వాటాలు

ముంబై: వ్యాపార దిగ్గజం ముకేశ్ అంబానీకి చెందిన మీడియా గ్రూప్ టీవీ18 బ్రాడ్‌కాస్ట్ తాజాగా జాయింట్ వెంచర్ కంపెనీ వయాకామ్ 18లో మెజారిటీ వాటాలు సొంతం చేసుకుంది. ఇందుకోసం అమెరికాకు చెందిన భాగస్వామ్య సంస్థ వయాకామ్ నుంచి 1% వాటా కొనుగోలు చేసింది. ఇందుకు 20 మిలియన్ డాలర్లు చెల్లించింది. దీనితో వయాకామ్18లో టీవీ18 వాటా 51 శాతానికి చేరింది. తద్వారా మెజారిటీ వాటా సొంతమయ్యింది.

ఎన్‌టీపీసీ లాభం 4% డౌన్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగంలోని విద్యుదుత్పత్తి సంస్థ, ఎన్‌టీపీసీ నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో 4 శాతం తగ్గింది. గత క్యూ3లో రూ.2,469 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ3లో రూ.2,361 కోట్లకు తగ్గిందని ఎన్‌టీపీసీ తెలిపింది. మొత్తం ఆదాయం మాత్రం రూ.19,646 కోట్ల నుంచి 7 శాతం వృద్ధితో రూ.21,087 కోట్లకు పెరిగిందని పేర్కొంది. మార్కెట్ ముగిసిన తర్వాత కంపెనీ ఫలితాలు వచ్చాయి. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో ఎన్‌టీపీసీ షేర్ స్వల్పంగా లాభపడి రూ.170 వద్ద ముగిసింది.

36 వేల దిగువకు సెన్సెక్స్

బడ్జెట్‌పై అప్రమత్తత

- బలహీనంగా అంతర్జాతీయ సంకేతాలు
- 69 పాయింట్ల నష్టంతో 35,965కు సెన్సెక్స్
- 22 పాయింట్లు కోల్పోయి 11,028కు నిఫ్టీ



బడ్జెట్‌కు ముందు రోజు ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో స్టాక్ మార్కెట్ బుధవారం హెచ్చుతగ్గులమయంగా కొనసాగింది. అంతర్జాతీయ సంకేతాలు అంతంతమాత్రంగా ఉండటం కూడా ప్రతికూల ప్రభావం చూపడంతో బీఎస్ఈ సెన్సెక్స్ 36వేల పాయింట్ల దిగువకు పడిపోగా, ఇంట్రాడేలో నిఫ్టీ 11 వేల పాయింట్ల దిగువకు పతనమైంది. అయితే చివర్లో కొనుగోళ్ల కారణంగా నిఫ్టీ 11 వేల పాయింట్ల పైన నిలదొక్కుకోగలిగింది. మోదీ ప్రభుత్వ చివరి బడ్జెట్ కావడంతో ఇన్వెస్టర్లు వరుసగా రెండో రోజూ జాగ్రత్తగా వ్యవహరించారు. దీంతో స్టాక్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టపోయింది. చివరి గంటలో కొనుగోళ్లు ఒకింత పుంజుకోవడంతో నష్టాలు తగ్గాయి. మొత్తం మీద సెన్సెక్స్ 69 పాయింట్ల నష్టంతో 35,965 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 22 పాయింట్ల నష్టంతో 11,028 పాయింట్ల వద్ద ముగిశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 215 పాయింట్లు, నిఫ్టీ 70 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.

నష్టాల్లో ఫార్మా షేర్లు...

అమెజాన్, వారెన్ బఫెట్, జేపీ మోర్గాన్‌లు సంయుక్తంగా ఆరోగ్యరంగంలోకి ప్రవేశించనున్నాయన్న వార్తల నేపథ్యంలో మన ఫార్మా షేర్లు బాగా నష్టపోయాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ 3.7 శాతం పతనమైంది. హెచ్‌యూఎల్, సన్ ఫార్మా, కోల్ ఇండియా, ఇన్ఫోసిస్, ఐటీసీ, టీసీఎస్, విప్రో, ఎల్ అండ్ టీ, పవర్ గ్రిడ్, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్, ఓఎన్‌జీసీ, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఆటో ఎస్‌బీఐలు 3 శాతం వరకూ నష్టపోయాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఇండస్ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, యస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు లాభాల్లో ముగిశాయి.

అందరి కళ్లూ బడ్జెట్‌పైనే..

ఇన్వెస్టర్ల కళ్లన్నీ బడ్జెట్‌పైనే ఉన్నాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. అయితే గత రెండేళ్లతో పోల్చితే బడ్జెట్‌పై అంచనాలు అంతంతమాత్రంగానే ఉన్నాయని పేర్కొన్నారు. ద్రవ్య క్రమశిక్షణ, వృద్ధి సంస్కరణల మధ్య సమతూకం సాధించాల్సిన అవసరముందని వివరించారు. బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధి కీలకం కానున్నదని, మౌలికాభివృద్ధి, సంస్కరణలు కూడా ముఖ్యమైన అంశాలేనని పేర్కొన్నారు. వ్యక్తిగత, కార్పొరేట్ పన్నుల్లో తగ్గుదల ఉండొచ్చన్న అంచనాలు నెలకొన్నాయని వివరించారు.

ఎల్ అండ్ టీ లాభం 53% జంప్

రూ.28,747 కోట్లకు పెరిగిన మొత్తం ఆదాయం



న్యూఢిల్లీ: మౌలిక రంగ దిగ్గజం లార్సెన్ అండ్ టుబ్రో(ఎల్ అండ్ టీ) నికర లాభం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో 53 శాతం పెరిగింది. నికర లాభం ఈ క్యూ3లో రూ.1,490 కోట్లకు పెరిగిందని ఎల్ అండ్ టీ తెలిపింది. ప్రాజెక్టుల అమలు మెరుగుపడడం, దేశీయ ఆర్డర్లు అధికంగా రావడంతో నికర లాభం ఈ స్థాయిలో పెరిగిందని ఎల్ అండ్ టీ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ఆర్. శంకర్ రామన్ తెలిపారు. మొత్తం ఆదాయం 9% వృద్ధితో రూ.28,747 కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో ఎల్ అండ్ టీ షేర్ 1 శాతం తగ్గి రూ.1,417 వద్ద ముగిసింది.

కార్పొరేట్లకు డేటా భద్రత సవాల్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశంలో కార్పొరేట్ సంస్థలకు డేటా భద్రత, ప్రైవసీ సవాల్‌గా మారుతున్నాయి. డిజిటల్ పరివర్తన కార్పొరేట్లకు కొత్త సవాళ్లను విసురుతున్నాయని.. మరీముఖ్యంగా గత రెండేళ్లుగా డేటా నిర్వహణ, భద్రత, ప్రైవసీ లేకుండా పోయిందని ఈవై గ్లోబల్ ఫోరెన్సిక్ డాటా అనలిటిక్స్ సర్వే–2018 సర్వే తెలిపింది. బుధవారమిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో ఈవై గ్లోబల్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ అండ్ డిస్ప్యూట్ సర్వీసెస్ లీడర్ ఆండ్రూ గోర్డాన్ మాట్లాడుతూ.. 60% ఇండియన్స్‌కు సాధారణ డాటా భద్రత మార్గదర్శకాలపై అవగాహన లేదు. 46 శాతం మంది సైబర్ ఉల్లంఘనలు, ఇన్‌సైడర్ బెదిరింపులు గురించి 46 శాతం మంది ఆందోళన చెందుతున్నారని'' సర్వేలో తెలిందన్నారు.

డిసెంబర్‌లో మౌలికరంగం నెమ్మది!

న్యూఢిల్లీ: ఎనిమిది మౌలిక పరిశ్రమల గ్రూప్ వృద్ధి రేటు డిసెంబర్‌లో నెమ్మదించింది. వృద్ధి 4 శాతంగా నమోదయ్యింది. ఇది ఐదు నెలల కనిష్ట స్థాయి. గత ఏడాది ఇదే నెల్లో గ్రూప్ వృద్ధి రేటు 5.6 శాతం. గ్రూప్ ఎనిమిది పరిశ్రమల్లో బొగ్గు (డిసెంబర్‌లో వృద్ధి లేకపోగా –0.1 శాతం క్షీణత), క్రూడ్ (–2.1 శాతం క్షీణత), సహజ వాయువు (1 శాతం వృద్ధి), రిఫైనరీ ప్రొడక్టులు (6.6 శాతం వృద్ధి), ఎరువులు (3 శాతం వృద్ధి), స్టీల్ (2.6 శాతం వృద్ధి), సిమెంట్ (19.6 శాతం క్షీణత), విద్యుత్ (3.3 శాతం వృద్ధి) ఉన్నాయి. మొత్తం ఐఐపీలో ఈ పరిశ్రమల వాటా 37 శాతం. ఇక ఏప్రిల్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో ఈ పరిశ్రమల వృద్ధి రేటు 5.3 శాతం నుంచి 4 శాతానికి పడిపోయింది.

రేపట్నుంచి ఎన్‌టీసీపీ సదస్సు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: వేగవంతమైన పట్టణీకరణ అవకాశాలతో పాటూ సవాళ్లను తీసుకొస్తుందని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా (ఐటీపీఐ) అధ్యక్షుడు డాక్టర్ డీఎస్ మేష్రామ్ చెప్పారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 2–4 తేదీల్లో 66వ నేషనల్ టౌన్ అండ్ కంట్రీ ప్లానర్స్ కాంగ్రెస్‌ను నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. నగర పర్యావరణ ప్రణాళిక: పరిణామాలు, సవాళ్లు మరియు అర్బన్ ఫ్లడింగ్ అనే థీమ్‌పై ఈ సదస్సు జరగనుంది. 20 రాష్ట్రాల నుంచి 350 మంది ప్రతినిధులు పాల్గొననున్నారు.

6 మెచ్యూరిటీలతో రీక్యాప్ బాండ్లు

న్యూఢిల్లీ: బ్యాంకింగ్‌కు రీక్యాపిటలైజేషన్ కింద తాను జారీ చేసే రూ.80,000 కోట్ల బాండ్లపై –7.35–7.68 శాతం శ్రేణిలో వడ్డీరేటును కేంద్రం నిర్ణయించింది. ఆరు కాలపరిమితి (మెచ్యూరిటీ)తో ఈ బాండ్లు జారీ అవుతాయి. ఈ ప్రధాన అంశాలను పొందుపరుస్తూ, కేంద్రం ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వృద్ధి లక్ష్యంగా 30 ప్రభుత్వ రంగ బ్యాంకులకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం కేంద్రం రూ.80,000 కోట్ల రీక్యాపిటలైజేషన్ బాండ్ల ప్యాకేజ్‌ని ప్రకటించిన సంగతి తెలిసిందే. తమకు కేటాయించిన నిధుల విలువ మేరకు బ్యాంకులు ఈ బాండ్లను కొనుగోలు చేయగలుగుతాయి. బాండ్లు జారీ చేసిన తేదీనే ప్రభుత్వానికి ఆ మొత్తం అందినట్లు లెక్కించడం జరుగుతుంది. 10–15ఏళ్ల కాలపరిమితితో ఈ బాండ్లు జారీ అవుతాయి.

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	30,390	▼	65
బంగారం (99.5, 10గ్రా)	30,240	▼	65
వెండి (కిలో)	39,170	▼	20
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		
బంగారం (22 క్యారెట్లు)	29,000	▲	80
వెండి (కిలో)	– –		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	30,450	▲	80
బంగారం (22 క్యారెట్లు)	29,000	▲	80
వెండి (కిలో)	42,200	▲	100
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	30,800	▲	20
బంగారం (22 క్యారెట్లు)	28,550	▲	30
వెండి (కిలో)	40,400	▲	200
విశాఖపట్నం (మంగళవారం ధరలు)			
బంగారం(24 క్యారెట్లు)	31,610		
బంగారం (22 క్యారెట్లు)	28,980		
వెండి (కిలో)	41,000		
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	31,250	▼	150
బంగారం (22 క్యారెట్లు)	28,750	▼	50
వెండి(కిలో)	40,400	▼	1,100
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	31,350	▲	50
బంగారం (22 క్యారెట్లు)	29,000	▲	80
వెండి (కిలో)	40,400	▲	300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	64.55 (రాత్రి 11.00కు)	$64.50 (మంగళవారం ముగింపు)
బ్రెంట్	68.65 (రాత్రి 11.00కు)	$68.52 (మంగళవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 01-2-2018

విశాఖ	382–00
చిత్తూరు	383–00
వరంగల్	362–00
ముంబై	415–00
చెన్నై	390–00
విజయవాడ	372–00
గోదావరి	372–00
నమక్కల్	375–00
31–1–2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	360–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.20
బెంగళూరు	380–00
ఢిల్లీ	395–00
కోల్‌కతా	398–00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PO	428.85	428.25
AMBUJA C	261.8	261.5
ASIAN PA	1128.3	1126.7
AXIS BAN	593.6	593.75
BAJAJ AU	3337.15	3358.3
BAJAJ FI	1677.85	1678.4
BHARTI A	439.85	440.6
BOSCH LI	19400.25	19495.55
BHARAT P	492.3	485.6
CIPLA LT	592.15	605.95
COAL IND	299.55	305.9
EICHER M	26923.6	26689.4
GAIL (IN	478.6	476.1
HCL TECH	986.55	1000.4
HDFC LTD	1956.3	1937.5
HDFC BAN	2005.7	1995.5
HERO MOT	3691.45	3687.85
HINDALCO	256.15	253.55
HIND.petrol	397.7	393
HIND.unilever	1369.35	1400.25
INDIABUL	1390.95	1415
ICICI BA	352.95	353.25
INDUSIND	1753.1	1736.05
BHARTI I	351.55	344.45
INFOSYS	1150.25	1170.65
INDIAN O	417.6	416.25
ITC LTD	271.4	275.2
KOTAK MA	1108.95	1088.05
LARSEN &	1416.5	1429.9
LUPIN LI	883.75	902.75
MAHINDRA	763.05	764.9
MARUTI S	9509.7	9571.55
NTPC LTD	170.25	170.3
OIL AND	203.45	204.8
POWER GR	193.8	194.95
RELIANCE	961.3	950.4
STATE BA	313.25	313.55
SUN PHAR	579.9	591.95
TATA MOT	399.5	395.85
TATA STE	705.05	775.85
TATA CON	3112.35	3152.85
TECH MAH	612.65	602.95
ULTRATEC	4382	4363.2
UPL LIMI	752.05	770.75
VEDANTA	340.35	341.3
WIPRO LT	304.7	307.3
YES BANK	354.4	353.35
ZEE ENTE	593.7	603

నిఫ్టీ నెక్ట్స్ ఫిఫ్టీ

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ABB INDI	1653.2	1605.8
ACC LIMI	1715.25	1728.1
ASHOK LE	126.1	125.75
BAJAJ FI	4812.35	4875.65
BANK OF	156.8	160.2
BHARAT E	169.35	177
BHEL	100.2	101.6
BRITANNI	4684.15	4705.6
CADILA H	425.8	425.3
COLGATE	1121.35	1138.6
CONTAINE	1390.3	1380
CUMMINS	903.9	909.2
DABUR IN	355.6	358.6
DLF LIMI	250.1	253.9
AVENUE S	1179.65	1184.6
EMAMI LI	1124.75	1142.6
GLAXOSMI	2460.6	2456.3
GLENMARK	606.2	615.8
GODREJ C	1053.4	1057.7
GLAXOSMI	6642.65	6540.55
HAVELLS	522.35	552.85
HIND.zinc	310.25	310.9
ICICI PR	406.7	414.75
IDEA CEL	93.1	94
INTERGLO	1214.95	1213.1
JSW STEE	289.95	289.1
LIC HOUS	534.95	537.6
MARICO L	309.4	315.45
UNITED S	3285.6	3281.15
MOTHERSO	365.8	362.3
MRF LTD	68113.35	68261.55
NHPC LTD	29.45	29.9
NMDC LTD	140.3	143.7
ORACLE F	4182.65	4121.35
OIL INDI	358.95	359.45
PIRAMAL	2743	2766.95
PETRONET	254.75	257.9
POWER FI	116.8	117.35
P&G HYGI	9271.7	9310.6
PIDILITE	896.3	885.95
PUNJAB N	171.35	172.65
RURAL EL	155.5	156.8
STEEL AU	88.9	91.1
SHREE CE	17206.3	17326.55
SIEMENS	1301.85	1289.25
SHRIRAM	1379.75	1374.85
SUN TV N	1024.4	1027.55
TATA POW	89	90.6
TITAN CO	869.55	884.15
TORRENT	1362.4	1356.6

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	8.8	9.25
Alphageo	913.4	907.5
Alu Flouride	122.8	129.25
Amar Raja Bat	805	812.1
And Bank	52.6	53.15
And Cemen	13.08	12.46
And Paper	348.8	346.15
And Petro	70.45	69.25
Anjani Portl	225.05	228.15
Aries Agro Ltd	225.4	224.7
Aurobindo Ph	629.5	631.15
Avantel Soft	542	553.2
Avanti Feeds	2223.95	2271.65
AvonOrg	15.9	15.57
BN Rathi Sec	43.05	43.05
Balaji Amin	656.4	682.15
Bambino Agro	272	285.2
Bartronics	14.16	14.1
Bhagira Chem	304	305.05
Bhagya Nag	41.8	42.25
Bhagya Wood	30	29
Brilliant Sec	16.46	16.04
CIL Securi	33.9	34.8
Color Chip	40.25	41.2
Combat Drugs	27.4	27.4
Cont Coffee	294.8	285.25
CoroFert	552.5	528.35
Cosboard Ind	41	41.85
Country Club	16.25	16
Cubex Tub	26.45	25.4
Cybermate	3.68	3.63
DR Reddy	2225.25	2312
Danlaw Tec	89.15	93.8
DecCement	576	579.45
Divi's Lab	1036.45	1084.85
Divya Granit	112	110
Dredgin Corp	764.3	695.45
Empee Sugars	4.58	4.38
Everest Org	143.3	146.9
Fortune Info	93.7	96.95
Four Soft	98.7	103.2
GMR Ferro	3.4	3.5
GMR Infra	21.75	22.1
GVK Power	20.55	20.75
Galada Tele	7	7
Gati Corpn	130.55	129.95
Gayatri Bio	10.49	10.04
Gayatri Proj	209.1	210.2
Gayatri Sugrs	10.11	10.21
Gennex Lab	4.67	4.79
GodavDru	35.55	36.95
Goldstn Tele	224.6	224.25
Goldstone Tech	15.2	14.5
Granules (I)	131.95	132.5
HBL Nife Pow	61.35	61.9
HYDIndus	1733	1788.2
Heritage Food	759	768.5
Hifco Marwel	44.1	42.5
HindFlurocarb	14.2	14.92
ICSA Ltd	4.29	4.09
IDL Industrs	598	615.85
IKF Soft	1.04	0.95
IQMS Soft	16.65	14.45
IVRCL Infras	5.31	5.35
Incap	106.8	103.5
IndoNationl	879.9	894.9
Infotech En	638	627.35
Innaredy Com	4.29	4.09
Invinex Lab	117.4	119.75
JSTL	51.3	48.9
KCP LTD	145.7	145.4
KNR Constructio	308	312.95
Kabsons Indu	9.56	9.75
KakatiCem	366.45	365.45
KakatiTex	2.63	2.63
Kallam Spg	22	21.6
Karan Woo-sn	1.81	1.73
Kernex Micro	54.75	55.15
Krebs Bio	143.95	140.9
LGS Global	6.25	6.22
LancoIndus	375	382.1
Lokesh Mach	69.7	69.55
Lotus Choc	52.1	54.35
MIC Elec	8.9	8.97
Madhucon Proje	32	32.2
Maytas Infra	44.95	45.05
Mold-tek	67.65	70.35
Moldtek Plastic	338.55	349.75
Moschip Semi	36.9	38.5
NCCFinance	1.21	1.16
NCLInd	275.5	267.5
NETTLINX	91.5	89.95
NMDC Ltd	140.6	143.65
NagarAgrich	55.5	54.25
NagarAgrite	8.8	8.4
NagarConst	122.6	125.25
Natco Pharma	947	965.6
Nava Bh Ventur	157.1	161.4
Neha Inter	7.6	7.9
Neocure Ther	4.22	4.44
Neuland Lab	841.8	840.9
Nihar Info Glo	14.5	14.49
Nile	910	928.4
Oil Country	50.7	51.75
Ortin labs	20.95	20.75
Padmalaya Tele	5.53	5.76
Pankaj Poly	17.85	18.05
Panyam Cemen	57.15	57.25
Peeti Securt	7.59	7.98
PennInd	61.15	61.25
Phytochem I	71	74.9
Pitti Lamin	87	84.6
Pokarna	220	218.2
Prajay Engs	15.45	14.72
PremiExpl	423.1	426.95
Prism Cement	138.45	137.85
Rain Industries	380.9	395.65
Raj Packagin	39.45	39
Ram Informat	34.85	37
RavilFin	14	14
Reg.Ceramic	6.6	6.6
Restile Cer	8	7.79
Roopa Indus	14.3	14.2
SS Organics	9	8.82
Sagar Cem	992.55	999.8
Sai Wires(I)	1.82	1.82
Samkrg Pist	313	324.15
Sampre Nutri	69.05	69.8
SangInd	125.1	121.7
Satvah. Ispat	27.75	27.4
Saven Techno	22.15	22.7
Sibar Auto	20.54	19.57
Softsol	39.85	41.9
South Bio Tech	3.96	3.95
SrRayAlk	62.45	63.85
Srinivasa Ship	71.55	75.95
Starchik Sp	20.05	20.4
Sujana Metal	1.62	1.6
Sujana Towers	4.55	4.64
Sujana Univers	1.12	1.07
Surana Tele	5.94	5.75
Suryachakra Pow	1.67	1.63
Suryalata Sp	164	168
Suryava Spin	6.98	7.34
SuvarCem	156.05	160
Suven Pharma	214.3	224.4
TCI Finance	32.55	35.15
Taj Gvk Hotel	176.35	177
Tanla Solutions	34.25	33.75
Trans Biotek	2.3	2.36
Transport Co	280	276.9
Trendy Knit	0.24	0.24
Usher Agro	7.95	7.87
VBC Ferro	49.4	47.15
VST Indus	3250	3313.55
Vamshi Rubb	51.5	50
Viceroy Hotels	17.5	17.7
VijayTextil	59.2	59.85
Vimta Labs	209.55	212.55
Virat Crane	47.1	48.15
Virinchi Con	127.4	127.7
VisakaInd	743.5	740.05
Vista Pharma	41	42.3
Vivimed Labs	86.15	84.75
Vjil Consult	17	17.15
ZenoTech Lab	46	46.15

రేపు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో 2018, మేలో నిర్వహించే వివిధ ఆర్జిత సేవలకు సంబంధించిన టికెట్లను టీటీడీ శుక్రవారం విడుదల చేయనుంది. ఇందులో సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన, నిజపాద దర్శనంతోపాటు పలు నిత్యసేవలు ఉన్నాయి. శుక్రవారం ఉదయం 10 నుంచి ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ ద్వారా టికెట్లకు ధరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు నాల్గు రోజుల గడువు ఉంటుంది. తర్వాత కంప్యూటర్ ర్యాండమ్ పద్ధతిలో లక్కీడిప్ ద్వారా భక్తులకు టికెట్లు కేటాయిస్తారు.

అంచనాలు పెంచుకో.. కమీషన్లు పంచుకో

- వంశధార నది కరకట్టల పనుల్లో 'ముఖ్య'నేత, కీలక మంత్రి దందా
- కమీషన్లు ఇవ్వకపోవడంతో పాత కాంట్రాక్టర్లపై వేటు
- అంచనా వ్యయం రూ.310.72 కోట్ల నుంచి రూ.1055.6 కోట్లకు పెంపు
- రూ.134 కోట్ల విలువైన పనులకు 594.66 కోట్లతో టెండర్ నోటిఫికేషన్
- కోటరీ కాంట్రాక్టర్లకే పనులు కట్టబెట్టి కమీషన్లు దండుకోవడానికి ఎత్తు


వంశధార నది

సాక్షి, అమరావతి

అడిగినంత కమీషన్లు ఇవ్వకపోవడంతో పాత కాంట్రాక్టర్లపై వేటు వేశారు. అంచనా వ్యయాన్ని రూ.744.88 కోట్లకు పెంచేశారు. ఆ పనులను కోటరీ కాంట్రాక్టర్లకు కట్టబెట్టి, పెంచిన అంచనా వ్యయాన్ని కమీషన్ల రూపంలో జేబులో వేసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. వంశధార నది కరకట్టల పనుల్లో ప్రభుత్వ పెద్దలు సాగిస్తున్న కుట్రలివి. కేవలం రూ.134 కోట్లతో పూర్తయ్యే మూడు ప్యాకేజీల పనులకు రూ.594.66 కోట్ల అంచనాతో ఇటీవల టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారు. కోటరీ కాంట్రాక్టర్లకే పనులు దక్కేలా నిబంధనలు విధించారు. షెడ్యూల్ మేరకు ఫిబ్రవరి 14న ఆర్థిక బిడ్ తెరిచి, తమకు బాగా కావాల్సిన కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టి, కమీషన్లు కొట్టేయడానికి 'ముఖ్య'నేత, కీలక మంత్రి పావులు కదుపుతున్నారు. నాగావళి కరకట్టల నిర్మాణానికి రూ.98.15 కోట్లు, వంశధార కరకట్టల నిర్మాణానికి రూ.212.57 కోట్లు మంజూరు చేస్తూ 2007 జనవరి 3న అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వంశధార కరకట్టల పనులను నాలుగు ప్యాకేజీలుగా, నాగావళి కరకట్టల పనులను రెండు ప్యాకేజీలుగా విభజించి ఈపీసీ పద్ధతిలో కాంట్రాక్టర్లకు అప్పగించారు. 2015 సెప్టెంబరు నాటికి వంశధారలో రూ.101 కోట్లు, నాగావళిలో రూ.45 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు.

60-సీ అస్త్రం.. అంచనాలు పెంపు

వంశధార, నాగావళి కరకట్టల పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో ఓ కీలక మంత్రి బేరసారాలు జరిపారు. బేరం కుదరకపోవడంతో 60సీ అస్త్రాన్ని ప్రయోగించి కాంట్రాక్టర్లపై వేటు వేశారు. అనంతరం వంశధార, నాగావళి కరకట్టల పనుల అంచనా వ్యయాన్ని రూ.310.72 కోట్ల నుంచి రూ.1,055.60 కోట్లకు పెంచేస్తూ గతేడాది జూలై 14న ఉత్తర్వులు విడుదల చేశారు. ఇందులో వంశధార విషయంలో కేవలం రూ.134 కోట్లతో పూర్తయ్యే మూడు ప్యాకేజీల పనుల అంచనా వ్యయాన్ని రూ.594.66 కోట్లకు పెంచేసి.. కోటరీ కాంట్రాక్టర్లకే పనులు దక్కేలా నిబంధనలు రూపొందించి.. ఈ నెల 13న టెండర్ నోటిఫికేషన్ జారీ చేశారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 27న ప్రీ-బిడ్ సమావేశం నిర్వహిస్తారు. బిడ్ దాఖలుకు ఫిబ్రవరి 2 తుది గడువు. ఫిబ్రవరి 3న సాంకేతిక బిడ్, ఫిబ్రవరి 14న ఆర్థిక బిడ్ తెరిచి టెండర్లు ఖరారు చేయాలని నిర్ణయించారు.

రూ.200 కోట్లకుపైగా కమీషన్లు!

జలవనరుల శాఖ చేపట్టే పనుల్లో ఇప్పటి వరకూ కాంట్రాక్టర్లతో ప్రీ-బిడ్(ముందస్తు సమావేశం) నిర్వహించిన దాఖలాలు లేవని అధికార వర్గాలు చెబుతున్నాయి. వంశధార కరకట్టల పనుల్లో ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించడానికి కారణం కాంట్రాక్టర్లను బెదిరించి పోటీదారులు లేకుండా చేయడం కోసమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అధిక ధరలకు పనులు అప్పగించి రూ.200 కోట్లకుపైగా కమీషన్లు రాబట్టుకోవడానికి కోటరీ కాంట్రాక్టర్లతో 'ముఖ్య'నేత, కీలకమంత్రి ఇప్పటికే ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం.

నిబంధనలపై విస్మయం

మూడు ప్యాకేజీల టెండర్లలోనూ జాయింట్ వెంచర్లు బిడ్‌లు దాఖలు చేయడానికి వీలు లేదని నిబంధన పెట్టారు. కేవలం తాము ఎంపిక చేసిన కాంట్రాక్టర్లకు పనులు కట్టబెట్టడం కోసమే ఈ నిబంధన విధించారన్నది బహిరంగ రహస్యమే. మొదటి ప్యాకేజీకి రూ.39.78 కోట్లు, రెండో ప్యాకేజీకి రూ.23.84 కోట్లు, మూడో ప్యాకేజీకి రూ.35.67 కోట్ల మేర కనీస నగదు నిల్వలు ఉన్న కాంట్రాక్టర్లు మాత్రమే బిడ్ దాఖలు చేయాలని మరో నిబంధన పెట్టారు. ఒక్కో ప్యాకేజీలో ఒక్కో తరహా నిబంధన ఉండడంపై అధికార వర్గాలే విస్మయం వ్యక్తం చేస్తున్నాయి.

గొట్టిపాడు నిందితులను

24 గంటల్లో అరెస్టు చేయాలి

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు ఆదేశం


మాట్లాడుతున్న కె.రాములు, పక్కన రావెల, అర్బన్ జిల్లా ఎస్పీ విజయారావు తదితరులు

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు): గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడులో దళితులపై దాడికి పాల్పడిన ప్రధాన నిందితులను 24 గంటల్లో అరెస్టు చేయాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు ఆదేశాలు జారీ చేశారు. పెదగొట్టిపాడు దళితవాడలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామస్తులు, దళితులకు మధ్య ఘర్షణ జరిగిన నేపథ్యంలో గ్రామంలోని దళితవాడలో విచారణ నిర్వహించారు. డిసెంబరు 31వ తేదీ రాత్రి, జనవరి 1వ తేదీన జరిగిన ఘటనల పూర్వాపరాలను స్థానికులు జొన్నలగడ్డ జయభాగ్యం, పీటర్‌పాల్, జొన్నలగడ్డ దయారత్నం, పిల్లి కిశోర్, జొన్నలగడ్డ జాన్, తెలగతోటి పున్నారావు, దేవరపల్లి సువార్తమ్మ, జొన్నలగడ్డ ఆంథోని వివరించారు. తాము 18 మందిపై ఫిర్యా దు చేస్తే, 10 మందిని మాత్రమే అరెస్టు చేశారన్నారు. ఇంకా అరెస్టు చేయని 8 మందిలో నలుగురు ప్రధాన నిందితులు ఉన్నారని వివరించారు. అలాగే ఫిర్యాదులో పేర్లులేని కొందరు దళిత యువకులను కూడా అరెస్టు చేసి జైలుకు పంపారని తెలిపారు. ఈ సందర్భంగా కె.రాములు మాట్లాడుతూ.. దళితులపై దాడికి పాల్పడిన ప్రధాన నిందితులను 24 గంటల్లోగా అరెస్టు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీచేశారు. లేకుంటే అధికారులకు నోటీసులిచ్చి, ఢిల్లీకి పిలిపిస్తానని హెచ్చరించారు. కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, గాయాలైన వారికి వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించాలన్నారు. పనికి వెళ్లలేనంతగా గాయాలపాలైన వారికి రోజుకు కూలి ఎంత చెల్లిస్తారో అంత మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించాలన్నారు. బాధితులకు రూ. 25 వేల నష్ట పరిహారం 24 గంటల్లోగా ఇప్పించాలని ఆదేశించారు. బాధితులతో మాట్లాడుతూ.. సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోవాలని హితవు పలికారు. మీకు ఏ సమస్య వచ్చినా 9908505215 నంబరుకు తెలియజేయాలని కోరారు. రాములు వెంట స్థానిక ఎమ్మెల్యే రావెల కిశోర్‌బాబు, అర్బన్ జిల్లా ఎస్పీ సీహెచ్ విజయారావు, ఆర్డీవో శ్రీనివాసరావు, సోషల్ వెల్ఫేర్ డీడీ మల్లికార్జునరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీనాయక్ తదితరులు ఉన్నారు.

సాగర సంగమంలో

హైకోర్టు న్యాయమూర్తి భట్ పుణ్యస్నానం

విశిష్టత వివరించిన బుద్ధప్రసాద్, కుప్పా వంశీయులు


పూజలు చేస్తున్న న్యాయమూర్తి దంపతులు

కోడూరు (అవనిగడ్డ)/చిలకలపూడి (మచిలీపట్నం): రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన హంసలదీవిలోని పవిత్ర కృష్ణా సాగర సంగమం ప్రాంతంలో ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి.నారాయణ భట్ దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. మంగళవారం రాత్రి వేణుగోపాలుడి కల్యాణంలో పాల్గొన్న న్యాయమూర్తి దంపతులు మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం ఉదయం 8 గంటలకు ప్రత్యేక వాహనంలో సంగమానికి వెళ్లి వేదపండితుల మంత్ర వచనాల నడుమ సింధుస్నానం ఆచరించారు. అక్కడ ఉన్న కృష్ణమ్మ పాదాలు, అమ్మవారిని దర్శించుకున్నారు. శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, టీటీడీ వేద పాఠశాల ప్రిన్సిపాల్ కుప్పా సుబ్రహ్మణ్య అవధాని సంగమ విశిష్టతను న్యాయమూర్తి దంపతులకు వివరించారు. జిల్లా జడ్జి వై.లక్ష్మణరావు, అవనిగడ్డ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అమరంగేశ్వరరావు న్యాయమూర్తి వెంట ఉన్నారు. ఇలా ఉండగా, జస్టిస్ ఎస్వీ భట్‌ను న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.లక్ష్మణరావు నివాసంలో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. న్యాయవాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోగంటి సాయిమోహనరావు, కార్యదర్శి రాజగురు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం కారణంగా ఆలయాల మూసివేత

- తిరుమల శ్రీవారికి సుదీర్ఘ విరామం
- 10.30 గంటలపాటు శ్రీవారి ఆలయం మూత
- రాత్రి 9.30 గంటల తర్వాత దర్శనానికి అనుమతి
- దుర్గగుడి ఆలయం కూడా మూసివేత


దుర్గమ్మ ఆలయాన్ని మూసివేసినట్టు అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు


మూసివేసిన శ్రీవారి ఆలయం వద్ద భద్రతా సిబ్బంది పహారా

సాక్షి, తిరుమల/ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ)/శ్రీశైలం /అన్నవరం (ప్రత్తిపాడు): చంద్రగ్రహణం కారణంగా రాష్ట్రంలోని పలు ఆలయాలను బుధవారం మూసివేశారు. తిరుమల శ్రీవారి ఆలయం, నిత్యాన్నప్రసాద కేంద్రాన్ని నిబంధనల ప్రకారం గ్రహణానికి ఆరు గంటల ముసివేయాలి. బుధవారం ఉదయం 11.00 గంటలకు గర్భాలయం నుంచి బంగారు వాకిళ్లు, వెండి వాకిలి, ఆలయ మహాద్వారాన్ని జేఈవో కేఎస్ శ్రీనివాసరాజు, సీవీఎస్‌వో ఆకే రవికృష్ణ, డెప్యూటీ ఈవో కోదండరామారావు మూసివేశారు. తిరిగి రాత్రి 9.30 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచి శుద్ధి, సంప్రోక్షణ, పుణ్యాహవచనం, ఇతర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సర్వదర్శనం క్యూలైన్ ద్వారా భక్తులను దర్శనానికి అనుమతించారు. నిత్యం గంట సమయం కూడా విరామం తీసుకోని తిరుమలేశునికి చంద్రగ్రహణం వల్ల సుమారు 10.30 గంటలపాటు విరామం లభించింది.

భక్తులు లేక బోసిపోయిన ఇంద్రకీలాద్రి...

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివారి ఆలయంతోపాటు ఉప ఆలయాలను మూసి వేశారు. ఉదయం 10.00 గంటలకు అమ్మవారి మూల విరాట్‌తోపాటు రావిచెట్టు కింద వేంచేసిన ఆంజనేయ స్వామికి, బాలాలయంలోని మల్లేశ్వర స్వామి వార్లకు మహానివేదన సమర్పించారు. అనంతరం ఆలయ ఈవో ఎం.పద్మ పర్యవేక్షణలో స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు, అర్చకులు అమ్మవారి ఆలయ ద్వారాలను మూసివేశారు. దీంతో ఎప్పుడు భక్తుల రద్దీతో కనిపించే అమ్మవారి ఆలయ ప్రాంగణం బోసిపోయింది. గురువారం ఉదయం 8.30 గంటల తర్వాత భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

శ్రీశైల క్షేత్రం కూడా..

కర్నూలు జిల్లా శ్రీశైలంలోని స్వామి, అమ్మవార్ల ఉభయ ఆలయాలను ఉదయం 8.00 గంటల నుంచే మూసివేశారు. తెల్లవారుజామున స్వామివారికి మంగళవాయిద్యాలు, సుప్రభాత సేవ, మహామంగళ హారతులు నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. అనంతరం ఆలయాన్ని అధికారులు మూసివేశారు. కాగా, తూర్పు గోదావరి జిల్లా అన్నవరంలోని శ్రీసత్యదేవుని ఆలయాన్ని బుధవారం ఉదయం 9.30 గంటలకు మూసివేశారు.

మాకు అన్యాయం చేయొద్దు

ఇన్‌సర్వీస్ కోటాపై డీఎంఈకి గ్రామీణ వైద్యుల వినతి


సాక్షి, అమరావతి: ఇన్‌సర్వీస్ కోటా సీట్ల విషయంలో తమకు అన్యాయం చేయొద్దని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని గ్రామీణ ప్రాంత వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇన్‌సర్వీస్ కోటా కింద గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వైద్యులకు స్పెషాలిటీల వారీగా పీజీ వైద్య సీట్లలో 30 శాతం కేటాయిస్తున్నారు. ఈసారి మన రాష్ట్రం నేషనల్ పూల్‌లోకి వెళ్లడం ద్వారా 50 శాతం సీట్లు కోల్పోవాల్సి ఉంటుండటంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వ వైద్యుల సంఘం కన్వీనర్ డా.జయధీర్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీలలో పనిచేసే పలువురు వైద్యులు వైద్య విద్యా సంచాలకులు డా.ఎన్.సుబ్బారావుకు వినతిపత్రం ఇచ్చారు. పీజీలో సీట్లొస్తాయనే ఉద్దేశంతో ఏళ్ల తరబడి డాక్టర్లు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్నారని, ఇలాంటి అవకాశాలకు గండి కొట్టొద్దని కోరారు. డీఎంఈతో పాటు ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ అప్పలనాయుడుకూ వినతిపత్రం సమర్పించారు.

రేపటి నుంచి తెనాలిలో నంది నాటకోత్సవాలు

40 రోజుల పాటు నిర్వహణ

తెనాలి: ఏపీ చలనచిత్ర, టీవీ, రంగస్థల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2017 నంది నాటకోత్సవాలకు రంగం సిద్ధమైంది. గుంటూరు జిల్లా తెనాలిలోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రంలో ఫిబ్రవరి 2నుంచి మార్చి 10 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ, రంగస్థల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి బుధవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో వివరాలు తెలియజేశారు. ప్రాంతాలవారీగా చేపడు తున్న నంది నాటకోత్సవాలలో భాగంగా గుంటూరు, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు కలిపి తొలిసారిగా తెనాలిలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందుకోసం 360 సమాజాల నుంచి దరఖాస్తులు రాగా, స్క్రూటినీ అనంతరం 184 నాటిక/నాటకాల ప్రదర్శనలకు ఎంపిక చేసినట్టు చెప్పారు. ఈ పోటీల్లో ప్రదర్శించే ప్రతి నాటకానికి పారితోషికం ఉంటుం దన్నారు. పద్యనాటకానికి రూ.30 వేలు, సాంఘిక నాటకానికి రూ.20 వేలు, బాలల నాటకానికి రూ.15 వేలు చొప్పున అంద జేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లా డుతూ నాటకాలు సామాజిక అంశాలను ప్రతిబిం బిస్తాయని చెబుతూ, తెనాలి గత వైభవం ఇనుమడింపజేసేం దుకు నంది నాటకోత్సవాలు దోహదపడాలని ఆకాంక్షించారు. సమావేశంలో సంస్థ జనరల్ మేనేజరు శేషసాయి, డిప్యూటీ మేనేజరు శ్రీనివాస నాయక్, మున్సిపల్ చైర్మన్ పి. వెంకట్రావు పాల్గొన్నారు.

గుణదల మాత నవదిన ప్రార్థనలు ప్రారంభం


ప్రార్థనలకు హాజరైన భక్తులు

ఆటోనగర్(విజయవాడతూర్పు): గుణదల మేరి మాత నవదిన ప్రార్థనలు బుధవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. దక్షిణ భారత దేశంలో రెండవ అతిపెద్ద కథోలిక పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న గుణదలమాత (మరియమాత) మహోత్సవాల నవదిన ప్రార్థనలను విజయవాడ కేథలిక్ డయోసిస్ బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు ప్రారంభించారు. అంతకు ముందు నూతనంగా నిర్మించిన రోడ్డు, పూజా కళావేదికను ఆయన ప్రారంభించారు. మరియమాత విగ్రహాన్ని మోసుకుంటూ భక్తులు ఊరేగింపుగా పుణ్యక్షేత్రం ప్రధాన చర్చి వద్ద చేరి, మరియమాత పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు మాట్లాడుతూ ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో కొండపై జరిగే గుణదలమాత మహోత్సవాల (తిరునాళ్ల)కు భక్తులను ఆధ్యాత్మికంగా సంసిద్ధులను చేయడానికి 9 రోజులపాటు కొండపై మరియమాతా స్వరూపం వద్ద నవదిన ప్రార్థనలు నిర్వహిస్తామని చెప్పారు. విజయవాడ కతోలిక పీఠం మెన్సిగ్నోర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ గుణదల మాత భక్తులను చల్లగా చూస్తుందన్నారు. ఫాదర్‌లు కోండ్రు సింహరాయలు, గుజ్జల మైఖేల్, ఇంటి ఆంథోని, బి.పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముంబై వన్డే జట్టులో పృథ్వీ షా

అండర్‌-19 ప్రపంచకప్‌లో యువ భారత జట్టును ముందుండి నడిపిస్తున్న కెప్టెన్‌ పృథ్వీ షా విజయ్‌ హజారే ట్రోఫీలో పాల్గొనే ముంబై వన్డే జట్టుకు ఎంపికయ్యాడు. ఫిబ్రవరి 5 నుంచి చెన్నై వేదికగా జరిగే ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే 16 మంది సభ్యుల జట్టును ముంబై క్రికెట్‌ అసోసియేషన్‌ మంగళవారం ప్రకటించింది. వికెట్‌ కీపర్‌ ఆదిత్య తారే సారథ్యం వహిస్తున్న ఈ జట్టులో పృథ్వీ షాకు స్థానం దక్కింది. ఈ ఏడాది రంజీ జట్టులో భాగమైన పృథ్వీ షా వన్డే జట్టుకు ఎంపికకావడం ఇదే తొలిసారి.

సైనా, సింధు ముందంజ

గాయాలతో తొలిరౌండ్లోనే ప్రణయ్‌, అజయ్‌ ఔట్‌ • ఇండియా ఓపెన్‌



న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్‌లో భారత క్రీడాకారులకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. హైదరాబాదీ స్టార్స్‌ సైనా నెహ్వాల్‌, పీవీ సింధు ముందంజ వేయగా... పురుషుల సింగిల్స్‌లో హెచ్‌.ఎస్‌. ప్రణయ్‌, అజయ్‌ జయరామ్‌లు గాయాలతో తొలిరౌండ్లోనే నిష్క్రమించారు. మిగతా వారిలో కిడాంబి శ్రీకాంత్‌, భమిడిపాటి సాయిప్రణీత్‌, పారుపల్లి కశ్యప్‌ గెలుపొందగా... మిక్స్‌డ్‌, మహిళల డబుల్స్‌లో సిక్కిరెడ్డి జోడీ, పురుషుల డబుల్స్‌లో మను అత్రి–సుమిత్‌ రెడ్డి జోడీలు శుభారంభం చేశాయి.

అలవోకగా రెండో రౌండ్‌కు...

భారత అగ్రశ్రేణి క్రీడాకారిణిలు సింధు, సైనా నెహ్వాల్‌లిద్దరు తొలి రౌండ్లో తమ డెన్మార్క్‌ ప్రత్యర్థులపై అలవోక విజయాలు సాధించారు. మహిళల సింగిల్స్‌లో టాప్‌ సీడ్‌ సింధు 21–10, 21–13తో నటాలియా కొచ్‌ రోహ్డె (డెన్మార్క్‌)పై విజయం సాధించింది. కేవలం 33 నిమిషాల్లోనే ప్రత్యర్థి ఆటకట్టించింది. నాలుగో సీడ్‌ సైనా 21–15, 21–9తో సోఫీ హోల్మ్‌బొయె డప్లీ (డెన్మార్క్‌)పై నెగ్గింది. 41 నిమిషాల్లో ఈ మ్యాచ్‌ ముగిసింది. తెలుగమ్మాయి గద్దె రుత్విక శివాని 21–17, 21–10తో అమెలీ హెట్జ్‌ (డెన్మార్క్‌)పై గెలుపొందగా, ఆకర్షి కశ్యప్‌ 14–21, 21–18, 21–14తో భారత్‌కే చెందిన అనూర ప్రభుదేశాయ్‌పై నెగ్గింది.

చెమటోడ్చిన సాయిప్రణీత్‌

పురుషుల సింగిల్స్‌లో రెండో సీడ్‌ శ్రీకాంత్‌ 21–17, 21–18తో లి చుక్‌ యి (హాంకాంగ్‌)పై, పారుపల్లి కశ్యప్‌ 21–14, 21–18తో హన్స్‌ క్రిస్టిన్‌ సోల్‌బెర్గ్‌ (డెన్మార్క్‌)పై గెలిచారు. ఎనిమిదో సీడ్‌ సాయిప్రణీత్‌ మాత్రం 21–11, 17–21, 21–17తో రాజీవ్‌ ఉసెఫ్‌ (ఇంగ్లండ్‌)పై చెమటోడ్చి నెగ్గాడు. గాయంతో ఇబ్బందిపడినప్పటికీ మ్యాచ్‌ ఆడిన ఐదో సీడ్‌ ప్రణయ్‌ 4–21, 6–21తో శ్రేయాన్స్‌ జైస్వాల్‌ చేతిలో ఓడాడు. టామి సుగియార్తో (ఇండోనేసియా)తో జరిగిన పోరులో అజయ్‌ జయరామ్‌ 0–2తో వెనుకంజలో ఉండగా గాయంతో వైదొలిగాడు. సౌరభ్‌ వర్మకు 19–21, 11–21తో నాలుగో సీడ్‌ షి యూకి (చైనా) చేతిలో చుక్కెదురైంది.

డబుల్స్‌లో సిక్కిరెడ్డి జోరు

మిక్స్‌డ్‌ డబుల్స్‌లో సిక్కిరెడ్డి–ప్రణవ్‌ జంట 16–21, 21–17, 21–17తో గ్లోరియా ఎమ్మాన్యుయెల్లే– హఫీజ్‌ ఫైజల్‌ (ఇండోనేసియా) జోడీపై నెగ్గింది. మహిళల డబుల్స్‌లో అశ్విని పొన్నప్పతో జతకట్టిన సిక్కిరెడ్డి 21–9, 21–11తో భారత్‌కే చెందిన షినన్‌ క్రిస్టియాన్‌–రియా గజ్జర్‌ జంటపై గెలుపొందింది. పురుషుల డబుల్స్‌లో మను అత్రి–సుమిత్‌ రెడ్డి ద్వయం 21–7, 21–13తో ఆదర్శ్‌ కుమార్‌–జగదీశ్‌ యాదవ్‌ (భారత్‌)పై, సాత్విక్‌ సాయిరాజ్‌–చిరాగ్‌ షెట్టి జోడీ 21–18, 21–14తో చంగ్‌ తక్‌ చింగ్‌– హీ చన్‌ మక్‌ (హాంకాంగ్‌) జంటపై నెగ్గగా... మిక్స్‌డ్‌ డబుల్స్‌లో సాత్విక్‌–అశ్విని ద్వయం 21–9, 21–10తో రాజు మొహమ్మద్‌ రెహాన్‌–అనీస్‌ కౌస్వార్‌ (భారత్‌) జంటపై గెలిచింది.

లంకను చితక్కొట్టిన బంగ్లాదేశ్‌

తొలి రోజు 374/4 • మోమినుల్‌ హక్‌ 175 బ్యాటింగ్‌


మోమినుల్‌ హక్‌

చిట్టగాంగ్‌: సొంతగడ్డపై శ్రీలంకతో ప్రారంభమైన తొలి టెస్టులో బంగ్లాదేశ్‌ చెలరేగింది. బ్యాట్స్‌మెన్‌ దూకుడుతో తొలి రోజు బుధవారం ఆట ముగిసే సరికి బంగ్లాదేశ్‌ తొలి ఇన్నింగ్స్‌లో 4 వికెట్ల నష్టానికి 374 పరుగుల భారీ స్కోరు సాధించింది. మోమినుల్‌ హక్‌ (203 బంతుల్లో 175 బ్యాటింగ్‌; 16 ఫోర్లు, 1 సిక్స్‌) భారీ శతకం సాధించడం విశేషం. 96 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న మోమినుల్‌కు కెరీర్‌లో ఇది ఐదో శతకం. మాజీ కెప్టెన్‌ ముష్ఫికర్‌ రహీమ్‌ (192 బంతుల్లో 92; 10 ఫోర్లు) త్రుటిలో సెంచరీ అవకాశం కోల్పోగా, తమీమ్‌ ఇక్బాల్‌ (52) రాణించాడు. ప్రస్తుతం మోమినుల్‌తో పాటు కెప్టెన్‌ మహ్మదుల్లా (9 బ్యాటింగ్‌) క్రీజ్‌లో ఉన్నాడు. లక్మల్‌కు 2 వికెట్లు దక్కాయి.

క్రీడల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

ఖేలో ఇండియా స్కూల్‌ గేమ్స్‌ ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: దేశం అభివృద్ధి చెందాలంటే కేవలం సమర్థమైన ఆర్మీ, బలమైన ఆర్థిక వ్యవస్థ మాత్రమే చాలదని, క్రీడాభివృద్ధి కూడా జరగాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మన యువతలో క్రీడా నైపుణ్యానికి లోటు లేదని, ప్రపంచ యవనికపై భారత్‌ను నిలబెట్టే సత్తా క్రీడాకారులకు ఉందని ఆయన ఉద్ఘాటించారు. దేశంలో క్రీడల అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న 'ఖేలో ఇండియా స్కూల్‌ గేమ్స్‌ (కేఐఎస్‌జీ)' బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన ప్రారంభోత్సవ వేడుకల్లో మోదీ ముఖ్య అతిథిగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. ఖేలో ఇండియా పోటీలు క్రీడల్లో భారత్‌ స్థాయిని ప్రపంచానికి చాటి చెప్తాయని అన్నారు. ఈ ప్రోగ్రామ్‌ ద్వారా ఏటా 1000 మంది ప్రతిభ గల యువ క్రీడాకారులను గుర్తించి వారికి 8 ఏళ్ల పాటు రూ. 5 లక్షల నగదు ప్రోత్సాహకాలను ఇస్తామని వెల్లడించారు. దేశానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన క్రీడాకారుల చిన్ననాటి కోచ్‌లను సత్కరిస్తామని చెప్పారు. అండర్‌–17 విభాగంలో 16 క్రీడాంశాల్లో ఫిబ్రవరి 8 వరకు ఈ పోటీలు జరుగుతాయి. ఇందులో 29 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 5000 పాఠశాలల విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర క్రీడా శాఖ మంత్రి రాజ్యవర్ధన్‌ సింగ్‌ రాథోడ్‌తో పాటు పలువురు ప్రముఖ క్రీడాకారులు పాల్గొన్నారు.

తొలి గెలుపే మలుపు

దర్బన్‌లో నేడు దక్షిణాఫ్రికాతో మొదటి వన్డే • సాయంత్రం 4.30 నుంచి సోనీ టెన్‌-1లో ప్రత్యక్ష ప్రసారం



భారత్‌... పరిమిత ఓవర్ల క్రికెట్‌లో చాలా బలమైన జట్టై ఉండొచ్చు. రెండు ప్రపంచ కప్‌లూ గెలిచి ఉండొచ్చు. కొన్నిసార్లు విదేశాల్లో ముక్కోణపు సిరీస్‌లలో జయకేతనం ఎగురేసి ఉండొచ్చు.
దక్షిణాఫ్రికా... ఐసీసీ టోర్నీల్లో తడబడి ఉండొచ్చు. ప్రపంచ కప్‌లు సాధించి ఉండకపోవచ్చు. కానీ, సొంతగడ్డపై వారిని వన్డేల్లో ఓడించడం బహు కష్టం. మిగతా జట్ల కంటే టీమిండియాకు ఇది బాగా అనుభవం.

దర్బన్‌: పరిస్థితులు కలిసొస్తే దక్షిణాఫ్రికాలో భారత జట్టు టెస్టు సిరీస్‌నైనా గెలవొచ్చేమో కాని, వన్డేల్లో మరీ ముఖ్యంగా ద్వైపాక్షిక సిరీస్‌ను నెగ్గడమంటే అద్భుతంగా రాణించినట్లే. నాలుగు పర్యటనల్లో కేవలం నాలుగు మ్యాచ్‌లే గెలిచిన చరిత్ర దీనికి నిదర్శనం. రెండు ముక్కోణపు సిరీస్‌ల లోనూ మనకు చేదు అనుభవాలే మిగిలాయి. 8 వన్డేల్లో ఒక్కటంటే ఒక్కసారే ప్రత్యర్థిని ఓడించగలిగాం. ఇలాంటి రికార్డుల మధ్య ఆరు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం సఫారీలతో దర్బన్‌లో మొదటి మ్యాచ్‌ జరుగనుంది. బలాబలాల రీత్యా అన్ని విభాగాల్లో రెండు జట్లూ సమానంగా కనిపిస్తున్నా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఒకటి రెండు మెరుపు ప్రదర్శనలే మ్యాచ్‌ ఫలితాన్ని నిర్దేశిస్తాయి. ప్రత్యర్థి జట్టులో 9వ నంబరు వరకు బ్యాటింగ్‌ చేయగల వారున్నందున భారీ స్కోరు చేయకుండా అడ్డుకోవడం మన బౌలర్ల ప్రధాన బాధ్యత కానుంది. ఒకవేళ తొలుత భారత్‌ బ్యాటింగ్‌ చేసినా భారీ లక్ష్యాన్ని నిర్దేశించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చివరి టెస్టు పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ... అందని ద్రాక్షలా ఊరిస్తున్న వన్డే సిరీస్‌ను ఖాతాలో వేసుకోవాలంటే విరాట్‌ కోహ్లి సేన తొలి మ్యాచ్‌లోనే గెలిచి మానసికంగా పైచేయి సాధించాలి.

నాలుగులో రహానే..?

ఎప్పటిలాగే తుది జట్టు ఎంపిక పరంగా టీమిండియాకు కొంత సంక్లిష్టత ఎదురుకానుంది. ఓపెనర్లుగా రోహిత్‌, ధావన్‌, వన్‌డౌన్‌లో కోహ్లి ఖాయం. నమ్మదగిన బ్యాట్స్‌మన్‌ అయిన అజింక్యా రహానే, మనీశ్‌పాండే పోటీలో ఉండటంతో ఎటుతిరిగి నాలుగో స్థానంపైనే చర్చ సాగుతోంది. వీరిలో ఒకరికే అవకాశం ఉంటుంది. లంకతో సిరీస్‌లో రాణించిన శ్రేయస్‌ అయ్యర్‌, దినేశ్‌ కార్తీక్‌ బెంచ్‌కే పరిమితం కాక తప్పదు. స్పిన్‌ వేయగలడు కాబట్టి అయిదో నంబరులో కేదార్‌ జాదవ్‌కు ఢోకా లేనట్లే. ఆరు, ఏడు స్థానాలు ధోని, హార్దిక్‌ పాండ్యాలివి. పిచ్‌ పరిస్థితుల రీత్యా ఒక్కరే స్పిన్నర్‌ను ఆడిస్తే వైవిధ్యం చూపే కుల్దీప్‌ యాదవ్‌ వైపు మొగ్గు ఉంటుంది. కానీ భువనేశ్వర్‌ బ్యాటింగ్‌లోనూ మెరుగవడం, పేస్‌ ఆల్‌రౌండర్‌గా హార్దిక్‌ ఉన్నందున మూడో పేసర్‌ బదులు మణికట్టు స్పిన్నర్‌ యజువేంద్ర చహల్‌కు చోటిచ్చినా ఆశ్చర్యం లేదు.

డివిలియర్స్‌ స్థానంలో మార్క్‌రమ్‌

డాషింగ్‌ బ్యాట్స్‌మన్‌ డివిలియర్స్‌ గాయంతో దూరమైనందున డుప్లెసిస్‌ నేతృత్వంలోని ఆతిథ్య జట్టుకు బ్యాటింగ్‌లో పెద్ద లోటు ఏర్పడింది. అందుకని కొత్తవారి బదులు టెస్టుల్లో సత్తా చాటిన మార్క్‌రమ్‌ను ఏబీ బదులుగా ఆడించనున్నారు. డిపెండబుల్‌ ఆమ్లా, కీపర్‌ డికాక్‌ ఇన్నింగ్స్‌ ప్రారంభిస్తారు. వీరికితోడుగా మిల్లర్‌, డుమిని వంటి ప్రమాదకర ఆటగాళ్లు భారత్‌కు సవాల్‌ విసరడానికి సిద్ధమవుతున్నారు. స్పిన్నర్‌గా ఇమ్రాన్‌ తాహిర్‌ వైపే మొగ్గు చూపొచ్చు. ప్రధాన పేసర్లు రబడ, మోర్కెల్‌తో పాటు ఆల్‌రౌండర్లుగా ఫెలుక్వాయో, క్రిస్‌ మోరిస్‌ ఉంటారు.

తుది జట్లు (అంచనా)

భారత్‌: రోహిత్‌, ధావన్‌, కోహ్లి (కెప్టెన్‌), రహానే/పాండే, కేదార్‌, ధోని, పాండ్యా, భువనేశ్వర్‌, కుల్దీప్‌, షమీ, బుమ్రా

దక్షిణాఫ్రికా: ఆమ్లా, డికాక్‌, డుప్లెసిస్‌ (కెప్టెన్‌), మార్క్‌రమ్‌, మిల్లర్‌, డుమిని, మోరిస్‌, ఫెలుక్వాయో, మోర్కెల్‌, రబడ, ఇమ్రాన్‌ తాహీర్‌.

పిచ్‌, వాతావరణం

పిచ్‌ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. పరుగుల వరద ఖాయమని భావిస్తున్నారు. అయితే... దర్బన్‌లో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. గురువారం మ్యాచ్‌కు కూడా వర్షం అంతరాయం కలిగించవచ్చు.

102
పరుగులు చేస్తే వన్డేల్లో ధోని 10 వేల పరుగులు పూర్తవుతాయి.



దక్షిణాఫ్రికా గడ్డపై ఆ జట్టుతో భారత్‌ ఆడిన 28 వన్డేల్లో 5 గెలిచి 21 ఓడింది. 2 మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.

ఇరుజట్ల మధ్య జరిగిన ఆఖరి వన్డే సిరీస్‌లో (భారత్‌లో) టీమిండియా 2–3తో ఓడింది.

'ఇప్పటివరకు నాలుగో స్థానంపై పలు ప్రయోగాలు చేశాం. అక్కడ బలపడితే జట్టు మరింత సమతూకంగా మారుతుంది. మా స్పిన్నర్లు విదేశాల్లో తొలిసారి ఆడుతున్నారు. వారికిది కఠిన పరీక్ష. దర్బన్‌ పిచ్‌ బ్యాటింగ్‌కు అనుకూలంగా కనిపిస్తోంది. పరిస్థితులకు ఎవరైతే సరిపోతారో వారినే తీసుకోవాలనేది మా ఉద్దేశం. జట్టుకు అవసరమైన సందర్భంలో చేసిన 40 పరుగులే గొప్ప. ప్రపంచ కప్‌లోగా అందరినీ పరీక్షిస్తాం. రహానే ఓపెనరే అయినా గత ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో ఆడాడు. ఇంగ్లండ్‌ పరిస్థితుల్లో అతడు ఈ స్థానానికి గట్టి పోటీదారు. అయ్యర్‌, పాండే సహా అందరికీ అవకాశాలున్నాయి' - కోహ్లి

అంబటి రాయుడిపై సస్పెన్షన్‌

2 మ్యాచ్‌ల నిషేధం విధించిన బీసీసీఐ



న్యూఢిల్లీ: హైదరాబాద్‌ కెప్టెన్‌ అంబటి తిరుపతి రాయుడుపై భారత క్రికెట్‌ నియంత్రణ మండలి (బీసీసీఐ) సస్పెన్షన్‌ వేటు వేసింది. గత నెలలో కర్ణాటకతో జరిగిన ముస్తాక్‌ అలీ టి20 టోర్నీ మ్యాచ్‌లో అంపైర్లతో వాగ్వుద్ధానికి దిగడమే అందుకు కారణం. బోర్డు కాంట్రాక్టు ప్లేయర్‌ అయిన అతను ప్రవర్తనా నియమావళిని అతిక్రమించినట్లు తేలడంతో బీసీసీఐ రెండు మ్యాచ్‌ల నిషేధం విధించింది. 'రాయుడుపై రెండు మ్యాచ్‌ల సస్పెన్షన్‌ వేటు పడింది. దీంతో విజయ్‌ హజారే వన్డే టోర్నీలో అతను తొలి రెండు మ్యాచ్‌లకు దూరమవుతాడు. ఈ వివాదంపై ఫీల్డు అంపైర్లు అభిజిత్‌ దేశ్‌ముఖ్‌, ఉల్లాస్‌ విఠల్‌రావు గాంధీలతో పాటు థర్డ్‌ అంపైర్‌ అనిల్‌ దండేకర్‌ల వాదనలు విన్నాం. హైదరాబాద్‌ టీమ్‌ మేనేజర్‌ వివరణ కూడా తీసుకున్నాం' అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. ఆ మ్యాచ్‌లో కర్ణాటక ముందుగా 203 పరుగులు చేసింది. జట్టు ఇన్నింగ్స్‌లో ఒక ఫోర్‌ను గుర్తించని అంపైర్లు రెండు పరుగులు మాత్రమే ఇచ్చారు. తర్వాత కర్ణాటక విజ్ఞప్తిపై మరో రెండు పరుగులు జోడించారు. దీనిని రాయుడు తప్పుబట్టాడు. హైదరాబాద్‌ కూడా సరిగ్గా 203 పరుగులే చేయడంతో సూపర్‌ ఓవర్‌ నిర్వహించాలంటూ మైదానంలోనే పట్టుబట్టాడు. అయితే దానికి అంపైర్లు అంగీకరించలేదు. ఈ గొడవ వల్ల తర్వాతి మ్యాచ్‌ కూడా ఆలస్యంగా ప్రారంభించాల్సి వచ్చింది.

రాయుడికి కొత్తకాదు: మైదానంలో ఆటతో పాటే వివాదాల్లో నిలవడం అంబటి రాయుడికిది కొత్తకాదు. ఐపీఎల్‌ 2012 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయుడు బెంగళూరు రాయల్‌ చాలెంజర్స్‌ ఆటగాడు హర్షల్‌ పటేల్‌ను దూషించాడు. అక్కడే ఉన్న భారత సీనియర్‌ బౌలర్‌ జహీర్‌ ఖాన్‌ సర్దిచెప్పేందుకు వచ్చినా లెక్కచేయలేదు. దాంతో బీసీసీఐ అతనిపై 100 శాతం మ్యాచ్‌ ఫీజు జరిమానా విధించింది. 2016 ఐపీఎల్‌లో సొంత జట్టు బౌలర్‌ హర్భజన్‌తో మిస్‌ ఫీల్డింగ్‌ సంబంధించి నోరుపారేసుకున్నాడు. ఇటీవలే హైదరాబాద్‌లో ఓ వయోవృద్ధుడితో రోడ్డుపైనే గొడవపడ్డాడు. కెరీర్‌ తొలినాళ్లలో అనంతపురంలో 2005లో ఆంధ్ర జట్టుకు ఆడుతున్న రాయుడు, హైదరాబాద్‌ బ్యాట్స్‌మన్‌ అర్జున్‌ యాదవ్‌తో మైదానంలో బాహాబాహికి దిగడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

మరో వివాదంలో సల్మాన్‌బట్‌



కరాచి: పాకిస్తాన్‌ క్రికెట్‌ మాజీ కెప్టెన్‌ సల్మాన్‌ బట్‌ మరోసారి ఇబ్బందికర పరిస్థితుల్లో చిక్కుకున్నాడు. గతంలో స్పాట్‌ ఫిక్సింగ్‌లో పట్టుబడి ఐదేళ్ల నిషేధం ఎదుర్కొన్న ఈ క్రికెటర్‌ తాజాగా యూఏఈలో జరిగిన ఓ వివాదాస్పద మ్యాచ్‌లో ఆడటంతో చిక్కుల్లో పడ్డాడు. దుబాయ్‌ వేదికగా ఇటీవల ముగిసిన అజ్మన్‌ ఆల్‌స్టార్స్‌ టి20 లీగ్‌లోని ఓ మ్యాచ్‌పై అనుమానాలు తలెత్తడంతో ఐసీసీ విచారణ జరుపుతోంది. దీనిపై బట్‌ స్పందిస్తూ... 'అది ఓ ఔత్సాహిక స్థాయి టోర్నీ అనే విషయం అక్కడికి వెళ్లాకే నాకు తెలిసింది. స్పాట్‌ ఫిక్సింగ్‌ ఉదంతం అనంతరం నేను సాధ్యమైనంతవరకు వివాదాల నుంచి దూరంగా ఉంటున్నాను' అని అతను స్పష్టం చేశాడు.

'మాకూ ఓ ద్రవిడ్‌ కావాలి'

కరాచి: అండర్‌–19 ప్రపంచకప్‌లో దుమ్మురేపుతున్న యువ ఆటగాళ్ల జోరు వెనుక క్రికెట్‌ దిగ్గజం రాహుల్‌ ద్రవిడ్‌ కృషి ఎంతో ఉందని పాకిస్తాన్‌ మాజీ క్రికెటర్‌ రమీజ్‌ రాజా అభిప్రాయపడ్డాడు. యువ ఆటగాళ్లను సాన బెట్టడంలో ద్రవిడ్‌ కృషి అమోఘమని కొనియాడాడు. రమీజ్‌ మాట్లాడుతూ.. భారత కుర్రాళ్ల ఆటతీరు నన్ను ఆకట్టుకుంది. ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో వారు చక్కగా చేసి చూపించారు. ఈ ఘనత అంతా కోచ్‌ రాహుల్‌ ద్రవిడ్‌కే దక్కుతుంది అని అన్నాడు.

ఫైనల్లో శ్యామ్‌కుమార్‌

న్యూఢిల్లీ: ఇండియా ఓపెన్‌ అంతర్జాతీయ బాక్సింగ్‌ టోర్నమెంట్‌లో భారత బాక్సర్‌ కాకర శ్యామ్‌ కుమార్‌ (49 కేజీలు) ఫైనల్లో ప్రవేశించాడు. వైజాగ్‌కు చెందిన శ్యామ్‌ బుధవారం సెమీ ఫైనల్లో థానీ నారిన్రామ్‌ (థాయ్‌లాండ్‌) పై గెలుపొందాడు. ప్రత్యర్థి నుంచి వాకోవర్‌ లభించడంతో శ్యామ్‌ కుమార్‌ సునాయాసంగా ఫైనల్‌కు చేరాడు. మరో సెమీస్‌లో అమిత్‌ (భారత్‌) 4–1తో నట్లాయి లాల్‌బియాకిమా (భారత్‌)పై గెలుపొంది తుదిపోరుకు చేరాడు.



శ్యామ్‌కుమార్‌ ఫైనల్లో అమిత్‌ (భారత్‌)తో తలపడనున్నాడు.

సతీశ్‌ కుమార్‌ (ప్లస్‌ 91 కేజీలు), అమిత్‌ (49 కేజీలు), మనీశ్‌ (60 కేజీలు), సంజీత్‌ (91 కేజీలు) కూడా ఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల విభాగంలో మేరీకోమ్‌ (48 కేజీలు), మీనాకుమారి (54 కేజీలు), సోనియా (57 కేజీలు), సరితా దేవి (60 కేజీలు), పూజా (69 కేజీలు), సవితి బోరా (75 కేజీలు) సెమీఫైనల్లో అడుగుపెట్టారు.

భారత్‌కు ఇదే మంచి అవకాశం

సునీల్‌ గావస్కర్‌

భారత్‌ వన్డే సిరీస్‌ను కచ్చితంగా ఆత్మవిశ్వాసంతో ప్రారంభిస్తుంది. దక్షిణాఫ్రికాపై మూడో టెస్టులో సాధించిన అద్భుత విజయమే ఇందుకు నాంది. ప్రమాదకరంగా, అనూహ్యంగా స్పందించిన వాండరర్స్‌ పిచ్‌పై టీమిండియా గొప్ప విజయాన్ని సాధించింది. భారతీయులు పేస్‌ పిచ్‌లపై ఆడలేరనే అపప్రథ ఈ గెలుపుతో చెరిగిపోయింది. నిజం చెప్పాలంటే ప్రపంచంలో ఎంతో గొప్ప, మేటి, అనుభవజ్ఞుడైన బ్యాట్స్‌మన్‌ కూడా నేను ఫాస్ట్‌ బౌలింగ్‌ను ఎంజాయ్‌ చేస్తానని మనస్ఫూర్తిగా చెప్పలేడు. అంతెందుకు డాన్‌ బ్రాడ్‌మన్‌ కూడా బాడీలైన్‌ సిరీస్‌లో పేసర్లను ఎదుర్కొనేందుకు ఇబ్బంది పడ్డాడు. ప్రపంచంలో ఎవరూ కూడా పదునైన పేస్‌ బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోలేరు. తమ సామర్థ్యంపై నమ్మకముంచి పరిస్థితులకనుగుణంగా తెలివిగా ఆడటమే దీనికి మార్గం. భారత్‌ ఇదే చేసి చూపించింది. అస్థిరంగా స్పందిస్తోన్న పిచ్‌పై గొప్ప ధైర్యాన్ని, తెగువను ప్రదర్శించి అద్భుత విజయాన్నందుకుంది. ఇదే మ్యాచ్‌లో మన బౌలర్ల పేస్‌కు తట్టుకోలేక సఫారీ బ్యాట్స్‌మెన్‌ చేతులెత్తేశారు. అయితే వారికి కూడా పేస్‌ బౌలింగ్‌ను ఆడలేరు అనే ట్యాగ్‌ను తగిలించగలమా! ఒక్క సిరీస్‌ ప్రదర్శనతోనే జట్టు స్వభావాన్ని, సామర్థ్యాన్ని అంచనా వేయకూడదు.

భారత సెలక్షన్‌ కమిటీ కూడా ఇదే చేస్తోంది. పిచ్‌పై విశ్లేషణల ఆధారంగానో, ఆ పిచ్‌పై ఆటగాడి రికార్డు ఆధారంగానో కాకుండా ఉత్తమ జట్టును ఎంపిక చేసింది. ఫామ్‌ తాత్కాలికం, క్లాస్‌ శాశ్వతం అనే ఒక నానుడి ఉంది. మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో అజింక్యా రహానే బ్యాటింగ్‌ చూస్తే ఇది అర్థమవుతుంది. అయినప్పటికీ అతనికి వన్డేల్లో ఓపెనింగ్‌ తప్పించి మిగతా స్థానాల్లో చోటు దక్కడం కష్టమే. టెస్టుల్లో రాహుల్‌ ఓపెనర్‌గా, రహానే మిడిలార్డర్‌ ప్లేయర్‌గా బరిలోకి దిగుతారు. పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో మాత్రం జట్టు సమతూకం దృష్ట్యా రాహుల్‌కు మిడిలార్డర్‌లో... రహానేకు ఓపెనింగ్‌ స్థానం మాత్రమే మిగిలి ఉంటుంది. దీంతో వారు కోరుకున్న స్థానాల్లో జట్టులో చోటు దక్కించుకోలేరు. కానీ ఏ స్థానంలోనైనా బ్యాటింగ్‌ చేసే నైపుణ్యం వారిద్దరి సొంతం. ఈ విషయాన్ని సెలక్షన్‌ కమిటీ దృష్టిలో ఉంచుకోవాలి.

మరోవైపు విధ్వంసకర ఆటగాడు డివిలియర్స్‌ తొలి మూడు వన్డే మ్యాచ్‌లకు దూరమవ్వడం కూడా భారత్‌ విజయావకాశాలను రెట్టింపు చేస్తుంది. తొలి వన్డే జరిగే దర్బన్‌ పిచ్‌ బ్యాటింగ్‌కు అనుకూలం. బౌండరీలు కూడా చిన్నవి. ఈ విషయాన్ని బౌలర్లు గమనించాలి. టీమిండియా సఫారీ పర్యటనకు వచ్చి నెల రోజులవుతోంది. ఇప్పటికే పిచ్‌లు, పరిస్థితులు అవగతమై ఉంటాయి. ఇన్ని సానుకూలాంశాల మధ్య దక్షిణాఫ్రికాలో తొలి వన్డే సిరీస్‌ను సాధించడానికి భారత్‌కు ఇదే మంచి అవకాశం.

అమిత్‌షాతో నేడు తెలుగు రాష్ట్రాల బీజేపీ నేతల సమావేశం

సాక్షి, న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల బీజేపీ నేతలు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షాతో నేడు భేటీ కానున్నారు. గురువారం సాయంత్రం న్యూఢిల్లీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పార్టీ ముఖ్యులతో అమిత్‌షా వేర్వేరుగా సమావేశమవుతారు. ఆంధ్రప్రదేశ్ నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు, శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరిని ఈ సమావేశానికి ఆహ్వానించినట్టు సమాచారం. తెలంగాణ నుంచి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, పార్టీ శాసన సభాపక్ష నేత కిషన్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ హాజరు కానున్నట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం, పార్టీ పొత్తులు తదితర అంశాలపై అమిత్‌షా ఆయా నేతల అభిప్రాయాలు స్వీకరిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. దక్షిణాది రాష్ట్రాల్లో కేరళ మినహా మిగిలిన అన్ని రాష్ట్రాల ముఖ్యులతోనూ అమిత్‌షా భేటీ అవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

అభివృద్ధి పనులు డ్రోన్‌ల ద్వారా తెలుసుకుంటాం

'పురపాలక'పై సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు



సచివాలయంలో స్మార్ట్ సైకిల్ తొక్కుతున్న సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: ఇకపై మున్సిపాలిటీల్లో జరిగే అభివృద్ధి పనుల్ని డ్రోన్‌లనుంచి తీసుకునే ఫుటేజీల ద్వారానే తెలుసుకుంటామని, దీన్నిబట్టే మున్సిపాలిటీలకు ర్యాంకులు ఇస్తామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. బుధవారం ఆయన పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి నాటికి డ్రోన్‌లను అందించాలని, డ్రోన్ నుంచి 3 వేల చదరపు కిలోమీటర్ల మేరకు ఫుటేజీలు తీసి పంపించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వచ్చే మార్చి 15 నాటికి మున్సిపాలిటీలకు 200 డ్రోన్‌లను అందించాలని ఆదేశించారు. డిసెంబర్ నాటికి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని, ఈ పనుల్ని షాపూర్‌జీ పల్లోంజీకి అప్పగించినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో 444 కిలోమీటర్ల మేరకు పెద్ద, చిన్నతరహా డ్రైన్‌లను నిర్మించేందుకు ఎల్‌అండ్‌టీకి పనులప్పగించామని, ఇవి నవంబర్ 1లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఈ ఏడాది 6,81,733 ఇళ్లు మంజూరయ్యాయని, వీటి పనుల్నీ డ్రోన్‌ల సాయంతో పర్యవేక్షిస్తామన్నారు. సమావేశంలో అన్న క్యాంటీన్‌లపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాల(డిజాస్టర్) మేనేజ్‌మెంట్‌పైనా సీఎం సమీక్షించారు. ప్రకృతి వైపరీత్యాల నివారణకు ప్రతి జిల్లాలో వెయ్యిమంది సైన్యాన్ని ప్రకృతి ఏర్పాటు చేయాలని సూచించారు.

సచివాలయంలో స్మార్ట్ సైకిళ్ల సవారీ..

వెలగపూడిలోని సచివాయంలో స్మార్ట్ సైకిళ్ల సవారీని సీఎం చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని మాస్టర్‌ప్లాన్ ప్రకారం సీఆర్‌డీఏ పరిధిలో సైకిల్ సవారీకి ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా సచివాలయంలో ఈ సైకిళ్లను ప్రారంభిస్తున్నామన్నారు. అనంతరం తన కార్యాలయం వరకూ సైకిల్ తొక్కుకుంటూ వెళ్లారు. సచివాలయంలోని సైకిల్ స్టేషన్లలో 30 సైకిళ్లను ఉంచారు. వీటిలో ఎక్కడైనా సైకిల్ తీసుకోవచ్చు, ఎక్కడైనా అప్పగించవచ్చు. ఉచితంగా వాడుకోవచ్చు. వీటిని జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. ఒక్కో సైకిల్ ధర రూ.లక్ష కావడం గమనార్హం.

టెలీ ఆప్తమాలజీ కేంద్రాలను ప్రారంభించనున్న సీఎం

రాష్ట్రంలో 115 కేంద్రాల్లో టెలీ ఆప్తమాలజీ పేరుతో కంటిచూపు నిర్ధారించే కేంద్రాలను పీపీపీ పద్ధతిలో సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు. దీనికి టెండర్లు పిలిచిన సర్కార్ ఓ కార్పొరేట్ సంస్థకు అప్పజెప్పింది. కాగా, ఈ కేంద్రాలను గురువారం సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు.

పల్లెల్లో డబ్బుల్లేవ్



గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ నగదు కష్టాలు

- బ్యాంకుల ముందు బారులుతీరిన జనం
- చాలాచోట్ల రోజుకు రూ.5,000 కూడా ఇవ్వలేని పరిస్థితి
- బ్యాంకులకు తిరిగి రాని రూ.2,000 నోట్లు
- ఎఫ్ఆర్‌డీఐ బిల్లు భయంతో డిపాజిట్లు వెనక్కి
- కొత్త నోట్లలో సగం కూడా చెలామణిలో లేవంటున్న బ్యాంకర్లు
- ఎన్నికల నేపథ్యంలో నగదు కొరత మరింత పెరిగే అవకాశం

సాక్షి, అమరావతి

రాష్ట్రంలో నెల రోజులుగా నగదు కొరత తీవ్రంగా వేధిస్తోంది. నోట్ల రద్దు నాటి పరిస్థితులు మళ్లీ కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకుల నుంచి రూ.5,000 డ్రా చేసుకోవడానికి కూడా రోజుల తరబడి తిరగాల్సి వస్తోంది. నగదు సమస్య నానాటికీ తీవ్రమవుతోందని సాక్షాత్తూ బ్యాంకర్లే చెబుతున్నారు. ఫిబ్రవరి వస్తుండంతో జీతాలు, పెన్షన్లు ఇవ్వడం ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు. ఒకటో తేదీ నుంచి ఐదో తేదీ వరకు రూ.470 కోట్ల నగదును అందుబాటులో ఉంచాలని ఆర్‌బీఐని కోరామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బీసీ)కి చెందిన ఉన్నతాధికారి ఒకరు చెప్పారు. మా బ్యాంకు శాఖకు రోజుకు రూ.2 కోట్లు అవసరం కాగా, కనీసం రూ.10 లక్షలు కూడా ఆర్‌బీఐ ఇవ్వడం లేదని తూర్పు గోదావరి జిల్లా కాజులూరులోని ప్రభుత్వ బ్యాంకు అధికారి ఒకరు వెల్లడించారు. 15 రోజుల నుంచి నగదు సరఫరా మరింత తగ్గిందన్నారు. రూ.5,000 కోసం నాలుగు రోజులుగా బ్యాంకు చుట్టూ తిరుగుతున్నా డబ్బులు లేవంటూ వెనక్కి పంపిస్తున్నారని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఓ రైతు వాపోయారు.

ఆరు జిల్లాల్లో అధికం

అనంతపురం, వైఎస్సార్, కర్నూలు, తూర్పుగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల్లో నగదు కొరత అధికంగా ఉన్నట్లు బ్యాకింగ్ వర్గాలు పేర్కొంటున్నాయి. బ్యాంకులు తెరవకముందే నగదు కోసం జనం బారులు తీరుతున్నారని, తీరా తెరిచాక నగదు లేదని చెబితే తమపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కర్నూలుకు చెందిన బ్యాంకు అధికారి ఒకరు చెప్పారు. సొంతంగా కరెన్సీ చెస్ట్‌లున్న ఎస్‌బీఐ, ఆంధ్రా బ్యాంకులు ఎలాగోలా నెట్టుకొస్తున్నాయి. కరెన్సీ చెస్ట్‌లు లేని ఇతర బ్యాంకులు నగదు దొరక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. నగదు కోసం పెట్రోల్ బంకులు, మద్యం దుకాణాల వారిని బతిమాలి డిపాజిట్లు చేయిస్తున్నామని బ్యాంకు అధికారులు అంటున్నారు.

చెలామణి తగ్గిపోవడమే కారణం

హఠాత్తుగా నగదు చెలామణి ఎందుకు తగ్గిపోయిందో అర్థం కాక బ్యాంకుల ఉన్నతాధికారులు తల పట్టుకుంటున్నారు. బ్యాంకు నుంచి బయటకు వెళ్లిన డిపాజిట్లు వెనక్కి తిరిగి రావడం లేదని తేలింది. ముఖ్యంగా రూ.2,000 నోట్ల చెలామణి బాగా తగ్గిపోయింది. ప్రభుత్వం రూ.2,000 నోట్ల ముద్రణ ఆపేసినట్లు ప్రచారం జరిగినప్పటి నుంచి వీటి చెలామణి మరింత పడిపోయింది. అలాగే ఎఫ్ఆర్‌డీఐ బిల్లు వల్ల డిపాజిట్లకు రక్షణ ఉండదన్న ప్రచారంతో దేశవ్యాప్తంగా రూ.లక్ష కోట్లకు పైగా డిపాజిట్లు వెనక్కి వెళ్లిపోయి ఉంటాయని అంచనా వేస్తున్నారు.

కానరాని రూ.7 లక్షల కోట్ల విలువైన కరెన్సీ

పెద్ద నోట్ల రద్దు తర్వాత ముద్రించిన నగదులో ఇప్పుడు సగం కూడా చెలామణిలో లేకపోవడమే నగదు కొరతకు ప్రధాన కారణమని బ్యాంకింగ్ యూనియన్ నాయకుడు బి.ఎస్.రాంబాబు చెప్పారు. డిజిటల్ లావాదేవీలను పెంచడం కోసం ప్రభుత్వమే నగదు కొరతను సృష్టిస్తోందని, దీనికి ఆర్‌బీఐ గణాంకాలే సాక్ష్యమంటున్నారు. 2016 నవంబర్‌లో రూ.15.77 లక్షల కోట్ల విలువైన రూ.500, రూ.1,000 నోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కొత్త రూ.500, రూ.2,000 నోట్లను ఆర్‌బీఐ ప్రవేశపెట్టింది. ఆర్‌బీఐ తాజా గణాంకాల ప్రకారం.. రూ.7.30 లక్షల కోట్ల విలువైన రూ.2,000 నోట్లు (365 కోట్ల నోట్లు), రూ.8.47 లక్షల కోట్ల విలువైన రూ.500 నోట్లను(1,695 కోట్ల నోట్లు) ముద్రించారు. రద్దు చేసిన దాంతో సమానంగా కొత్త కరెన్సీని ముద్రించారు. అయితే, ప్రస్తుతం రూ.13.32 లక్షల కోట్ల విలువైన పెద్ద నోట్లు మాత్రమే చెలామణిలో ఉన్నట్లు ఆర్‌బీఐ పేర్కొనడం గమనార్హం. అంటే రూ.2.46 లక్షల కోట్ల విలువైన పెద్ద నోట్లను ఆర్‌బీఐ చెలామణిలోకి తీసుకురాకుండా పక్కకు పెట్టినట్లు స్పష్టమవుతోంది. పెద్ద మొత్తాలను దాచుకోవడానికి రూ.2,000 నోట్లు అనువుగా ఉండటంతో వీటి చెలామణి సగానికి సగం తగ్గింది. ఆర్‌బీఐ ముద్రించి చెలామణిలోకి తీసుకురాకుండా ఉంచిన నగదు, రూ.2,000 నోట్లు దాచుకోవడం, ఎఫ్ఆర్‌డీఐ బిల్లు భయంతో డిపాజిట్లు వెనక్కి తీసుకోవడం వంటివి పరిగణనలోకి తీసుకుంటే దాదాపు రూ.7 లక్షల కోట్ల విలువైన కరెన్సీ చెలామణి కావడం లేదంటున్నారు. వచ్చేది ఎన్నికల సంవత్సరం కావడంతో నగదు కొరత మరింత తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఏసీబీ వలలో వాణిజ్య పన్నుల అదనపు కమిషనర్

- ఏపీ, తెలంగాణలో 20చోట్ల ఏకకాలంలో దాడులు
- అనేకచోట్ల ఇళ్లు, స్థలాలు, భూములు గుర్తింపు
- దస్తావేజులు స్వాధీనం.. కొనసాగుతున్న సోదాలు
- చరాస్తుల విలువ రూ.1.84కోట్లు.. తేలని స్థిరాస్తుల లెక్కలు

సాక్షి, అమరావతి/లక్ష్మీపురం (గుంటూరు)/విశాఖ క్రైం/శ్రీకాకుళం/హైదరాబాద్ : విజయవాడ వాణిజ్య పన్నుల శాఖలో అదనపు కమిషనర్‌గా పనిచేస్తున్న జి. లక్ష్మీప్రసాద్ ఆస్తులపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడులు చేసింది. రాష్ట్రంలోని గుంటూరు, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలతోపాటు హైద్రాబాద్‌లో మొత్తం 20చోట్ల బుధవారం ఏకకాలంలో సోదాలు జరిపింది. దాడుల్లో రూ.1.84 కోట్ల విలువ చేసే చరాస్తులను గుర్తించినట్లు ఏసీబీ డైరెక్టర్ జనరల్ ఆర్.పి.ఠాకూర్ వెల్లడించారు. రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా, విశాఖపట్నంలో రెండుచోట్ల, గుంటూరు జిల్లాలో పలుచోట్ల, హైదరాబాద్‌లో నాలుగుచోట్ల లక్ష్మీప్రసాద్‌తోపాటు ఆయన బంధువులు, సన్నిహితులు, బినామీల నివాసాల్లో జరిపిన సోదాల్లో పలు ఇళ్లు, ఇంటి స్థలాలు, వ్యవసాయ భూమిని గుర్తించారు. వీటికి సంబంధించిన దస్తావేజులను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలంలో లక్ష్మీప్రసాద్ అత్త పేరిట రెండు ఎకరాల వ్యవసాయ భూమి, అదేవిధంగా తెలంగాణలోని మహేశ్వరం మండలం అమీర్‌పేటలో ఆయన బంధువు పేరిట రెండెకరాల వ్యవసాయ భూమి, పరిగిలో నాలుగు ప్లాట్లు, 30తులాల బంగారు ఆభరణాలు, కిలో బంగారానికి సంబంధించిన కాగితాలు, రెండు కార్లు, విలువైన సెల్‌ఫోన్లు, రూ.34లక్షల బ్యాంక్ బ్యాలెన్స్, కొంత నగదు స్వాధీనం చేసుకున్నారు. సోదాల్లో గుర్తించిన చరాస్తుల్లో.. కోటి రూపాయల విలువ చేసే ప్రాంసరీ నోట్లు, బ్యాంకు నిల్వ రూ.34 లక్షలు, నగదు రూ.32 వేలు, రూ.40 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, గృహోపకరణాలు రూ.10 లక్షలు, మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, ఒక లాకర్ ఉన్నాయి. సోదాలు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. స్థిరాస్తుల విలువ తెలియాల్సి ఉంది. కాగా, లక్ష్మీప్రసాద్ తొలుత శ్రీకాకుళం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిగా పనిచేశారు. గ్రూప్–1కు ఎంపిక కావడంతో 1989లో సీటీఓగా విశాఖలో పనిచేశారు. విశాఖ నుంచి గుంటూరు జిల్లా నర్సరావుపేటకు బదిలీ అయ్యారు. అనంతరం డిప్యూటీ కమిషనర్‌గా హైదరాబాద్‌కు వెళ్లారు. లక్ష్మీప్రసాద్ కొన్నాళ్లు రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడి వద్ద ఓఎస్‌డీగా పనిచేశారు. ఇదిలా ఉంటే, మరో అడిషనల్ కమిషనర్ ఉప్పు ఏడుకొండలు, లక్ష్మీప్రసాద్ మంచి స్నేహితులు. 20 రోజుల కిందట వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయంలోనే ఏడుకొండలుతోపాటు ఆయనకు సహకరించిన సూపరింటెండెంట్లు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే.



శ్రీకాకుళంలోని లక్ష్మీప్రసాద్ ఇంట్లో పత్రాలను పరిశీలిస్తున్న ఏసీబీ సిబ్బంది

'జర్నలిస్టులకు రక్షణ కరువైంది'

సాక్షి, హైదరాబాద్: దేశంలో జర్నలిస్టులకు రక్షణ కరువవుతోందని ఐజేయూ సెక్రటరీ జనరల్ దేవులపల్లి అమర్ ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రికేయుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఒడిశా జర్నలిస్టుల రాష్ట్ర మహాసభలను భువనేశ్వర్‌లో ప్రారంభించారు. దాడులపై ప్రెస్‌కౌన్సిల్ మాత్రమే స్పందిస్తే సరిపోదని, ఇందుకు ప్రత్యేక చట్టం అవసరమన్నారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director, on behalf of Jagati Publications Limited, Published at Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Phase – 2, Plot No. 06, 100 Feet Road, Auto Nagar, Vijayawada, Krishna District – 520 007 (AP), and D. No. 5- 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503. Editor: V. Murali, Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23794.